సంపుటము IV

నెం. 4

4 ఆగష్టు, 1988
గురువారము
(శక సం॥ 1910 శ్రావణ 13)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| [1] | ప్రశ్నలు—వాగ్రూప సమాధానములు | 399 |
| [2] | స్వల్ప వ్యవధి ప్రశ్నలు—వాగ్రూప సమాధానములు | 426 |
| [3] | సమాచారము నిమిత్తం కోరిన అంశం<br>—ఒక అంశం ఒక కమీషను నుండి మరొక కమీషన్‌కు బదిలీ చేయుట, శ్రీ వేణుగోపాలాచారి లేఖ గురించి, | 428 |
| [4] | సభా కార్యక్రమములు | 431 |
| [5] | రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము :<br>—కృష్ణా జిల్లాలో కొన్నిచోట్ల బస్సు రూట్ల జాతీయకరణకు, వాగల్లు, రామా మరియు ఎ పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీ మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి— | 432 |
| [6] | ప్రకటన :<br>ప్రభుత్వముదృష్టికి రాగోరిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయముల వాయిదా గురించి. | 514 |

( Contd. on 3rd Cover )

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ డైరక్టరుగారిచే
జనతా ప్రింటర్స్, ఒంగోలు నందు ముద్రించబడినది.

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ - ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ జి. నారాయణరావు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎ.వి. సూర్యనారాయణ రాజు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బషీరుద్దీన్ బాబుఖాన్ |
| | | శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి |
| | | శ్రీ కె. వివేకానంద |
| | | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | | శ్రీ శివరావు షేట్కార్ |
| | | శ్రీ డి. చిన్నమల్లయ్య |
| కార్యదర్శి | : | శ్రీ ఇ. సదాశివ రెడ్డి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| | | శ్రీ సి. వెంకటేశన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | | శ్రీ పి.వి.కె.ఎల్.ఎన్.వి. రాఘవశర్మ |
| | | శ్రీ కె. ఆర్. గోపాల్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. మురళీధర రావు |
| | | శ్రీ వి.వి. భాస్కర రావు |
| | | శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి |
| | | శ్రీ బి.కె. రామారావు |
| | | శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | | శ్రీ ఎ. ఈశ్వర శాస్త్రి |
| | | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |

CONTENTS — (Contd.)

[7] ప్రభుత్వ తీర్మానములు :

1) జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో పని చేయుటకు శాసన సభ ప్రతినిధులను సిఫార్సు చేయుట గురించి. 514

2) డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో పని చేయుటకు శాసన సభ ప్రతినిధులను సిఫార్సు చేయుట గురించి. 515

[7] 1988-89వ సంవత్సరమునకు వార్షిక, ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్లకొరకు అభ్యర్ధన : 516

1) సాంకేతిక విద్య

2) సాధారణ విద్య, క్రీడలు, కళా సంస్కృతులు

(ఆమోదింపబడినది)

# ఆంధ్రప్రదేశ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

పదకొండవ సమావేశము :— తొమ్మిదవరోజు, గురువారము, 4 ఆగస్టు, 1988.

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు వాగ్రూప సమాధానములు

## ఎర్రచందనం విక్రయానికై గ్లోబల్ టెండర్ల పిలుపు

81—

*9041 —శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం) :— అటవీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్ర ప్రభుత్వం ఎర్ర చందనం కర్ర విక్రయానికై గ్లోబల్ టెండర్లను పిలవడానికి నిర్ణయించిన విషయం దుంగలను ఎగుమతి చేయడానికి అనుమతికై కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయునను విషయం వాస్తవమేనా :

(ఆ) అయినచో, అందుకు సంబంధి చిన వివరాలేమి ?

అటవీ శాఖామంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు) :—

(అ) అవునండీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థ ద్వారా ప్రపంచం అంతటనుండి టెండర్లు పిలిచే విషయంలో దుంగల ఎగుమతికి సంబంధించి కేంద్రప్రభుత్వ అనుమతికోసం ఎట్టి ప్రతిపాదనలను పంపలేదు.

(ఆ) కర్నూలు, అనంతపురం ప్రాంతాలలో 394 మెట్రిక్ టన్నులు జప్తు చేసిన ఎర్రచందనం లభించింది.

శ్రీ కె నాగేశ్వరరావు :— బంగారం కంటే విలువయిన ఎర్రచందనాన్ని అనేక విధాల స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. కొన్ని వందల లారీలు మద్రాసుకు దొంగతనంగా రవాణా అవుతున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వస్తే అరికట్టటానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఎర్రచందనమునకు విదేశాలలో మంచి గిరాకి వుంది కనుక దానిని ఎగుమతి చేస్తే ఫారిన్ ఎక్స్చేంజ్ వస్తుంది. కనుక దానికి ఎందుకు ప్రయత్నించకూడదు

శ్రీ జి ముద్దు కృష్ణమనాయుడు :— గౌరవసభ్యులు చెప్పినట్లు ఎర్రచందనం చాలా విలువైనది, ఖరీదైనది దొంగ రవాణాను అరికట్టటానికి ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఆరింటిని, రెండు డివిజన్స్‌ను ఏర్పాటు చేశాము. ఒక డివిజన్ పీలేరులో, రెండవది కడపలో పెట్టాము తిరుపతి, రాపూరు, రాయచోటీలలో ఫ్లయింగ్ రేంజ్ ఆఫీసర్స్‌ను పెట్టాము. ఫైర్‌లెస్ సెట్స్ ఏర్పాటు చేశాము. ఈ ఎర్రచందనం చిత్తూరు, కడప, కర్నూలులో కొంత భాగం, నెల్లూరులో కొంత భాగం తప్ప ఇంకెక్కడా లేదు. 1984 వ సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వానికి అరిజన్ సర్టిఫికెట్ ఇచ్చే అధికారం ఇవ్వడం వల్ల వారు స్మగ్లింగు అయిన సరుకుకు సర్టిఫికేట్ ఇచ్చి ఎగుమతి చేయిస్తున్నారు. తమిళనాడులో ఒక్క చెట్టు లేకపోయినా వేయి టన్నుల వరకూ వెళ్ళిందంటే ఎంత స్మగ్లింగు అవుతున్నదో అర్థమవుతుంది. తమిళనాడులో ఒక చెట్టు లేకపోయినా మీరు తమిళనాడుకు అరిజన్ సర్టిఫికేట్‌కు అధికారం ఇవ్వడం వల్ల మీరు ఇండైరెక్టుగా స్మగ్లింగును ప్రోత్సహించినట్లు అవుతుంది. కావాలంటే మనం కలసి జాయింట్‌గా వెరిఫై చేద్దాము. తమిళనాడులో ఒక చెట్టు వున్నా మేము ఒప్పుకొంటాము అని మేము కేంద్రానికి రిప్రజెంట్ చేసుకున్నవారు ఆ సర్టిఫికేట్ ఇచ్చే అధికారాన్ని తమిళనాడు ప్రభుత్వమునకు తీసివేయలేదు.

మిస్టర్ స్పీకర్ :— ఎక్కడ దొంగతనం జరిగినా, సరుకు మద్రాసు పోయినా ఢిల్లీ పోయినా మనం మన పోలీసులను పంపి రికవర్ చేయించవచ్చు కదా. అటువంటి ప్రయత్నం జరిగిందా? You can go anywhere and get the property which is involved in theft.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలకపేట) :— సీజ్ చేసిన సరుకు ఎక్కడ వున్నది? అంతా సేఫ్‌గా వున్నదా? ఫ్లయింగు స్క్వాడ్ వారికి ఇంత పట్టుకోవాలి అని టార్గెట్ ఏమైనా పెట్టారా: టెండర్స్ ఎప్పుడు పిలుస్తున్నారు? ఎప్పుడు పైనలైజ్ చేస్తారు? ఎప్పుడు డిస్‌పోజాఫ్ చేస్తారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— స్టాక్స్ తిరుపతి, పాదుకరావుపేట, కడప, రాజంపేటలలో వుండి సేల్స్ జరుగుతున్నది. రికార్డ్స్ మైన్‌టైన్ చేస్తున్నారు. టెండర్స్ 16—6—88 న పిలిచాము. గ్లోబల్ టెండర్ 7—9—1988 న లాస్ట్‌డేట్‌గా ఫిక్స్ చేశాము. ఎవరికైనా ఆక్షన్‌లో పాల్గొనటానికి అవకాశం వుంది. స్క్వాడ్ వారికి టార్గెట్ ఏమీ పెట్టలేదు. యాక్టివ్‌గా చేయాలని చెప్పాము. కొత్తగా వెహికల్స్ పంపాలని అనుకుంటున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— 394 మెట్రిక్ టన్నుల విలువ ఎంత ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— ఎ. క్వాలిటీ, బి. క్వాలిటీ, సి. క్వాలిటీ, డి. క్వాలిటీ, లకు రు. 30.40 వేలు వంతున వస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :— తమిళనాడు ప్రభుత్వంతో మనం నెగోషియేట్ చేయవచ్చుకదా.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— కేంద్రప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వానికి ఆరిజన్ సర్టిఫికేట్ ఇచ్చే అధికారాన్ని ఇచ్చింది. కనుక వారి రాష్ట్రంలో ఒక చెట్టు లేకపోయినా వారికి వున్న అధికారాన్ని బట్టి దానిని వారు ఉపయోగించుకుంటున్నారు. మన అధికారులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, తమిళనాడు ప్రభుత్వ అధికారులు జాయింట్‌గా కూర్చుని చర్చిస్తే అంతా తేలిపోతుంది. నేను అదే విషయం కేంద్ర మంత్రి అన్సారీ గారికి చెప్పాను. ఫారెస్ట్ మినిష్టర్స్ కాన్ఫరెన్సులో చెప్పాము. తమిళనాడు ప్రభుత్వ మంత్రితో మాట్లాడాను. ఇద్దరం కలిసి చూద్దాం అన్నారు. అంతలో అక్కడ ప్రభుత్వం రద్దు అయింది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తమిళనాడుకు ఆ సర్టిఫికెట్ ఇచ్చే అధికారం తీసివేస్తే స్మగ్లింగు తగ్గుతుంది. వారు సర్టిఫికేట్ ఇచ్చిన తరువాత మనం పట్టుకున్నా అది చెల్లదు.

## మైత్రీ సదస్సులు

82—

*8834—శ్రీ కె అడెన్న (సంతనూతలపాడు) :— అంతరంగిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) పోలీసుశాఖలో "మైత్రీ సదస్సులు" ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా :

(ఆ) అయినచో, సదరు సదస్సులలో ఎన్ని కేసులు పరిష్కరింపబడినవి ?

హోంశాఖా మంత్రి (డా॥ కె. శివప్రసాదరావు) :—

(అ) అవునండీ.

(ఆ) అందిన మొత్తం అర్జీలు 2324 కాగా దానిలో పోలీసు శాఖకు సంబంధించినవి 1477 కాగా దానిలో పరిష్కారం అయినవి 1085 వరకూ వున్నవి.

శ్రీ కె. అదెన్న :— కొన్ని కేసులు అయినా పరిష్కారం అయినందుకు సంతోషం. ఈ కేసులను మైత్రీ సదస్సు దృష్టికి తెచ్చినవారిని వేధిస్తున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? ప్రకాశం జిల్లాలో మైత్రీసదస్సులో ఒక కుర్రవాడు కంప్లయింట్ చేశాడని ఒంగోలు సర్కిల్ అతన్ని వేధిస్తున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? ప్రకాశం జిల్లాలో నాగులపాడు సబ్ ఇన్‌స్పెక్టరు దగ్గరకు నేను వెడితే కుర్చీలోంచి లేవకుండా, సిగరెట్ త్రాగుతూ నన్ను కూర్చోమనికూడా అనలేదు అలాంటి వారిపై చర్యలు తీసుకుంటారా ?

మిస్టర్ స్పీకర్ :— మహారాష్ట్ర ప్రభుత్వం చేసినట్లు పబ్లిక్ ప్లేసెస్‌లో సిగరెట్ కాల్చడం నిషేధించాలి. It has to be altogether banned in public places You can consider this proposal banning smoking in the public places.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— కుర్చీ ఇవ్వలేదంటే, లేవలేదంటే, దానిపై ప్రివిలేజ్ మోషన్ ఇవ్వవచ్చు, సభ్యులు వస్తే లేవాలి, మర్యాద ఇవ్వాలి అని వారికి తెలియాలి.

8-40 డాక్టర్ కె శివప్రసాదరావు :— అధ్యక్షా, మైత్రీ సదస్సులలో అర్జీలు ఇచ్చినవారిని తరువాత బాధలు పెడుతున్న సంగతి 1, 2 చోట్ల మా దృష్టికి రాగా అక్కడి ఎస్. పి. గారికి వాటిపై ఎంక్వయిరీచేసి వెంటనే సంబంధిత అధికారులపై చర్య తీసుకొమ్మని లేఖ వ్రాయడం జరిగింది. గౌరవ సభ్యులు పోలీస్ స్టేషనుకు వెడితే అత్యంత గౌరవంగా చూడాలని పదేపదే చెపుతున్నాం. అంతేకాదు, సామాన్య ప్రజానీకానికి కూడా మర్యాద ఇవ్వాలని, వారు చెప్పేది సావధానంగా విని వారి సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పడానికి ఈ మైత్రీ సదస్సులు ఏర్పాటు

చేస్తున్నాం. ఎవరినైనా వేధిస్తున్నట్టు స్పెసిఫిక్‌గా చెబితే ప్రభుత్వం వారిపై చర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

Sri D. K Samarasimha Reddy (Gadwal) .— I have a very pertinent question,

శ్రీ కె. అచెన్న :— ఒంగోలులో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విషయం చెప్పాను. వేధింపబడిన వ్యక్తి పేరు ఎస్. నాగేశ్వరరెడ్డి, పేరసమిట్ట గ్రామం, సంతనూతలపాడు మండలం. అతను అర్జీ ఇస్తే ప్రతిరోజూ పిలిచి అతనిని వేధిస్తున్నారు. ఇక నాగులపాడు ఎస్. ఐ విషయం కూడా స్పెసిఫిక్‌గా వారి దృష్టికి తెస్తున్నాను.

డాక్టర్ కె శివప్రసాదరావు .— అధ్యక్షా, ఒంగోలులో మైత్రీ సదస్సు నిర్వహించినప్పుడు నాగులపాడులో ఫాక్షన్ పాలిటిక్స్ వుండి ఇరువర్గాలవారు రావడం జరిగింది. అక్కడి సమస్యను మైత్రీ సదస్సులో సక్రమంగా పరిష్కరించడం జరిగింది. అయితే అర్జీ ఇచ్చినవారిని వేధిస్తున్నారని గౌరవ సభ్యులు ఇప్పుడే నా దృష్టికి తెచ్చారు. ఇంతకు ముందు చెప్పలేదు. తప్పనిసరిగా విచారణ చేసి చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

Mr Speaker — You direct the Department to see that all the Members of the Legislative assembly, Members of Parliament and other public representatives are given due respect. Mumber of complaints are there on this subject and it is not good. You give strict instructions not to speak ill of any political party and see that all the Members are given due respect. If it is not given and if anybody violates it, Government will take action. You should give instructions. As public representatives wherever we go we must get top priority and respect.

Dr. K. Siva Prasada Rao :— I fully know it, Sir.

Mr. Speaker :— Let us do something.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :— అధ్యక్షా, ఈ మైత్రీ సదస్సులు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోనూ జరుపుతున్నారా లేక ఏవైనా 1, 2 ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా జరుపుతున్నారా ? ఇక రెండవది మీరు ఇచ్చిన డైరెక్షన్స్‌ను

అమలుచేయడానికి ఎన్ని రోజులలోగా ఆదేశాలు జారీచేస్తారు ? వారు-జారీచేసిన ఆదే శాల కాపీ మాకుకూడా అందిస్తారా ?

Mr. Speaker — No delay in that Orders have to be issued forthwith, so that The meance of disreppect does not increase We are not going to tolerate such situations You please instruct the concerned that all public representatives are given proper and due share whatever the rule says The State Government officials do not follow the instructions. Every day we are receiving privilege motions The Deputy Speaker will not be in a position to dispose off so many petitions Government has to see that officials behave properly

శ్రీ ఎం. ఓంకార్ :— మైత్రీ సదస్సులు రాష్ట్రమంతటా ఏర్పాటుచేస్తారా ? లేక ప్రయోగాత్మకంగా కొన్ని ప్రత్యేకమైన ప్రదేశాలలో మాత్రమేనా ?

డాక్టర్ కె. శివప్రసాదరావు :— మైత్రీ సదస్సులనేది దేశ చరిత్రలోనే ప్రథమంగా మన రాష్ట్రంలో అమలు జరుపుతున్నాము గత అక్టోబరునుంచి ప్రతి జిల్లాలో నిర్వహించడం జరుగుతోంది ఇవి ప్రయోగాత్మకంగా కావు. ఇవి సత్ఫలితాలు ఇవ్వడంవల్ల ప్రతి జిల్లాలోనూ సంవత్సరం పొడవునా నిర్వహించాలని ప్రభుత్వ ఉద్దేశమని మనవి చేస్తున్నాను

Sri D. K. Samarasimha Reddy — I am sure you will definitely appreciate my question What is the legal sanctity for these MAITHRI SADASSULU ? The second point is what is the position of the Home Minister vis a vis the provisions of the Criminal Procedure Code ? Can the Home Minister, in the guise of MAITHRI SADASSULU, interfere with the investigation of a crime ? Sir, you can very well appreciate knowing of your capacity to understand the things and knowing of your legal knowledge I have not brought any Cr P. C or anything. You direct the Minister to answer and get the matter clarified. It is being abused by the Government

Mr. Speaker :— You are and I am both are legal luminaries. Two lawyers do not come to a consensus on the same issue. You have to realise this You need not provoke me.

Sri D K. Samarasimha Reddy :— I am not talking anything against you Sir. I have sought your permission. I know the predicament of the Home Minister. Let the Law Minister answer it

Mr. Speaker .— I am requesting you not to be emotional in putting questions I find that you talk on so many points. Your question is such that it is not so clear to be answered by anydody.

Sri D K Samarasimha Reddy :— I repeat my question Sir. The Minister is not giving reply to my question.

Mr. Speaker — I do not require any assistance.

డాక్టర్ కె. శివప్రసాదరావు :— మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం, మనం ప్రజా ప్రతినిధులం. నేను అక్కడికి ఏదో ఒక పార్టీ ప్రతినిధిగా వెళ్ళడం లేదు. హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటుగా ప్రజల్లోకి వెళ్ళి వాళ్ళ సమస్యలు తెలుసుకోవడం జరుగుతున్నది. పోలీసులను ప్రజలకు దగ్గరగా తీసుకువెళ్ళాలనీ, పోలీసులంటే భయపడవలసిన అవసరం లేదనీ, వాళ్ళకు వున్న సమస్యలను నిష్పక్షపాతంగా, నిర్భయంగా చెప్పుకోవాలని ఇవి ఏర్పాటు చేస్తున్నాం. అట్లాగే పోలీసు డిపార్టుమెంటువారికి కూడా సూచనలు ఇవ్వడం జరుగుతోంది. ప్రజా ప్రతినిధులను గౌరవించాలనీ, సామాన్య ప్రజలను గౌరవించాలనీ, వారు చెప్పేది సావధానంగా విని సమస్యలను పరిష్కరించాలని చెప్పడం జరుగుతోంది.

Sri D. K. Samarasimha Reddy :— What is the legal sanctity for the Home Minister ?

మిస్టర్ స్పీకర్ :— ప్రతిదానికి ఇంటర్‌ఫియర్ కావడం, ఏదో సలహాలు ఇస్తున్నట్టు చెప్పడం. మనమే సక్రమంగా లేకపోతే ఇక బయటవాళ్ళకు ఏమిటి చెప్పేది మనం ?

You can take my permission and say anything. I am here to give permission.

Sri D K Samarasimha Reddy :— This has been a burning problem throughout the State. Every law abiding citizen who is not connected with this ruling party has been worried over these MAITHRI SADASSULU. These have been reduced to nothing but fanfare of the rulling party. The first thing is what is the legal

sanctity for these MAITHRI SADASSULU ? Second point is what is the position of the Home Minister vis-a-vis the provisions of the Cr P. C ? What is the relevance to it ?

Dr. K. SivaPrasada Rao:- As the Head of the police Department he has to know the legal sanction of mine in the MAITHRI SADA. SSULU I humbly submit to you that no particular party is invited for the MAITHRI SADASSULU Everybody is coming from all the parties.

Sri D. K Samarasimha Reddy .— I want answer on this Sir.

Mr. Speaker — I am not allowing you.

Sri D K Samarasimha Reddy :— I cannot allow this to go
8-30 You are legal luminary at the Chair. I am going to sit in the well of the House. He is a rank factionist.

(At this stage Sri D. K Samarasimha Reddy was proceeding towards the Well of the House. and was seen tearing some papers and throwing towards the podium)

( Interruption )

Mr. Speaker :— No, I am not allowing. I will not allow. Any amount of pressure like this, will not be tolerated.

( Interruption )

No, you will have to be satisfied.

( Interruption )

No, he will not answer.

( Interruption )

(Sri D K Samarasimha Reddy resumed his seat)

Minister for Legislative affairs (Sri Vasantha Nageswara Rao) — Sir, what is this behaviour ? What is this threatening business ? సిగ్గుపడుతున్నాను వారి ప్రవర్తన చూసి. can he threaten ?

Sri D. K Samarasimha Reddy :— No. Sir. He will have to answer Otherwise I will have to cast aspersions ......

( Interruption )

Mr. Speaker .— You will have to observe the rules and procedure. You are not within the rules

Sri D K Samarasimha Reddy — I am within the rules What is unparliamentary in my question ?

Mr Speaker — I have already said that he has answered and I am satisfied I have already gone to the next question. You cannot insist Any amount of pressure - that is not good. I have all respect for you. This is not good

( Interruption )

No, please. I have allowed your questions twice. I have allowed ..

( Interruption )

శ్రీ కె. వి, నారాయణరావు (సిరిపూర్) :— అధ్యక్షా, సభ్యుడిమీద చర్య తీసుకోవాలి.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— తీసుకోండి.

( Interruption )

Mr. Speaker — What Sri Samarasimha Reddy is saying should not go on record.

( Interruption )

Mr. Samarasimha Reddy :— I have always said there is no use of pressuring me like this. If you pressurise the Speaker, the Assembly cannot function, I am under pressure now, I cannot just allow you . You please ...... I have been requesting you, I have been humbly requesting you. You won't listen to me. Already he has answered and I have elaborated. I am satisfied that he has answered.

Sri D K. Samarasimha Reddy :— The members must be satisfied.

Mr Speaker :— Then somebody must be satisfied. Now tell me, under what rule you are provoking.

Sri D. K. Samarasimha Reddy :— I will tell you. what the provision, from my memory. Kindly hear me ..

( Interruption )

Sir, we would expect impartial treatment from the Chair. But I am sorry to say to-day it has been given a go by Sir, this Home Minister .. ....

( Interruption )

This Home Minister has not only destroyed the institution destroyed the Home Department, destroyed the Police department and he has institutionalised the Police department. He is a rank factionalist He is casteist and in the name of Maithri Sadassu he has been interfering with the investigation

శ్రీ వసంత నాగేశ్వరరావు :— సమరసింహారెడ్డిగారికి మాట్లాడతాను అన్నప్పుడల్లా మీరు అవకాశం ఇచ్చి, గౌరవించడంవల్ల ఇవాళ తమరే ..

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఈ సభను ఎట్లా గౌరవించాలో ఈ వసంతుని పాత్ర నిర్వహించే వసంతుడితో చెప్పించుకో నవసరం లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అయ్యా, సమరసింహారెడ్డిగారూ మీరు ఇట్లా ప్రవర్తిస్తారని అనుకోలేదు. కానీ దురదృష్టవశాత్తు మీరు ఊహించకుండానే ప్రవర్తించిన మీ ప్రవర్తనను ఆలోచిస్తే మీరే సిగ్గుపడతారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— నీ సంగతి చెప్పవలసిన అవసరం లేదు, ఫర్టిలైజర్సు డీలర్లతో 'మామూలు' దొబ్బే ఆయనతో నేను చెప్పించుకోవాలా ?

( ఇంటరప్షన్ )

మిస్టర్ స్పీకర్ :— మిస్టర్ నాగేశ్వరరావు....

శ్రీ వసంత నాగేశ్వరరావు ,— దమ్ముంటే...

( Interruption )

Mr. Speaker :— I am adjourning the House.

(The House then adjourned at 8-55 a. m )

సభ తిరిగి ఉ॥ 9-18 గం॥లకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

Sri D. K Samarasimha Reddy :— Sir, my question has gone nnanawered. If the Speaker feels lot of embarassment in getting answer for the question, let him fix up an half-an hour discussion on 'MAITHRI SADASSU.' we will put forward our views and let the Home Minister reply.

( Pause )

Let the Home Minister be chivalrous enough

Mr Speaker :— Now, the question of anybody being embarassed, does not arise One thing, I said that I am satisfied with the answer given by the Minister.

I have heard you with all smiling face You must also do the same thing. There should be some reciprocity. I am here to serve the House and not to dictate the House. The burden that has been put on me, I am very clear about the Constitutional provision

ఉ॥ 9-2

The Speaker is empowered to do certain things as per the Rules.

( Interruption )

Once if I feel and say, the Hon. Members have to sit down, if you feel that the answer was not given properly or if you feel that the intention of putting the question was not served, you can move another motion for an half-an-hour discussion.

( Interruption )

Let me explain my views Everybody can have an opportunity to say I have to maintain the order and peace in the House. If everybody wants to create a situation, how is that I can conduct the House ? You suggest how best I can do How I have to function here ? I am pained. My comments are not reflecting on anybody. I am also a human being Errors are human If I commit any error, I am open for correction Neither a Member nor the Speaker can compel a Minister to give an answer in a particular fashio The Minister may say : "whatever answer I have given that is there and I have nothing to add." Then, I cannot compel any Minister If you are not satisfied with the answer, you come with another motion within 24 hours and I will Consider that .

( Interruption )

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :— అధ్యక్షా, మనకు కొన్ని రూల్స్, రెగ్యులేషన్స్, ప్రోసీడింగ్స్, యాక్టు, లాస్ ఉన్నాయి. ప్రభుత్వం వాటిని ఫాలో చేస్తున్నదా లేదా అనేది ఈ సభలో కూర్చుని చర్చించి, చూడవలసిన బాధ్యత ఈ గౌరవనీయమైన సభకు ఉందని నేను మనవి చేస్తున్నాను. తమరు దానికి అవకాశం ఇస్తున్నారు. ఈ విషయంలో మంత్రిగారు ఈ సదస్సులకు వెళ్ళడంలో లీగల్ శాంక్టిటీ ఉందా లేదా ? ఈ విషయంలో ఉంటే, ఈ క్రిమినల్ ప్రోసీజర్ క్రింద, ఈ పీనల్ కోడ్ సెక్షన్ క్రింద ప్రొవిజన్ ఉందని ఒక మాట చెబితే బాగుంటుంది కదా ?

Sri D K. Samarasimha Reddy :— Shall I help you, Sir, ..

( Interruptions from Treasury Benches )

Mr. Speaker :— No interruptions please When I require your help, I will request you to help me. Now, I do not think that I need any help.

( Interruption )

Sri D. K. Samarasimha Reddy :— I did not mean in that way, Sir.

Mr Speaker :— When I said that two Advocates always differ, you must appreciate. You are a practising Advocate and

I was also a practising Advocate for 6 years. We all know that Law is a vast subject and finality is not there.

( Interruption )

Inspite of my humble request, you are not understanding me and closing the matter If that is so I cannot say any thing further. I adjourned the House to see that some calm and peaceful atmosphere will prevail I gave some time to calm down. When again the same thing prevails, what is the use ? I will give 24 hours time, you can move a Motion again for half-an-hour discussion

( Interruption )

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, ఒక్క మాట చెప్పనివ్వండి.

(ఇంటరప్షన్)

**Mr. Speaker .—** I humbly reguest you not to raise the matter again. మీరు మాట్లాడితే నేను ఇక్కడ నుంచి వెడతాను.

( Interruption )

Let somebody sit here.

( Interruption )

Sri Vasantha Nageswara Rao .— I request you to conduct the House, Sir. We will cooperate with you.

Mr Speaker :— When some suggestion given by me is not taken, what the purpose of my sitting here ? ఒక ఫైనాలిటీకి రావాలి, ఎవరేం చేశారో, ప్రొసీడింగ్స్ ఎట్లా నడుస్తున్నాయో జనానికి తెలుసు. దానిమీద ప్రత్యేకంగా చర్చించవలసిన అవసరం లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— జరిగింది, జరిగింది. ఇక ప్రశాంతతకు వస్తాము.

(ఇంటరప్షన్)

Mr Speaker — I am not for apologies I do not require apologies I do not want any regrets Let us close this Now, I am going to the next question.

Question No. 83 (9145) is postponed at the request of the Member.

## మైనారిటీ సంస్థలలో అధిక రేటు రుసుములను వసూలు చేయుట

84—

*9117—సర్వశ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి, బి బాల్‌రెడ్డి (కార్వాన్), ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్), ఆర్. శ్రీనివాసరెడ్డి (రామాయంపేట), ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్) :— విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ;

(అ) అధిక రేటు రుసుములను వసూలు చేయుటకు మైనారిటీ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, అందులకు గల కారణము లేవి ?

విద్యాశాఖ మంత్రి (శ్రీ పి ఇంద్రారెడ్డి) .—

(అ) లేదండీ. కాకపోతే బిల్డింగ్ ఇంప్రూవ్‌మెంట్ క్రింద ప్రతి వారికీ నెలకు రు. 5/- చొప్పున విద్యా సంస్థలవారు (ప్రయివేటు) తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, 'సంబంధం లేదు.' 'ప్రశ్నకు తావు లేదు' అనే మామూలు ధోరణిలో మంత్రిగారు సమాధానం చెప్పారు కాని ఈ ప్రశ్న వచ్చిన తరువాత వారు వాస్తవాలు తెప్పించడానికి శ్రమతీసుకోలేదు. అందుకు అభినందిస్తున్నాను. శ్రమ తీసుకోకుండా వారు సమాధానం చెప్పేశారు. చాలా ప్రయివేట్ ఇన్స్టిట్యూషన్స్ ఉన్నాయి. మైనారిటీ సంస్థలున్నాయి, ఒక సీటు కావాలి

అంటే రు. 50 వేల నుంచి రు 1 లక్ష వరకు సీటుకు వసూలు చేయకుండా ఇస్తున్నారా ? అది ప్రభుత్వ దృష్టికి రాలేదంటే కించపడవలసిన విషయం. జూనియర్ కాలేజీలలో కూడా డబ్బు తీసుకొని ఇస్తున్నారు. షాధాని జూనియర్ కాలేజీ మైనారిటీలది ఒకటి ఉంది. రెండు వేల రూపాయలు తీసుకొని ఎం. పి. సి లో సీటు ఇస్తున్నారు. రెండు సంవత్సరాల ఫీజు మొత్తం కూడా ముందే కట్టాలి. సీటుకి రెండు వేలు, రెండు సంవత్సరాల ఇంటర్మీడియెట్ ఫీజు కలిపి మొత్తం రు 7,500 వరకూ ముందె కడితే ఆ విద్యార్థికి సీటు వస్తుంది

మరి లేదు అని మంత్రిగారు సమాధానం స్పష్టంగా చెప్పడంజరిగింది. అన్వారులూలుమ్ కాలేజీ ఉంది కాలేజీలో మొదట రు. 1600 లు తీసుకొనే వారు. ఇప్పుడు రు 7000 లు లేనిదే సీటు ఇవ్వడం లేదు. ఇన్ని వాస్తవాలు పెట్టుకొని లేదు అని అంటున్నారు. ఎక్కువ ఫీజు తీసుకోవడం లేదు అన్నారు. ఎంక్వయిరీ చేయించారా? చేసినా దొరకలేదా ; ఇప్పటికయినా ఎంకవ్యిురీ చేయిస్తారా ? మైనారిటీ కాలేజెస్ ఎన్నయితే ఉన్నాయో వాటిలో రు. 50 వేల నుంచి లక్ష రూపాయల ఫీజు కాకుండా ఎక్కువ డబ్బు తీసుకొని సీట్లు ఇస్తున్నమాట వాస్తవం

శ్రీ పి ఇంద్రారెడ్డి :— అధ్యక్షా ప్రశ్న ఏమంటే ఈ మధ్య కాలంలో అధిక ఫీజు వసూలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందా అని ప్రశ్న వేశారు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని స్పష్టంగా తెలియజెప్పడం జరిగింది. కాకపోతే కొన్ని మైనారిటీ సంస్థల వారు ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఇప్పుడే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినందుకు నరేంద్రగారికి ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను ప్రధాన విద్యాసంస్థల మీద అల్వార్ లులూమ్ కాలేజీ మీద విచారణ జరిపిస్తాను. ఏవయినా పొరపాట్లుంటే తప్పక చర్య తీసుకోవడం జరుగుతుంది

శ్రీ ఏ. నరేంద్ర :— మీరు ఎంక్వయిరీ చేయించండి. ఏ ఏ కాలేజీలలో ఎన్ని సీట్లున్నాయో అన్నిటికీ తీసుకొంటున్నారు. ప్రతి జూనియర్ కాలేజీలోనూ డిగ్రీ కాలేజీలోనూ డబ్బు లేకుండా సీట్లు ఇవ్వడం లేదన్నది స్పష్టమయిన విషయం. గవర్నమెంట్ కాలేజీలు మినహాయించి అన్నీ తీసుకొంటున్నాయి.

మిస్టర్ స్పీకర్ .— కె. జీ. నుంచీ తీసుకొంటున్నారు. కాలేజెస్ నుంచీ

కాదు. హైయ్యర్ ఎడ్యుకేషన్ డిగ్రీ కాలేజీలలో కూడా ఇష్టం వచ్చినట్లు ఫీజులు కలెక్టు చేయడం జరుగుతోంది.

శ్రీ పి ఇంద్రారెడ్డి :— ఇక్కడ అర్థం చేసుకోవలసింది ఉంది. డోనేషన్స్ వేరు. కాపిటేషన్‌కు సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందా ; అన్నది ప్రశ్న. కొన్ని విద్యాసంస్థలు కాపిటేషన్ ఫీజు తీసుకొంటున్నాయన్నారు. కాపిటేషన్ ఫీజులు తీసుకొంటున్న విద్యాసంస్థలపైన చట్టపరంగా చర్యతీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. స్పెసిఫిక్‌గా ఇన్సిడెంట్స్ ఉంటే చెప్పండి.

శ్రీ ఏ నరేంద్ర :— లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కాలేజీలో రు. 25 వేలు లేనిదే సీటు ఇవ్వడం లేదు. 1, 2 కాలేజెస్ గురించి చెప్పడం లేదు. త్రూఅవుట్ సిటీలో ఎన్ని కాలేజెస్ ఉన్నాయో, ఎన్ని స్కూల్స్ ఉన్నాయో వాటిలో ప్రభుత్వం విచారణ చేయించడానికి అవకాశం ఉంది ఎన్నో విభాగాలు ఉన్నాయి. వాటి ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు. యాక్షన్ తీసుకోవచ్చు ఇటువంటివి మీ దృష్టికి వస్తే వారి మీద మీరు తీసకొనే చర్య ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ :— యాక్షన్ తీసుకొంటానని మంత్రిగారు ముందే చెప్పారు

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఇంగ్లీషు మీడియం స్కూల్సున్నాయి. తెల్గుగు మీడియం స్కూలున్నాయి. ఫీజులు కలెక్టు చేసుకొనేటప్పుడు ప్రైవేట్ విద్యాసంస్థలలో ఇంగ్లీషు మీడియం చదివే పిల్లలకు ఎక్కువ ఫీజు తీసుకోమని, తెలుగు మీడియం చదివే వారినుంచి తక్కువ తీసుకోమని ఈ రకంగా వ్యత్యాసంతోటి ప్రభుత్వం ఆర్డర్సు ఏమయినా ఇచ్చిందా ? ఇచ్చినట్లయితే ఆ రకంగా ఇవ్వాళ ఈ ప్యారిటీ ఎందుకు ఉండవలసి వచ్చింది ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— దీనికి సంబంధించి ప్రాథమిక విద్యాసంస్థలు. ఉన్నత విద్యాసంస్థలున్నాయి. తెలుగు బోధనా విద్యాసంస్థలలో ట్యూషన్ ఫీజు వసూలు చేయడం అన్నది వాస్తవం కాదు. అసలు ఫీజులు వసూలు చేయకూడదు. ఎందుకంటే ఉచిత విద్యాబోధన కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టి తెలుగు మీడియంలో విద్యాబోధన చేసే సంస్థలలో ఫీజులు వసూలు చేయకూడదు. కాకపోతే ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌లో 1985 నుంచీ కొన్ని పాఠశాలలకు మాత్రం ఫీజులు

వసూలు చేయడానికి ప్రభుత్వం సూచించింది. 1 నుంచి 5 వ తరగతి వరకూ రు. 25 లు 6, 7 తరగతులకు రు. 30 లు, 8, 9, 10 తరగతులకు రు. 35 లు వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. దీనిపైన కూడా కొన్ని మైనారిటీ విద్యాసంస్థలు, ప్రైవేటు విద్యాసంస్థలు ఎక్కువ చేయమని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎక్కువ ఫీజులు వసూలు చేస్తే 1983 యాక్టులో ఉన్నటువంటి సెక్షన్ 5 ప్రకారం చట్టపరంగా చర్యతీసుకోవడం జరుగుతుంది. అనేక విద్యాసంస్థలకు నోటీసులివ్వడం కూడా జరిగింది. వాళ్ళు కోర్టుకు వెళ్ళారు. స్టే తెచ్చుకొన్నారు

శ్రీ ఎన్. ఇంద్రాసేనారెడ్డి :— అన్ ఎయిడెడ్ ఇంగ్లీషు స్కూల్స్ మాత్రం. ఫీజులు వసూలు చేయడానికి పర్మిషన్ ఇచ్చాము అంటున్నారు అన్ ఎయిడెడ్ తెలుగు మీడియం స్కూల్స్ కూడా చాలా ఉన్నాయి అవి సక్రమంగా పని చేస్తున్నాయి. మంచి రిజల్ట్సు వస్తున్నాయి. దానికీ, దీనికీ వ్యత్యాసమేమిటి ? కేవలం మైనారిటీ పేరుమీద, ఇంగ్లీషు మీడియం పేరు చెప్పి ఫీజులు వసూలు చేసుకోవడానికి గవర్నమెంటు ముద్ర వేసి ఇచ్చిందా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— 1985 లో అన్ ఎయిడెడ్ ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ట్యూషన్ ఫీజు వసూలు చేసుకోవడానికి అవకాశం ఉంది. వారు చెప్పినట్లు అన్ ఎయిడెడ్ తెలుగు మీడియం విద్యాసంస్థలు ఫీజులు వసూలు చేయడానికి వీలు లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అన్ ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ స్కూల్స్ సంగతి చెబుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ప్రైవేటు సంస్థలలో తెలుగు మీడియం పాఠశాలల గురించి నేను చెబుతున్నాను. ప్రైవేటు విద్యా సంస్థలలో యజమానులచే నిర్వహించబడుతున్న తెలుగు మీడియం విద్యాసంస్థలలో తెలుగు మీడియంలో విద్యాబోధన చేసే విద్యా సంస్థలలో ఈ ట్యూషన్ ఫీజు వసూలు చేయడానికి వీలులేదు. అన్ ఎయిడెడ్ ఇంగ్లీషు మీడియం స్కూలువాళ్ళు ఫీజులు వసూలు చేసుకోవడానికి అవకాశం ఉంది.

మిస్టర్ స్పీకర్ :— అది గవర్నమెంటు పాలసీ.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— గవర్నమెంటు పాలసీనే. మనము తెలుగు స్కూలును ఎంకరేజ్ చేయనక్కరలేదా ? టీచర్లకు జీతాలు ఇవ్వాలి. మంచి

విద్యాబోధన చేయాలన్నప్పుడు వారికి కూడా ఎంకరేజ్‌మెంటు ఇవ్వాలి. ఇంగ్లీషు చదివే వారికి కలెక్టు చేస్తున్నారు. వీరికి ఎందుకు చేయకూడదు ? తెలుగు స్కూల్స్‌లో కూడా మంచివి ఉన్నాయి పైకి రాకూడదా ? దాని గురించి ఆలోచన చేస్తారా ? ఈ రెండింటికీ దగ్గర పెట్టుకొని రెవ్యూ చేస్తారా ? పారిటీ లేకుండా చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :— ఉచితంగా విద్యనివ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఫీజు కలెక్టుచేసే సమస్యే లేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి .— పేదవాళ్ళకు కూడా పీజు వసూలుచేస్తే ఎలా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— గవర్నమెంటు స్కూల్స్‌లో ఉచితంగా చెప్పండి. ప్రైవేట్ స్కూల్స్‌లో ఎలా చెబుతారు ? ఉచితంగా ఎట్లా వస్తుంది చదువు ? పోనీ గవర్నమెంట్ ఎయిడ్ ఇస్తుందా ? చెప్పండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— అధ్యక్షా, కాన్వెంటు స్కూల్సు ఉన్నాయి. కాన్వెంట్ స్కూల్స్ మైనారిటీ క్రింద ఎలా వస్తాయి ? మేముకూడా మంత్రిగారికి పదే పదే కంప్లయింట్స్ ఇస్తున్నాము. మాతృభాష తెలుగు ఉన్న వాళ్ళకు ఇక్కడ గవర్నమెంటు స్కూల్సు నడిపితే మాకు అభ్యంతరం లేదు ఫీజు వసూలు చేయకండి. మీరు అనుకొన్న ప్రకారం ఉచిత విద్యా విధానం ప్రవేశ పెట్టండి. కానీ ప్రైవేటుగా నడుపుతున్న తెలుగు మీడియం ఉన్నచోట్ల ఆంక్షలు ఎందుకు పెడుతున్నారు ? మైనారిటీ సంస్థలు, విచ్చలవిడిగా కుక్క గొడుగుల్లా పెరుగుతున్న స్కూల్సున్నాయి. ఇవ్వాళ ప్రారంభించిన స్కూల్సు చూస్తూ, చూస్తూ 10 సంవత్సరాలలో కోట్లాది రూపాయలు సంపాదించి కోటీశ్వరులయి పోతున్నారు. ఉదాహరణకు లిటిల్ ఫ్లవర్సు స్కూలు యు. కె. జి. నుంచీకూడా రు. 10 వేల నుంచీ 20 వేలదాకా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ? మైనారిటీ కాలేజస్ ఉన్నాయి. దీనిలో ఇతర మతస్థులకు అడ్మిషన్స్ ఇవ్వరు.. దానికి ప్రభుత్వం అనుమతి ఇవవ లేదు అంటున్నారు. వారి మతస్తులకు మాత్రం ఇస్తారు. వేరేవారిని తీసుకోవడం లేదు. డబ్బులు ఇస్తున్న వారికి సీట్లు ఉంటున్నాయి... డబ్బులేకపోతే సీట్లు ఇవ్వడంలేదు కేవలం డబ్బుకోసం నడుపుతున్న విద్యా సంస్థలపై ప్రభుత్వం తీసుకొనే చర్య ఏమిటి ? తెలుగు మీడియం ప్రైవేటు సంస్థలలో పెట్టేవారికి మైనారిటీస్‌కు ఇస్తున్నటువంటి రాయితీలు ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా తెలుగు మీడియం వారికి కూడా ఇస్తారా ? ఆంధ్రరాష్ట్రంలో తెలుగు మీడియంలో సరస్వతీ విద్యా పీఠం ఒక్కటే ఉండి ..వాళ్ళను ముప్పతిప్పలు పెడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :— ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు సంబంధించి ఈరోజు డిమాండ్సు ఉన్నాయి వాటిలో చెప్పండి.

శ్రీ బి. వాల్ రెడ్డి :— తెలుగుకు ఎందుకు ఉచిత స్థానం ఇవ్వడం లేదు ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— అధ్యక్షా, బద్దం బాలిరెడ్డిగారు ఏమి చెబుతున్నారంటే పట్టణంలో కొన్ని పేరు ప్రఖ్యాతులు గాంచిన విద్యాసంస్థలు వున్నాయి. అందరు ఆ విద్యా సంస్థలలో అడ్మిషన్సు కావాలని కోరడం వాస్తవమే. డిమాండ్ కూడా వుంది. కాకపోతే ఇంకో ఆరోపణ ఏమి చేశారంటే పిల్లల తలిదండ్రులు కొంత డబ్బు ఇస్తున్నా కూడా విద్యార్థులకు అడ్మిషన్సు దొరకడం లేదన్నారు. దాని విషయంలో ప్రభుత్వం ఒక కార్యక్రమం రూపొందిస్తుంది. ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు సంబంధించిన వారందరికీ ఒక నామినీ పెట్టి అడ్మిషన్సును స్ట్రీమ్ లైన్ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుంది అంతేగాకుండా కాలేజీలలో మైనారిటీస్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో నాన్ మైనారిటీస్ ఇన్‌స్టిట్యూషన్స్ వారికికూడా అడ్మిషన్సు కల్పించాలని చెప్పారు నాన్ మైనారిటీస్‌కు కూడా అడ్మిషన్సు కల్పిస్తున్నాము. ఇంకా పెద్ద ఎత్తున ఇవ్వడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ప్రైవేట్ వాళ్ళ రికగ్నిషన్‌కు సంబంధించిన విషయంలో నా దగ్గరకు రావడం జరిగింది. అనేక సంస్థలకు యివ్వడం జరిగింది. నా నియోజక వర్గంలో బండ్లగూడెంలో ఒక విద్యా సంస్థకు కూడా రికగ్నిషన్ ఇవ్వడం జరిగింది. కరీంనగర్‌లో ఒక సంస్థవారికి కూడా యివ్వడం జరిగింది.

شری ابراهیم بن عبداللہ مسقطی - جناب اسپیکر صاحب انوارالعلوم کالج کے تعلق سے ابھی میرے معزز رکن یہ کہہ رہے تھے کہ اس کالج میں ڈونیشن لے رہے ہیں یہ غلط بات ہے اس کالج میں کوئی پیسے نہیں لے رہے ہیں - ایک طرف تو گورنمنٹ - رٹیز انسٹیٹیوشن کو کوئی مالی امداد نہیں دے رہی ہے پھر ہمارے بچے کہاں جاکر پڑھیں -

شری اے ... سریندرا - لئے تو کیا فرق پڑیگا -

شری ا... بن ... مسقطی - انوارالعلوم کالج میں کسی قسم کا بھی

## రాష్ట్రంలో మత్స్య పారిశ్రామిక సంఘములు

85—

*9395—శ్రీ టి. ఎస్. ఎల్. నాయకర్ (సంపర) :— పశుసంవర్ధక మరియు మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్ని మత్స్య పారిశ్రామిక సంఘములు ఉన్నవి;

(ఆ) మత్స్య పారిశ్రామికులు కానివారితో అనేక బూటకపు సంఘాల నమోదు జరుగుతున్న విషయం వాస్తవమేనా ?

(ఇ) బూటకపు సంఘాలను అరికట్టుటకై ప్రభుత్వం తీసికొన్న చర్యలేవి;

(ఈ) మత్స్య పారిశ్రామిక సంఘాలకు వేతన కార్యదర్శులను నియమించుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా ?

పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమ శాఖామంత్రి (శ్రీ రెడ్డి సత్యనారాయణ) :—

(అ) రాష్ట్రంలో 2431 మత్స్యకారుల సహకార సంఘాలు వున్నాయి.

(ఆ) కాదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఈ) అట్టి ప్రతిపాదనలేవి లేవు.

శ్రీ టి. ఎస్. ఎల్. నాయకర్ :— అధ్యక్షా, రాష్ట్రంలో మత్స్య పారిశ్రామిక సంఘాలకు ఏ ఏ గైడ్ లైన్స్ వున్నాయో తెలియపరచాలి. అయితే ఇతర కులాల వారు కూడా మత్స్య పారిశ్రామిక సంఘాలుగా ఏర్పడిన మాట వాస్తవమా ? మన మత్స్య పారిశ్రామికులలో ప్రెసిడెంట్స్ వున్నారు, వాళ్ళు ఇల్లిట్రేట్స్. వాళ్ళకు చదువు రాదు. అకౌంట్స్ వ్రాసేది రాదు. అందుచేత ఇతర రాష్ట్రాలలో మత్స్య పారిశ్రామిక సంఘాలకు పెయిడ్ సెక్రటరీలను వేసిన మాట వాస్తవమా ? అయితే మన రాష్ట్రంలో కూడా ఆ విధంగా పెయిడ్ సెక్రటరీలను వేసి ఈ సంఘాలను శక్తివంతంగా నడపడానికి పునఃపరిశీలన చేస్తారా ?

శ్రీ రెడ్డి సత్యనారాయణ :— ముఖ్యంగా ఈ మత్స్య, చేపలు పట్టే వృత్తి చేసుకొనే వారు సొసైటీలలో చేరడానికి మొట్టమొదట బైలాస్ ప్రకారంగా వారికి మాత్రం ఈ సంఘం పెట్టుకోడానికి అవకాశం వుంటుంది.

శ్రీ టి. ఎస్. ఎల్. నాయకర్ :— అడిగిన దానికి సమాధానం రాలేదు. ఏ ఏ గైడ్ లైన్స్ వున్నాయని అడిగాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ .— అధ్యక్షా, ఇప్పుడు మత్స్య పారిశ్రామికులు, ముఖ్యంగా ఆ వృత్తి చేసుకొనే వారికి మాత్రం అందులో సభ్యులుగా వుండడానికి అర్హత వుంటుంది. అయితే కులాల ప్రాతిపదిక కాదు. అదే గాకుండా బైలాస్ ప్రకారం ఏ ఏ గ్రామాలు అయితే ఆ పరిధిలోకి వచ్చినట్లు వారు నిర్ణయం తీసుకొంటారో, ఆ పరిధిలో ఏ కులాల వారు అయిన సరే చేపలు పట్టుకొనే వారిని సంఘంలో చేర్చుకోడానికి అవకాశం వుంటుంది.

## సంప్రదింపు కమిటీల సమావేశాలు

86—

*7967-ఇ— శ్రీమతి రాజానరమణి, శ్రీమతి పై. సీతాదేవి, శ్రీమతి వి. సరోజ, సర్వశ్రీ కె. ఆదెన్న, డి. నారాయణరావు .— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ప్రస్తుతం ఉన్న సంప్రదింపు కమిటీలు ఎన్ని ;

(ఆ) అవి ఏర్పడినప్పటినుండి ఎన్ని సమావేశాలు జరిగాయి ;

(ఇ) ఇందుకు సంబంధించి తీసికొన్న చర్య ఏమి ?

ముఖ్యమంత్రి తరపున (శ్రీ వసంత నాగేశ్వరరావు) :—

ఈ శాసన సభ్యులతో 1985 మే నెలలో రెండు సంవత్సరాల కాలపరిమితితో 15 శాఖీయ సలహా సంప్రదింపుల సంఘాలు ఏర్పాటు అయ్యాయి. ఆ కాల పరిమితి పూర్తి అయింది. ఆ 15 సంఘాలు 22 సార్లు సమావేశం అయినవి. ప్రతి

సంఘం రెండు సంవత్సరాలలో ఒకసారి అయినా సమావేశం అయినది. ఈ సంవత్సరం నుంచీ తిరిగి శాసన సభ్యులను కమిటీలో వేస్తాము. ఏ కమిటీలలో వుంటారో తెలియజేయమని సభ్యులందరికి లేఖలు ఆరుసార్లు వ్రాస్తే 118మంది శాసన సభ్యులు ఫలానాకమిటీలో వుంటామని లేఖలు వ్రాసారు ఇంకా 170, 180 మంది ఎం.ఎల్.ఎ.ల నుంచీ లేఖలు రావలసివుంది. నిన్న, ఈ వాళ 50 మంది సమాధానం యిచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా మన శాసనసభ సమావేశాలు ముగిసేలోగా సంసిద్ధతను తెలియజేస్తే వారిని సలహా సంప్రదింపుల కమిటీలో వేసి ఈ కమిటీ ఏర్పాటు పూర్తి చేయడం జరుగుతుందని ఈ సభకు హామీ యిస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— లెటర్స్ ఎవరి దగ్గర నుంచి వచ్చినాయో వాళ్ళను వేయవచ్చుగదా ?

( Interruption )

మిస్టర్ స్పీకర్ :— ఆందోళన ఎందుకు ?

( Interruption )

**Smt. Rajana** Ramani (Visakhapatnam-2) :— There is one submission. Let me be allowed to tell about the functioning of the Consultative Committees I am the Member of the Social welfare Consultative Committee. No meeting took place.

( Interruption )

Mr Speaker .— I will give opportunity to all the Members. With regard to Consultative Committees, the Members are complaining that the mettings are not conducted properly and the Consultative Committees are not functioning at all It is a serious matter. Let proper steps be taken.

శ్రీమతి రజనా రమణి .— 1985 వ సంవత్సరంలో ఈ కన్సల్టేటివ్ కమిటీలు ఏర్పాటు చేశామని మంత్రిగారు చెప్పారు. ఆ సంఘాలు 22 సార్లు సమావేశం అయ్యాయని చెబుతున్నారు. ఈ కమిటీలు సంవత్సరానికి ఇన్ని సార్లు సమావేశం కావాలనే నిబంధన వున్నదా ? నేను సోషల్ వెల్‌ఫేర్ కమిటీలో సభ్యురాలిగా వున్నాను. ఇంతవరకు ఆ కమిటీ సమావేశానికి నన్ను పిలవలేదు. కమిటీ సమావే-

శాలు జరిగాయి ఏవో సజెషన్స్ యిచ్చామంటున్నారు. అవన్నీ కూడా సచివాలయంలో తగిన చర్య తీసుకోబడుతున్నాయని చెబుతున్నారు కానీ ఇది వాస్తవానికి విరుద్ధంగా వున్నదని మనవిచేస్తున్నాను. నేను సోషల్ వెల్ఫేర్ కమిటీలో సభ్యురాలుగా వున్నా కూడా నన్ను పిలవక పోవడానికి కారణం ఏమిటి. ? ఇది చాలా ఆందోళన కరమైన విషయం. అంతేగాకుండా శాసనసభ్యులు ఈ కన్సల్టేటివ్ కమిటీ ద్వారా, ఏమయినా ఇబ్బందులు వుంటే ఆ సంబంధించిన శాఖకు ఆ సంఘాల ద్వారా, పరిష్కరించుకొనే అవకాశం కల్పించేందుకు ఈ విషయంలో సంపూర్ణమైన సమాచారం అందచేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 15 కమిటీలు వేయడం జరిగింది. అయితే ఈ కమిటీలు మూడు మాసాలకు ఒకసారి కన్నా ఎక్కువగా వేయకూడదని అన్నారు. కానీ ఎందు వలననో కొన్ని కమిటీలు రెండు సంవత్సరాలలో ఒకసారి మాత్రమే సమావేశమయ్యాయి. రికార్డ్స్, మినిట్స్ వున్నాయి. 4, 5 కమిటీలు మాత్రము ముఖ్యంగా ఆహారం, వ్యవసాయశాఖ, నాలుగుసార్లు సమావేశమయింది. వైద్య, ఆరోగ్య శాఖలు మూడు సార్లు, ఆర్థికశాఖ రెండు సార్లు, విద్యాశాఖ రెండు సార్లు, మిగతా అన్ని శాఖలకు సంబంధించి గౌరవ మంత్రులు ఒక్కొక్క సారి మాత్రం సమావేశం జరిపారు. ఇవి వాస్తవ విషయాలు. అయితే గత సంవత్సరం నుంచీ కమిటీలు లేవు. ఈ సంవత్సరం మేము గౌరవ శాసన సభ్యులను పేర్లు యివ్వమని అడగడం జరిగింది. ఈసారి మాత్రం కమిటీలన్నీ వారు అనుకొన్న ప్రకారమే జరుగుతాయి ఈ కమిటీలను ఈ సమావేశంలోనే పూర్తి చేస్తాము.

శ్రీమతి రజనా రమణి :— ఒకటే సారి జరిగాయని అడగడం లేదు

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఎవరయితే పేర్లు పంపారో వారికి పంపుతాము. పేర్లు యివ్వని వారిని లెటర్ వ్రాస్తాము. ఈసారి ఏర్పాటు చేసిన కమిటీలను ఎక్కువ సార్లు సమావేశం అయ్యేటట్లు నా సహచరులకు సూచనలు ఇస్తాను.

మిస్టర్ స్పీకర్ :— నా అభిప్రాయం ఏమంటే ఈ కన్సల్టేటివ్‌కమిటీలు సరిగా మీట్ కావడం లేదని, ఎఫెక్టివ్‌గా పని చేయడం లేదని నాకన్పిస్తున్నది. ఇలా వుంటే వుపయోగం ఏముంటుంది ? నేను అనేకసార్లు డైరెక్టుగా, ఇన్‌డైరెక్టుగా కూడా చెప్పడం జరిగింది. ఈరోజు సాయంత్రము మూడు గంటలకో, నాలుగు

గంటలకో అందరిని పిలవండి. వాళ్ళు పేర్లు ఇస్తారు. ఇండివిడ్యువల్ మెంబర్స్‌ను అడగండి. రెస్పెక్టివ్ పార్టీలను అడగండి.

The meetings should be held every three months.

ఇప్పుడు సెషన్ ఉంది కాబట్టి ఈ కమిటీలను వచ్చే నెలలోపల ఏర్పాటు చేయండి. మీ రూల్స్ ప్రకారం మూడు మాసములకు ఒకసారి కండక్టు చేయండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అలాగే సార్.

9-50 మిస్టర్ స్పీకర్ :— ప్రశ్న 87 (9670) ను వాయిదా వేస్తున్నాను.

## వరినాటే యంత్రం

88—

*8986—శ్రీ ఎ. మాధవరెడ్డి (భోనగిర్) :— వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) విద్యుచ్ఛక్తితోను, చేతితోను నడపటానికి వీలయ్యే వరినాటే యంత్రం ఆదిరూపాన్ని (ప్రొటోటైప్) ఎ. పి. ఎ. యు. అభివృద్ధి చేసిన విషయం వాస్తవమేనా,

(ఆ) వాటిని వాణిజ్య పరంగా ఉపయోగించడానికై పొలాలలో ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆంధ్రప్రదేశ వ్యవసాయ విశ్వవిద్యాలయంవారు వరి నాట్లువేసే యంత్రాలు రెంటిని సాంకేతిక నిపుణులతో తయారుచేయించడం జరిగింది. ఒకటి పవర్ టిల్లర్, రెండవది మ్యాన్ పవర్‌తో నడిచేది. పవర్ టిల్లర్ ఖరీదు 25 వేలు, ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు 5 వేలు ఖర్చు అవుతుంది. 200 సెంటీమీటర్స్ తేడాతో 7 చాళ్లు వేస్తారు. ఇందులో 10 పర్సంటు వరకూ గ్యాప్ వుండి, 90 పర్సంట్ బాగానే వుంటుంది. 125 కిలోల బరువు వుంటుంది, హెక్టారుకు ఖర్చు 150 రూపాయలు అవుతుంది. మ్యాన్ పవర్ దానికి ఇద్దరు

మనుష్యులు అవసరం. రోజుకు ఎకరంలో నాట్లు వేయవచ్చు. దాని ఖర్చు 2500 అవుతుంది. వ్యవసాయ రంగంలో ధరలు పెరగడం వల్ల దానిని తగ్గించాలనే దృష్టితో ఎగ్రికల్చరల్ యూనివర్శిటీవారు వీటిని కనిపెట్టారు. వీటి టెస్టింగ్ పూర్తి అయి డిమాన్‌స్ట్రేషన్ స్టేజిలో వుంది. వచ్చే సంవత్సరం నుండి కమ్మర్షియల్ పర్పస్ కోసం ఉపయోగించటానికి యాగ్రో సంస్థద్వారా ఏర్పాటు జరుగుతున్నది.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— ఏ సంస్థద్వారా సప్లయి చేయడం జరుగుతున్నది? ఈ యంత్రాలను సబ్సిడీ రేటుపై ఇచ్చే ప్రతిపాదన ఉన్నదా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— టెస్టింగ్ పూర్తయి డిమాన్‌స్ట్రేషన్ స్టేజిలో వుంది, యాగ్రో ఇండస్ట్రీస్ ద్వారా తయారు చేయించి అమ్మకం చేయించడం జరుగుతుంది. మన రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ముఖ్యంగా విజయనగరం, ప్రకాశం, అనంతపురం, కర్నూలు, మెహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డిజిల్లాలలో 13 లక్షలు రాష్ట్రప్రభుత్వం, 13 లక్షలు కేంద్రప్రభుత్వం ఇస్తూ స్మాల్ ఫార్మర్స్‌కు 25 పర్సంట్, మార్జినల్ ఫార్మర్స్‌కు 30 పర్సంట్, ఎస్. టి. లకు 50 పర్సంట్ సబ్సిడీకి ఇచ్చే విధంగా యాగ్రోవారి ద్వారా తయారుచేయించడానికి ప్రయత్నిస్తున్నాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— కొన్ని జిల్లాలకే కాక అన్ని జిల్లాలకు వర్తింపచేయాలని కోరుతున్నాను.

## ప్రొద్దుటూరు సహకార సూపర్ బజార్‌పై ఫిర్యాదులు

89—

*8738 — శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :— సహకారశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ప్రొద్దుటూరు సహకార సూపర్ బజార్ పనిచేయు తీరు మరియు నిధుల అపహరణ గూర్చి ప్రభుత్వానికి, సహకార శాఖకు అనేక ఫిర్యాదులు అందినవా;

(ఆ) అయినచో అందుపై తీసికొన్న చర్య ఏమి?

సహకార శాఖామంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు) :—

(అ) అవునండీ.

(ఆ) 1964 ఆంధ్రప్రదేశ సహకార సంఘాల చట్టంలోని 51 వ విభాగం క్రింద కడప జిల్లా సహకార సంఘం అధికారి విచారణకు ఉత్తర్వు చేసారు. సేల్స్‌మెన్ శ్రీ పి. చలపతిరెడ్డి, శ్రీ వి. పాపయ్యలతో పాటు మేనేజింగు డైరెక్టరు శ్రీ ఆర్. నీలకంటరెడ్డి, సహకార శాఖ సబ్ రిజిష్ట్రారు అప్పటి ప్రెసిడెంటు శ్రీ జి. వి. సుబ్బారెడ్డి, దీనికి బాధ్యులని విచారణాధికారి తన నివేదికలో పేర్కొన్నారు. యిద్దరు సేల్స్ మెన్లను అధికారమునుండి బర్తరఫ్ చేయడము అయినది. ప్రెసిడెంటు, మానేజింగు డైరెక్టరుపైన చర్య తీసుకొనబడుచున్నది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— సేల్స్ మ్యాన్ చిన్నవాడు కాబట్టి బర్తరఫ్ చేశారు. మరి పెద్దవారిని ఎందుకు వదిలిపెట్టారు ? చర్య తీసుకొనబడుచున్నది అంటే ఎప్పుడు తీసుకుంటారు ? అసలు తీసుకోవాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వున్నదా ? ఎంత మొత్తం మిస్ ఎప్రొప్రియేట్ అయింది ?

శ్రీ ఎన్. యతిరాజారావు :— మిస్ ఎప్రొప్రియేషన్ కన్నా దీనిలో బ్లాక్ మార్కెట్ జరిగిందనే అరోపణ వచ్చింది బియ్యం 177 రూపాయలకు కాని 183 రూపాయలకు ఫైయిర్ ప్రైస్ షాప్సుకు అమ్మటం జరిగింది ఇది 1980 సంవత్సరంలో జరిగింది. సేల్స్‌మెన్ 300 క్వింటాల్స్‌ను బ్లాకు మార్కెటులో అమ్ముకున్నారు. పర్చేజ్ వాల్యూ 53,205 రూపాయలు. దానిని రెమిట్ చేశారు.

ఉ॥ 10-00 26-6-1980 నుండి 30-6-1980 వరకూ ఒక్క వారంలో ఈ ట్రాన్సాక్షన్ జరిగింది టెంపొరరీ మిస్ ఎప్రొప్రియేషన్ జరిగిందని సొసైటీవారే సేల్స్‌మెన్‌నుఉద్యోగంనుండి తీసివేశారు. అయితే యిప్పుడు ప్రెసిడెంటు లేడు. యం. డి. డిపార్టుమెంటల్ ఆఫీసరు — సి. ఎస్. అర్. గాబట్టి ఆయనమీద సి. సి రూల్సు క్రింద యాక్షను తీసుకోవడం జరిగింది. ఆ రిపోర్టు కమీషనరు వద్దకు రావడం జరిగింది. ఈమధ్యన అతనిని సస్పెన్షన్‌లో పెట్టడం జరిగింది కలెక్టరుకు అధికారాలు లేవని డి. సి. ఎ. ఓ. కు వ్రాయడంవల్ల, అర్. సి. ఎస్, డీనోవో ఎంక్వయిరీ చేయించి చర్య తీసుకోవడం జరుగుతుంది. ప్రాసిక్యూషన్‌కు కూడ ఆర్డరు వేయటం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :— ప్రశ్న నెం. 90 (*7572) వాయిదా వేయుడమైనది.

23-7-88 వ తేదీన వాయిదా వేయబడినది

## బాక్సైటు నిక్షేపాలు

8—

*8869—శ్రీ బషీరుద్దీన్ బాబూఖాన్ (బోధన) :— న్యాయ, గనుల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) విశాఖపట్నం జిల్లాలో భారీ ఎత్తున బాక్సైటు నిక్షేపాలు వెలికి తీయకుండా వున్నవా; అయినచో, అందుగూర్చిన వివరము లేవి;

(ఆ) ఈ నిక్షేపాలను వెలికి తీయుటకై భారత ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన అపరిష్కృతంగా నున్నదా ;

(ఇ) ఈ ఖనిజమును వినియోగించుకొనుటకు ప్రభుత్వం వద్దనున్న ప్రతిపాదన లేవి ?

న్యాయ, గనుల శాఖ మంత్రి (శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్) :—

(అ) అవునండీ. విశాఖపట్నం జిల్లాలోని సప్పర్ల, జెర్రెలగూడెం, మొదలయిన చోట చింతపల్లి ప్రాంతంలోని బ్లాకులలో సుమారు 620 మిలియను టన్నుల బాక్సైటు నిక్షేపాలు ఉన్నట్లు ఎర్వాస్తులో కనుగొనడం జరిగింది.

(ఆ) అవునండీ. విశాఖపట్నం జిల్లాలో కె. డి. పేట వద్ద బాక్సైటు ప్రాజెక్టును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగులో ఉంది.

(ఇ) దేశంలోని పరిశ్రమల అవసరాలను తీర్చడానికి, ఎగుమతులు చేయడానికి బాక్సైటు నిక్షేపాలను వెలికి తీయడానికి ఆంధ్రప్రదేశ్ ఖనిజాల అభివృద్ధి సంస్థ చేసిన ప్రతిపాదనలు పెండింగులో ఉన్నాయి.

# స్వల్ప వ్యవధి ప్రశ్నలు — వ్రాతపూర్వ సమాధానములు

## వరంగల్ జిల్లా కొత్తగూడెంలోని సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు నిధుల విడుదల

### 90—ఎ

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 10071 — ఎఫ్ శ్రీ ఎం. ఓంకార్, శ్రీ సి.హెచ్ రాజేశ్వరరావు, (సిరిసిల్ల) శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు, (మెట్‌పల్లి).

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ దిగువ సమాచారం తెలియచేస్తారా ?

(అ) వరంగల్లు జిల్లా కొత్తగూడెం మండలంలో కొత్తగూడెం వద్ద గల సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు గత 8 మాసములుగా నిధుల విడుదల కాని మాట నిజమేనా ? అయితే అందుకు గల కారణాలేమిటి?

(ఆ) నిధుల కొరత కారణంగా చెల్లించవలసిన రూ. 40,000/— లు విలువ చేసే బిల్లులు నిలిచిపోయాయనీ ఆ పాఠశాల మూతపడవచ్చుననే మాట కూడా నిజమేనా ?

(ఇ) నిధులు ఎప్పుడు విడుదల చేయడం జరుగుతూంది ?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి) :—

(అ) కాదండి డిసెంబర్, 1987 లో ఆహారము మరియు యితర ఖర్చుల క్రింది రూ. 3,241—50 లు విడుదల చేయబడినవి. ఏప్రిల్ 1988 లో రూ. 12,155—50 లున్ను మరియు అదనంగా జూలై, 1988 లో రూ. 12,155—50 లున్ను జీతములు ఆహారము మరియు ఇతర ఖర్చుల క్రింద విడుదల చేయడమైనది.

(ఆ) రూ. 41,703—15 లు మేరకి బిల్లులు పెండింగులో వున్నాయి.

(ఇ) ఈ నెలాఖరులోగా పై మొత్తాన్ని విడుదల చేయడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ యం. ఓంకార్ :— ఈ నెలాఖరులోగా పెండింగ్‌లో వున్న బిల్లుల మొత్తాన్ని విడుదల చేస్తామని మంత్రిగారు హామీ యిచ్చారు, సంతోషము. ఇక్కడ ఒక విషయం అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. నేను ఆ హాస్టలు వద్దకు వెళ్ళి నప్పుడు బిల్లులు యిచ్చినవారు - దాదాపు దీవాళా తీసి చెప్పకుండా యింటినుండి పారి పోయే వాడిని మధ్యలో పట్టుకొని ప.త్ చేసిన విధంగా - అక్కడి పంతుళ్ళను పజిత్ చేయడం చూశాను. కూరగాయలు యిచ్చినవారు, పాలు పెరుగు యిచ్చినవారు, సరుకులు యిచ్చినవారు వెంటబడ్డారు చెంపాక్‌లో అదే పరిస్థితి వుంది. ఇది ములుగు నియోజక వర్గములో వుంది. మంత్రిగారిని కోరేది - తాము అన్న మాట ప్రకారము యీ నెలాఖరులోగా మొత్తం బకాయ బిల్లులను చెల్లించండి. ఆ తరువాత రెగ్యులర్‌గా అందేట్లు చేయండి, స్కూల్ మూలపడకుండా చూస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి .— స్కూల్ మూలపడకుండా వుంటుందని హామీ యిస్తున్నాను. పెండింగ్ బిల్లులు అన్నీ యీ నెలాఖరులోగా యివ్వడం జరుగుతుంది.

శ్రీ వి శ్రీరాములు :— ఈ ఆశ్రమ పాఠశాలలకు సంబంధించి ఒక వరంగల్, కొత్తగూడెములో విషయములోనే కాదు, మిగతా చోట్ల కూడ బిల్లులను టైములో యివ్వకపోవడం వల్ల పిల్లలు అనేక రకాల యిబ్బందులు పడుతున్నారు. ఇదేదో పెద్ద కాంట్రాక్టు కాదు, కోట్ల రూపాయలు కావు. ఎస్. సి. హాస్టలు పిల్లలకు సంబంధించిన బిల్లు. ఖర్చు అయిన నెల లోపల యిప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి .— వేరే ఆశ్రమ పాఠశాలలో బిల్లులు పెండింగ్‌లో లేవు. కేవలం యీ ఒక్క ఆశ్రమ పాఠశాలలోనే బిల్లులను పెండింగులో వుంచటం జరిగింది. అక్కడ కూడా ఎకామొడేషను 50 అయినట్లయితే, ఎక్‌స్ట్రా తీసుకున్న కారణం చేత బిల్లులు పెండింగులో వున్నవి. మిగతా చోట్ల పెండింగులో లేవు.

శ్రీ వి. శ్రీరాములు :— ఉన్న చోట్ల అయినా ఒక్క నెలలో యిచ్చేట్లు చూడండి

శ్రీమతి కె. ప్రతిభాభారతి .— వేరే చోట్ల పెండింగులో లేవు.

మిస్టర్ స్పీకర్ :— స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు ముగిసినవి.

## సమాచారము నిమిత్తం కోరిన అంశం

ఒక అంశం ఒక కమీషన్ నుండి మరొక కమీషన్‌కు బదిలీ చేయుట: శ్రీ వేణుగోపాలాచారిగారి లేఖ గురించి.

Sri D K. Samarasimha Reddy — Exactly, one year before, i. e on 4th August, 1987, I have raised an issue before this House సరిగా ఒక సంవత్సరము క్రితము 4 ఆగష్టు నాడు యిక్కడ అవినీతి సమస్యపైన చర్చ వచ్చినప్పుడు ఒక క్వశ్చన్ సందర్భములో ఒక శాసన సభ్యుడు వ్రాసిన లేఖను నేను సభలో ప్రొడ్యూస్ చేయడం, దానిమీద సభలో కొంత చర్చ జరగడం, తదుపరి దానిని తమ అధీనము లోకి అందించమని నన్ను కోరడం, తమ అధీనములోకి వుత్తరాన్ని యివ్వడం జరిగింది. ఇదే సభలో అప్పటి రెవిన్యూ శాఖామాత్యులు జవాబు చెబుతూ — ప్రతిపక్ష సభ్యులందరు సుప్రీంకోర్టు సిటింగ్ జడ్జిచేత ఎంక్వయిరీ చేయించమని అడిగినా, హైకోర్టు సిటింగ్ జడ్జిచేత చేయిస్తామని చెప్పడం జరిగింది. తరువాత ఆరు మాసాలు అయింది. ఎలాంటి ఎంక్వయిరీ వేయలేదు. తదుపరి జస్టిస్ హెచ్. అనంత నారాయణ అయ్యర్ గారిచేత కమీషను ఆఫ్ ఎంక్వయిరీ యాక్టు క్రింద ఒక కమీషను వేయడం జరిగింది. వేసిన తరువాత ఎలాంటి విచారణ జరగక ముందే అగర్వాల్ కమీషన్ అని యింకొక కమీషన్‌ను వేసి . Later, another Commission with Justice T L N Reddy was appointed. Under the Commission of Enquiry Act once a Commission is appointed, the matter cannot be transferred from that Commission to another Commission, by issurance of another G O In this connection, I have given a Privilege Motion Hence, I request the Hon Speaker to take up my Privilege Motion.

Sri Nallapareddi Sreenivasulu Reddy (Kovvur) :— Sir, I have also given a Privilege Motion on the same subject That may kindly be considered and taken up for further action. నేను ఆరోజు రెవిన్యూ మంత్రిగా ముఖ్యమంత్రిగారి తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున వేణుగోపాలాచారి గారు వ్రాసినట్లు చెప్పబడిన ఉత్తరముపైన జవాబు చెబుతూ జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకున్నాను. కాని ముఖ్యమంత్రిగారు నన్ను మంత్రిపదవి నుండి తీసివేసిన

తరువాత అగర్‌వాల్ కమీషనుకు - అది కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్టు క్రింద వచ్చింది. జ్యుడిషియల్ ఎంక్వయిరీ క్రింద రాదు — ఆ విషయాన్ని మార్క్ చేశారు, తమ అల్లుడు చంద్రబాబుగారి విషయములో — దానికి కోర్టు స్టే యిస్తే అయ్యాక్ అని హైకోర్టు జడ్జిచేత జ్యుడిషియల్ ఎంక్వయిరీ అని వేసి దానిని రద్దు చేశారు. ఇప్పుడు ఇంకెవరినో వేశామంటున్నారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ బై సిటింగ్ జడ్జి వేయకుండా, నేను ముఖ్యమంత్రివరి తరఫున యిచ్చిన ఎస్యూరెన్సుకు భిన్నంగా నడచుకొని కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్టు క్రింద అగర్‌వాల్ కమీషనుకు రెఫర్ చేయడం తప్పకుండా బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రిందకు వస్తుంది. రూల్సు 148 నుండి 154 వరకు దయచేసి చూచి వుంటారు మీరు దీనిని ప్రివిలెజెస్ కమిటీకి అయినా రెఫర్ చేయమండి అని రిక్వెస్ట్ చేస్తున్నాను. It is a clear case of breach of privilege by the Hon Chief Minister Sri N, T. Rama Rao

Mr. Speaker — Mr. Sreenivasul Reddi and Mr Samara Simha Reddi, I am to inform you that non-implementation of the assurance cannot attract the provision of the breach of privilege It is a well known fact As I have rejected the Privilege Motion of yours, there are several other Ways for raising this matter You can move any other motion for my consideration As far as this Privilege Motion is concerned, it does not attract the provisions of the Privilege Motion. For the benefit of the House I will read out certain portions from Kaul and Shakder's Book on Parliamentary practice. At page 237, it reads like this on non implementation of the assurance. It is in 2nd para:

"Non implementation of an assurance given by a Minister on the floor of the House is neither a breach of privilege nor a contempt of the House for the process of implementation of a policy matter is conditional on a number of factors contributing to such a policy. In the "import licenses case", the Speaker inter alia ruled that the House has various remedies *available to it to call the* Government to account and secure compliance with its directions but inadequate compliance of an assurance or delay in its fulfilment will not constitute a breach of privilege."

10-10

Now, the Privilege Motion is rejected and you can give another notice. I have not closed I am still having open mind' If you give a notice within the rules, I will consider it.

Sri Nallapa Reddy Sreenivasul Reddy .— This is a case of violation, Sir నాన్ ఇంప్లిమెంటేషను కాదు, అయన జుడీషియల్ ఎంక్వయిరీ చేయకుండా అగర్వాల్ ఎంక్వయిరీ వేశారు. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్టు క్రింద వారు ఒక కమిషనుకు రిఫర్ చేశారు.

There was a letter written by Sri Venugopala Chary Where is that letter ? In whose custody is that letter ?
ఆ లెటరు ఎక్కడుందో తెలియదు. ఆ లెటరు మీద తనే సంతకం పెట్టినట్లు, కంటెంట్సు మాత్రం తనవి కావని శ్రీ వేణుగోపాలాచారి నా దగ్గర చెప్పాడు ఇప్పుడు ఆ లెటరు ఎవరి కష్టడీలో ఉంది ? అది ఏమైపోయింది ?

Mr Speaker —You have put the question in the presence of all the Members of the House Now, I am telling that the letter is with the Secretary of the Assembly, You need not worry about the safety

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు . — అధ్యక్షా, ఆనాడు శ్రీ వేణుగోపాలాచారి గారు వ్రాసిందని చెప్పబడుతున్న 'లేఖను శ్రీ సమరసింహారెడ్డిగారు చదివారు. చదివిన తరువాత ఆ సభ్యుడిని మీ దగ్గరకు పిలిపించుకొని ఆ లేఖను వెరిఫై చేయించారు. ఆ సభ్యునికి ఎంత హ్యుమిలేషను జరిగిందో మనం వేరే చెప్పవలసిన అవసరం లేదు. అప్పటినుంచి ఇంతవరకు దానిమీద ఎటువంటి చర్య తీసుకోలేదు. On my request, you are pleased to take custody of the letter.
కాని ఆ లెటరు ఏమైపోయింది ? ఆ లెటరు మీ కస్టడీలో ఉండగా ఎంక్వయిరీ చేస్తున్నారు. ఆ లెటర్ మీ కస్టడీలో ఉండగా ఎంక్వయిరీ చేసే అధికారం ఉందా ? మీరు దానిమీద చర్య తీసుకోవాలి.

Otherwise, you can return that letter to Mr D K Samarasimha Reddy and the burden of proof lies on him, Now, I request the Hon. Speaker to initiate some proceedings on this and let the letter be given back to Mr D. K. Samarasimha Reddy,

Mr Speaker :— The Government has already moved the matter and one Commission was appointed Subsequently, another Commission was appointed. And if the representation is brought to my notice, I will look into the matter and see what steps are necessary to be taken in this regard.

( Interruption )

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా. ఆరోజు సభలో జరిగిన చర్చ గురించి నేను మళ్ళీ రిపీట్ చేయను An assurance was categorically given by the then Revenue Minister that the matter will be enquired into by the sitting Judge of the Supreme Court. There is violation of Assurance ప్రివిలేజ్ కమిటీకి పంపించండని మీరు అన్నారు. అది వేరే విషయం, దానిని గురించి ఆలోచిద్దాము. ఇప్పుడు కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్టు క్రింద రిటైర్డు జడ్జిని అప్పాయింటు చేయడం జరిగింది. By another G. O., the subject matter was transferred to another Commission, which tantamounts to breach of privilege.

Mr. Speaker :— I have already said that I have an open mind If you want you can move another motion and I will consider and admit. When I say, you should follow it.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఆల్ రెడీ రిజెక్టెడ్ అని అన్నారు మీరు,

Mr. Speaker :— You please give a motion.

## సభాకార్యక్రమము

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :— అధ్యక్షా, నిన్న సికింద్రాబాదులో బట్టల వ్యాపారస్థులమీద పోలీసులు తీవ్రంగా లాఠీచార్జీచేసి వారిని హింసించిన సంఘటనలు మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన ఎస్యూరెన్సుకు భిన్నంగా అధికారులు వెళ్ళి వారిమీద దమనకాండ చేశారు.

Mr Speaker — You move a Motion inthat regard.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి .— నేను కారింగు అటెన్షను మోషను ఇచ్చాను.

Mr. Speaker :— Then, I will consider that

Sri A. Dharma Rao (Duggirala) .— Under rule 161, I have given a notice, Sir. with regard to rules placed in the House in G. O Ms. No, 642, G. A. D, dt. 19th December, 1987. It relates to Rs. 7 lakhs expenditure incurred on the House of our Chief Minister Sri N T. Rama Rao during the year 1984. This rule was made with retrospective effect in order to legalise the illegal expenditure incurred on the private house of the Chief Minister from the Govt exchequer

Mr. Speaker :— It is under serious consideration. If you want to make any submission, you can come to my Chambers and I will consider it.

Sri A Dharma Rao :— When the Chief Minister will fix up time for this, Sir ? When it will come, Sir ?

Mr Speaker :— That will be decided in B A. C.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :— అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో వరి నారుమళ్ళకు తెగులు వచ్చింది. నారుమళ్లు పోయాయి. ఈ విషయము ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావాలని నోటీసు ఇచ్చాము.

Mr Speaker .— I will consider it. Let us now take up the matter under Rule 304.

## రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము

కృష్ణాజిల్లాలో కొన్ని చోట్ల బస్సురూట్ల జాతీయాకరణకు, చాగల్లు, రామా మరియు ఏ పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీ మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలనుగూర్చి.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ.పి మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకుసంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలనుగూర్చి

శ్రీ పెల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :— నేను కొన్ని ఆరోపణలు చేశాను. ఉ॥ 10-2 తరువాత పద్మనాభంగారు పురుషోత్తం గారి గురించి కూడా చెప్పి ఉన్నారు. దాని గురించి యిందులో లేదు. చాగల్లు గురించి చేసినటువంటి అభియోగాలు అన్నింటి గురించి యిప్పుడు చర్చించాలి.

మిస్టరు స్పీకరు .— విద్యాసాగరరావు గారూ, మాట్లాడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం గారు

డాక్టరు వై. యస్. రాజశేఖరరెడ్డి .— యిక్కడ లిస్టు ఏదైతే యిచ్చారో అది తప్పుగా వచ్చింది. ముందు నేను యిచ్చాను నోటీసు. నా పేరు ముందు ఉండాలి.

Mr. Speaker — I am not saying whatever you say is not correct You may verify record. Sri Ch. Vidyasagar Rao, Notice, (u/r 304) was received first, I am very particular about this matter of 'precedence'.
మీరు కూడా వెరిఫై చేసుకోండి. నేను వెరిఫై చేసే మాట్లాడుతున్నాను విద్యాసాగరరావు గారి దగ్గర నుంచి 23-7-1988 నాడు నోటీసు రిసీవ్ అయినట్లు ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, ముద్రగడ పద్మనాభంగారు మాజీమంత్రి. వారిని అందరూ గౌరవించేవారు. అందరికన్నా ఎక్కువగా ముఖ్యమంత్రిగారు కూడా బాగా గౌరవించేవారు. పద్మనాభం గారిని వారి సహచరులుగా ఉండే మంత్రులు చాలామంది వారు చాలా అనెస్ట్ అని బాహాటముగా చెప్పడం జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :— సంబంధించిన ఫైల్ చూస్తారు కదా.. ఇంక దీని మీద చర్చ ఎందుకు ? ఫయిల్ చూడమనండి.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు. చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణంనుగూర్చి

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు .— పద్మనాభంగారు వారి మంత్రి పదవికి, శాసనసభ్యత్వానికి రాజీనామా చేసిన తరువాత వారు కొన్ని అభియోగాలు చేశారు. చేసిన అభియోగాలలో చాగల్లులోని ప్రభుత్వ డిస్టిలరీ, శ్రీరామా డిస్టిలరీ, ఆంధ్ర ప్రదేశ్ మెట్ ఇంజనీరింగు ప్రయివేటు లిమిటెడ్‌ను సంబంధించి ఏ. పి. యస్. ఆర్. టి. సి కి సంబంధించి ముఖ్యమంత్రిగారిపై తీవ్రమైన అభియోగాలను చేశారు. శ్రీనివాసుల్‌రెడ్డి గారు పురుషోత్తం గారి గురించి చెప్పారు. అది ఈ సిస్టులో లేదు. తెలుగుదేశం కాంగ్రెసు ప్రభుత్వం కన్నా పరిశుద్ధమైన పరిపాలన అందిస్తామని ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చిన దృష్ట్యా, దీని మీద వారు సరియైన వివరణ యివ్వవలసిన గురుతరమైన బాధ్యత, నైతిక బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందని నేను భావిస్తున్నాను. మొదటి అభియోగానికి సంబంధించి చాగల్లు విషయం ఆలోచించి నట్లయితే అది అభియోగంగా భావిస్తున్నాను. దీని విషయం గురించి యిదివరలో శాసనసభలో చర్చకు రావడం జరిగింది ముఖ్యమంత్రిగారి బంధువులకు దీనికి సంబంధం ఉందని అరోజున చర్చకురావడం జరిగింది అనాడు ముఖ్యమంత్రిగారు బంధువులకుసంబంధమున్నంత మాత్రాన నాకు బాధ్యతలేదు అనిస్పష్టముగా చెప్పారు. నేను మా పార్టీ పరంగా తెలియచేసేది ఏమిటంటే బంధువులకు దానితో సంబంధముంటే ఉండవచ్చు. ప్రభుత్వము మీద డైరక్టుగా బాధ్యత పెట్టడానికి సిద్ధముగా లేను. ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేసి ఉంటే ఆ వివరణ తెలియచేయవలసి ఉంటుంది. చాగల్లు ఫ్యాక్టరీని జయపూరు షుగర్స్ వారికి అమ్మే ప్రతిపాదన లేదని, అమ్మే సమస్యగాని, ఆలోచన గాని లేదని అనాడు సభలో మాజీమంత్రి పద్మనాభంగారు స్పష్టముగా చెప్పారు. చాగల్లు ఇండస్ట్రి వారికి ఎందుకు అమ్మకూడదో దాని మీద నోట్ పెట్టవలసిందిగా ముఖ్యమంత్రిగారు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటును కోరడం ఆ ఫయిల్ సర్కులేట్ [illegible], ఒక విషయం వచ్చినది అసెంబ్లీలో చర్చకు వచ్చినది చాగల్లు డిస్టలరీస్ మీద సావధాన తీర్మాన రూపములో. నేను నరేంద్రగారు ప్రవేశపెట్టాము ఆ తీర్మానాన్ని. అప్పుడు దీనిని అమ్మడం లేదని మంత్రిగారు సభలో చెప్పడం జరిగింది. అప్పుడు బోర్డు ఆఫ్ డైరక్టర్సు లిస్టు అడిగాము. చర్చ జరిగిన రెండు రోజుల తరువాత ఆ లిస్టు పద్మనాభం గారు సభలో పెట్టడం జరిగింది. అమ్మవద్దని చెప్పిన తరువాత ఎందుకు అమ్మకూడదో దానికి నోట్ పెట్టవలసిందిగా · ముఖ్య

మంత్రిగారు స్వయంగా ఎందుకు కోరారు అనే అంశము తెలపవలసి ఉంది. ఆ ఫయిల్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు సర్క్యులేట్ చేసినారు. ఆ అంశము తెలపవలసి ఉంది. దీనికి ప్రభుత్వ పరంగా జవాబు యివ్వవలసి ఉంది

ఇక రెండవ విషయం - మెట్ ఇంజనీరింగు ప్రయివేటు లిమిటెడ్‌కు సంబంధించినటువంటి విషయం యిది పరాసచెర్వులో ఉంది యిది సీతారామయ్యగారిది. ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం అధ్యక్షులుగా ఉన్నారు. ఈ డిస్టిలరీ మీద డెప్యూటీ కమీషనరు ఆఫ్ ఎక్సైజు 250 మెట్రిక్ టన్నులు మొలాసిస్ ఆ ఫ్యాక్టరీ మీద రెయిడ్ చేసి పట్టుకోవడం జరిగింది దొంగచాటుగా మొలాసిస్ అమ్ముతున్నారని తెలిసి ఆ ఫ్యాక్టరీ మీద రెయిడ్ చేయడం జరిగింది. వారిని ఎంక్వైరీ చేయకుండా ఉన్నటువంటి డెప్యూటీ కమీషనరును ట్రాన్స్‌ఫరు చేశారు అది కొంత ప్రభుత్వము యిందులో ఫేవరు చేసినట్లుగా ఉంది. ఆ అభియోగం ఉంది

ఇక మూడవ విషయం, శ్రీ రామా డిస్టిలరీస్‌కు వచ్చినప్పుడు దీనిని ఎస్టాబ్లిష్ చేయడంలో చాలా కష్టముతో, ఎంతో డబ్బు ఖర్చుపెట్టి, ఉన్నటువంటి బంగారం అమ్ముకుని స్థాపించారు

The alleqation is th it the Government deliberately refused licence on one pretext or the other, to force this management to sell away the distillery to parsons of the choice of Government.

ప్రభుత్వము వీరికి లైసెన్సు రెన్యూ చేయమన్నారు. హైకోర్టులో కేసు నడపడం ఆ తరువాత సుప్రీం కోర్టుకు పోవడం సుప్రీంకోర్టు అన్నీ వివరంగా విన్న తరువాత ఒక రూపాయి ప్రభుత్వం మీద జుర్మానా వేస్తూ వారికి లైసెన్సు యివ్వవలసిందిగా ప్రభుత్వానికి డైరక్షను యివ్వడం జరిగింది. ప్రభుత్వం లైసెన్సు యిచ్చినట్లు తెలిసింది. ట్రైల్ జరిగింది.

the intention of the Government was to purchase this Factory.

ఆ ఉద్దేశ్యంతో రామా డిస్టిలరీస్ మీద రెయిడ్ చేసి 11 మెట్రిక్ టన్నులు మొలాసిస్ డి. యస్. పి. గారు పట్టుకుని ఫ్యాక్టరీని క్లోజ్ చేశారు. అదే మెట్ ఇంజనీరింగు

విషయం వచ్చినప్పుడు అక్కడ 250 మెట్రిక్ టన్నులు పట్టుకుంటే ఆ ఆఫీసరును ట్రాన్సుఫరు చేయడం జరిగింది. అంతకన్నా తక్కువ మొలాసిస్ పట్టుకున్న శ్రీ రామా డిస్టిలరీస్‌ను క్లోజ్ చేయడం జరిగింది.

Ultimately to sell away the distillery to a person who is nearer to the persons is power

10-30 మరల, ఈ రామా డిస్టిల్లరీస్‌ను కొన్ని కోట్లకు అమ్ముకొన్నారు. ఎవరికి అమ్ముకొన్నారంటే, జయపూర్ షుగర్స్ అని ఎవరయితే వున్నారో, వారే ఒక సిస్టర్ ఆర్గనైజేషన్‌గా కోట్ చేసారు. ఆ సిస్టర్ ఆర్గనైజేషన్ వారే ఈ రామా డిస్టలరీస్‌ను కొన్నారు. ఇందులో, ప్రభుత్వములో ముఖ్యంగా ముఖ్యమంత్రి గారికి సంబంధించిన వ్యక్తులు కొన్నారు అని ఈ అభియోగంలో వుంది. దాన్ని క్లియర్ చేయాలి. హైకోర్టులో ద్రోణంరాజుగారు కొన్ని అభియోగాలు చేస్తే అందులో కొన్ని రుజువయ్యాయి. ప్రయిమాఫేసి ఎస్టాబ్లిష్ అయిన కేసులు కొన్ని వున్నాయి. కార్డ్‌లెస్ టెలిఫోన్స్ సంస్థ ఏదయితే ప్రభుత్వము — ఏ సంస్థకయితే యివ్వజూపినదో, దానిపై అభియోగాన్ని వారు ప్రయిమాఫేస్‌గా తీసుకొన్నారు. ఆ సంస్థకు చెందినవాలే ఈ రామా డిస్టిల్లరీస్‌ను కొన్నారనే అభియోగం వుంది.

ఎ. పి. ఎస్. ఆర్. టి. సి వారు చాలా రూట్సు నేషనలైజ్ చేశారు. అయితే విజయవాడలో డొంకరూట్లను నేషనలైజ్ చేయడంతో ప్రభుత్వము — ముఖ్యమంత్రి గారే కానివ్వండి, వారికి తెలిసిన సహచరులే కానివ్వండి, పద్మనాభంగారి వద్దకు వెళ్ళి వత్తిడిచేసి, కృష్ణా జిల్లాలో నేషనలైజేషన్ కాకుండా చేశారు అని ఒక అభియోగం. అది తమరికి కూడా తెలుసు. ఈ ప్రయివేటు బస్సులు తిరగడం వల్లనే రాఘవేంద్ర రావుగారు చనిపోవడం. అక్కడ నేషనలైజేషన్ చేయకపోవడానికి కారణం ఏమి ? ప్రభుత్వము స్పష్టమైన ప్రకటన చేయాలి. డొంక రూట్లు — చాలా డాంబర్ రోడ్లు చాలా చక్కగా వున్నాయి. ఆర్. టి. సి. బస్సులు నడపవచ్చు. జిల్లాలో కొన్ని ఇన్‌స్పెక్షన్ చేసినప్పుడు, రూట్సు సరిగా లేవని తెలిపినా కూడా. అక్కడ నేషనలైజ్ చేయడం జరిగింది నేషనలైజేషన్ చేయడం అనేది అన్ని పార్టీలు అంగీకరించాయి. అన్ని రూట్సు నేషనలైజ్ చేసి, ఈ విజయవాడలో చేయక పోవ

దానికి కారణం ఏమి : హైకోర్టు డైరెక్షన్ యిచ్చినాకూడా పోస్ట్‌పోన్ చేశారు. ఇది అధికార దుర్వినియోగం క్రిందకు దారితీస్తుందనే అంశం కూడా వుంది. దీని మీద ప్రభుత్వము స్పష్టమైన ప్రకటన చేయాలి.

పురుషోత్తంకు సంబంధించిన అంశం ఇందులో లేదు. పర్మిషన్ ఇస్తే — నేను చెప్పిన వాటిమీద సరియైన వివరణ కోరుతున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, ముద్రగడ పద్మనాభంగారు మార్చి 28వ తేదీన రాజీనామా చేసినప్పుడు, తన రాజీనామాను ఉపసంహరించుకోవలెనని, ఈ ప్రభుత్వము ఎంతెంత కష్టపడిందో నేను ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదని అనుకొంటున్నాను. తను మంత్రి పదవికే కాకుండా, శాసన సభ్యత్వానికి కూడా రాజీనామాచేసి, అది మీకు పంపినప్పుడు, వారు దాన్ని స్వయంగా పంపారా లేదా యని క్లారిఫయి చేయాలనే ఉద్దేశముతో కొంతకాలం తమరు కూడా ఆపారు. దానిని తమరికి ఇప్పుడు నేను గుర్తుచేయవలసిన అవసరం లేదు. శాసన సభ్యత్వానికి ముద్రగడ పద్మనాభంగారి రాజీనామాను తమరు ఆమోదించిన తరువాత, కనీసం రెండు మూడు వారాలకు కూడా ఆయన మంత్రి పదవికి మటుకు ముఖ్యమంత్రి యాక్సెప్ట్ చేయకపోవడం మనందరం ఆశ్చర్యకరంగా గమనించిన విషయం కూడా నేనిక్కడ గుర్తుచేయవలసిన పనిలేదని అనుకొంటున్నాను. ముద్రగడ పద్మనాభంగారిని, తన రాజీనామాను ఉపసంహరింపచేసే ప్రయత్నంలో ముఖ్యమంత్రిగారి పెద్ద అల్లుడు డా. వెంకటేశ్వరరావుగారిని మారుమూల గ్రామం, కిర్లంపూడికి పంపడం, వారు ఎన్నో విధాలు నచ్చచెప్పడానికి ప్రయత్నించడం, ముద్రగడ గారు వినకపోవడం తమరికి తెలుసు. అంతేకాకుండా ఆర్. టి. సి. చైర్మనుగా వున్న ఆరేటి కోటయ్యగారిని పంపి, ముద్రగడ పద్మనాభంగారిని తృప్తి పరచేదానికి వారుకూడా ప్రయత్నం చేయడం, ఆర్. టి. సి. ఎం. డి. శ్రీ విజయరామారెడ్డిగారిని అక్కడ నుండి తప్పించి, తనకు కావలసిన ఎం. డి. ని ఇప్పిస్తామని, తనకు ఏవిధంగా కావాలంటే ఆవిధంగా పరిపాలన చేసుకోడానికి అవకాశాన్ని ఇప్పిస్తామని ఎన్నో రకాలైన ఆశలు, ప్రలోభాలు పెట్టినారు. కానీ, తాను తీసుకొన్న నిర్ణయం తన ఆత్మగౌరవాన్ని చంపుకొనే

విధంగా కాకుండా, తన నిర్ణయానికి కట్టుబడి, ఒకరి కాళ్ళకు దండం పెట్టి ఆత్మగౌర వాన్ని చంపుకొని ఈ ఉద్యోగంలో వుండడానికన్నా ఉద్యోగము నుండి పోడడం మంచిదని ఖచ్చితంగా నిర్ణయం చేసుకొన్న విషయం అందరికి తెలుసు

రాజీనామా చేసి మూడు మాసాలు పూర్తి అయిన తరువాత ముద్రగడ పద్మ నాభంగారు బయటకు వచ్చి, తెలుగుదేశం ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి, ఎలి గేషన్ చేసిన విషయం, ఇక్కడ మరల గుర్తుచేయవలసి వస్తున్నది. ఆయన చేసిన ఎలిగేషన్స్‌లో అన్నిటికన్నా ముఖ్యమైన ఎలిగేషన్ ఏమిటంటే, 'తెలుగు దేశం ప్రైవేట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఎన్. టి. ఆర్.' అని అన్నారు. నటరత్న నందమూరి తారక రామారావుగారి జేబు సంస్థ తెలుగుదేశం పార్టీ మరియు ప్రభుత్వము కూడా' అని ఆయన చేసిన అతి ముఖ్యమైన ఆరోపణ. తెలుగుదేశం పార్టీ ఎట్టి పరిస్థితులలోను, ఆ పార్టీలో వున్న ఏ ఒక్కరు కూడా తెలుగు దేశం పార్టీ అధినేత ఇష్టాయిష్టాలకు లోబడి ఆయనకు సంబంధించిన కార్యక్రమం, ఆయనకు చెప్పకముందే గమనించి చేసుకోవలసిన అవసరం వుంటుంది తప్ప మరొకటి వుండదని ఖచ్చితంగా చెప్పడం జరిగింది.

వాణిజ్య పన్నుల శాఖామంత్రి (శ్రీ కె కళావెంకటరావు) :— మా పార్టీ విషయాల గురించి వీరెవరు మాట్లాడేదానికి ? అసెంబ్లీలో చర్చించడానికి ? వారు వినిపించిన సబ్జెక్టును గురించి మాట్లాడమనండి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ముఖ్యమంత్రి రామారావుగారు ఒక ప్రత్యేకమైన ఎంటిటీ అని పార్టీకి ప్రభుత్వమునకు తేడా ఏమీ లేదు. మహానాడులో రామారావుగారు మాట్లాడినప్పుడు, నేనే పార్టీని, నేనే ప్రభుత్వాన్ని, నేను వుంటేనే ప్రభుత్వం వుంటుంది, నేను లేకపోతే ప్రభుత్వం వుండదు, అప్పుడు అంతా కట్టకట్టి బంగాళా ఖాతంలో పారేస్తాము అన్న విషయాన్ని, ఇక్కడున్న తెలుగు దేశం సభ్యు లకు చెప్పవలసిన అవసరం వస్తున్నదంటే బాధగా వుంది.

ఎలిగేషన్స్ చూచినట్లయితే చాలా చాలా ఎలిగేషన్స్ వున్నాయి. కాకినాడలో ఎస్. ఆర్. ఎం టి. కి సంబంధించిన గోపాల్ ఆటో సర్వీసెస్‌కు సంబంధించిన ఇంటర్‌నేషనల్ ఏజెన్సీ ఒకటుంది. ఆ ఏజెన్సీలో సేల్స్‌టాక్స్ ఎగవేసిన ........

ఉ॥ 10.

Mr. Speaker — One thing the Hon Members must remember Minister has to give reply on all the points raised here. If you go on telling all these things, which you have not mentioned in writing earlier, how can you except the Minister to reply ? You gave only three paras.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— మేము పద్మనాభంగారు ఇచ్చిన మొత్తం ఆరోపణలు అన్నిటి మీద నోటీసు ఇచ్చాము.

డా వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, కాకినాడలో ఎస్.ఆర్.ఎం టి.కి సంబంధించిన గోపాల్ ఆటో సర్వీస్ వారు సేల్సుటాక్సు ఎగవేస్తున్నారు అని ముద్ర గడ పద్మనాభం గారికి తెలిసి దానిని గురించి — ముఖ్యమంత్రి రామారావు గారు అనేకసార్లు అనేవారట పద్మనాభంగారితో ఈ పన్ను ఎగవేతదారుల ఆటలు కట్టించాలి, ఎక్కడైనా ఎవరైనా మీకు తెలిస్తే వెల్లడించండి వారిపైన సత్వరమే చర్య తీసు కుంటాము. (అది ఏదో నిజంగానే ఆయన చాల సత్శీలుడు అని తాను ఏది అయితే అంటున్నాడో అదే ఖచ్చితముగా అమలు జరుపుతాడు అని పొరబాటుపడి పాపము పద్మనాభం గారు ఈ గోపాల్ ఆటో సర్వీస్ ..

( ఇంటరప్షను )

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— మరి ఎ. పి. కార్బైడ్సు

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి .— మాట్లాడితే ఎ. పి. కార్బైడ్సు ఎ. పి. కార్బైడ్సు అంటారు; దాని విషయంలో, మీరు మెజారిటీ ఉండే హవుసు కమిటీ వేశారు. మొత్తం కార్బైడ్సు మీ చరిత్రలో ఒక నల్లని అధ్యాయంగా మిగిలిపోతుం

దని చెబుతున్నాను. కార్పొరేషన్లలో దాదాపు రెండు వేల మంది ఉద్యోగస్థులకు ఉద్యోగాలు లేకుండా చేసిన ఘనత మీదే. మీరు వేసిన హౌస్ కమిటీ, మీకు సంబంధించిన హౌసు కమిటీ, మీరు మెజారిటీగా ఉన్న హౌసు . కమిటీ రిపోర్టు యిచ్చింది ..

( ఇంటరప్షను )

ముఖ్యమంత్రిగారికి ఈ గోపాల్ ఆటో సర్వీస్ విషయాన్ని వెల్లడిస్తే దానిని గురించి ముఖ్యమంత్రిగారు అన్నారట ఆయనతో - 'పద్మనాభంగారూ ఇది మాకు ముందే తెలుసు. ఇటువంటి వారి వల్లనే కదా మా పార్టీ బ్రతుకుతోంది, అయినా మీకు మా వాళ్ళే దొరికారా' అని అన్నారట ముఖ్యమంత్రిగారు.

( ఇంటరప్షను )

మిస్టర్ స్పీకర్ :— మీకు ఎవిడెన్సు ఏమిటి ?

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి .— కన్వర్షన్ ఆఫ్ మల్టిపాయింటు సేల్సు టాక్సుని సింగిల్ పాయింటు సేల్సుటాక్సుగా మార్చమని కొంతమంది ఇండస్ట్రియలిస్టులు కోటి రూపాయలకు ఒప్పుకుని 67 లక్షల రూపాయలు ముడుపులు చెల్లించిన తరువాత బ్యాలెన్సు రు 33 లక్షలు ఇవ్వలేదని జి. ఓ. ఇవ్వకుండా త్రొక్కి పెట్టడం జరిగింది.

Mr Speaker :— The Minister has to answer all the allegations. For all the allegations which are mentioned here, he must be able to meet and he has to come prepared but if you are going on adding things which you did not mention in your notice, and what is the scope of this, we will come to that You please confine to the matter.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఎటువంటి రెస్పాన్సిబిలిటీ అంటే ఈ ఎలిగేషన్స్ రుజువు చేయలేకపోతే ఎంతో నీతిమంతుడు అని తెలుగుదేశం పార్టీ ఖచ్చితముగా సర్టిఫికెట్ ఇచ్చిన ముద్రగడ పద్మనాభంగారు, ఉరి శిక్షకు సిద్ధమయ్యారు

మిస్టర్ స్పీకర్ :— మీరు ప్రూవ్ చేయాలి, ఆయన చెప్పడంకాదు

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఈ 33 లక్షల రూపాయల బ్యాలెన్సు ఇవ్వలేదనే ఉద్దేశంతో ఆ జీ. ఓ. ఇవ్వకుండా వాళ్ళకి మల్టిపాయింటు నుంచి సింగిల్ పాయింటుకి అవకాశం ఇవ్వకుండా త్రొక్కిపెడితే, అప్పుడు దానికి సంబంధించిన ఇండస్ట్రీవారు బెదిరిస్తే మర్యాదగా మీరు చెప్పినమేరకు జీ.ఓ. ఇస్తారా, మల్టిపాయింటు టాక్సును సింగిల్ పాయింటు టాక్సుగా కన్వర్షను చేస్తారా లేదా సింగిల్‌పాయింటుకి కన్వర్షన్ చేయకపోతే మేము ఇచ్చిన రు. 67 లక్షల విషయాన్ని బయట పెడతాము అని చెప్పి బెదిరిస్తే అప్పుడు ఆ జీ. ఓ. ఇచ్చిన విషయాన్ని, ముద్రగడ పద్మనాభం గారు చెప్పిన విషయాన్ని నేను ఇక్కడ చెప్పదలచుకున్నాను. దీనిని గురించి ముద్రగడ పద్మనాభం ఇన్ని రకాలుగా నిర్దిష్టమైన ఆరోపణలు చేశారు. ముఖ్య మంత్రిని దానికి మీరు ఏమి జవాబు చెబుతారు అని ప్రెస్‌వాళ్ళు అడిగితే, రామారావు గారు అంటారూ, "సమాధానం చెప్పడానికి మా ప్రభుత్వ కార్యదర్శి ఉన్నారు, వారు సమాధానం చెబుతారు అని ఈ ఎలిగేషన్సు అన్నీ ప్రభుత్వ కార్యదర్శి పైనకాదు స్వయంగా నటరత్న నందమూరి తారకరామారావుగారి పైన తెలుగుదేశం పార్టీ అధి నేత అయన సమాధానం చెప్పకుండా కార్యదర్శి చెప్పడం ఏమిటి ? అయన అంటారు 1982 తరువాత కొత్తగా నాకు పిల్లలు పుట్టలేదు అని. మాకు తెలిసినంతవరకు 1982 తరువాత వారికి పిల్లలు పుట్టలేదు అనే అనుకుంటున్నాము కాని 1982 కంటే ముందు వారికి ఒక డజనుమంది కుమారులు, కూతుళ్ళు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ :— ఇప్పుడు అవి అన్నీ ఎందుకు ? అవి ఎట్లా రెలవెంటు అవుతాయి ? వారికి నటరత్న బిరుదులేదా, వారికి రికగ్నిషన్ లేదా సినీ ఫీల్డులో నట రత్న నందమూరి అని ఎందుకు మీరు వ్యంగ్యంగా మాట్లాడతారు ? మీకు కావలసిన టైము ఇచ్చాము. ఇక ఎలా చేయను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— 1983 వ సంవత్సరములో 1985 వ సంవత్సరంలో వోట్లువేసినప్పుడు, తమపిల్లలకు అప్పుడు ఉన్న ఆస్తులకంటే ఎక్కువ

అస్తులు అధికార దుర్వినియోగం చేసి ఒక్కొక్కరికి రు. 40 కోట్లు. 50 కోట్లు ఆర్జించి పెట్టరు అనే నమ్మకంతో, అప్పుడు ఉన్న ఆస్తికన్నా ఎక్కువ అర్జించిపెట్టారు అనే నమ్మకంతో వేశారు

శ్రీ జి బుచ్చయ్యచౌదరి :— అధ్యక్షా, ఈ సభలో ఈ విధంగా ముఖ్య మంత్రిగారిమీద వ్యక్తిగత ఆరోపణలు చేయడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంది. గతంలో ఇదే రాజశేఖరరెడ్డిగారు జపాన్ హైహెడ్ పంపుల విషయంలో ఆరోపణ చేశారు. ఈ సభ కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ దగ్గర కనీసం సాక్ష్యము చెప్పడానికి వెళ్ళకుండా ముఖము చూపించనటువంటి రాజశేఖరరెడ్డిగారు అవాడు కార్లైఏడు విషయంలో రెండు కోట్ల 45 లక్షల రూపాయలు ఎగగొట్టినటువంటి నైతిక విలువలేని వీరు ఈవేళ మళ్ళీ ఆరోపణలు చేయడం మొదలు పెట్టడం ఏమీ సమంజ సంగా లేదు. ఇలావ్యక్తిగత ఆరోపణలకు సిద్ధం అయితే వారు ప్రతి కాంట్రాక్టులో కోట్లాది రూపాయలు దోపిడీ చేసిన విషయం కడప జిల్లాలోను రాష్ట్రంలో ప్రతిచోట నిన్నకాక మొన్న అనకాపల్లిలో చేసిన రు. 30 కోట్లు విషయం ఇవి అన్నీ చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము.

( ఇంటరప్షను )

శ్రీ ఎ. నరేంద్ర :— ఇట్లా వారు తమ ఇద్దరిమధ్య ఆరోపణలు చేసుకుంటూ పోతుంటే ఇక మేము ఎప్పుడు మాట్లాడాలి ? ఏమిటిదంతా ?

మిస్టర్ స్పీకర్ : — నేను అందుకోసమే ఇకవారికి ఎక్కువ సైము ఇవ్వను. ఇచ్చిన టైమును సద్వినియోగం చేసుకోండి అంటున్నాను.

( ఇంటరప్షను )

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, బుచ్చయ్యచౌదరిగారి దగ్గర నైతిక విలువలు నేర్చుకునే ఖర్మ నాకు ప్రస్తుతానికి పట్టలేదు. ఎప్పటికీ పట్టదు.

నేను రాజకీయాలకు వచ్చిన మొట్టమొదటి రోజు 1978 వ సంవత్సరంలో నాకు ఉన్న ఆస్తులకు ఈరోజు ఉన్నవి తగ్గాయో పెరిగాయో చూసుకోండి రాజకీయాలలోనికి వచ్చి ఉన్నది పోగొట్టుకున్నాను తప్ప నేనేమీ రాజకీయాలతో సంపాదించుకోలేదు. ఉ॥ 10

మిస్టర్ స్పీకర్ :— ఇక మీకు ఒక్క 5 నిమిషాలు మాత్రమే ఇస్తున్నాను.

( ఇంటరప్షను )

శ్రీ ఎన్. రంగస్వామినాయుడు (కుప్పం) :— సబ్జక్టు మాట్లాడండి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— మీరు కట్టు బానిసలు. మీరు ఏమి మాట్లాడగలరు కట్టుబానిసలారా నోరు మూసుకోండి. అధ్యక్షా, చాగల్లు డిస్టిల్లరీ విషయంలో చేసిన ఎలిగేషన్సు, ఆ ఫ్యాక్టరీ నిజాము షుగర్ ఫ్యాక్టరీ మేనేజిమెంటుతో నడపబడ్డప్పుడు. దానికి దాదాపు 50 లక్షల రూపాయలు ప్రోఫిట్‌తో నడిచింది.

శ్రీ కె. విద్యాధరరావు :— నోటీసు ఇచ్చిన విషయాలు కానివి ఏమి మాట్లాడినా వాటిని మీరు రికార్డులోనుంచి తొలగించాలి అధ్యక్షా.

డా. వై. ఎస్ రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, మేము నోటీసు ఇచ్చింది ముద్రగడ పద్మనాభంగారు చేసిన అన్ని ఎలిగేషన్సుకి సంబంధించి. 50 లక్షల ప్రోఫిట్‌తో ఉన్న ఈ చాగల్లు డిస్టిల్లరీని ఐదు లక్షల రూపాయలు నష్టము వచ్చేటట్లు కావాలని అక్కడ ఉన్న ట్రేడు యూనియన్సుని కొంతమంది వర్కర్సుని మేనేజి చేసుకుని తీసుకువచ్చారు అని చెప్పి పద్మనాభంగారి ఆరోపణ, దానికోసం రెండు ఫైర్ ఏక్సిడెంట్లు క్రియేట్ చేసి, మొత్తం మీద ముఖ్యమంత్రిగారు పద్మనాభం గారిని పిలిచి చాగల్లు డిస్టిల్లరీ నష్టాలలో ఉంది ఈ నష్టాలు వస్తున్న ఈ కంపెనీలను ప్రభుత్వం మేనేజి చేయడం మంచిదికాదు దీనిని ఖచ్చితంగా ఎవరికైనా ప్రయివేటు పార్టీకి అప్పజెబుతాము అని చెప్పి అంటే పద్మనాభంగారు అన్నారు, ముఖ్యమంత్రి గారితో ఇది అనవసరం ఇటువంటి మంచి డిస్టిల్లరీని ప్రయివేటు వారికి ఇవ్వడం మంచిదికాదు అని వారు అంటే, కాదు కాదు ఇస్తేనే బాగుంటుంది అని చెప్పి ముఖ్యమంత్రిగారు

ఆయనకి సమీప బంధువురాలు రాజరాజేశ్వరి, ఆమె ముఖ్యమంత్రిగారి చిన్న అల్లుడు నరేన్ రాజన్ గారికి మేనత్త అవుతుంది అనుకుంటాను.

శ్రీ కె. విద్యాధరరావు :— వారిని స్పెసిఫిక్ ఏలిగేషన్స్ చేయమనండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి .— అన్ని పార్టీలకు చెందినవారు యిందులో 30 మంది సిగ్నేటరీస్ ఉన్నారు. మన ఎసంబ్లీ రూల్సు ప్రకారం 283 సెక్షనులో చెప్పిన ప్రకారం వ్యక్తిగత ఆరోపణలకు తావులేదు. కాబట్టి రాజశేఖరరెడ్డిగారి ప్రసంగాన్ని ఆపవచ్చును. ఈ విధంగా ఆయన ప్రసంగం చేయడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ . నేను యిదివరకే సభ్యులకు 5 నిముషాలు టైము యిచ్చినట్లు చెప్పాను.

డాక్టర్. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఇపుడు ముఖ్యమంత్రిగారి సమీప బంధువైన రాజరాజేశ్వరి గారి విషయంలో

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆనాడు రాజశేఖరరెడ్డిగారు అదే స్థానంలో ఉండి ఒక కాల్ ఎటెన్షన్ మీద యీ విధంగానే పద్మనాభంగారి మీద మాట్లాడితే వానిని స్పీకర్‌గారు ఎక్స్‌పంజ్ చేశారు. ఈ విషయంలో ఏప్రిల్ 1, 1986 నాడు యీ శాసనసభలో చర్చ జరిగింది. ఆనాడు స్పీకరుగారు రూలింగు యిచ్చారు కాబట్టి రాజశేఖరరెడ్డిగారు అదే విషయాన్ని ప్రస్తావనకు తీసుకురావడం మంచిది కాదు.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి .— ఈ డిస్టలరీస్‌కు సంబంధించి పద్మనాభంగారి ఎలిగేషన్ ఏమిటంటే రాజరాజేశ్వరిగారి అప్లికేషన్ పైన 24 గంటల లోపల ఖచ్చితముగా ఒక రిపోర్టు వ్రాసి ముఖ్యమంత్రిగారు పంపాలని అన్నారట ఒక మేజర్ డెసిషన్ తీసుకునేటప్పుడు ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమైన ఇండస్ట్రీని ప్రయివేటు వారికి అప్పగించేటప్పుడు 24 గంటల లోపల డెసిషన్ యిమ్మన్నారంటే ముఖ్యమంత్రి గారికి దీనిమీద ప్రత్యేకమైన శ్రద్ధ ఉన్నట్లా, లేనట్లా? అది కూడా ఎక్సైజు శాఖ ఫయిల్‌లో కనపడకుండా ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు సంబంధించి

సెపరేట్ ఫైలులో రన్ చేసారు, కాబట్టి ఏక్సయిజు డిపార్టుమెంటు ఫయిలు మాత్రమే కాకుండా ఇండస్ట్రీస్ శాఖ ఫయిలు కూడా చూడవలసి ఉంటుంది. దీనికి సంబంధించిన క్లారిఫికేషన్‌లో ప్రభుత్వం వారికి ఏ అప్లికేషన్ రాలేదన్నారు ఎవ్వరూ కన్సిడర్ చేయలేదన్నారు

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ముద్రగడ పద్మనాభంగారు యిదివరకు జయపూర్ షుగర్స్ ఎం. డి. నుంచి ఒక అప్లికేషన్ వచ్చింది వారు ప్రభుత్వ పరిశ్రమ శాఖకు ఒక అప్లికేషన్ యిచ్చారు. కాని యీ ప్రభుత్వ డిస్టలరీని ప్రయివేటు వారికి అప్పగించేది లేదు అని చెప్పారు. అదే రకంగా పద్మనాభంగారు యింకో విషయంలో కూడా చెప్పారు

Mr. Speaker :— There are two aspects now One is the allegations made by the Member who is not a Member of the House, outside of the House, is different from what the Hon'ble Member makes inside the House, repeating the samething what he said out side. Now it attracts by the rules, let it be defamation or whatever it is. Now, the same type of allegations being repeated by the Hon'ble Member, who is privileged here in this House. So, now the responsibility has been taken by you but not by the person who has spoken outside Because you are repeating the samethings without substantiating Instead of that you substantiate as to what you got to say. Telling — "so and so said like this" is not good Then what is the purpose of these proceedings ? So, you come to the actual facts please, ~~and abstracts~~

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఇదివరకు వాగల్లు డిస్టలరీ విషయంలో 1—4—1986 న ముద్రగడ పద్మనాభంగారు ఆ విషయాన్ని చెప్పింది వాస్తవమే. రికార్డులు కాదని ఎవరూ అనరు. ఆయన యిదివరకు కాబినెట్‌లో మంత్రిగా పని చేస్తున్నారు. అందువల్ల ముఖ్యమంత్రి వత్తిడి ఆ వత్తిడి ప్రకారం చెప్పవలసి వస్తుంది. ఆ వత్తిడులు ప్రతిరోజూ వస్తూ ఉంటే ఎంతకాలం ఆ మహసాక్షివి

చం కొని అట్లాగే ఉంటాడు. పద్మనాభంగారిని రామారావు గారు గాని. తెలుగు దేశం ప్రభుత్వం కాని క్విట్ చేయలేదు. ఆయనే బయటకు వచ్చారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అంటే పద్మనాభంగారు అపుడు ఒక విధం గానూ, యిప్పుడు ఒక విధంగానూ చెప్పారా ? ఆయనకు మొరేల్ లేదా ? ఆ విధంగా ఒప్పుకుంటున్నారా ?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఈ ప్రభుత్వంలో ఉంటే యింకా అబద్ధాలు ఆడాలని, తన అంతరాత్మ చంపుకోవాలని ముఖ్యమంత్రిగారు చేసిన అతి నీచాతినీచమైన పనులకు వంతన పాడాలని పద్మనాభంగారు వెళ్ళిపోయారు అంతేకాని వేరేకాదు. మనసాక్షి అనేది ఉంటే యీ కాబినెట్‌లో ఏ ఒక్కరూ మంత్రిగా ఉండ కూడదు

శ్రీ సి. ఆనందరావు (కరీంనగర్) :— నేను రూలు 281ని రిఫర్ చేస్తున్నాను. "No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the minister concerned : provided that the Speaker may at any time prohibit any member from making such allegation if he is of the opinion that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation"
ఇపుడు రాజశేఖరరెడ్డిగారు యీ అఫీషియల్ బిజినెస్‌లో మాట్లాడుతూ వారు వీరికి, వీరు వారికి చెప్పారంటున్నారు. ఇపుడు ఏ ఎలిగేషన్స్ అయితే చేయబడుతున్నాయో అవి డిఫామెటరీ ఎలిగేషన్స్ కాబట్టి వాటిని రూలు 281 ప్రకారం స్పీకరుగారుసభ్యులు మాట్లాడకుండా ప్రోహిబిట్ చేయాలని కోరుతున్నాను.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఈ ఎలిగేషన్స్ పద్మనాభంగారు చేసినా వాటిని నేను రీయిటరేట్ చేస్తున్నాను కాబట్టి నేను వాటికి బాధ్యతను కూడా తీసు కుంటున్నాను.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సుపర్మిట్ల జాతీయకరణకు, వార్లు, రామా మరియు ఎ.పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకుసంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్ర గడ పద్మనాభం చేసిన ఆరోపణలనుగూర్చి

ఇక అరక్ బాటిల్స్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారు ముద్రగడ పద్మనాభం గారిని పిలిచి ప్రత్యేకంగా చెప్పడం జరిగిందట. స్వచ్ఛమైన సారా బీద ప్రజలకు యివ్వాలని సారా బాటిల్స్ పంచడం విషయంలో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని అన్నారట. సారా బాటిల్స్ విషయంలో ముద్రగడ పద్మనాభం గారి దగ్గరకు యీ విషయం మొదలైనపుడు దీనిగురించి కొంత అధికారులు చర్చలు ప్రారంభించినపుడు ఉపేంద్రగారు ముద్రగడ పద్మనాభంగారి వద్దకు పోయి చెప్పడం జరిగింది. ఏమంటే యిది 3 కోట్ల రూపాయలు పురుషోత్తంగారి దగ్గర ముఖ్యమంత్రిగారు తీసుకొని ఏర్పాటు చేసుకున్నది. దీనిలో దయచేసి ఇరుక్కోవద్దని పద్మనాభంగారితో అన్నారట.

( అంతరాయము )

ఉ॥ 11

మిస్టర్ స్పీకర్ :— రాజశేఖర్ రెడ్డిగారు చెప్పేది రికార్డులోకి పోకూడదు. ఎందుకంటే నేను చెప్పేది వారు వినడంలేదు.

డాక్టర్. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి :— మొత్తమా ?

మిస్టర్ స్పీకర్ :— కాదు, ఇప్పుడు మీరు చెప్పినవరకే. మీరు ఉపేంద్ర గారిని, వారినీ, వీరినీ - ఎందరి పేర్లనో చెప్పడం జరుగుతోంది కొన్ని లిమిట్స్ ఉన్నాయి. మీరు సబ్జక్టుకు కన్‌ఫర్మ్ కండి. ఏమైనా ఎలిగేషన్స్‌ఉంటే డైరెక్టుగా రండి. I am here to hear you.

( అంతరాయము )

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు 1) :— చంద్రశేఖర్‌గారు బడ్జెట్ స్పీచ్‌లో పలుమార్లు రాజీవ్‌గాంధీగారి పేరు తీసుకొన్నారు.

మిస్టర్ స్పీకర్ :— ఆ సైడ్, ఈ సైడ్ అవకుండా సబ్జక్ట్‌కు కన్‌ఫర్మ్ కండి.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— ఇక్కడలేనివారి గురించి చెపుతున్నారు

మిస్టర్ స్పీకర్ :— మీరు మధ్యలో ఇంటర్వీన్ కాకుండా నేనే చెపుతున్నాను.

డాక్టర్. వై . ఎస్. రాజశేఖర్ రెడ్డి :— అధ్యక్షా, దీనికి సమాధానంగా ఉపేంద్రగారు ముద్రగడ పద్మనాభంగారిని వార్న్ చేయడం జరిగింది.

( అంతరాయము )

వారు రాజీవ్‌గాంధీ గురించి మాట్లాడితే తప్పులేదు, మేము ఉపేంద్ర గురించి మాట్లాడితే ఇదా ?

మిస్టర్ స్పీకర్ :— ఆయన పార్లమెంట్ మెంబర్.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, ఫయిల్స్‌కు సంబంధించి అందులో లేనటువంటి విషయాలు, ఊహాజనితమైన విషయాలు ఇక్కడ ప్రస్తావన చేయవచ్చునా ?

Dr. Y. S Rajasekhara Reddy — I own the responsibility.

శ్రీ వసంత నాగేశ్వరరావు .— ఈ రాష్ట్రాన్ని పరిపాలించే ముఖ్యమంత్రి గారిని గురించి ఊహాజనితమైన విషయాలు ఇక్కడ చర్చించడానికి గౌరవ సభ్యులకు అవకాశం ఉందా ? దయచేసి ఇలాంటివాటిని మీరు అనుమతించ వద్దని కోరుతున్నాను.

Dr Y. S. Rajasekhara Reddy :— With all humality. I assure you that I am owning the responsibility. Please let me go on Upendra is not a man from the Heaven. His name can be definitely mentioned in this House

Mr. Speaker — Nobody is from the Heaven. We are all from earth only Are you converting this into a budget speech ? Already you have made allegations and they have come on record Sri Mysoora Reddy also said these are the things You tell about a new thing other than what has been spoken to enlighten the House and to show to the people what is happening.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఈ హౌస్‌లో ప్రధానమంత్రి గురించి మెన్షన్ చేశారు.

Mr Speaker .— It will not go on record.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఉపేంద్రగారు అయనను వార్న్ చేసినప్పుడు, పొరపాటున ఇరుక్కోవద్దు, ఈ మూడు కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి గారికి చెందింది అన్నప్పుడే ఈయన కొంత జాగ్రత్తపడ్డారు. సరిగ్గా అదే సమయంలో కర్ణాటకలో ఒక సంఘటన జరిగింది. అక్కడి ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డేగారు హోల్‌సేల్ అరక్ బాట్లింగ్‌కు సంబంధించిన విషయంలో రాజీనామా చేసే పరిస్థితి వచ్చింది, రాజీనామా చేశారుకూడా. అక్కడ హోల్‌సేల్ అరక్ బాట్లింగ్‌కు కాంట్రాక్టు ఇచ్చిన పద్ధతి సరిగా లేదనీ, సరిగా టెండర్స్ పిలవడంగానీ, టెండర్స్‌ను సరిగా వాల్యుయేట్ చేయడం గాని జరగలేదన్న ఆరోపణలపై ఆయన రాజీనామా చేయవలసి వచ్చింది. కాబట్టి ఇక్కడకూడా రామారావుగార్ కోల్డ్ ఫీట్ డెవలప్ చేసుకున్నారు, భయపడ్డారు. పురుషోత్తంగారికి ఇది ఇస్తే ఇబ్బంది పడతామేమో అనుకొని ఇవ్వడం మానుకొన్నారు..

(అంతరాయము)

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ సభలో ఒకటి నాలుగుసార్లు అదే ప్రస్తావిస్తున్నారు.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అరక్ బాట్లింగ్‌వల్ల రాష్ట్ర ప్రభుత్వా

నికి ఎంత నష్టం వచ్చింది, ఎన్ని కోట్ల రూపాయలు మునిగిపోయాయో ఇక్కడ చెప్పదలచుకొన్నాను. అరక్ బాట్లింగ్ అన్న ఐడియా కేవలం ప్రజలను ఉద్దేశించి కాదు, ఇది అల్టీరియర్ మోటివ్. దీనిగురించి ప్రభుత్వం ఇచ్చిన క్లారిఫికేషన్‌లో ఉంది. పోయిన సంవత్సరం 600 మి ఎల్స్ ఆఫ్ ఆరక్ అమ్మారట. ఈ సంవత్సరం 810 మి. ఎల్స్ అరక్ సాచెట్స్‌లో అంటే ప్లాస్టిక్ పాకెట్స్‌లో అమ్మారట. దీనికి బాట్లింగ్ అంటారు. బాట్లింగ్‌కోసం 12 కోట్ల రూపాయలు బాటిల్స్ అంటారు ఒక్క సంవత్సరం 810 మిలియన్ లీటర్స్ సాచెట్స్‌లో ఎందుకు అమ్మవలసివస్తుంది బాట్లింగ్ ఈజ్ టోటల్ ప్లాప్ ఈ బాట్లింగ్‌కోసం కొన్న మిషనరీ కోయంబత్తూరులోనో, మద్రాసులోనో, మరెక్కడో కానీ వాటికి పెయింట్ వేసి సప్లయ్ చేయబడింది. వాటికి సంబంధించిన ఒక్క బేరింగుగానీ, ఒక్క పార్ట్‌గానీ సరయిన పరిస్థితిలో లేవు. దానిగురించి చాలా చాలా పెద్ద గ్రంథం వుంది. ఎన్ని కోట్ల రూపాయల విలువైన బాటిల్స్ కొన్నారు ? ఈ బాటిల్స్‌వల్ల ఎవరికి ప్రయోజనం కలిగింది ? ఆబాటిల్స్‌లో ఒక్కటికూడా ఇంతవరకూ వాడబడలేదు. ఎందుకు వాడబడలేదు ? దీనివల్ల వచ్చిన నష్టానికి ఎవరు బాధ్యులు.

**Minister for Excise (Sri P. Ashok Gajapathi Raju) :—** The point raised by the Hon'ble Member has already been replied.

**Dr. Y. S. Rajasekhara Reddy :—** He has time to reply. How can you allow like this ?

**Mr Speaker —** He is saying that the matter has already been answered and you are raising the same thing again.

**డాక్టర్. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి :—** అదేమీ కాదు. ఇక కృష్ణాజిల్లాలో బస్సు రూట్ విషయానికి వస్తే ఛొంక రూట్ల జాతీయకరణ అనే మాట తప్పు. అవి విలేజ్ రూట్స్ కానేకావు, చిన్న రూట్స్ కానేకావు. ఏ రూట్ కూడా చిన్నది కాదు. ఒక్కొక్క రూటు 63 కిలోమీటర్ల నుంచి దాదాపు 118 కిలోమీటర్ల వరకు ఉన్నాయి. వాటిలో ఒకటి, రెండు కిలోమీటర్లు తప్ప మొత్తం అంతా బి. టి. రోడ్సే.

ఒకొక్కచోట రోడ్డు వెడల్పు 24 అడుగులు కూడా ఉంది. కృష్ణా జిల్లాలో నాకు కూడా అంతో ఇంతో తెలుసు.

( అంతరాయము )

గౌరవ సభ్యులు :— అయనకు థియేటర్స్ వున్నాయి అక్కడ.

డాక్టర్. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి .— ఏదో మీ దయవల్ల మా థియేటర్స్ వున్నాయి అక్కడ. ఆ రూట్లను రామారావుగారు నేషనలైజ్ చేయవద్దు అన్నారు ముద్రగడ పద్మనాభంగారితో. ఆయన ట్రాన్స్‌పోర్ట్ మినిస్టరుగా వున్నప్పుడు అన్నారు. అప్పుడు ఇది బాగుండదు, మనందరికీ చెడ్డ పేరు వస్తుందని పద్మనాభం గారు ముఖ్యమంత్రిగారితో అన్నాడు.

( అంతరాయము )

అంతకుముందు, అంటే కృష్ణా జిల్లాలో బస్సు రూట్లను నేషనలైజ్ చేయవద్దని అనడానికి 6, 8 మాసాల ముందు ఇదే ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లా పర్యటనకు వెళ్ళినప్పుడు అనంతపురం జిల్లా ప్లానింగ్ బోర్డు మీటింగ్‌లో దివాకర్ రెడ్డి అనే ఒక కాంగ్రెస్ శాసన సభ్యుడు గట్టిగా విమర్శించాడన్న కారణంగా ఆయనకు సంబంధించిన బస్సుల్ని నేషనలైజ్ చేయాలన్న ఉద్దేశంతో హైదరాబాదుకు వస్తూనే ముద్రగడ పద్మనాభంగారిని పిలిచి అసలు ప్రైవేటు బస్సులు ఎక్కడా వుండకూడదు వెంటనే నేషనలైజ్ చేయాలని గట్టిగా బండ బద్దలుకొట్టినట్టు చెప్పిన ముఖ్యమంత్రిగారికి మళ్ళీ ముద్రగడ పద్మనాభంగారు గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగారు తరువాత బస్సు రూట్లను నేషనలైజ్ చేయవద్దని చెప్పారు. ఇంతకుముందు ఆర్. టి. సి. బస్సులే వుండాలని చెప్పారు. ప్రైవేటు బస్సులు వుండకూడదని చెప్పారు. ఇప్పుడు ఈ విధంగా ఎందుకు చెపుతున్నారు, ఈ విధంగా ప్లేటు మార్చితే, రోజుకొక మాట మారిస్తే ప్రజలు ఓర్చుకోరు అని పద్మనాభంగారు అంటే రామారావుగారు అంటారట – మన పార్టీకి, మహానాడుకోసం లక్ష రూపాయలు ఇచ్చారని అంటున్నారట.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు. చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలనుగూర్చి

(ఈ సందర్భంలో శ్రీ వసంత నాగేశ్వరరావుగారు లేచి మాట్లాడబోయారు)

మిస్టర్ స్పీకర్ :— శ్రీ వసంత నాగేశ్వరరావుగారిని ఉద్దేశించి , ఆవేశం లేకుండా నాకు అర్థం అయ్యేట్లు మాట్లాడండి, సరిపోతుంది, సభకు కూడా బాగుంటుంది. ఏమైనా మాట్లాడితే నాకు అర్థం కాకుంటే ఎట్లా ? ఆవేశం లేకుండా మెల్లగా మాట్లాడండి. మీ అబ్జక్షన్ ఏమిటి ?

11-10 శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, వారు మాట్లాడుతూ, దివాకర్ రెడ్డి మీద కక్ష సాధించడం కోసం అని అన్నారు. కృష్ణా జిల్లాలో బస్సురూట్లను 1956 లోనే జాతీయం చేయడం జరిగింది. ప్రభుత్వం మీద ఆయన అభియోగాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ఎం ఎల్ ఏ లే కాకుండా, తెలుగుదేశం ఎం ఎల్ ఏ లు అనేక మంది వున్న చోట్ల కూడా జాతీయం చేయడం జరిగింది.

Sri M Baga Reddy :— You provide ample time to the Hon'ble Minister to reply

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి .— అధ్యక్షా, 40 నిముషాల పైన విలువైన సమయాన్ని మీరు యిచ్చారు. ఆ మొత్తం సమయాన్ని వ్యక్తిగత ఆరోపణలకు, ఆధారంలేని వ్యక్తిగత ఆరోపణలకు మాత్రమే కేటాయించడం జరిగింది. నిన్న కూడా 10 కోట్ల రూపాయల కుంభకోణం, 8 కోట్ల రూపాయల కుంభకోణం అంటూ చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :— 40 నిముషాల టైమ్ వ్యక్తిగత ఆరోపణలకు కేటాయించడం జరిగిందనే మాటను మీరు మార్చుకోండి, బుచ్చయ్యచౌదరిగారు. ఆ సమయంలో వ్యక్తిగత ఆరోపణలు చేయడం జరిగిందని చెప్పండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి .— అధ్యక్షా, మీరు కేటాయించారనడం లేదు. 40 నిముషాలు పూర్తిగా వ్యక్తిగత ఆరోపణలకు వారు వెచ్చించడం జరుగుతున్నది, ఇదే విధంగా మాకు కూడా కేటాయిస్తే వారిభాగవతం చదివి వినిపించడానికి, పూర్తిగా

జీవోలలో సహా డ్రాప్ చేయగానికి సిద్ధంగా వున్నాను. అందరం రూల్సు ప్రకారం నడవవలసిన విషయం తమకు తెలియనిది కాదు.

శ్రీ మహమ్మద్ జానీ —— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్ :— పాయింట్ ఆఫ్ ఆర్డరు యివ్వడానికి రూల్స్, రెగ్యు లేషన్స్ వున్నాయి. అర్థగంట కేటాయించిన తరువాత కూడా పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే, అది ఎందుకో నాకు అర్థం అయింది

డాక్టర్ వై. యస్ రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, నేషనలైజేషన్‌కు సంబం ధించిన గైడ్‌లైన్స్‌ను మారుస్తామన్నారు మన వారందరికి సంబంధించిన పనులు చేయవలసిన అవసరం వున్నది. మహానాడుకు లక్ష రూపాయలు యిచ్చారని ముఖ్య మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి కేవలం కౌంటెడ్ మనీ లక్షలాది రూపాయలు తీసు కుంటారు. అన్‌కౌంటెడ్ మనీ ఎంతో ఏమిటో మనకు తెలియదు. అధ్యక్షా, ముఖ్య మంత్రిగారు చాలా కోపగించుకున్నారట. ఏమిటి ఈ విధంగా మాట్లాడుతున్నారు అని అన్నారట.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారు చెప్పింది రికార్డులో వుంచుతున్నారా ? ఏమిటి అధ్యక్షా, ఈ ఉపన్యాసం ,

డాక్టర్. వై. యస్. రాజశేఖర్ రెడ్డి .—— అధ్యక్షా, మధ్యలో యింటరప్ట్ చేయ కుండా వుంటే 5 నిముషాల్లో పూర్తి చేస్తాను. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారేమో, అవసరం వుంటే గైడ్‌లైన్స్ మారుస్తామని అన్నారు. విజయరామారావు గారు ముద్రగడ పద్మనాభాన్ని ప్రక్కకు పిలిచి మీరు ఎట్లాగో ఒకలాగా రూట్స్‌కు పర్సనల్ యిన్‌స్పెక్షన్స్ చేసుకోండి. రూట్సు బాగా లేవని ప్రపోజల్సు డ్రాప్ చేయడానికి అవకాశం వుంటుంది అని అన్నారట. అప్పుడు పద్మనాభం గారు విజయరామారావు గారితో 'ఆ పొరబాటు నేను చేయలేను. ప్రపోజల్స్ మీరే పెట్టారు. మీరే ప్రపో జల్స్ విత్‌డ్రా చేయండి' అంటే అందుకు విజయరామారావు యిష్టపడలేదు. ఏది

ఏమైనప్పటికి, ఛీఫ్ మినిస్టర్ పద్మనాభం మీద విపరీతమైన కోపానికి వచ్చారట. ఆయనతోబాటు ఆరేటి కోటయ్య కూడా వున్నారట. ఆయన ఏదో విధంగా చెడ్డపేరు వస్తుంది సార్ అని అంటే, ఆరేటి కోటయ్య గారిని 'నువ్వు డోంట్ టాక్ షటప్, అని అన్నారట. సరే, ఆయన గారు ఏమయినా అనవచ్చు. అధ్యక్షా, దీన్ని గురించి గవర్నమెంట్ క్లారిఫికేషన్ వచ్చింది. ఇప్పటివరకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1580 రూట్‌లను నేషనలైజ్ చేసినట్లు చెప్పడం జరిగింది 1580 రూట్స్‌ను నేషనలైజ్ చేసిన వారు కృష్ణా జిల్లాలోని బస్సురూట్లను ఎందుకు నేషనలైజ్ చేయలేకపోయారని అడుగుతున్నాను అధ్యక్షా, విజయవాడ సిటీ బస్సులకు సంబంధించి ప్రభుత్వ క్లారిఫికేషన్‌లో మరొకటి కూడా అన్నారు

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. అధ్యక్షా, ఇది 10. 15 కి ప్రారంభం అయింది అందరికీ అవకాశం యిస్తే నాకేమీ అభ్యంతరం లేదు. అందరికీ యిచ్చినట్లే మాకూ టైమ్ యివ్వాలి, సభ్యులందరికి యిచ్చినట్లే మాకూ సమయం యివ్వండి, గంట మ్రోగించండి.

మిస్టర్ స్పీకర్ :— నరేంద్రగారూ, మీరు సీనియర్ సభ్యులు. నా యిబ్బందిని దృష్టిలో వుంచుకొని, నాకు యిబ్బంది కలిగించకండి.

డాక్టర్. వై. యస్ రాజశేఖరరెడ్డి — అధ్యక్షా, పద్మనాభంగారి ఎలిగేషన్‌కు సంబంధించి గవర్నమెంట్ క్లారిఫికేషన్ యిచ్చింది. పద్మనాభం గారు కావాలని అనుకోకుండా కొన్ని హియరింగ్స్ పూర్తి చేసి వుండవచ్చు ఆయన టేక్ వోవర్ కోసం, నేషనలైజ్ చేయడానికి జడ్జిమెంట్ యిచ్చి వుండవచ్చు. ఆయనంతట ఆయనే హియరింగ్ పూర్తి చేయకుండా, ఏప్రిల్ 4 వ తారీకున వున్న హియరింగ్‌ను పూర్తి చేయకుండా మార్చి 28 న రాజీనామా యిచ్చారని గవర్నమెంట్ అంటున్నది. ఆయన కొన్ని చేయదలచుకున్నా, ఆయన ఎవరి దగ్గరయితే మంత్రిగా పని చేస్తున్నారో, ఆ ముఖ్యమంత్రి చేయవద్దని అంటున్నారు జనవరి ఫిబ్రవరి, మార్చి హియరింగ్స్‌ను కూడా ఆయన మాట కాదనలేక, అంతరాత్మను, మనసును చంపు

కొని పోస్ట్‌ఫోన్ చేయవలసి వచ్చింది. ఏప్రిల్ 4 న వున్న హియరింగును కూడా అదే విధంగా పోస్ట్‌ఫోన్ చేయవలసి వస్తుందనే వుద్దేశంతో, భయపడి, మనస్సాక్షిని చంపుకోలేక పద్మనాభం రాజీనామా చేసి వెళ్ళిపోయారు. ఆయన రాజీనామా చేసిన తరువాత ట్రాన్స్‌పోర్టు యిన్‌ఛార్జ్ ముఖ్యమంత్రి గారే. ఈయన ఎందుకు నేషన లైజేషన్‌ను పూర్తి చేయలేదు ? ఏప్రిల్ 4 న ముద్రగడ పద్మనాభం ట్రాన్స్‌పోర్టు మినిష్టర్‌గా లేపోతే యింకొక మంత్రిని డెప్యూట్ చేసి వుండవచ్చు. సెక్రటరీని డెప్యూట్ చేసి వుండవచ్చు. లేదా తానే స్వయంగా హియరింగ్స్‌ను కంటిన్యూ చేసి వుండవచ్చు. ఎందుకు అలా చేయలేదని అడుగుతున్నాను. అసమదీయులనా, లేక లక్షల రూపాయలు తీసుకున్నందుకా ; లక్షలు కాదు అధ్యక్షా, కొన్ని పనులు లక్షలు కోట్లాది రూపాయల ముడుపులు ముట్టాయి. సిటీ బస్ రూట్ల విషయం తీసుకుంటే. విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, కొత్తగూడెం, ఖమ్మం, వరం గల్, చిన్న, చిన్న పట్టణాలలో కూడా సిటీబస్సులను జాతీయం చేస్తున్నప్పుడు విజ యవాడలో ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. వారికి సంబంధించిన వారివనా ? వేరే యింకేదయినా కారణం వుందా ? ఆఖరుకి ఈ సిటీ బస్సులు ఐ ఎ యస్ ఆఫీ సర్ అయిన రాఘవేంద్రరావును పొట్టన పెట్టుకొన్న తరువాత కూడా నేషనలైజ్ చేద్దామనే ఆశ, ఆలోచన, అభిప్రాయం ఏమాత్రం లేకుండా పోతున్నది. ఎ. పి. యస్. ఆర్ టి సి వారు 300 ప్రైవేటు బస్సులను లీజ్‌కు తీసుకున్నారు. ప్రయివేట్ వారు టికట్లు సరిగా అమ్మరు, మేము అమ్మగలం అనా ? 300 లో 290 మంది అసమదీయులైనందుకా ? ఈ 300 బస్సులకు మరో 2 సంవత్సరాలు ఎక్స్‌టెన్షన్‌ను నిన్ననో, మొన్ననో యివ్వడం కూడా జరిగింది. కాకినాడలోని సూర్యాకాంప్లెక్స్ బిల్డింగును దేవంపల్లి సూర్యారావు, అంటే మన వారసులు బాలకృష్ణ మామగారు, ఆయన గారికి సంబంధించిన ఈ కాంప్లెక్స్‌లో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు రూల్స్‌ను రిలాక్స్ చేయడం జరిగింది. అప్పుడు కళా వెంకట్రావుగారు మునిసిపల్ శాఖా మంత్రి అనుకుంటాను. ఆయన ఇప్పుడు జవాబు చెప్పే పరిస్థితిలో వున్నారో, లేదో ? చాలో యిబ్బందులు వున్నాయి అధ్యక్షా.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సు రూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

( ఇంటరప్షన్ )

Mr. Speaker .— You need not question his competency. They are all competent to answer. Don't worry about that

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఆఫీసును, డిస్టలరీస్‌కు సంబంధించిన, ఎక్సైయిజ్ డిపార్టుమెంటుకు సంబంధించిన ఆఫీసులను ఒకేసారి అక్కడికి ఎందుకని తరలించవలసి వచ్చింది ? ఎలక్ట్రిసిటీ డిపా

11-20 ర్ట్‌మెంట్ వారు అంతకు ముందు వున్న బిల్డింగు రెంట్ రూ. 700 చెల్లిస్తూ వుండగా, ఇప్పుడు రూ. 7,500 చెల్లించడం జరుగుతోంది. రు. 6 వేల నుంచి రు. 14 వేలకు మారింది. మరి ప్రయిమా ఫేసీ కేసులు ఉన్నాయి ఫయిల్స్ మీ దగ్గర పెట్టడమే కాకుండా దీనికి ఒక సిటింగు సుప్రీంకోర్టు జడ్జితో ఎంక్వయిరీ వేసి ఖచ్చితముగా నిజాలు, అవునో, కాదా అనేది నిరూపించవలసిన అవసరం ఉంది. అది కాకుండా చాలా ఫయిళ్ళల్లో మార్పులు, చేర్పులు జరుగుతున్నాయని అంటున్నారు. ఈయన శీలాన్ని శంకించకుండా తగు చర్యలు తీసుకోవాలి.

శ్రీ కె. వి. నారాయణరావు .— రాజశేఖరరెడ్డిగారు పాపం చాలా కష్టపడి ఉన్నవి, లేనివి ఏకున్‌తో ఏవో చెప్పారు. వారు ఎక్సైయిజ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు డిస్టిలరీస్ నుంచి ఎన్నో లక్షల రూపాయలు, రు 8 లక్షలు . తీసుకొని లైసెన్సులు ఇచ్చిన తరువాత దానిని తెలుగుదేశం ప్రభుత్వం రద్దు చేసిన మాట వాస్తవమేనా ? ఆ ఫయిల్సు కూడా పెట్టమని నేను అడుగుతున్నాను.

డాక్టర్. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— వారి గవర్నమెంట్ అయిదు సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. మరి ఇంతవరకు ఎందుకు ఎంక్వయిరీ జరుపుకోలేదు? మేము రాజకీయాలకు వాడుకొని ప్రయోజనం చేయడం లేదు.

( ఇంటరప్షన్ )

Sri P Ashok Gajapathi Raju :— I cannot catch what the thing is, Kindly co-operate with me

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్ర గడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి



శ్రీ యం. కృష్ణారావు (నాగారం) :— ఈ గంటన్నర సేపు రాజశేఖరరెడ్డి గారు వాయించి పడేశారు. ఈ చిత్రగుప్తుడి పోస్టును ఎప్పుడు తీసుకున్నారో మాకు తెలియడం లేదు. సరిగా రామారావుగారి, పద్మనాభం గారి మధ్యలో వారు కూర్చుంటే పద్మనాభంగారు చెప్పినట్లుగా చెపుతున్నారు, ఎప్పుడు తీసుకున్నారు ఈ చిత్రగుప్తుడి పోస్టు ?

శ్రీ కె. విద్యాధరరావు :— పాయింట్ అఫ్ క్లారిఫికేషన్ సర్. ఇది అవ కాశంగా తీసుకొని - 304 నోటీసు కానివ్వండి, ఇ కొంటి కానివ్వండి, ఈ హవుస్‌ని ఫోరమ్‌గా తీసుకొని వ్యక్తిగతంగా హద్దు పద్దూ లేకుండా ఆరోపణలు చేయడం, తమరు హెచ్చరించారు కూడా.

మిస్టర్ స్పీకర్ :— ఎలిగేషన్ కాదు. ఎలిగేషన్ అంటే అర్థం వేరు.

శ్రీ కె. విద్యాధరరావు :— అబ్జర్వేషన్ అన్నాను. ఈ విధంగా ఆరో పణలు చేయడం, నిన్న కూడా రు. 10 కోట్లు అని ఆరోపణ చేయడం జరిగింది. జీ. వో. తీసుకురాబడింది, చూడడం జరిగింది. ఇలా వ్యక్తిగతమైన ఆరోపణలకు హద్దు పద్దూ లేకుండా పోతుంది. హవుస్ టైమ్ వేస్టు అవుతోంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, నేను సమయం ఎక్కువగా తీసుకోనని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు సహకరిస్తారనే విశ్వాసముతో మాట్లా డుతున్నాను. ప్రప్రథమగా తమరు అనుమతించినటువంటి 304 లో వ్రాయబడింది నేను చదవనక్కరలేదు. ముద్రగడ పద్మనాభంగారు చేసినటువంటి అభియోగాల గురించి అన్నాను. అభియోగం అభియోగంగానే ఉంటుంది. అభియోగం గురించి చెప్పడం మాత్రం జరుగుతుంది. చేప్పేటప్పుడు అభియోగాన్ని వివరించడంలో సరవ సంపూర్ణమైన వాక్ స్వాతంత్ర్యం మాకు ఉంటుందని మీరు అనుమతించిన తరువాత దానిని ఏమాత్రం కూడా వక్రభాష్యం చేయకూడదనే విశ్వాసముతో నేను మాట్లాడు తున్నాను. నిజం కావచ్చు, పొరపాటు కావచ్చు. అసత్యం కావచ్చు, అది తరు

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము : కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

వాత సంగతి. అభియోగాల గురించి మాట్లాడే దానికి అటు ఇటు కాస్త వివరించే అధికారం లేకపోతే అభియోగాన్ని చర్చకు ఎడ్మిట్ చేసిన తరువాత మాట్లాడడానికి వేరే వీలు ఉండదు. కాబట్టి ఈ విషయాలలో నేను, మా పార్టీవారం కూడా గత కొన్ని మాసాలుగా – మాసాలే కాదు, సంవత్సరాల నుంచి ముద్రగడ పద్మనాభం గారు మంత్రిగా ఉన్నప్పటి నుంచి కూడా ఈనాడు చర్చనీయాంశాలుగా ఉన్నటువంటివి తెలుసుకుంటూ వాస్తవాలా, అవాస్తవాలా అనేది పరిశీలన చేసినటువంటి వారిలో నేను వ్యక్తిగతముగా ఒకడిని. కాబట్టి నేను మాట్లాడితే ఆ బాధ్యతతో మాట్లాడుతున్నాను. ఈవేళ మనం శాసనసభలో ఉన్నాం కదా : పార్లమెంటులో కాని, శాసనసభలో కాని ప్రజా ప్రతినిధులుగా ప్రజాస్వామ్యాన్ని నడిపించవలసినటువంటి గురుతర బాధ్యత కలవారం ముఖ్యంగా అధికార పక్షం. కొన్ని సందర్భాలలో ప్రతిపక్షముగా ఉన్న మేము కొన్ని పొరపాట్లు, అవాకులు చవాకులు వచ్చినా క్షమించడానికి అధ్యక్షులు ఉన్నారు, ప్రజలు ఉన్నారు. కాని అధికార పక్షం ప్రభుత్వాన్ని తమ చేతిలో పెట్టుకొని పరిపాలన చేసేటప్పుడు దానికి సంబంధించిన ముఖ్యమంత్రి, తదితర సిబ్బంది, ఎవరు ఎప్పుడు కూడా బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం, స్వార్థం అనే దానికి ఏమాత్రం సంబంధం లేకుండా వ్యవహరిస్తేనే ఎగ్జిక్యూటివ్ ఈ దేశములోని ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన ఇస్తుంది. ఆ ఎగ్జిక్యూటివ్‌లో అధినేతలుగా ఉన్న వారు కొద్ది పొరపాటు చేసినా దానిని ఆసరాగా, సాకుగా తీసుకొని మొత్తం యంత్రాంగం కూడా పరిపాలనను కలుషితం చేసే ప్రమాదం ఉంది కాబట్టి అలాంటి పొరపాటు ఏ మాత్రం లేకుండా చూసుకోవడం మనందరి సమిష్టి కర్తవ్యం, సమిష్టి బాధ్యత. ఉదాహరణకు మనమందరం కూడా, ముఖ్యంగా పార్లమెంటులో ప్రతిపక్షాలుగా ఉన్న పార్టీలు అన్నీ కూడా ఈవేళ బోఫోర్స్ విషయం వచ్చినప్పుడు భారతదేశంలో అథర్ట్ పార్టీ ఎవరు, ఎవరు లంచాలు పుచ్చుకున్నారు అని బడ్జెట్ పై కాకుండా, ముందుగానె చర్చించాము చాలా వివరంగా. హవుస్ కమిటీ పెట్టారు. జుడీషియల్ ఎంక్వయిరీ వేయమన్నాము. ఆ తరువాత ఇటీవలి కాలంలో 'హిందూ' లో బయటపడిన ఆధారాలను దొరకబట్టుకొని అథర్డ్ పార్టీ కూడా భారతదేశములోనే నివశిస్తున్నట్లుగా ఉన్నటువంటి ఆధారాలను [illegible] ఉండడంవల్ల మళ్ళీ విజృంభించి, దానిని మళ్ళా బయటకు లాగి డొంక అంతా లాగించి ఎక్కడ అధికార పక్షానికి ఏమాత్రం సంబంధం ఉన్నా

వారు రాజీనామా పెట్టాలి, ప్రధానమంత్రి రాజీనామా పెట్టాలని, కూడా డిమాండ్ చేయడం జరుగుతూ ఉంది. అయితే ఋజువు అయిన తరువాతనా అంటే ఋజువు కాక ముందే. దానికి సంబంధించి టువంటి ఒక అభియోగం ఉన్నప్పుడు, అభియోగం వాస్తవమా అనేది ప్రయిమాఫేసీ ఏనపడుతోందని మనస్ఫూర్తిగా మేము నమ్మినప్పుడు అంతకంటె మించి చేయకతప్పదు. ఆ విధంగా చేసి, ప్రభుత్వాన్ని, అధికార పక్షాన్ని ఇరకాటములో పెట్టి ప్రజలకు సమాధానం చెప్పుకోమని, సవరించుకోమని ఒత్తిడి చేయడం ప్రజాస్వామ్యములో ప్రతిపక్షానికి ప్రకృతి సిద్ధముగా వచ్చినటువంటి హక్కుని మొట్టమొదటగా మనవి చేస్తున్నాను.

( ప్రతిపక్ష సభ్యులు చప్పట్లు చరిచారు )

అలాంటప్పుడు ఈ వేళ మన ముందు ఉన్న నాలుగైదు అభియోగాలలో

శ్రీ పి అప్పలనాయుడు (పరవడ) :— క్లారిఫికేషన్ అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్ :— కూర్చోండి.

శ్రీ పి. అప్పలనాయుడు :— ఫయిల్స్ గురించి వారు అడిగారు. స్పీకర్ గారి దగ్గర పెడతామని అంగీకరించారు.

శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు :— గౌరవ సభ్యులు చెప్పినటువంటి దానితో నేను ఏకీభవిస్తున్నాను. నేను ఎక్కువ వివరాలలోకి పోవడం లేదు. చాగల్లు ఫ్యాక్టరీకి సంబంధించినంతవరకు అది ఎస్.ఎస్.ఎఫ్. ద్వారా చక్కగా లాభాలతో ప్రభుత్వం యొక్క అజమాయిషీలో జాతీయ రంగములో నిర్వహిస్తున్నటువంటి చాగల్లు షుగర్సును మరొక పార్టీ—జైపూర్ షుగర్స్ వారు కొనుక్కుంధామని అప్లికేషన్ పెట్టడం చూడండి. ఘటనలు చూడండి. వాటిని అన్నిటిని దగ్గరకు తీసుకురండి. ఒక దానితో ఒకటి పొందుపరచండి. తద్వారా తీగలాగండి. తరువాత ఏమయినా వుందో, లేదో చూడండి. మన వారైనా పరవారైనా, ధర్మం కొరకు, న్యాయం కొరకు        ఉ।। 11-

 రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము. కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సుహాల్ట్ల జాతీయకరణకు. చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టిలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలనుగూర్చి

ఇన్నాళ్ళు వాస్తవాలను పరిశీలించవలసిన అవసరం వున్నది. చాగల్లు షుగర్ ఫ్యాక్టరీని కొనుగోలు చేస్తామని జైపూర్ షుగర్స్ వారు అప్లికేషన్ పెట్టుకోవడం, ఆ అప్లికేషన్‌పైన ఎక్సైజ్ డిపార్టుమెంట్‌వారు ఒక వైఖరి తీసుకుంటూవుంటే, పరిశ్రమల శాఖ తరఫున దీనిని ఎందుకు అమ్మడానికి చర్య తీసుకోకూడదు అనేటటువంటి ముఖ్యమంత్రిగారి డైరెక్టు యిన్‌స్ట్రక్షన్స్ ప్రకారం ఫైల్స్ నడిచాయి అనేది అభియోగం. సత్యం వుందని నేను నమ్మడంలేదు అసత్యం అని చెప్పడానికి సాక్ష్యంలేదు. ఒక బలమైన అభియోగం, ముఖ్యమంత్రిగారి ప్రత్యక్ష జోక్యం ఫలితంగా చాగల్లు ఫ్యాక్టరీని అమ్మడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఇది ఒక అభియోగం.

రెండవది, మెట్ ఇంజనీరింగ్ కంపెని గురించి చెప్పారు. ఈ విషయాలన్నీ మీకూ తెలుసు. నేను చెప్పనవసరం లేదు. అందులో, హద్దు పద్దు లేకుండా, విపరీతంగా మొలాసిస్ బ్లాక్ మార్కెట్ చేయబడుతున్నది అనే అభియోగం వుంది. 100 మెట్రిక్ టన్నుల మొలాసిస్ లెక్కలకు రాకుండా వున్నదని చెప్పి తెలిసిన తరువాత, డెప్యూటీ కమిషనర్ ఎంక్వయిరీచేసిన తరువాత దానికి తాళం వేయాలి. దాన్ని కొనసాగిస్తూ వున్నారు. అదే, రామా డిస్టిలరీస్‌వారు, 4 సంవత్సరాల, 5 సంవత్సరాల తరువాత, నిరంతరం ప్రభుత్వం యొక్క అనుమానాలతో, పరిశ్రమను స్థాపించి, వందలాదిమంది యొక్క పెట్టుబడిని సమీకరించుకొని, బంగారం తాకట్టుపెట్టుకొని కోట్ల రూపాయలతో పరిశ్రమను పెడితే, లైసెన్సు యివ్వకుండా వుంటే, హైకోర్టుకు వెళ్ళి అనేకసార్లు స్టే తెచ్చుకోవడం, వేకేట్ కావడం జరిగిన తరువాత, హైకోర్టు వ్యతిరేకించగా సుప్రీం కోర్టుకు వెళ్లారు సుప్రీం కోర్టువారు ప్రభుత్వాన్ని అభిశంసించి, పరిశ్రమను స్థాపించిన తరువాత, మీ అనుమానాలతో ఎందుకు లైసెన్సు యివ్వకుండా ఏడిపిస్తున్నారు? ఏమిటి ఉద్దేశం? ఇందులో దురుద్దేశం కనబడుతూ వుంది. కోర్టు ఆర్డర్‌ను ధిక్కరిస్తున్నారని, ఒక రూపాయి జరిమానా కూడా వేసి కొన్ని వారాల లోపల లైసెన్సు యివ్వండని ఆదేశిస్తే, లైసెన్సు యిచ్చి, ట్రయల్ ప్రొడక్షన్ ప్రారంభించిన కొన్ని రోజులలోనే, ఏమాత్రం ఉత్పత్తి కాలేదు, మార్కెట్ కాలేదు. కేవలం ట్రయల్ ప్రొడక్షన్ జరుగుతూవుంటే అమాంతంగా

విజిలెన్స్‌వారు వచ్చి ఎంక్వయిరీ చేసి, కంటితో రంధ్రంలో చూసి, 11, 12 మెట్రిక్ టన్నుల మొలాసిస్ అధికంగానో, తక్కువగానో వుందని చెప్పు అభియోగంచేసి వెంటనే సీల్ చేశారు, తరువాత వారు పూర్తిగా గత్యంతరం లేకుండా అయిపోయి, ఇంత పెట్టుబడి పెట్టి నాశనం అవుతున్నామనుకుంటూ వుంటే, వారి దగ్గరకు వెళ్లి ఎంతకు అమ్ముతారని అడుగుతే రూ. 2 కోట్ల 10 లక్షలకు ఫ్యాక్టరీని అమ్మడం జరిగిందనేది వార్త. వివరాలు నాకు తెలియవు. అయితే కొన్నవారు ఎవరు? ఎవరయితే చాగల్లు షుగర్ ఫ్యాక్టరీని కొందామనుకొని, కొనలేకపోయారో, వారే దీన్ని కొన్నారు. ఎవరయితే 7 అభియోగాలపైన ప్రైమాఫేసీ వుందని తేలిందో, అకార్డ్‌లెస్ టెలిఫోన్ సంస్థ, అదే సంస్థవారు రామా షుగర్ ఫ్యాక్టరీని 2 కోట్ల 10 లక్షల రూపాయలకు కొన్నారు. ఒక పెద్ద మనిషి ఈ రెడీమేడ్ ఆస్తులను కాజేయడానికి, గ్రాబ్ చేయడానికి చేయవలసిన అధికార దుర్వినియోగం అంతాచేసి వాళ్ళను ఏడిపించి, ఫైనాన్షియల్ లిటిగేషన్‌ద్వారా, యింకా అనేక పద్ధతులద్వారా ఒత్తిడిచేసి, ఆవిధంగా లొంగదీసి తుదకు రామా షుగర్ ఫ్యాక్టరీని కొనివేశారు. తమ కోరికను సాఫల్యం చేసుకున్నారనేది అభియోగం. ఈ అభియోగానికి, నేను మొదటే మనవి చేసినట్లు ప్రైమాఫేసీ కేస్ వున్నందున, నమ్మడానికి అనుమానం లేదు. మా పార్టీలో ఒకటికి పది సార్లు చర్చించి ఈ నిర్ణయానికి వచ్చామని చెబుతున్నాను. డిస్టిలరీస్‌కు సంబంధించి యిదీ విషయం.

ఇక ఆర్ టి సి ని గురించి చెప్పవలసినవసరంలేదు. నేను స్వయంగా పద్మనాభం గారికి, ఆ తరువాత సత్యనారాయణగారికి కూడా చెప్పేను పల్లెటూర్లలో ప్రయివేట్‌వారు బస్సులను నడుపుకుంటున్నారు. బస్సులు నడవాలంటే. రోడ్లు సరిగాలేవు నేషనలైజ్ చేయడానికి ప్రకటన చేస్తున్నారు. మేముకూడా నేషనలైజ్ చేయాలనే సిద్ధాంతానికై పోరాడిన వారమే కానీ అమాంతం ఉరుకులు పరుగులతో నేషనలైజ్ చేస్తున్నారు. ప్రయివేట్‌వారు నడుపుకుంటామంటే. నేషనలైజేషన్ కొరకు నోటీస్ యిచ్చి విచారణ చేస్తున్నారు. మేము వచ్చి వద్దని చెప్పవలసిన అవసరం ఏర్పడుతోంది అని ముద్రగడకు చెబితే, ఆయన నవ్వారు. వారు పోయిన తరువాత వీరిని అడిగాము, ఉత్తరోత్రా ఆలోచిస్తాము, పరిశీలన చేస్తాము అన్నారు. జరిగిపోయింది

హత్యకాదు, దేశానికి పెద్ద ప్రమాదం కాలేదు కనుక సరిపోయింది. మేము అనుభ విస్తున్నాము. ఆర్ టి సి వారు బస్సులు నడుపుతున్నారు, ఇబ్బందులు ఏర్పడు తున్నాయి. కృష్ణా, కొన్ని ఇతర జిల్లాలలో ప్రభుత్వ దృష్టికి తెచ్చి అనేక పర్యా యాలు ఒత్తిడి తెచ్చినా కొన్ని రూట్లు జాతీయం చేయడం జరుగలేదు. విజయవాడలో జాతీయకరణఅవసరంఅన్నారు. ఎన్నిచేశారు? ఎన్నిచేయలేదు? ఎందుకుమిగతావిచేయలేదు మిగతావిచేయకపోవడానికి కారణాలు ఏమిటి? విజయవాడ విషయంలో — నేను బాధతో చెబుతున్నాను — రాఘవేంద్రరావును పొట్టన పెట్టుకున్నారు. ప్రయివేట్‌వారి నిర్ల క్ష్యంవల్ల ఇది జరిగింది. రాఘవేంద్రరావు కొరకు నేను చెప్పడం లేదు. నిర్లక్ష్యం అరాచకం ఏమాత్రం లైన్, రూట్ డిసిప్లిన్ లేదు. అటువంటి స్వైరవిహారం చేయగలిగిన ప్రయివేట్ బస్‌రూట్లవారు వున్నారు. అటువంటి చోట్ల జాతీయకరణ ఎందుకు చేయడంలేదు? శాసనసభలో 20 సంవత్సరాల నుండి జాతీయకరణకొరకు డిమాండ్ వుంది. పురుషోత్తంగారి అరక్ బాటిల్స్ కేస్ విషయంలో పైమా ఫేసి కూడా వున్నది. అందులో కూడా రెండు, మూడు కోట్ల రూపాయలు చేతులు మారా యనేది మా నమ్మకం. ఆఖరిలో రసాభాస అయిపోయింది. తిరిగి వాపసు యివ్వ వలసిన గతి పట్టించనేది మా అభియోగం. ఈ 5 అభియోగాల గురించి చెప్పండి. ఏ ప్రభుత్వమైనా సరే, నా ప్రభుత్వం, మీ ప్రభుత్వం, మంత్రి ముఖ్యమంత్రి మామూలు మంత్రి ఎవరయినా కానివ్వండి అవినీతికి ఏమాత్రం తావు వుండరాదు. ఏదయినా అవినీతి వున్నట్లు అభియోగంవస్తే, బాధ్యతగా ఎంక్వయిరీ చేసి, బాధ్యులగల వారితో ఎంక్వయిరీ చేయించి, మేము నిర్దోషులము, పరిశుభ్రమైన పరిపాలన అందిస్తు న్నామని చెప్పుకోగలిగే నైతిక శక్తి, ప్రభుత్వాలకు, మంత్రులకు, ముఖ్యమంత్రికి వుండాలని విశ్వసించే వారిలో మేము ఒకరము. అందరూ మానవ మాత్రులు. ఇదే కళ్ళతో మేము చూశాము. అక్కడివారు యిక్కడ, యిక్కడివారు అక్కడ కూర్చుం టున్నారు. అందులో సందేహము లేదు. నా కళ్ళముందే సెపరేట్ తెలంగాణా, సెపరేట్ ఆంధ్ర ఉద్యమం అప్పుడు అనేకమంది మామీద దాడిచేయగా చూశాము. ఏ 15 రోజులో, నెల రోజులో కాదు, నా ఎదురుగానే వుండి, నామీదనే దాడిచేస్తారు అని అంటే, అలాగే దాడిచేశారు. కాలగర్భంలో కలిసిపోయారు. ఇలాంటి వ్యక్తుల

గురించికాదు, సిద్ధాంతం గురించి, సూత్రం గురించి, ప్రజాస్వామ్యంలో, ప్రభుత్వ పరిపాలనలో అవినీతి ఆరోపణలు, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం, ఇవన్నీకూడా స్పష్టంగా కనబడే విధంగా, గోచరించే విధంగా, ప్రజలకు నమ్మకం కలిగే అభియోగాలు చేస్తున్నప్పుడు వాటిని ఎదుర్కోవడం, ఖండం చేసుకోవడం నిజమో, కాదో ఋజువు చేయడం అవసరం కనుక, మా పార్టీ చెప్పిన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారానే ఇది ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను.

ఉ॥

అందుకు సరయిన, సమగ్రమయిన, తగిన సమాచారం గానీ, అభియోగాలుగానీ ఉన్నవి. ఏమాత్రం తక్కువ అంచనా వేయడానికి వీలులేదు. ఎవరినీకూడా పర్సనల్‌గా తీసుకోనక్కరలేదు. ఎవరూకూడా ప్రెస్టేజ్‌గా తీసుకోనక్కరలేదు పార్టీ ప్రిస్టేజ్ అవసరమే లేదు. నిజంగా మీ పార్టీ ప్రిస్టేజ్ పెరగాలంటే, ముఖ్యమంత్రి గారి గౌరవం, మంత్రిగారి గౌరవం ఈ రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న పార్టీగౌరవం పెరగాలంటే, తక్షణమే ఏమాత్రం జాప్యం లేకుండా, ఏమాత్రం సమర్థించుకోకుండా —ముద్రగడ నిందవేస్తే, మరొకరిమీద నిందవేస్తే — కాంగ్రెసు పార్టీ అక్కడ చేసిందీ, ఇక్కడ చేసిందీ అనకుండా, ఈవాళ మనమీద వచ్చిన అభియోగాలను, పరిస్థితులను చూడండి. ముద్రగడ పద్మనాభం పరిశుభ్రమైన మనిషి అని చెప్పారు. మేముకాదు చెప్పింది, మీరే చెప్పారు. ఆయన చాలా ఉత్తమోత్తమమైన, ఉన్నతమయిన గుణగణాలు కలవాడని అన్నారు. అలాంటివారు చెబుతున్న మాటలు ప్రజలు నమ్మరా? అనుమానాలు వస్తున్నాయి ప్రజలలో చీలికలు వస్తున్నాయి. అనేక తతావిలు వస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగే ప్రమాదాలు కూడా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వంమీద వచ్చిన ఈ 5 అభియోగాలపైనా వెంటనే సంపూర్ణమైన, కూలంకషంగా ఎంక్వయిరీ చేసి, ఎంక్వయిరీ రిపోర్టు సాధ్యమయినంత త్వరలో ఇవ్వడానికి సుప్రీంకోర్టు సిటింగ్ జడ్జిద్వారా ఎంక్వయిరీ చేయించడానికి ఈ ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సు రూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఈ సమస్య ప్రజలలో ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యతను సంతరించుకొన్నది. దానికి కారణాలు ప్రధానంగా ఇక్కడ నల్లపు రెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు గానీ, ముద్రగడ పద్మనాభంగారు గానీ మంత్రివర్గం నుంచి బయటకు రాకముందే ఇలాంటి ఆరోపణలన్నీ అనేక రకాలుగా రావడం, హైకోర్టులో ఉండడం జరిగింది దానికితోడు బయటకు వచ్చి చెప్పిన తరువాత సహజంగా జనంలో ఇదంతా నిజం కావచ్చనే విశ్వాసం పెరుగుతోంది. "నిప్పు లేనిదే పొగ రాదన్నది" ఒక సామెత. అలాంటి పరిస్థితులలో వాస్తవాలు ఏమిటీ అనేది తెలియ జేయవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉన్నది. వాస్తవాన్ని రాబట్టుకో వలసిన అవసరం ఉంది. ప్రతిపక్షాలలో ఉన్న మాకు తెలియజేయవలసిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించా లనుకుంటున్నాము అవినీతి, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి ఇలాంటివన్నీ లేకుండా పోవాలని పోరాడుతున్నాము. మిత్ర పక్షం, పరిపక్షం అనే దృష్టితో చూసే పరిస్థితి కాదు. నేరం నేరమే. తప్పు తప్పే అవు తుంది. ఆ దృష్టితో చూసినప్పుడు ఒక్కొక్క సంఘటన వివరాలలోకి పోదలచుకో లేదు. ఇప్పటిదాకా సభ్యులు వివరించిన విషయాలలోకి గానీ, వివరించని విషయాల లోకిగానీ పోదలచుకో లేదు, ఈ ప్రభుత్వం ఒకవైపున తన అభిప్రాయం ఏమిటో అధికారయుతంగా ఈ సభలో తెలియ చెప్పవలసిన అవసరం ఉంది. ఇంకొక వైపున ప్రభుత్వం నిజంగా తాను నిర్దోషి అనుకొన్నట్లయితే ఒక న్యాయమూర్తిచేత, సుప్రీం కోర్టునుండీ, హైకోర్టునుండీ అన్న పట్టింపు మాకు లేదు ఎవరయినా సరే, ఒక సిటింగ్ జడ్జితో విచారణ జరిపించడానికి ఈ ప్రభుత్వం పూనుకోవలసిన అవసరం ఉంది.

شری محمد امان اللہ خان - مسٹر پدمنابھم جو تلگو دیشم پارٹی کے ایم ایل اے تھے وہ نہ صرف ایم ایل اے ہی نہیں بلکہ وہ کئی اہم پورٹ فولیو پر کام کئے ہیں تلگو دیشم پارٹی میں شریک ہونے سے پہلے بھی وہ 1978ع میں جنتا پارٹی کے ایم ایل اے تھے - اس لحاظ سے میں انہیں 1978ع سے جانتا ہوں - وہ ایک شریف اور نیک کردار آدمی ہیں لیکن انہوں نے جو الزامات گورنمنٹ پر لگائے ہیں جیسے راما اور اے پی مٹ انجینیرنگ ڈسٹلیری ۔ روٹس کو نیشنلائز کرنے کے تعلق سے - ٹھیک ہے تمام فائلس آپکے سامنے پیش کرنے کیلئے جو ہنگامہ ہوا آپ بخوبی واقف ہیں - میں یہ عرض کرنا چاہتا ہوں کہ

بے خودی بے سبب تو نہیں غالب
کچھ تو ہے جس کی پردہ داری ہے -

اس کا مطلب یہ ہے کہ اسمیں کچھ نہ کچھ پردہ داری ضرور معلوم ہوتی ہے اسمیں کچھ نہ کچھ مالافائڈ ہے ابھی میرے پیشرو ممبر محترم مسٹر راجیشور راؤ صاحب نے کہا کہ اس تعلق سے سپریم کورٹ کے سٹنگ جج کے ذریعہ انکوائری ہونا چاہئیے - میں بھی اسکی تائید کرتا ہوں کیونکہ یہ عوامی راج ہے ہم جمہوریت پر یقین رکھتے ہیں - سدا موری تارک راما راؤ اگر کلین ہانڈ ہیں تو آپ اس مطالبہ کو ضرور قبول کرلینا چاہئیے -

پدمنابھم نے جو الزامات لگائے ہیں اور یہ چالینج بھی کئے ہیں وہ اگر یہ الزامات غلط ثابت ہوجائیں تو سولی پر لٹکا دیا جائے - وہ ایک شریف آدمی ہیں وہ اسمبلی کی رکنیت سے اپنا استعفیٰ دے دئیے ہیں - اس کا مطلب یہ ہے کہ اگر کوئی بھی آدمی ایم ایل اے سے استعفیٰ دے سکتا ہے لیکن وہ پارٹی نہیں چھوڑتا - لیکن یہاں پر انہوں نے پارٹی سے بھی اپنا استعفیٰ دے دیا ہے - جناب اسپیکر صاحب میں آپ کے توسط سے چیف منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ سپریم کورٹ کے سٹنگ جج کے ذریعہ اس کی تحقیقات کروائی جائے -

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణను, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

శ్రీ పి. నర్సిరెడ్డి (ముఖేల్) .— అధ్యక్షా, ముద్రగడ పద్మనాభంగారు డిస్టిలరీస్ గురించి, నేషనలైజేషన్ ఆఫ్ ది రోడ్స్ గురించి చేసినటువంటి ఆరోపణలు, తమరు ఈరోజు 304 రూలు క్రింద అనుమతించడం వాస్తవంగా తెలుగు దేశం ప్రభుత్వం కూడా చాలా సంతోషించవలసిన విషయం. ఎందుకంటే ఎవరో చేసిన ఆరోపణలు కావు. ఈరోజు ఎందరో ప్రభుత్వంపైన ఆరోపణ చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పొరపాట్లు, తప్పులు అనేకం జరుగుతుంటాయి. వాటిని గురించి సాధారణంగా ప్రజలు గానీ ప్రజా ప్రతినిధులుగానీ ఎవరయినా చెబుతుంటారు. ఇప్పుడు కూడా పద్మనాభంగారు చెప్పడంకూడా దురదృష్టకరమయిన విషయమని మనవి చేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం యొక్క దురదృష్టమనుకుంటాను శ్రీనివాసులురెడ్డిగారు కూడా ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టిపోయిన తరువాత ఎన్నో ఆరోపణలు చేశారు. కానీ వారి దురదృష్టమనుకొంటాను. ఇక్కడ 304 క్రింద శ్రీనివాసులు రెడ్డిగారు చేసినవాటి గురించి రాలేదు. కానీ ముద్రగడ పద్మనాభంగారు చేసిన ఆరోపణలపైన ఒక ప్రత్యేకమయిన ప్రాముఖ్యత రావడం జరిగింది. మనం అంతాకూడా వాటిని ప్రత్యేకంగా తీసుకొని ఈ హౌస్‌లో చర్చించవలసిన అవసరం ఏర్పడింది. ఎందుకంటే పద్మనాభంగారికి ఉండే కేరెక్టరు, వారికి ఆ పార్టీకి ఉండే సంబంధం, వారు నిర్వహించిన బాధ్యతలు, కర్తవ్యాలు ఏవయితే ఉన్నాయో, వాటినన్నిటిని చూసిన తరువాత — వాస్తవంగా పద్మనాభం ఊరికే చెప్పరు, ఇందులో ఏదో ఉండే ఉంటుంది అనే అనుమానం మాకందరికీ కలగడం ఒక ప్రత్యేకమయిన విషయం. అయితే ఈ సందర్భంలో ప్రత్యేకంగా రాజశేఖరరెడ్డిగారు మాట్లాడినప్పుడంతా — మీరు ఎన్నో తప్పులు చేశారు, మిమ్ములను దించి మేము వస్తాము అన్న అభిప్రాయాలు వ్యక్తం చేసినప్పుడు, అయ్యయ్యో మా ప్రభుత్వం పోతుంది, ఎట్లా కాపాడుకోవాలన్నట్లు వారు ఆందోళన చెందుతున్నట్లుగా ఉంది. ఈహౌస్‌లో ఎవరయినా ఏమయినా మాట్లాడవచ్చు. ఏవయినా ఆరోపణలు చేయవచ్చు. నిజమో అబద్ధమో విచారించవచ్చు. ప్రెస్ ఉంది రిపోర్టు చేస్తుంది. అది చూసి ప్రజలే నిర్ణయం తీసుకొంటారు. వారు చెప్పిన మాటల్లో ఎంత నిజాయితీ ఉంది ఎవరు కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నారు అన్నది ప్రజలు ఎల్లవేళలందూ కనిపెడుతున్నారు. ప్రత్యేకంగా చెప్పవల

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము : కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సు రూట్ల జాతీయకరణము, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

ఉ॥ 1

సిన అవసరంలేదు. ఆరోపణలు చాలా వివరంగా రాజేశ్వరరావుగారు సభముందు పెట్టారు ఈ ప్రభుత్వం బాధ్యత ఏమిటంటే నిజంగా గనుక ఈ ఆరోపణలు నిజం అయినట్లయితే, వాస్తవమే అయినట్లయితే ఒక్క క్షణంకూడా ప్రభుత్వంలో వుండే అధికారం వీరికి లేదు ఒకవేళ అవి వాస్తవంకాదు, అవి అన్నీకూడా అభాండాలు, అవి ప్రభుత్వంపైన వేయాలనే దురుద్దేశంతో వేసినట్లయితే వాటిని నివృత్తి చేయడం, వాటినితొలగించడం, ఇవన్నీ తప్పని నిరూపించడం ఈ ప్రభుత్వంపైన వుండేబాధ్యత. ఇది గమనించాలి. ఈ బాధ్యతను ప్రభుత్వంవారు గమనించకపోతే వారు మరల ఇది వరకు చేసిన తప్పులే గాకుండా మరల తప్పుచేసిన వారు అవుతారు. ఇందులో ఎవరు ఆందోళనచెందే అవసరంలేదు. వాస్తవాలను రాబట్టే బాధ్యత ప్రతిపక్షంపైన వుం టుంది కాబట్టి దానిని పురస్కరించుకొని మాకందరికీకూడా తృప్తికలిగేలాగ, ప్రజలకు కూడా తృప్తి కలిగేలాగ ప్రభుత్వం వ్యవహరించి ఈ విషయంలో వాస్తవాలు ఏమిటో బైట పెట్టవలసిన అవసరం ఎంతయినా వుంది. నమ్మకం కలగచేయాలి దీనికి సంబంధించిన ఫైల్స్ చూపుతామన్నారు. ఫైల్స్ చూడడానికి మాకు అభ్యంత రంలేదు. సంతోషంగా చూస్తాము. దానితో నివృత్తి అయిపోతే చాలా సంతోషము. దానితో నివృత్తి కాలేదు, ఇంకా అనుమానం వుంది. ఇంకాదానిలో ఏమయినా ఎంక్వ యిరీ జరగవలసిన అవసరం వుందంటే తప్పకుండా దానిని దూరం చేయడానికి సుప్రీం కోర్టు జడ్జినో, హైకోర్టు జడ్జినో వేసి విచారణ జరిపించి వాస్తవాలు ఏమిటో బైట పెడితే అది ప్రజాస్వామ్యంలో సక్రమమైన పద్ధతని ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :— అధ్యక్షా ఈ సభలో ముద్రగడ పద్మనాభంగారు చేసిన ఆరోపణలమీద ఇచ్చిన 304 లో మా పార్టీ కూడా పేరు ఇచ్చింది. ప్రజాస్వామికంగా ఎన్నిక అయిన ఏ ప్రభుత్వంపైన అయినా కొన్ని ఆరోపణలు వస్తూ వుంటాయి. అవి వాస్తవమా, అవాస్తవమా అనేది తేల్చుకోవాలి. కానీ దురదృష్టం ఏమిటంటే శ్రీనివాసులరెడ్డిగారు కానీ, ముద్రగడ పద్మనాభంగారు కానీ అధికార పార్టీనుంచిపోయిన తరువాతనే చాలా సీరియస్ ఆరోపణలు రావడం ఒక విచిత్రమైన పరిస్థితి ఏది ఏమయినా వచ్చిన ఆరోపణల స్వరూపం, పరిస్థితిని

బట్టి చూస్తే చాలా తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలు అనేవి వాస్తవం కాదనేది నిరూపించుకోవలసిన బాధ్యత అధికారంలో వున్న ప్రభుత్వపై వుంది. దీనికి ఒక మార్గాన్ని నిన్న తమద్వారా వెలుగులోనికి తీసుకురావడం జరిగింది. అశోక గజపతి రాజుగారు దీనికి సంబంధించిన మంత్రివర్యులు పైల్సు తమముందు టేబుల్ మీద పెడతామన్నారు. ప్రతిపక్షాలు పరిశీలించాలి అలస్యం జరగకుండా తమ ఎదుట పైల్సు వుంచడానికి తగిన చర్యలు తీసుకోవాలి అందులో వాస్తవాలు తేలిన తరువాత విషయం ఆలోచించాలి మా పార్టీ అభిప్రాయం ఏమంటే దేనిలో సుప్రీం కోర్టు జడ్జి, హైకోర్టు జడ్జి అనే విచక్షణకాదు ఆపైల్సు పరిశీలించిన తరువాత ఏమయినా వాస్తవం వుందే అనుకొంటే దానికి సంబంధించినంతవరకు ప్రతిపక్షాలు తమ వైఖరిని స్పష్టపరుస్తాయి. ఏదిఏమయినా ప్రధాన బాధ్యత అధికారంలో వున్న ఈ ప్రభుత్వంపైన వున్నది. ఇది రుజువు చేసుకోవలసిన బాధ్యత నిజాయితీని రుజువు చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. ఆ రకమయిన పద్ధతిని చేపట్టవలసిన అవసరం వున్నదని, సమగ్ర పరిశీలన జరిపి వారు నిర్దోషులనిచెప్పి రుజువు పరచుకొనే బాధ్యత ప్రభుత్వానికి వుందనిచెప్పి మనవి చేస్తున్నాను ఈ పైల్సును తమ టేబుల్‌మీదికి తెప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, నా ఆరోపణలు చర్చకు రాకపోయినా, ముద్రగడ పద్మనాభం ఆరోపణలు చర్చకు వచ్చినందుకు సంతోషంగా వుంది. ముద్రగడ ఆరోపణలలో మొదటిది అరక్ కాంట్రాక్ట్ పురుషోత్తం - కిట్ ట్యాగ్సు. రాష్ట్ర ప్రభుత్వం ఎ. పి. బ్రూవరీష్ కార్పొరేషన్ అఫ్ పవర్ ఇరెగ్యులారిటీస్ దీనికి అనుగుణ్యంగా ఎన్నో చేయవలసి వచ్చింది. అందులో కొన్ని పుదాహరణలు మీ ముందు పెడుతున్నాను. అరక్ ఖాళీ బాటిల్సు కేప్సిట్స్‌లైన్సు రు. 12 కోట్ల 29 లక్షలు. వాటిని మూడు ప్రయివేట్ కంపెనీల దగ్గర కాని అవి ఖాళీగా నిరుపయోగంగా పడివున్నాయి, అందులో 375 ఎం. ఎల్. ఖాళీ సీసాలు 1.1 కోటి ఖాళీ సీసాలు 198 లక్షల రూపాయలకు కొన్నారు. 375 ఎం. ఎల్. కేప్సిట్సు అరక్ విత్ బాటిల్సు అనుకొంటాను 2 20 లక్షలు 141 లక్షల రూపాయలకు కొన్నారు.

180 ఎం. ఎల్ ఖాళీ బాటిల్స్ 2.70 కోట్ల బాటిల్స్ 300 లక్షలరూపాయలకు కొన్నారు. 180 ఎం. ఎల్ క్రేట్స్ ఫార్ ద బాటిల్స్ అంటే 5 లక్షల క్రేట్స్ రు. 370 లక్షలకు కొన్నారు. బాట్లింగ్ 60 లైన్స్ 200 లక్షల రూపాయలకు కొన్నారు. ఇది అంతా కూడా మొత్తం మూడు ప్రయివేట్ కంపెనీల దగ్గర 12 కోట్ల 29 లక్షల రూపాయలకు కొని ఆ సీసాలు, క్రెట్స్, లైన్స్ కొన్నది వేరే పర్సనల్ గెయిన్స్ కొరకు కాబట్టి ఇవి నిరుపయోగంగా పడేసినారు. బాటిలింగ్ యూనిట్స్ ఒరిజనల్ ఎస్టిమేషన్ కాస్ట్ 34 కోట్ల 65 లక్షలు అయితే రైవైజ్ చేసి దానిని 45 కోట్లకు చేశారు. అశోక్‌గజపతిరాజుగారిని కూడా మోసము చేసి బ్రూవరిష్ కార్పొరేషన్ అయితే ఏమి, స్టేట్ గవర్నమెంట్ వుద్యోగులు అయితే ఏమి పాత ఎక్విప్‌మెంట్ క్రొత్త ఎక్విప్‌మెంట్ ముసుగులో ఈ బాటలింగ్ యూనిట్‌కు తెచ్చిపెట్టారు. ఇప్పటికి కూడా అశోక్‌గజపతిరాజుగారేమో అవి క్రొత్తవని నమ్ముతున్నారు. ఆయనకు ఏమీ భాగస్వామ్యం లేదు. పాపం ఆయన అమాయకుడు. ఆయన తప్పు ఏమీ లేదు. In the guise of now equipment, old machinery was supplied from them. ఇవి కొనిపెట్టిన తరువాత పాత సామాను కాబట్టి రిపేర్స్, రీప్లేస్‌మెంట్‌కు పోయే ఖర్చు బ్రీవరిష్ కార్పొరేషన్ పెట్టవలసి వచ్చింది. ఇప్పుడు అరక్ బాటిల్స్ మన వాళ్ళు తయారు చేశారు గదా బాటిలింగ్ యూనిట్స్ ఎందుకూ పనికి రాకుండా పోయాయి. ఆ సైజ్ నచ్చలేదంట. ముందుగా ఈ అరక్ బాటిలింగు యూనిట్స్ పెట్టేటప్పుడు ఏ సైజ్ బాటిల్స్ మాన్యుఫ్యాక్చర్ చేయాలనే ఒక లవగాహన వుండాలి గదా. ఆ అవగాహన లేక ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అరక్ బాట్లింగు యూనిట్స్ తెచ్చి ఇక్కడపెట్టి, పాత సామాను తెచ్చి మన నెత్తిన తగలబెట్టి మోస్టు ఆఫ్ ద అరక్ బాట్లింగు యూనిట్స్ క్లోజ్‌డౌన్ చేసి తరువాత ఏమి చేయాలను కొన్నారు ? ఇప్పుడు సాచెట్స్‌లో ఇస్తున్నారు. ఆ సాచెట్స్ మ్యానుఫ్యాక్చరింగు యూనిట్స్ లోకల్‌గా కావాలి గదా ? లోకల్ ఇండస్ట్రియల్స్ దగ్గర కొనమని ప్రభుత్వ ఉత్తర్వు వుంది. వాళ్ళను ఎంకరేజ్ చేయాలి. ఈ సాచెట్స్ మాన్యుఫాక్చరింగు యూనిట్స్ లోకల్‌గా ఉన్నవారు తక్కువ రేట్లకు యీ సాచెట్స్ తయారు చేసి యిస్తామన్నారు. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పారిశ్రామిక వేత్తలు మ॥ 12

ఆపర్ చేస్తే ఆ సాచెట్స్‌ను బొంబాయినుంచి, యితర రాష్ట్రములనుంచి తెచ్చి పెట్టారు. అయినా ఆ సాచెట్స్ ఉపయోగిస్తున్నారా ? బయటవారు తయారు చేసిన వవి సరిపోక యీ యారక్‌ను అమ్ముకునే రిచ్ పీపుల్‌కు టాప్ బ్రాసెస్‌కు లూజ్‌గా అమ్ముకునేందుకు పర్మిషన్ యిచ్చారు. లూజ్‌గా అడల్ట్రేషన్‌తో యీ యారిక్ అమ్మే ఘోరమైన పరిస్థితి వచ్చింది. ఈ బ్రూవరీస్ కార్పొరేషన్‌వారు కొని గవర్న మెంటు ఎంప్లాయీస్‌గాని ఎక్సైజ్ మినిస్టరుగాని మధ్యపెడుతున్నాడు మినిస్టరుగారు కొత్త మెషనరీ అని నముతున్నారు ఇదంతా గొడవలో ఉంది దానిని సవరించు కోవాలి. తరువాత సూర్యా కాంప్లెక్సు కనస్ట్రక్షన్ విషయంలో పద్మనాభంగారు చెప్పి నది నిజం. నిబంధనలకు విరుద్ధంగా ముఖ్యమంత్రిగారి వియ్యంకులనే ఉద్దేశంతో యిర్రెగ్యులర్ ఆర్డర్సు వేసారు. వాటి ఫొటో స్టేట్ కాపీస్ ఫయిల్‌ను ప్రధానమంత్రి ముందు ప్రొడ్యూస్ చేసాను. అవి రామారావుగారి సంతకాలతో ఉన్నాయి. సూర్యా కాంప్లెక్సు కట్టిన తరువాత అందులో వేరేవారు లేక సూర్యారావుగారు ప్రభుత్వ ఆఫీ సులవారిని అజ్ఞాపిస్తున్నారు మీ అంతు తేలుస్తాను కాంప్లెక్సులో అద్దెకు తీసుకోక పోతే అంటున్నారు. ఆ ప్రకారంగా ఎలక్ట్రిసిటీ బోర్డు రెవెన్యూవారిని దబాయించి ఆ ఆఫీసు 7,0 రూపాయలకు ఒక భవనంలో ఉంటే దానిని 7,500 రూపాయలకు యీ కాంప్లెక్సులో ఏర్పాటుచేసి వసూలు చేస్తున్నారు ఇది న్యాయమా ? తరువాత మన రాష్ట్రంలో చాగల్లులో ఒక డిస్టలరీ ఉంది అట్లాగే జంగారెడ్డిగూడెంలో ఒక డిస్టలరీ ఉంది. ఆ జంగారెడ్డిగూడెం డిస్టలరీని హాళమార్చి, విక్టిమైజ్ చేసి, హరాస్ చేసి పెర్రరైజ్ చేసి ఆఖరుకు దానిని కూడా ముఖ్యమంత్రిగారి చిన్న అల్లుడు బంధు వులకు జయపూర్ షుగర్స్‌కు అప్పగించారు. ఈ విధంగా ఎక్సైజ్ డిపార్టుమెంటు వారు చేస్తుంటే చెప్పుకునే దిక్కు లేదు. ఇపుడు యీ ప్రభుత్వ అధికారాన్ని తట్టుకుంటే తప్ప యీ పారిశ్రామికులు ఏమి అవుతారో ఆలోచించాలి. The Excise Department has committed a big blunder in favouring somebody at the helm of affairs తరువాత రామకృష్ణా స్టూడియోలో 4, 5 ఫ్లోర్ల కన్‌స్ట్రక్షన్ చేయడానికి హైదరాబాదు మునిసిపల్ కార్పొరే షన్ వారు పర్మిషన్ యివ్వలేదు. అయినా 5 వ ఫ్లోరులో హెడ్ టాంకు పేరుతో

బార్ పెట్టాలని ముఖ్యమంత్రిగారి కొడుకులు అని చెప్పి బార్‌కు లైసెన్సు యిచ్చారంటే కంచే చేను మేస్తున్నట్లు అయినది. ఈ రాష్ట్రమును ఈ ఎక్సైజ్ డిపార్టుమెంటు హరించివేస్తున్నది. అది సిగ్గుచేటు We must bend our heads in shame. కాషాయ వస్త్రాలు ధరించి స్వయంగా ముఖ్యమంత్రిగారు పోయి కొలతలు కొలిచి అన్ అథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్‌కు, రామకృష్ణా స్టూడియోలో బార్ కొరకు లైసెన్సు యిప్పించారంటే ఎక్సైజ్ శాఖామంత్రిగారు అశోక గజపతిరాజుగారు అక్కడ ఉండే దానికన్నా నా మాదిరి గౌరవంగా యిక్కడకు రావడం మేలు. లేకపోతే ఆయనకు గౌరవం లేదు. Please come out of the Treasury Benches and sit along with us

( Laughter )

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, శ్రీనివాసుల్‌రెడ్డిగారు ఏప్రిల్ నెల 1986 తేదీన నరేంద్రగారు యిక్కడ సభ్యుడు కాని వ్యక్తిమీద మాట్లాడితే అది మంచిది కాదని చెప్పిన అయన ఎక్కడికో ఎక్సైజ్ శాఖ వద్దకు ముఖ్యమంత్రిగారు సిఫార్సుకు వెడతారని చెప్పడం సబబుకాదు. 1986 ఏప్రిల్ 1 వ తేదీన మాట్లాడిన మాటలే యిప్పుడు శ్రీనివాసుల్‌రెడ్డిగారు మరల మాట్లాడారు

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— నువ్వుకూడా రేపోమాపో యిటు వస్తావు నాగతే నీకు పడుతుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఏ మాత్రం రెలవెన్సు లేకుండా ప్రభుత్వంలో ఉన్న బాధ్యతగల వారు మాట్లాడుతున్నారు. అపుడు ప్రభుత్వంలో ఉండి ఒక విధంగానూ, బయటకు వచ్చి వేరే విధంగాను మంత్రులు మాట్లాడుతున్నారని పాత రికార్డులు తీసి ఉపమానంగా చెబుతున్నారు కాని యీనాడు అవినీతిని అరికట్టడానికి యీ ప్రభుత్వం ఏమి చేయాలన్న చర్చను చేయాల్సింది పోయి ఏమీ సంబంధం లేకుండా చర్చలు జరుగుతున్నాయి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— ఇదివరకు కూడా పద్మనాభంగారు రాజేశ్వర రావుగారి మీద ఎలిగేషన్స్ చేసిన విషయం మరచిపోవద్దు. x x x x పేపర్లలో ప్రకటనలబట్టి ఆరోపణలు చేస్తున్నారు. బాధ్యతతో ఏమీ మాట్లాడడంలేదు.

శ్రీ ఏ. నరేంద్ర :— బుచ్చయ్యచౌదరిగారు మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభంగారు ఆరోపణలను చేసినవి చెప్పారు. కాని యిక్కడ చర్చ జరుగుతున్నది వేరే విషయం మీద. దీని సందర్భంగా మా లీడరు మీద, రాజేశ్వరరావుగారిమీద ఆరోపణలు పద్మనాభంగారు చేసారన్నారు. ఇక్కడ అవి అసందర్భపు మాటలు కాబట్టి వాటిని రికార్డుల నుంచి తీసివేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— సభ్యులు ఎలిగేషన్స్ చేసారు కాబట్టి నేను కూడా చేసాను

మిస్టర్ స్పీకర్ :— బాధ్యతగా మాట్లాడాలి. పవర్‌లో ఉన్నవారి విషయంలో ఎలిగేషన్స్ చేసారు. పవర్‌లో లేకపోతే వారిమీద ఎలిగేషన్స్ ఏమిటి ? సబ్జక్టును డైల్యూట్ చేస్తున్నారు. విషయాన్ని సైడ్ ట్రాక్ చేస్తున్నారు. ఎవరు అయితే అభియోగం చేస్తున్నారో వారిమీద మాట్లాడడంలేదు.

2-10 శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, అది రికార్డునుండి తొలగించండి.

Mr Speaker — All right, expunge those remarks

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— ఎక్స్‌పంజ్ చేయిస్తున్నారుగదా. మరి రాజశేఖరరెడ్డిగారి ప్రసంగం అంతాకూడా ఎక్స్‌పంజ్ చేయాలి.

మిస్టర్ స్పీకర్ :— చెప్పండి, ఎక్కడ ఎక్స్‌పంజ్ చేయాలి ?

---

xxxx Expunged as ordered by the Chair

శ్రీ జి బుచ్చయ్యచౌదరి :— రాజశేఖరరెడ్డిగారు చేసిన వ్యక్తిగత ఆరోపణలు అన్నీ ఎక్స్పంజ్ చేయమని అడిగాము మేము, వుయ్ రిక్వెస్టెడ్ యు సర్. అవి ఎక్స్పంజ్ చేశారా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— వారు యిర్రెలెవంట్, యిర్రెస్పాన్సిబుల్‌గా మాట్లాడుతున్నారు. ప్రాపర్ ట్రైనింగ్ తీసుకొని రావాలి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— మాకు తెలుసు ఏమి చెప్పాలో, నీవు ఎక్కడైనా ట్రైనింగు తీసుకొనిరా. ఏమి చెప్పాలో మాకు చేతనవుతుంది. I know how to tackle, how to behave Do not interfere

శ్రీ సి. నర్సిరెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ఈ హౌస్‌లో ఏదైనా విషయముపైన మాట్లాడాలి గాని తగాదాలు ఏమిటీ ? తమరు దయచేసి ఇలాంటి విషయాలను ఎలా చేయకండి. ఏదైనా సబ్జెక్టుమీద మాట్లాడమని చెబితే బాగుంటుంది.

మిస్టరు స్పీకరు :— అంటే మీ అభిప్రాయం నేను ఎలా చేస్తున్నాను అనా ?

శ్రీ సి. నర్సిరెడ్డి :— తగాదాలు పడితే ఎట్లా, యిబ్బందిగా వుంటుంది.

మిస్టరు స్పీకరు :— ఎనీ థింగ్ విచ్ యీజ్ నాట్ అండర్ రూల్స్, పార్లమెంటరీ సాంప్రదాయాలకు విరుద్ధంగా వుంటే తప్పకుండా నేను యింటర్‌ఫియర్ అవుతున్నాను—మీకంటే ముందే జాగ్రత్త పడుతున్నాను. ఎందుకంటే నామీద బాధ్యత వుంది హౌస్ రన్ చేయడం — అప్రమత్తంగా వుండి మెంబర్స్‌ను రిక్వెస్ట్ చేయడం ఏది అవసరమో అదే మాట్లాడమని, అనవసరమైనది మాట్లాడకూడదని చెప్పడం జరుగుతోంది. సరే I have taken note of it. Mr Butchaiah Chowdary. take your own time, formulate your views and come to the point. They have not said anything about you ఎవరిదో ఎక్కడిదిమండో రెస్పాన్సిబుల్ ఫ్లోర్ లీడర్స్‌మీద తీసుకువచ్చి మీరు ఆరోపణలు చేస్తే ఏంతవరకు

 రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము : కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సు రూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

సమంజసము : They ha 'e not touched about the Chief Minister or anybody విద్యాసాగరరావుగారు రీ యిటరేట్ చేసింది — ఎంక్వైయిరీ చేయ మన్నారు తప్పితే — personally they have not talked about the Chief Minister or anything ముఖ్యమంత్రిగారి గురించిగాని ప్రభుత్వం గురించిగాని ఏమీ చెప్పలేదు. అనవసరంగా ఎందుకు చెబుతారు ?

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— నేను విషయములోకి వస్తున్నాను. ఎందు కంటే, పోయే ప్రతివాడు ఏదో ఒక పుట్టి పోయడానికి ప్రయత్నం చేస్తాడు ఇక్కడ వున్నంత కాలము రకరకాల కాకమ్మ కబుర్లు చెబుతారు, అధికారములో కూర్చున్నంత సేపు — అక్రమాలు చేసి తరువాత, అవతలకు పోయిన తరువాత కధలు చెప్పడం మామూలే — అయ్యా, ప్రధాన మంత్రిగారు రక్షించండి అంటూ రోజూ డేబిరిస్తూనే వుంటారు మిత్రులు — చూస్తున్నాము, దాని జోలికి పోవడం లేము. ఇప్పుడు ముద్రగడ పద్మనాభంగారు రాజీనామా చేసిన తరువాత ఏవయితే పత్రికా ప్రకటనల ద్వారా ఆరోపణలు చేసారో వాటి గురించి చర్చిస్తున్నాము. ముందుగా, పద్మనాభం గారు ఏ పరిస్థితులలో రాజీనామా చేశారో — నేను ఆ జిల్లాకు చెందినవాడిని గాబట్టి— కొంత వివరణ యిచ్చిన తరువాత పూర్తిగా ఆరోపణల గురించి చర్చ అవసరము. మేము అధికార పక్షములో వున్నాము, ఇక్కడ సమయములో వివరణ యిచ్చుకో లేము ఎందుకంటే అధికారములో వున్నవారి మీద రాళ్ళు పడుతాయని తెలుసు అట్లా రాళ్ళు పడినప్పుడు ఏ విధంగా సమాధానం చెప్పాలో మాకు తెలుసు. నిన్న చూశారు త ు. ఒక జీ వో. మీద — పదికోట్ల రూపాయల కుంభకోణం, దానిలో రెండు కోట్ల ముడుపులు అని చెబితే

( ఇంటరప్షన్ )

నిన్న కళా వెంకటరావుగారు జీ. ఓ. మీదద్ద పెట్టారు. విషయాలు అన్నీకూడా తేట తెల్లంగా ప్రజలకు చెప్పడం జరుగుతుంది. దానిలో ఎంత కుంభకోణం వుందో ఇవాళ సభకు తెలిసిపోయింది. ప్రజలకు తెలిసిపోతుంది. ఎందుకంటే పత్రికల

ద్వారా ఏవో అవాకులు చవాకులు పేలి, యీ ప్రభుత్వాన్ని యీ పార్టీని బదనాం చేయాలనే దురుద్దేశముతో సాగే ప్రచారము యిది అని మనవి చేస్తున్నాను. అసందర్భమైన ఆరోపణలు ఏ విధంగా వస్తాయో చెబుతున్నాను. గతములో యీ సభలో రాజశేఖరరెడ్డిగారు చెప్పారు — ఆరోజు, శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్‌కు సంబంధించి ఏనిర్ణయం జరగకుండానే అక్కడ సొరంగం త్రవ్వుతారో, పంప్స్ పెడతారో నిర్ణయం జరగకుండానే, కేంద్ర ప్రభుత్వపు పర్మిషను లేకుండానే, ఏమీ లేకుండానే, ఎలాంటి ఫైల్సు లేకుండానే రాజశేఖరరెడ్డిగారు ప్రకటన యిచ్చారు. ముఖ్యమంత్రి గారికి కోట్ల రూపాయలు జపాన్ సంస్థ ముడుపులు యిచ్చింది, పంప్సు తీసుకున్నారు అని చెప్పారు. దానిమీద యిదే సభలో చర్చ సాగిన తరువాత కమీషను వేయడం జరిగింది. ఆ కమీషను ముందు, ఎవరైతే ఆరోపణలు చేశారో ఆ పెద్ద మనిషివెళ్ళి ఎందుకు సాక్ష్యం చెప్పలేదని అడుగుతున్నాను. ఆరోపణలు ఏ విధంగ వస్తున్నా యనేది చెప్పడానికి యిది చెబుతున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, ఎక్కడ డీవియేట్ అవుతున్నామనేది తమ దృష్టికి తెస్తున్నాను. ఈరోజు మనం చర్చించవలసిన విషయం — ఎజెండా — కృష్ణాజిల్లాలో కొన్ని బస్సు రూట్సు జాతీయకరణ కొరకు వాగల్లు మరియు ఎ. పి. ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టిలరీస్‌కు సంబంధించి ముద్రగడ పద్మనాభంగారు చేసిన ఆరోపణల గురించి మాత్రమే విషయ ప్రస్తావన చేయవలసి వుంది. వేరే సబ్జెక్టుకు తావులేదు.

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, బుచ్చయ్యచౌదరిగారు నా గురించి మాట్లాడారు గాబట్టి దయచేసి నాకు అవకాశం యివ్వండి.

శ్రీ కె. వి. నారాయణరావు :— యిప్పుడే యివ్వాలా ?

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— x x x

(ఇంటరప్షన్స్)

x x x

xxx Expunged as ordered by the Chair

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు. చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టరీలకు సంబంధించి మాజీసంత్రి శ్రీ ముద్రి గడ పద్మనాభం చేసిన అలోపణ-నుగూర్చి

Mr Speaker — I expunge those remarks. Whatever is stated about Sri Narayana Rao, that is expunged

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అనవసరంగా మాట్లాడవద్దు అని చెప్పండి.

శ్రీ జి బుచ్చయ్యచౌదరి .— ఆరోపణలు ఏవిధంగా చేయబడతాయో వాటి పూర్వాపరాల గురించి చెప్పవలసిన బాధ్యత వుంది కాబట్టి చెబుతున్నాను.

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి .— బుచ్చయ్యచౌదరిగారు మాట్లాడినదాని గురించి జవాబు చెప్పడానికి వారు అవకాశం యివ్వండి. హిటాచి విషయములో నేను చేసిన ఆరోపణల గురించి ముఖ్యమంత్రిగారు లేకపోతే యీ రాష్ట్ర ప్రభుత్వం కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీని వేసింది, ఆ కమీషను ముందు నేను పోలేదని కదా వారు చెబుతున్నది

Mr Speaker — Unless you hear me, I am not going to permit you If you want to say anything, after he concludes you seek my permission, I will certainly give permission to explain these things.

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి .— నేను మాట్లాడేటప్పుడు వారు మాట్లాడారు. రెండు డజన్లసార్లు యింటరప్ట్ చేశారు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— నా వుద్దేశము - గత మూడు సంవత్సరాలుగా యీ ప్రభుత్వంమీద ప్రభుత్వాధినేత మీద ఎందుకొరకో ఏ ప్రయత్నముతోనో లేని పోని కల్లబొల్లి కబుర్లతో, కుట్రలతో వారు ఆరోపణలు చేస్తున్నారనేది , ఇవాళ పద్మనాభంగారు కూడా దీనిలో భాగమే. దీనివెనుకాల కాంగ్రెస్ నాయకులు వున్నారనే మాట యథార్థము. ఎవరి వెనుకాల ఎవరు చేరుతున్నారనేది పాపం బాపిరాజుగారితో సహా అందరికి తెలుసు.

(ఇంటరప్షన్)

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము : కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సు రూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) .— పైత్యం ఏమైనా ఎక్కిందా ?

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— వెనుకాల మేము వున్నామని వారి నాయకుడు జగన్నాధ్ పహాడియా యీ రాష్ట్రానికి వచ్చి చెప్పారు. ఇంకా ఎందుకు దాస్తారు, ఏ విధంగా ప్రజలను మభ్యపెడుతారో నాకైతే తెలియడం లేదు.

శ్రీ కె. బాపిరాజు :— ముద్రగడ పద్మనాభంగారి నీతి గురించి మాట్లాడే నైతిక శక్తి మీకు పోయింది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి .— మా అందరికి వుంది, అయ్యా, నీతి చరిత్ర యిక్కడవున్న 200 మందికి వుంది. పైరవీల చరిత్ర-ఎవరు పైరవీలతో పబ్బాలు గడుపుకుంటున్నారో యీ రాష్ట్రములో అందరికి తెలుసు. మేము 1982లో రాష్ట్రానికి అధికారములోకి రాకముందు ఎలాంటి పైరవీలలో లేము. రాజకీయాలలో కూడా లేము అని మనవి చేస్తున్నాను

(ఇంటరప్షన్)

శ్రీ కె. బాపిరాజు :— ఛాలెంజి చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— ఛాలెంజి మీసాలతో కాదు. ఛాలెంజి చేసి చెబుతున్నాను, యీ ప్రభుత్వం వుంటుంది ప్రతివారికికూడ నైతిక విలువలు వుండి, నైతిక స్థాయివుండి యిక్కడ మాట్లాడుతున్నాము

(ఇంటరప్షన్)

విజయవాడకు సంబంధించిన కుంభకోణాలు వెలుగులోకి వస్తాయి. దానికి బాధ్యత వహించిన పెద్దమనిషి చరిత్ర కూడా యీ సభలోనే ప్రవేశపెడుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు :— పద్మనాభంగారు మచ్చలేని మనిషి, ఆయనకు మీకు పోలికా ?

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు, బాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్ర గడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

(ఇంటరప్షన్)

మ॥12-20

Mr. Speaker .— Let us come to the subject What is subject what are we discussing దానిని గురించి ఎక్స్‌ప్లెయిన్ చేసే బాధ్యత మీకు ఉంది. మీరు ప్రొవోక్ చేయవద్దు. మీరు చెప్పేది సక్రమంగా చెప్పండి. You tell what you want to say and not provoke గవర్నమెంటుమీద ఎలిగేషన్సు ఉన్నాయి వాటిని మీట్ కావాలి. కొంతరుఎలిగే షన్సు చెబితే పాయింటు డైల్యూట్ అయిపోతుంది You come to the point. You just tell it and the Hon,ble Minister is there to answer

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— అధ్యక్షా, ముద్రగడ పద్మనాభగారు ప్రకట నలో ఉన్న కుట్రలు చెప్పవలసిన బాధ్యత నాకు ఉంది. దాని వెనకాలఉన్న పెద్ద మనుష్యులగురించి కూడా చెప్పవలసి ఉంది. శ్రీ పద్మనాభంగారు అసలు ఎందుకు రాజీనామా చేశారు. రాజీనామా చేసివెళ్లిన తరువాత ఎందుకు ప్రకటనలు చేస్తున్నారు? ఆరోజున రాజీనామా చేసేటప్పుడే బాధ్యతకలిగిన వ్యక్తిగా ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి ఈ కారణాలవల్ల నిరసనగా నేను వెళుతున్నానని చెప్పి రాజీనామా ఇచ్చివెళ్లారా? ట్రెయినులో వెళ్లి మధ్యలోనుంచి రాజీనామా ఎందుకు పంపించారు? దాని సమాధానం ఏమిటి ?

(ఇంటరప్షన్)

పిరికితనంతో ఇన్నాళ్లు మంత్రిగా చెలామణి అయ్యాడు. మంత్రివర్గంలో స్థానం కల్పించినప్పుడు బాధ్యత కలిగిన వ్యక్తిగా రాజీనామా చేసేటప్పుడు ఎదురుగావచ్చి ఈ కారణాలతో, ఈ తప్పులతో నేను మిమ్ములను (ముఖ్యమంత్రిని) సమర్థించలేక పోతు న్నానని ఎందుకు చెప్పలేదు ? ఎందుకు పారిపోవలసివచ్చింది ? కారణం ఏమిటి ? వారిని సమర్థించేవారు ఎవరైనా దానికి సమాధానం చెప్పగలరా ? ముఖ్యమంత్రిగారు రాజీనామాను అంగీకరించుటకు ఇంతటైము ఎందువల్ల తీసుకున్నారు అని అడిగారు అనాడు మొదటిసారి మంత్రివర్గంలో స్థానం కల్పించడంకోసం పిలిచినప్పుడు భయపడి

రాకపోయినా చిన్నవాడిగా భావించి తిరిగి ఉదారత్వంతో మంత్రివర్గంలో స్థానం కల్పించారనే విషయం మరచిపోకూడదు. ఆరోజున అయిన వ్యతిరేకిస్తే ఉత్తర్వులపూర్వకంగా పెట్టలేదు ఒక్క రోజున అయినా డి.ఓ లెటర్సుద్వారా అయినా వ్రాశారా అని అడుగుతున్నాను. ఏ నిర్ణయాలు అయినా ఆయన వ్యతిరేకిస్తే డి.ఓ లెటర్సు ద్వారా ఎందుకు వ్రాయలేక పోయారు ?

(ఇంటరప్షన్సు)

అక్కడ ప్రజా మద్దతు లేదు. ఒంటరివాడను అయ్యానని ఈ విధ్యంగా చేయడం జరుగుతున్నది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఒక సింపుల్ ఇస్యూని కాంప్లికేట్ చేసుకొని సమయాన్ని వృథా చేయడం బాగుండలేదు ముద్రగడ పద్మనాభంగారి వ్యక్తిత్వం గురించి చర్చించడం మంచిది కాదు. ఆ ఆరోపణల గురించి చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దానిని గురించి ఎక్సయిజు మినిష్టరుగారు జవాబు చెబితే సరిపోతుంది. మంత్రిగారు జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

శ్రీ జి బుచ్చయ్యచౌదరి :— అయ్యా, ఈ ఆరోపణలలోని పరమార్థం చెప్పకపోతే వీటిగురించి ఎలాగ తెలుస్తుంది. దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. నేను ఎవరినీ కించపరచడం లేదు. అవతల వ్యక్తి ఏ విధంగా ప్రావోక్ చేయడం జరుగుతున్నదో మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆ ఆరోపణలలోని పూర్వాపరాలు చెబుతున్నాను. వాటిగురించి ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఆ రోజున ముద్రగడ పద్మనాభంగారు వెళ్ళిపోయారు. నేను అడిగాను. చెప్పివస్తే బాగుండేదని మేము అడిగితే ఆయన చెప్పారు. ముఖ్యమంత్రిగారు నన్ను ఎంతో అప్యాయతతో చూసారు. నా డిపార్టుమెంటునుబట్టి నన్ను ఎంతో అన్యోన్యంగా చూసారు. కాని జిల్లాకు సంబంధించి నా కులస్థులతో ఉన్న తగాదాలవల్ల, నా సహ

చర శాసనసభ్యులతో ఉన్న తగాదాలవల్ల వారికి ముఖ్యమంత్రిగారు ఎక్కువగా మద్దతు తెలుపుతున్నారు అనే భావము ఆ రోజున వారు చెప్పడం జరిగింది. నేను ఫలానా కారణంతో రాజీనామాచేసాను కాని ముఖ్యమంత్రిగారు దేవుడు, రాముడు అనిచెప్పారు యువకుడుగా తీసుకొని రావాలని నేను అడగడం జరిగింది వారు ఆ రోజున రాజ్య సభ సీటు సందర్భంలో ఒక వ్యక్తికి సీటు ఇప్పించాలని అడగడం జరిగింది. అంతకు ముందే ముఖ్యమంత్రిగారు చెప్పారు – ఆ ప్రాంతపు అవసరాల దృష్టా

Sri Nallapareddy Srinivasul Reddi — This is unparliamentary and irrelevant

( Interruption )

శ్రీ జి బుచ్చయ్యచౌదరి :— శ్రీ పద్మనాభంగారి రాజీనామాకు దారితీసిన పరిణామాలు. ఆ తరువాత వారు చేసిన ప్రకటనల అనుసంధానం ఏమిటి అనేది చెప్ప వలసిన బాధ్యత నామీద ఉంది.

( ఇంటర్రప్షన్సు )

మిస్టరు డెప్యూటీ స్పీకర్ :— ఆయన రాజీనామాకు దారితీసిన కారణాల గురించి వారు చెబుతున్నారు. అదే జిల్లాకు చెందిన శాసనసభ్యుడుగా చెబుతున్నారు. ఆయనను చెప్పమనండి.

శ్రీ జి బుచ్చయ్యచౌదరి :— అధ్యక్షా, పూర్వాపరాలు వారికి చెప్పాలి కదా. వారు ఒక ప్రకటన ఇచ్చారు, అది పత్రికలలో వచ్చింది. అదే ప్రశ్న ఇక్కడ రెయిజు చేసామని గౌరవసభ్యులు అంటున్నారు. ఈ సందర్భంలో మాకు తెలిసింది మేము చెప్పవలసిన అవసరం ఉంది. ఆనాడు రాజ్యసభ సీటు విషయంలో వారు శ్రీ భాస్కరరావుగారికి ఇవ్వాలని అంటే ముఖ్యమంత్రిగారు ఆ విధంగా కాదు, ఆ 2, 3 జిల్లాలలో అందరినీ బ్యాలెన్సు చేయాలి కనుక వేరే రకంగా చేయాలని చెప్పారు. అక్కడ ప్రధానమైన కమ్యూనిటీకి సంబంధించి ఇవ్వాలని చెప్పిన తరు

వాత వారు తిరిగి 2, 3 సార్లు ముఖ్యమంత్రిగారిని అడిగినా వారు అదే చెప్పారు. నన్ను అడిగితే మనం ఎందుకు వెళ్ళడం, వారు ఫలానాకమ్యూనిటీలోవ్యాలెన్సుచేయడానికి ఇస్తామని అంటున్నారు అని చెప్పిన తరువాత వారి అలక ప్రారంభం అయిందని నేను సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. దాని వ్యాఖ్యానపర అది కాని మరొకటి కాదు. ఈవేళ ఏవైతే ఆరోపణలు చేస్తున్నారో అవే అయితే అవి బైట పెట్టి ఉండాలి. ఆయన అడిగిన మనిషికి రాజ్యసభ సీటు ఇవ్వలేదనే కారణంవల్ల రాజీనామాకు దారి తీసింది కాని ఈ ఆరోపణలు మాత్రం కాదు రాజీనామాచేసి బైటకు వెళ్ళిన తరువాత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వారి వెంట రాలేదనే బాధతో ఈవేళ ఆరోపణలు చేయడం జరుగుతున్నది. దాని అర్థం ఇది. శ్రీ శ్రీనివాసుల్ రెడ్డిగారు ఎన్నో ఆరోపణలతో రోజూ డి. ఓ లెటర్సు వ్రాసి వారికి వంత పలుకుతున్నారు. ఆయన చెయ్యి నొప్పి పుడుతున్నది. మొన్నటివరకు ఆయన అనారోగ్యంగా ఉన్నారు, వారి చేతికి ఏమైనా అవుతుందేమోనని నా భయం.

( ఇంటర్రప్షను )

ముద్రగడ పద్మనాభంగారు ఆర్. టి సి. బస్సు గురించి చెప్పారు. నేను శ్రీ కాశిరెడ్డిగారు - అంతా డైరెక్టర్సుగా ఉన్నాము. ఆర్. టి. సి ని స్ట్రీమ్‌లైన్ చేయడం జరిగింది. అప్పటి ఎమ్ డి. గారు, డైరెక్టర్సు, తరువాత వచ్చిన ఎమ్. డి గారు అందరూ అక్కడ ఉద్యోగాలకు సంబంధించి కొన్ని రూల్సు ఫారమ్యులేట్ చేయడం జరిగింది ఏ వ్యక్తి రికమెండేషన్సుతో అపాయింటు కావడానికి వీలు లేకుండా పటిష్టం చేయడం జరిగింది మేము డైరెక్టర్సుగా ఉన్నప్పటికీ, రీజనల్ చైర్మన్‌గా ఉన్నప్పటికి ఎవరికి రెకమెండు చేయాలేక పోయామని బాధ పడ్డాము. దానికి కారణం మెరిట్ మంచిదే. ఎవరైతే మెరిట్ ప్రాతిపదికగా వస్తారో వారికి ఉద్యోగాలు వస్తాయని, వారికి న్యాయం జరుగుతుందని మేమంతా తలచించి రెండు సంవత్సరాలనుంచి ఏమీ చేయలేక పోయిన పరిస్థితి ఉందని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. దానివల్ల స్నేహితులకు మేము సహాయం చేయలేక పోవచ్చు కాని సమాజ న్యాయం జరుగుతున్నది. ఎవరైతే మెరిట్‌తో వచ్చారో వారికి న్యాయం జరుగుతుందని ఆ రోజున ఆ కార్యక్రమం తీసుకోవడం జరిగింది.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సు రూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

( ఇంటర్రప్షను )

ఇప్పుడు మెరిట్‌లో ఉద్యోగాలు వస్తున్నాయో లేదో సామాన్య ప్రజలకు తెలుసు. ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రాముతో నాకు సంబంధించి నేను రీజనల్ చైర్మన్‌గా శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరము లకు సంబంధించి విశాఖపట్టణంలో ఒక కాన్‌ఫరెన్సు పెట్టాము. అక్కడ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులతో సహ చెప్పారు. ఈ ప్రాంతంలో నేషనలైజేషను అవసరం, వారు కొత్త బస్‌లను వేయడం లేదు, నష్టం జరుగుతున్నదని చెప్పారు. అప్పుడు మేము సర్వే చేయించిన తరువాత ప్రభుత్వం ఏమైనా నిర్ణయం తీసుకుంటే కార్పొరేషను వేయడానికి ఏమాత్రం అభ్యంతరం ఉండదని ఆ రోజున ఒక నిర్ణయం చేయడం జరిగింది ఆ సర్వే చేసారు. రూట్సు అన్నీ ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రాముకు వెళ్ళాయి ఆనాటికి ఈనాటికి ఆర్. టి సి లో బస్‌ల సంఖ్య ఎంత పెరిగిందో మీకు తెలుసు. రాజమండ్రిలో కూడా కొన్ని సిటీ బస్‌లు వేసారు. కొద్దిగా మాత్రమే పూర్తిగాకాదు. ప్రయాణీకుల అవసరాలు తీర్చడానికి వేశారు. అదే విధంగా విజయవాడలో, కాకినాడలో, మరికొన్ని చోట్ల వేయడం జరిగింది. దానికి వక్రభాష్యం చెప్పడం కోసం ప్రయత్నం చేయడం మంచిది కాదన్ని మనవిచేస్తున్నాను. నాయనా, మీరు హియరింగు తీసుకొని ఏదో ఒక పరిష్కారం చేయండి అని చెప్పే దౌర్భాగ్యస్థితి ముఖ్యమంత్రికి కాని ఇంకొకరికి కాని
మ॥ 12-30 వెళ్ళవలసిన అవసరం ఉండరాదని కోరుతున్నాను అనేక రూట్లలలో ఎందుకు ఆగిపోయింది ? హియరింగు యిప్పుడు లో ఎందుకు భయపడవలసి వస్తున్నది. కరీంనగరు జిల్లా శాసనసభ్యులు ఇట్లాంటి హీనస్థితికి దిగజారిపోవడం మంచిది కాదు. పేరు పోతుంది, మచ్చ మిగులుతుంది. మాకు అనేకమంది మిత్రులు ఉన్నారు, నాకు నా జిల్లాలో నా అనుకూలురు ఉన్నారు, నాకు బంధువులు, ఉన్నారు, మేమంతా ఒకే మార్గముమీద ఉన్నామని తెలియ చేస్తున్నాను

నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను, తణుకులో ఇంద్రా డిస్టలరీస్‌ను, హనుమాన్ జంక్షన్‌లో ఉన్న డిస్టలరీస్‌ను యింకా వేరే వాటిని ఎందుకు చెప్పలేదు. రామా డిస్టలరీస్ మీదే ఎందుకు చెప్పారు. యింకా రాష్ట్రములో డిస్టలరీస్ ఉన్నాయి. అవి అన్నీ తిరిగారు కదా. దీనిమీద ఎందుకు చర్యలు తీసుకోలేదు. వక్రభాష్యాలు

ఎందుకు చెబుతారు ? ప్రభుత్వము మీద దుగ్ధ, అక్కసు, బాధతో ఏవేవో ఆరోపణలు చేస్తారా ? ఆవాళ ఎందుకు చెప్పలేదు. ఈవాళ ఎందుకు చెప్పడం జరుగుతున్నది. ఎందుకు శ్రీనివాసులురెడ్డిగారు 100 కోట్ల రూపాయలు అవినీతి జరిగింది మహాప్రభో అని రాజీవ్‌గాంధీగారు మీరు దీనిమీద ఎంక్వయిరీ చేయించండి బాబోయి అంటూ ఢిల్లీకి పోయి మొర పెట్టుకున్నారు. ఏదో అయిపోతుంది అని అంటూ గగ్గోలు పెడుతున్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— యిప్పుడు నా పేరు తీసుకొని రావలసిన అవసరం ఎందుకు వచ్చింది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— ఆరోపణలు చేయడం చాలా తేలిక. అడిగేవాడికి చెప్పేవాడు లోకువ అన్నారు. వారు చెప్పిన దానికి నేను వివరాలు చెప్పాలి. రాజశేఖరరెడ్డిగారు చేసిన కుంభకోణాలు గురించి ఎవరికి తెలియదు ? వాటి గురించి చెప్పడం లేదు. 15 లక్షల రూపాయలు చొప్పున డిస్టలరీకి తీసుకుంటే మేము ఏదైనా అన్నామా ? పిన్నమనేని కోటేశ్వరరావుగారు 15 లక్షల చొప్పున డిస్టలరీకి లైసెన్సు గురించి తీసుకున్నప్పుడు దాని గురించి మాట్లాడుతున్నామా మేము. అన్ని విషయాలు తెలుసు. అప్పుడు మేము ఏదైనా అన్నామా ?

శ్రీ సి. నర్సిరెడ్డి :— వారు లక్షల రూపాయలు తిన్నారు కాబట్టి మేము ఎందుకు చేయకూడదు అని అడుగుతున్నారా సభ్యులు....

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— అట్లాంటి తప్పులు చేయకూడదనే మా అభిమతం. మా ప్రభుత్వం ధ్యేయం కూడాను. ఆ పార్టీ అట్లాను వ్యవహరించింది కనుకనే ఆ పార్టీ ఆ స్థానములో కూర్చున్నది. మేము అట్లాంటి తప్పులు చేయము, మేము ఆస్థానములోకి వెళ్ళవలసిన అవసరం లేదు. అందుకనే ప్రజలు ముఖ్యమంత్రి గారిని గెలిపించి యిక్కడ కూర్చోబెట్టారు. ఈవాళ డిస్టిలరీస్ గురించి వక్రభాష్యాలు చెబుతున్నారా ? ఎవరికీ బంధువులు ఉండరా ? మీ బంధువులు ఎవరూ వ్యాపారము

చేయడం లేదా ? అల్లుళ్ళు కాని, కుమారులు కాని బంధువులు కాని వ్యాపారము చేయని వారు ఎవరూ లేరని ఎవరైనా మీలో చెప్పమనండి. ఎవరికి లేరు బంధువులు ? మీ బంధువులు వ్యాపారం చేయడం లేదా ?

శ్రీ మహమ్మద్ జానీ :— నేను ఉన్నాను. నాకు ఎవరూ లేరు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— నీతి నిజాయితీలకు తెలుగుదేశం పెట్టింది పెట్టిందిపేరు. తన శాసనసభ్యుల మీద మంత్రుల మీద విచారణ జరిపించినటువంటిది ఈ ప్రభుత్వం. అని మనవి చేస్తున్నాను కమీషను వేయమన్నారు .

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— బుచ్చయ్య చౌదరిగారు వారి అభిప్రాయాలు తెలియపరచవచ్చును, అందులో ఆక్షేపణ లేదు కాని వారికి తెలిసో తెలియదో, ఏమోగాని చేసినటువంటి అభియోగానికి సంబంధించి పర్టిక్యులరు ఇస్యూకు సంబంధించి చెప్పాలి. ఏదైనా ఒక నిముషం రాజకీయ ఉపన్యాసం యిస్తే ఫరవాలేదు గాని అదే జవాబుగా ఒక్కటే ఉపన్యాసము యిస్తే యిటు వారికి కూడా కొన్ని పరిమితులుంటాయి కదా.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: రాజేశ్వరరావుగారు అంటే నాకు చాలాగౌరవం. రాళ్ళు వేయడం, మట్టి వేయడం జరిగింది గదా ! దానిని కడుగుకోవాలి అంటే కష్టము. వస్తున్నటువంటి అభియోగాలు విషయంలో నేను దాని పూర్వాపరాలు చెబుతున్నాను. ప్రజలకు కూడా తెలియాలి కదా, అందుకని జరిగిదంతా నేను చెప్పవలసి వస్తున్నది

డాక్టరు యం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— వారి ఉపన్యాసము ఆపుచేయించండి. అభియోగానికి సంబంధించి మాట్లాడమనండి. "అడలేక మద్దెల ఓడు అన్నట్లుగా" ఉంది వారి పరిస్థితి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— ప్రభుత్వము ఆనాడు అగర్వాల్ గారితో ఎంక్వైరీ కమీషనుమ వేయడం జరిగింది. ఈనాడు అది జరగడం లేదు. దాని మీద

సమరసింహారెడ్డిగారు కోర్టుకు పోయి స్టే తీసుకుని వచ్చారు. అగర్వాల్ కమీషను వేసిన తరువాత స్టే ఎందుకు తీసుకుని వచ్చారు సమరసింహారెడ్డిగారు, కమీషను ఖండను చేయడంలేదు.

శ్రీ కె సమరసింహారెడ్డి :— బుచ్చయ్య చౌదరిగారు చెబుతున్న విషయం వింటూ ఉంటే వారి అమాయకత్వమునకు నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. మీ ఏడుపు చూసి చెబుతున్నాను. విప్ గారూ మీరు మర్యాదగా మాట్లాడండి. వారిని కంట్రోలు చేయండి. Otherwise let him resign that whip post and speak. కమీషను ఎంక్వైరీ ఏక్టు సెక్షను 3 క్రింద స్పెసిఫిక్‌గా పర్టిక్యులరు ఐటము ఇట్లాగ ఉండాలి అని ఉంది. మీరు అగర్వాల్ కమీషను వేసినప్పుడు 1947 నుంచి విచారణ చేయాలి అని చెప్పారు. దాని విషయంలో కోర్టుకు పోవడం జరిగింది. యిది పెండింగులో ఉంది. కోర్టులో ఈ ఇష్యూ ఉంది. The matter is sub-judice It is pending in the court. So, he has no right to raise it now

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— ఉన్న విషయాలన్నీ కూలంకుషంగా చర్చించవలసిన అవసరం ఉంది. చరిత్ర పునరావృత్తము అవుతున్నది. శాసనసభ సమావేశాలలో మాట్లాడుతున్నారు. లేని పోని ఆరోపణలు వేయడం ఇక్కడ అలవాటుగా జరుగుతున్నది. ఎన్నో సార్లు ఎన్నో ఆరోపణల మీద ముఖ్యమంత్రిగారు గాని, ప్రభుత్వం గాని ఎంక్వైరీలు వేసి విచారణ చేయిస్తూ ఉంటే దానికి సాక్ష్యాలు చెప్పుకోలేక పారిపోతున్నవారు వారేననే విషయం మరచిపోవద్దు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఎంతమందో ప్రతిపక్ష సభ్యులు, ప్రతిపక్ష నాయకులు మాట్లాడినారు. బుచ్చయ్య చౌదరిగారు 35 నిముషాలు నేపు నుంచి మాట్లాడుతున్నారు. వినే ఓపిక లేదు. చెప్పినటువంటి ఎలిగేషన్సు కన్‌ఫర్మ్ చేయడం తప్ప వారు కాంట్రడిక్ట్ చేయడంలేదు.
There has been a single demand from us. We have been requesing to get the matter inquired into by a sitting High Court Judge. We

are all endorsing that view. He is not able to argue the case యిప్పటికే ప్రభుత్వము ఎంతో నవ్వులపాలు అయినది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— ఓ. యన్. జి. సి. ఆరున్నర కోట్ల రూపాయలు తిన్నారని నిన్న పేపర్‌లలో చూశాం. ఈ దేశమే నవ్వులపాలు అయినది. కేంద్రమంత్రిగారు అంగీకరించారు కూడా.

( ఇంటర్రప్షన్ )

12-40 మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— అందరూ సీరియస్‌గా అయిపోతే సభ ఎలా నడుస్తుంది. చైర్మను ఎడ్రస్ చేసి మాట్లాడండి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— రాష్ట్ర పరిధిలో లేని, రాష్ట్ర శాసన సభకు సంబంధముకాని, పార్లమెంటులో వున్న విషయాన్ని గురించి ఇక్కడ చర్చించడానికి ఈ శాసన సభకు హక్కు వుందా ? దీనిపై రూలింగ్ యివ్వాలని చైర్మను కోరుతున్నాము.

( ఇంటర్రప్షన్ )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— దయచేసి కూర్చోండి. రూలింగు ఈ సమావేశము ముగిసేలోగా ఇస్తాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— ముఖ్యమంత్రిగారి మీద కేసు సుప్రీంకోర్టులో పెండింగులో వున్నదాన్ని కేసు సబ్‌జుడీస్ అయినప్పుడు దాన్ని గురించి ఇక్కడ ప్రస్తావించినప్పుడు, ఇదెందుకు ప్రస్తావించకూడదు. ?

( ఇంటర్రప్షన్ )

Mr. Deputy Speaker :— The House stands adjourned for 10 minutes.

( The House, then adjourned at 12-42 p m )

సభ తిరిగి మధ్యాహ్నం 12-55 గం॥లకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— బయట చూస్తూ ఉంటే చాలామంది మార్షల్సు కనిపిస్తున్నారు, ఏమైనా కారణం ఉన్నదా ? అధ్యక్షా ?

మిస్టర్ స్పీకర్ :— నాకు కనిపించడం లేదు. ఒకవేళ ఎవరైనా ఉన్నా వారు నా అనుమతితో ఉన్నట్లే.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— పద్మనాభంగారు చేసిన ఆరోపణల గురించి చర్చించే ముందు ఆయన....

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఇందాక నేను ఒక పాయింట్ ఆఫ్ ఆర్డరు రెయిజు చేశాను. దానిలో నేను ఏమి చెప్పానంటే ఈ శాసన సభ పరిధిలో లేనటువంటి మన రాష్ట్రానికి సంబంధం కానటువంటి, పార్లమెంటులో చర్చించవల సిన విషయాల గురించి ఈ శాసన సభలో చర్చించవచ్చా ? అని దానిమీద రూలింగు అడిగారు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— ఎప్పుడు ఎవరిమీదో ఆరోపణలు చేయడం మా ఉద్దేశం కాదు. ఈ సందర్భంలో ఈ పార్టీ అవినీతిమీద ప్రతినిత్యము నిత్యకృత్య ముగా కొన్ని విషయాలు ఆరోపణలు చేస్తున్నందువల్ల కొన్ని విషయాలు సభద్వారా మీ దృష్టికి తీసుకురావడం మా ఉద్దేశం.

Mr. Speaker :— I have understood your feelings. The convention is that in Parliament, the State Assembly proceedings should not be discussed and in State Assembly, the proceedings of the Parliament should not be discussed, Those are the accepted prin-

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్ర గడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

ciples and norms. Casually, if some thing outside the House happens, we do not take that into consideration. Neither the Parliament proceedings are discussed here nor the Parliament discusses the proceedings of the Assembly.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— అధ్యక్షా, మీ రూలింగుతో నేను ఏకీభవి స్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— నాకు ఎవరి కన్‌ఫర్మేషన్ అవసరం లేదు.

Sri D. K Samarasimha Reddy .— I request the Hon Speaker to expunge the remarks made earlier.

Mr Speaker :— I will go through the records and expunge the matters, if any.

( Interruption )

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి .— అధ్యక్షా, శ్రీ పద్మనాభంగారు చేసిన ఆరోపణలు—

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఈవేళ 304 లో బుచ్చయ్య చౌదరిగారి సిగ్నేచరుకూడా ఉండవచ్చు. ఇది కొన్ని ఎలిగేషన్సుకి సంబంధించిన విషయం. వాటికి ఆ పార్టీవారిని వ్యతిరేకంగా చెప్పమనండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— ఈ ప్రభుత్వం మీద ప్రభుత్వ అధినేత మీద నిత్యము ఆరోపణలు చేస్తూ ఉంటే దానిలో నిజము ఏమిటో నిజాయితీ ఏమిటో చెప్పాల్సిన బాధ్యత మామీద లేదా అని అడుగుతున్నాను. యదార్థాలు ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత మామీద ఉంది.

1-00 అధ్యక్షా యిక్కడ సభ్యులు ఉద్యోగాలు యివ్వడం విషయం మాట్లాడారు. అవన్నీ కూడా పత్రికా ప్రకటనలు ఆధారంగా చేసుకొని మాట్లాడుతున్నారు. ఉద్యో

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము : కృష్ణాజిల్లాలో కొన్ని చోట్ల బస్సుఏరూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్ర గడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

గాలు యివ్వడం విషయంలో ఆర్. టి. సి. మేనేజింగు డైరెక్టరుతో తగాదా పడ్డారు. ఉద్యోగాలు మెరిట్‌మీద యివ్వడం జరుగుతుంది. లేకపోతే 65,000 కార్మికులున్న ఆర్. టి సి లో ఏ పొరపాటు జరిగినా కార్మికులు తమ అసంతృప్తిని తెలుపుతారు. అది కావాలని, యిది కావాలని అవాకులు చవాకులు పలకడం మంచిది కాదు.

రెండవది సూర్యా కాంప్లెక్సులో కన్‌స్ట్రక్షన్స్ విషయంలో చెప్పారు. హైదరాబాదు పట్టణంలో గాని యింకా అనేక పట్టణాలలో కాని ఏ రిలాక్సేషన్ లేకుండా కాంప్లెక్సులు కడుతున్నారా ? రాజా, యువరాజా థియేటర్లకు ఎలాంటి రిలాక్సేషన్స్ తీసుకోకుండా చేసారా అని అడుగుతున్నాను. అమృతా ఎస్టేట్స్ మీ ఆధ్వర్యంలోనో లేక మీ బంధువుల ఆధ్వర్యములోనో కట్టినవి ఎలాంటి రిలాక్సేషన్స్ లేకుండా కట్టారా ? అంటే ఒకరికి ఒక న్యాయం, వేరొకరికి మరొక న్యాయమా ? అట్లాగే ముషీరాబాదులో నాబిర్డ్ ఆఫీసును పెట్టిన రాజశేఖరరెడ్డిగారి భవనం గురించి కూడా అడుగుతున్నాను. జనార్ధన పూజారిగారు వత్తిడి చేసినందువల్ల నాబిర్డ్ ఆఫీసును 4 రెట్లు అద్దె పెంచితే కేంద్రప్రభుత్వాన్ని అడగలుగుతున్నారా ? ఈ ప్రభుత్వం ఏ విచారణకైనా సిద్ధంగా ఉంది. కాని మీరు ఎందుకు విచారణకు నిలబడలేరు.

మిస్టర్ స్పీకర్ :— సభ్యులు పద్మనాభంగారి ఆరోపణలమీద మాట్లాడాలి. వ్యక్తిగత ఆరోపణలు మీద బడ్జటు స్పీచ్‌లలో మాట్లాడవచ్చును.

డాక్టర్. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— నాగురించి పెర్సనల్‌గా మాట్లాడారు. కాబట్టి నాకు సమాధానం చెప్పుకునే అవకాశం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :— మీరు అనవసరమైనవి చాలా మాట్లాడినా నేను ఓపిక పట్టాను. అవసరమైతే ఆ తరువాత అవకాశం యిస్తాను.

శ్రీ పి. నర్సిరెడ్డి :— 304 నోటీసు క్రింద సభ్యులు ఎలిగేషన్ చేసినవి ప్రభుత్వం నుంచి మంత్రులు సమాధానం చెప్పాలి. తెలుగుదేశం సభ్యులు సమాధానం చెబితే ఎట్లాగు ?

 రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము : కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సు రూట్ల జాతీయకరణకు, బాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

మిస్టర్ స్పీకర్ :— సభ్యులను వ్యక్తిగత విషయం మీద మాట్లాడకూడదని చెబుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— ఇపుడు ప్రభుత్వంమీద గాని, ముఖ్యమంత్రి గారిమీద గాని ఆరోపణలు చేస్తున్నపుడు వాటి నైజాన్ని, దాని వన ప్రజలకు తెలుపక పోతే ఎట్లాగు ? ఆ విషయంలో వివరంగా చెప్పాలి. ఇప్పుడు ముఖ్యమంత్రి గారి బంధువు కాబట్టి సూర్యా కాంప్లెక్సుకు రిలాక్సేషన్స్ యిచ్చారని పద్మనాభం గారి ఆరోపణ కాని పద్మనాభంగారు మంత్రిగా ఉన్నపుడు ఆ కాంప్లెక్సుకు కొన్ని రిలాక్సేషన్స్ చేసి ఉండవచ్చును. ఇపుడు ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా భారతదేశంలోనే యీ ఆంధ్రప్రదేశ్ పేరును వెల్లుగులోకి తెచ్చేలా చేసారు. రామారావుగారు కిన్నుగీటితే నటుడుగా లక్షలు ఆయనకు యిస్తారు. అటువంటిది ఆయన లక్షరూపాయల కోసం కక్కుర్తిపడవలసిన అవసరంలేదు. ఇపుడు కృష్ణా ఓబెరాయ్ 4 వ అంతస్తు బిల్డింగుకు పర్మిషన్ యివ్వకుండా వారు కట్టలేదా ? రాజశేఖరరెడ్డిగారి విషయంలో 8 సంవత్సరాల చరిత్ర సెక్రెటేరియట్‌లో చూసుకుంటే అక్కడ కాల్పులు జరిగాయి. దాని వెనుక బ్యాక్‌గ్రౌండ్ ఏమిటో ఆలోచన చేయాలి. ఇదివరకటి రాజశేఖరరెడ్డిగారి ఆస్తుల మీద యిప్పుడు వారికి ఉన్న ఆస్థులమీద విచారణ జరిపించడానికి అంగీకరిస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇది బడ్జెటుమీద డిస్కషనా, లేక రాజశేఖరరెడ్డిగారి మీద డిస్కషనా ?

శ్రీ మహమ్మద్ రజబాలి :— ఇపుడు 304 నిబంధన క్రింద అందరూ మాట్లాడారు. బుచ్చయ్యచౌదరిగారి పేరు ఉంది కాబట్టి ఆయన మాట్లాడారు కాని ఆయన వ్యక్తిగత ఆరోపణలకు సమాధానం చెబుతున్నారు. అట్లా కాకుండా మంత్రి గారే ఆరోపణలకు సమాధానం చెప్పి యీ చర్చను ముగిస్తే బాగుంటుంది. లేకపోతే ప్రభుత్వానికి మంచిచేయాలని చెడుచేసినవారవుతారు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా, నేను మొదటగా రాజశేఖర్ రెడ్డి

గారు మాట్లాడినప్పుడే చెప్పడం జరిగింది ఈ సభలో వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ప్రతిపక్షం మాదిరిగానే అదే విధానంలో అధికార పక్షం కూడా వ్యవహరిస్తే మీరు సమాధానం చెప్పుకోలేరని ఆ రోజునే చెప్పడం జరిగింది. వారిని గత 5 రోజులుగా నేను హెచ్చరించడం జరుగుతోంది. వారు చేసిన తప్పులను కూడా ఇదే సందర్భంలో ఉడికించుట తప్పదు.

మిస్టర్ స్పీకర్ :— రాజశేఖరరెడ్డిగారు గానీ, మరెవరైనా సభ్యులుగానీ ఏవైనా అవకతవకలు చేస్తే మీరే అవకాశం తీసుకోండి, ఇది సరైన అకేషన్ కాదు. బడ్జెట్ డిమాండ్ పై మాట్లాడేటప్పుడుగానీ, మరే సందర్భంలోగానీ, అవకాశం తీసుకొని చెప్పండి. కాని ఈ పర్టిక్యులర్ సబ్జక్టు మీద డిస్కషన్ జరిగినప్పుడు దానికి ఎఫెక్టివ్‌గా రిప్లయి ఇచ్చే బదులు మీరు డైవర్ట్ చేస్తున్నారు. దానివల్ల ఉపయోగం ఏమిటి ?

We are not going to sit over the judgement ..... The Government is under attack and you defend the Government. What is the use of telling that they are bad. What about us ? వారు చెడ్డ వాళ్ళే.

మ॥ 1

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— మేమూ గ్రుడ్డిగానే ఉండాలనుకొంటున్నాం.

( నవ్వులు )

మాకు సభ్యత, సంస్కారం అడ్డు వస్తోంది, కాని ఒక్కొక్కసారి తప్పనిసరి పరిస్థితులు వస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్ :— వద్దు, మనం మంచి సంస్కారం నేర్చుకోవాలి. Let us behave ourselves.

( Interruption )

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— ఈరోజు పద్మనాభంగారు ఏవైతే ఆరోపణలు చేయడం జరిగిందో వాటిలోని యదార్థాలు ప్రజలకు తెలియజేయ వలసిన అవసరం ఉంది. అధికారులు నోరు విప్పి వాస్తవాలు చెప్పలేరని వారిమీద అభాండాలు వేయడం సరైన విధానంకాదు. మనం కోరిన విధంగా జరగడం కష్టం. నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— మీరు ఎవరిని అడుగుతున్నారు ?

శ్రీ జి బుచ్చయ్యచౌదరి :— ఎవరైతే పత్రికలలో ప్రకటన చేశారో వారిని మీ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— మీరు అడగడం కాదు, ఎక్స్‌ప్లెయిన్ చేసుకోవాలి. అడగడం ఎవరిని అడుగుతున్నారు ?

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— బయట వున్నవారిపై ఎన్నెన్నో ఆరోపణలు చేస్తే ఎవరు సమాధానం చెప్పాలి ? రాజన్, ఉపేంద్ర ఈ సభలో ఉన్నారా ? వారి గురించి చెప్పినప్పుడు సమాధానం ఎవరు చెప్పాలి ?

మిస్టర్ స్పీకర్ :— సబ్జక్ట్‌కు కన్‌ఫర్మ్ కండి.

( ప్రతిపక్ష సభ్యులచే అంతరాయము )

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి మరియు తదితర .

మిస్టర్ స్పీకర్ (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) :— మీరు ఏది మాట్లాడినా సావధానంగా వినడం జరిగింది, అదే విధంగా ఎవడు మాట్లాడినా మీరు వినండి. అందులో కష్టం ఏమిటి ? నష్టం ఏమి వచ్చింది. యూ ఆర్ నాట్ ఇన్ ది డార్క్.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— నేను ఏమీ మాట్లాడదలచుకోలేదు. ప్రభుత్వంలో ఉన్నది వారు, వారి తరఫున వకాల్తా పుచ్చుకొని మాట్లాడుతున్నది

బుచ్చయ్యచౌదరిగారు. మేము ఏదైనా తప్పులు చేసివుంటే గత 5 సంవత్సరాలుగా మమ్మల్ని నిలబెట్టి ఉరితీసి వుండవచ్చుకదా ? ఎందుకు తీయలేదు ? అమృతా ఎస్టేట్‌లో నాకు భాగం ఉంది అన్నారు. ఎప్పుడు నాకు భాగం ఇప్పిస్తారు ? ఒక వేళ నాకు భాగం ఇప్పించలేకపోతే బుచ్చయ్యచౌదరిగారి ముక్కు పిండవలసి వస్తుంది లేకపోతే ఆయన ఆస్తి నాకు వ్రాయవలసి వస్తుంది. ఆయన సారా కొట్టు అయినా తీసుకోవలసి వస్తుంది.

Shri P Ashok Gajapathi Raju :— Mr. Speaker, Sir, The Andhra Pradesh State Road Transport Corporation published draft schemes covering routes in Visakhapatnam, Vizianagaram and Srikakulam districts in the A. P Gazette dated 30-8-1986. Objections to these schemes were heard by former Minister for Transport Sri M Padmanabham on 18th, 19th 20th, 21st, 22nd, 24th, 25th, 26th, 31st, August, 1st. 2nd, 3rd, 7th September, 17th and 31st October and 7th November, 1987. The draft schemes as approved by the former Minister for Transport were published in the Andhra Pradesh Gazette dated 9-11-1987.

The Andhra Pradesh State Road Transport Corporation published 300 draft schemes in different gazette as indicated below :—

| Scheme Nos. & districts | Date of publication |
|---|---|
| 119/87 to 225/87<br>Krishna, Guntur, West Godavari etc. | 9-4-1987 |
| 226/87 to 275/87<br>West Godavari, Warangal, Karimnagar etc. | 9-5-1987 |
| 276/87<br>Twin cities of Hyderabad & Secunderabad | 20-9-1987 |

| | |
|---|---|
| 277/87 to 375/87<br>Krishna, Guntur, Kurnool, Karimnagar, Cuddapah & Anantapur | 9-10-1987 |
| 376/87 to 418/87<br>Khammam | 12-12-1987 |

Former Minister for Transport Sri M Padmanabham fixed hearing in respect of these schemes during the months of December, 1987, January, February, March and April, 1988 but the hearings were adjourned.

The draft schemes are under consideration. No decision has been taken on them

Under rule 34-A of the Andhra Pradesh Government Business Rules, the Principal Secretary to Government, Transport, Roads & Buildings Department has been nominated in G O. Ms No. 239, T P & B Dept , dated 30-7-1988 to hear and dispose of the draft schemes of Andhra Pradese State Road Transport Corporation The Principal Secretary to Govt. T. R & B. Department has fixed the hearing of objections from 5-9-1988 to 13-9-1988. Action has been taken to inform the objecters of the date of hearing.

No irregularities or mis use of power, nepotism, corruption have been committed in the nationalisation of bus routes as alleged.

From the above it is seen that none of the allegations raised in the various Notices received under Rule 304 of the Assembly Rules has any relevance and are far from truth.

The Honourable Members raised the matters regarding the serious allegations levelled against the Chief Minister by Sri M.

Padmanabham former Minister for Transport, pertaining to Government Distillary at Chagallu, Sri Rama Distilleries and A. P. Met Engineering (P) Limited

1) GOVERNMENT DISTILLERY, CHAGALLU.

The allegation is that attempt were made to handover Govt. Distillery, Chagallu to a private party, known as Jaypure Sugars. The same issue was raised in the form of a call attention notice on the floor of the Legislative Assembly by Sarvasri A. Harender and other members for which Sri M Padmanabham, who was them holding the portfolio of Excise denied any attempt made to transfer the distillery at Chagallu to private organisation. He has also categorically assured the House that the Government has no intention to transfer the unit to any private party even in future

The Committee of Senior Officers constituted by Government in G O.Ms No 1386 Revenue dated 20-12-85 to clear the schemes of Govt Distilleries to M/s Nizam Sugar Factory for better management and profitability in detail, and recommended to Government for handing over of Government Distillary, Chagallu and Govt. Power Alcohol Factory, Bodhan to Nizam Sugar Factory and for closing down Govt. Distillery, Kamareddy as it has become unviable. The Govt accepted the said recommendation and accordingly issued orders vide G O Ms No 938 Revenue dated 1-10 87. The Distilleries at Chagallu and Govt Power Alcohol Factory, Bodhan are now manned independently by M/s. Nizam Sugar Factory.

2) SRI RAMA DISTILLERY - JANGAREDDYGUDEM :

This Distillery was issued Distillery licence in the year 1985-86. During the trial production a raid was conducted by the Joint Director, A. C. B. and Assistant Commissioner (Enforcement) Excise, Vijayawada and shortage of molasses to the tune of 11,52( Mts. and an excess of 187.95 Bls. of Rectified Spirit was noticed

The Commissioner of Excise vide his proceedings in Cr No. 34142/Ex /86/J2, dt 28-4 87 issued orders refusing the renewal of D2 licence for the year 1987-88 The unit preferred R P. before the Government against the orders of the Commissioner of Excise After careful examination of the facts, the Government in G. O Rt. No 1365 Revenue (E) Department, dated 24-10-87 ordered for compounding of the case and for forfeiture of cash security of Rs 50,000/- and payment of an additional sum of Rs 1 10 lakhs

There is no information with the Government regarding any sale or transfer of this unit to any individual or firm Moreover, Government will not come into the picture in any way regarding transfer or sale between two private parties and it has nothing to do with it.

3) A. P MET ENGINEERING (P) LIMITED

The Unit was issued a letter of intent for establishment of a distillery for manufacture of R S from molasses vide Lr No 2361/E1/78-4, dated 13-3-79 The D2 licence was issued to the unit by the Commissioner of Excise on 1-12-80. As there was a dispute in regard to the land originally selected, for the location of the unit, the Commissioner of Excise recommended to Government to permit the unit to change its location from Kandi to Bolaram village on the request made by the Unit The Government vide orders dated 10-9-84, permitted the change of site and also directed the Commissioner of Excise to renew the licence by incorporating necessary changes about the location. The said orders were issued based on the orders passed by the then M (Excise) when Sri N Bhaskara Rao was the C M

The above orders were kept in abeyance in Government Memo dated 22-11-84 to probe into the matter in depth. The matter was further examined at length keeping in view of the judge

ment of the High Court in a similar case and the opinion of the Law Department and issued orders to renew the licence subject to conditions that the entire Rectified Spirit produced by the Distillery is placed at the disposal of the Government.

4) BOTTLING SCHEME.

With a view to prevent adulteration of arrack and ensuring supply of good and wholesome arrack to consumers Government introduced the system of sale of arrack in sachets sealed bottles with effect from 1-1-1987 The Andhra Pradesh Beverages Corporation Limited was set up to undertake this work During the period from 1-1-1987 to 3-9 1987 the Corporation supplied about 650 lakhs Lts of packed arrack

Orders for supply of Bottling machinery were placed only after inviting open and public tenders published in major Daily News Papers Government have constructed the special tender committee with Principal Secretary (Revenue) as Chairman, Secretary (Finance) and Commissioner of Excise, Managing Director, Nizam Sugar Factory as Members and Officer-on-Special Duty, Revenue Department as convenor to finalise Tenders with reference to purchase of Bottling Plant and accessories.

The following firms have submitted their tenders :

1) Indo-German Pharmachem Equipments, Bombay.

2) Esskay Industrials, Bangalore.

3) Techno Consultants, Madras.

4) Southern Industrial Equipment Limitad, Madras.

5) S. S. Industries, New Delhi.

Out of the above five the tenders submitted by Firms at S. Nos. 1 and 2 were rejected since they have not enclosed earnest money deposit as required under tender conditions The Committee rejected the offer made by Techno Consultants, Madras (S. No 3) as they did not quote for the rotary washing machinery as indicated in the scope of supply. Among the remaining two at S Nos 4 and 5, the Committee selected the unit at S No. 4, i e , Southern Industrial Equipment Limited, Madras having quoted the lowest tender i. e , Rs. 2 07 crores This unit was represented by Sri A K Sajeeram, Managing Partner of the firm.

పం 1-20 & 1-30 Sir, in continuation of my (cyclostyled) statement which I have just read, I may also reply to the allegations just levelled in the House

Prior to 1983, that is prior to T. D P Government, in the State of Andhra Pradesh the total number of routes that had been nationalised were only 1592 and 2, 731 buses only. Since the T D P came to power R T C nationalised 1997 routes that is 1583 buses in the State of Andhra Pradesh.

Nationalisation of routes got an impetus only after the Telugu Desam came to power The facts and figures speak themselves. The Road Corporation came into existence in 1958. Before that in the Nizam's State (the present State of Andhra Pradesh) routes were already nationalised in 10 Districts , In 1958, after the advent of the A P S. R T C the first District where nationalisation scheme was taken up was Krishna. Subsequently, few minor routes were also nationalised. The House already has knowledge of the notification of schemes published by R. T. C.

Unfortunately, Mr. Padmanabham, as Minister of Transport, gave a statement to the effect that Government is nationalising

buses and this gave way to litigation by bus owners. Their objection was when the Minister himself is biased it was unlikely that he would give objective hearing The High Court first issued stay order, and subsequently vacated it Now dates have also been given for hearing Based on the outcome necessary decision will be taken. On the overall structure I may say that with R T C there are now 11,340 buses, and also

Dr. Y. S. Rajasekhara Reddy :— Who wants all these figures ?

Sri P. Ashok Gajapathi Raju :— Sir, let me continue,

Now, this nationalisation of routes is going on in a phased manner,

The previous Government which took ten years to nationalise the bus routes, the Telugu Desam Government has done the same work in one or 1-1/2 years. This is what the facts speak

Apart from this, there had been serious allegations that have been levelled in this House, and which cover lot of Departments, including Commercial Taxes Department. There had been allegations about 'single point tax' The trend all over the country has been to bring more goods into single point taxation. We are also following suit.

Then allegations have been made about a 'bar' in N T R Estate As far as my knowledge goes there had neither been a bar or any application for the same, and it looks a figment of imagination on the part of honourable members on the side opposite.

( Loud Cheerss )

Dr. M. V. Mysoora Reddy :— What about Ramakrishna Estate ?

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము. కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

Sri P. Ashok Gajapathi Raju :— What I know is there is 'N T R Estate' and 'Ramakrishna Theatre'. But I have not heard of Ramakrishne Estate

Allegations have been made here and for that in bad taste. I do dot think it is nice to talk about the family members of a person here. I would personally resent if somebody talked about my wife, children or my parents.

డాక్టర్ ఎమ్ వి. మైసూరారెడ్డి :— వారు అధికార దుర్వినియోగానికి పాల్పడితే, మాట్లాడకూడదంటే ఎలాగండి ?

Sri P. Ashokgajapathi Raju .— If there is anything specific Government is responsible to put facts before the House Unfortunately, they have gone to the extent of ascribing a 'fire accident' to the Chief Minister It is in bad taste.

Dr M. V Mysoora Rpddy — Unfortunately, that is that taste that prevails in the present regime

Sri P Ashokgajapathi Raju :— There has been some criticism about the arrack scheme A few days back I had given (a written) answer about this scheme in response to an unstarred Question

The machinery for this arrack scheme was bought for 2.7 crores, and strangely enough there is all allegation that somebody cornered Rs. 3 crores, How strange !

3.48 lakhs have been spent on spares and maintenance. These are the normal costs. Rs. 1.98,00,000 were spent on small bottles. As the consumers showed some resentment, we went for 180 ml. bottles, and spent Rs. 3.8 crores for 2 crores 70 lakh bottles The machinery was purchased from two firms which are situated in Hyderabad only. The allegation was that the machinery was

brought from outside, so it is wrong and as I said they were purchased from Hyderabad firms, and I think Hyderabad is in Andhra Pradesh only.

( Laughter )

The contract was given on performance basis We had told that if the performance is 95% satisfactory, we would continue, but it was only 20%. So, it will be very difficult to consider just because they are local units

Then they referred to the liquor scandals in Karnataka and Tamilnadu But there is no such thing here The bottling is not under private contractors here that every time there is supply, money has to be paid To avoid this, our Government formed a Corporation, and any number of times they rotate there are no payments, as the Government of Andhra Pradesh had to pay only once.

Allegations have also been made about Surya Complex Kakinada They said that four excise offices had been shifted in this Complex. The Commissioner did give a proposal that all the four offices may be shifted and located in one place, and this area was found suitable to accommodate all the four offices at one place. But, before any tangible action could be taken, the Dy. Commissioner Excise made certain observations about this complex and till now NO excise officer has moved in this and the matter stands where it was. As far as rent is concerned Government has a procedure, and the R & B inspects, assesses and fixes the rent.

One Honourable Member stated that there was no smoke without fire. In this connection it will be of interest to repeat the words of Nazi Leader, "Repeat a lie couple of time, people will think it to be true.,'

I may also mention that Sri Srinivasul Reddy invited me to join the Opposition But this is not the first time that he has invited When Mr Srinivasul Reddy was Minister he had the same offer, but later he did not ask to join Telugu Desham. However, it is unlikely that I would ever join him.

I recall that Mr Padmanabham and I, both, were elected to the Assembly for the first time and were in the Opposition. Subsequently, we resigned from Legislature and joined Telugu Desham and got elected as Telugu Desham Legislators In the subsequent General Election also we were elected and became Ministers.

Sri D K. Samarasimha Reddy — Sir, we do not know what he wants to convey with these stories.

1-40 Sri P. Ashokgajapathi Raju :— Sir, kindly allow me to complete Give me only one or two minutes He was handling Excise and myself was handling Commercial Taxes In fact Sir, you might recollect that we were sitting in the benches together just like twins and we had a Nick name "Corruption Bench" because every allegation Made by the Opposition came towards Excise or any question, that was being directed to either Excise or to Commercial taxes was from a corruption angle only. Sir both of us were known only for speaking less That is there In fact Sri Padmanabham, it was very difficurt for him to speak independently He used to prefer reading statements. At times he used to request me also to assist him and I used to do it That is why, I was surprised when the spate of allegations came, as to who was behind him and as to who has written all the statements for him. Sir, I think I have been able to make the Government policy quite clear here. I think I have clarified myself enough also, making the Government position clear on these things and I don't think this leaves any place for doubts. Thank you.

శ్రీ ఎం బాగారెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు క్రిస్టల్ క్లియర్‌గా చెప్పారు ప్రభుత్వం మీద వచ్చిన నిందలు పూర్తిగా నిందలుగానే ఉన్నాయని అనిపించడానికి సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీని చేయిస్తారా ?

Shri Ashok Gajapathi Raju — Sir, that is totally unwarrnted and unaccep able at this moment

Shri M Baga Reddy :— Why ? Why not Sir ?

శ్రీ కె. బాపిరాజు .— అధ్యక్షా, తమద్వారా వారిని ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను ముద్రగడ పద్మనాభంగారు, అశోకగజపతిగారు ఆఖరి బెంచీలో ఎక్సైజు, కమ్మర్షియల్ టాక్స్‌ల మంత్రులుగా ఆఖరి బెంచీలో ఉండే వారమన్నారు. కమ్మర్షియల్ టాక్స్ మరియు ఎక్సైజు డిపార్టుమెంట్స్ అంటే భయంకరమైన డిపార్టుమెంట్స్ అని దేశమంతా తెలిసిన పరిస్థితులలో, వారు మచ్చలేని వారని ఈపైపు నుంచి కూడా అనడం జరిగింది. రికార్డులు చూడండి. వారిద్దరూ గౌరవనీయులైన మంత్రులని చెప్పాము. ఈవేళ ఈ అశోకజగపతిగారు ఆవ్యక్తి గురించి పేర్కొంటూ వారికి మాటలు రానట్లు, ప్రక్కన ఆయన చెప్పినట్లు అంటున్నారు. ఎంత మాట రాకపోయినా నీతి, నిజాయితీ పరుడు అయినా వ్యక్తి నోటినుండి చెబితే, ధైర్యంగా, స్పోర్టివ్‌గా తీసుకొని ఎంక్వయిరీ చేయించగలనని చెప్పే నైతిక విలువ పెంచుకోవాలని కోరుతున్నాను.

( ఇంటరప్షన్ )

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానం వ్రాతపూర్వకంగా వారు ఇచ్చిన వివరణ పూర్తి బాధ్యతగా విన్నాను. ప్రతిపక్షం తరపున నేనుకానీ ఇతర సభ్యులు కానీ, పద్మనాభంగారు ఏ అభియోగాలు చేశారో, వాటికి సంబంధించిన సందర్భంలో ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి ఉన్నాయని చెబితే లేదు అని చెప్పారు. ఏమీ లేదు, అంగీకరించడానికి సిద్ధంగా లేము అని జవాబు

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము. కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

చెప్పారు. ప్రభుత్వం చెప్పే మాట అదే ఈ పరిస్థితి తప్పకుండా ఒక ప్రభుత్వం అంగీకరిస్తుందనే నమ్మకంతో మేము మాట్లాడలేదు, అనుకోలేదు. అనుకుంటే పొరపాటు. ఎగ్జిక్యూటివ్ తమ బాధ్యతని నిర్వహిస్తూ, అధికారులను కూర్చోబెట్టు కొని, నాలుగు కౌంట్స్ పైన చక్కటి సమాధానం ఇచ్చారు. ఏమాత్రం, సందేహాలకు సంబంధమే కాదు కనీసం దూరపు సంబంధం కూడా లేకుండా స్టేట్‌మెంట్ ఇచ్చారు. మేము చెప్పడం కాదు. పద్మనాభంగారు చెప్పడం కాదు, ప్రజలలోకి వచ్చింది ఇంతకంటే చిన్న చిన్న స్థాయిలలో వచ్చిన వాటిపైన, పెద్ద పెద్ద ఎంక్వయిరీలు వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అభియోగం వచ్చింది. అన్ని ప్రతిపక్ష పార్టీలు బలంగా విశ్వాసంతో ఉన్నాయి. కనుక ప్రభుత్వంవారు తమపై వచ్చిన నిందను తొలగించడానికి సుప్రీంకోర్టు జడ్జిద్వారా ఎంక్వయిరీ చేయించండి. పరువుపోదు పైగా పెరుగుతుంది.

Shri P Ashok Gajapathi Raju — Sir, we cannot accept this suggestion

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు — అధ్యక్షా, చాలా వివరణ మంత్రిగారు ఇచ్చారు. In the earlier times, it was made very clear when the matter of Chagallu Distillary came up during this Call attention. All the things were clarified on that day But only one thing I wanted i. e. a detailed clarification from the Hon'ble Minister as to whether this was moved through the Industries Department or not With a special note on it, was circulated from Industries department and proposals were clearly indicated for the same. I want this to be clarified.

శ్రీ పి నర్సిరెడ్డి :— ఈ చాగల్లు డిస్టిలరీని జైపూర్ షుగర్స్‌కి అమ్మాలనుకుంటున్నారనే చార్జి అసెంబ్లీలో ఇంతకు ముందు వచ్చింది, పద్మనాభంగారు కాటగారికల్‌గా డినై చేశారని మంత్రిగారు చెప్పారు. కానీ వారు చెప్పలేదు. అంటే వీరే వారి ప్రక్కని కూర్చొని, వారు చెప్పినట్లుగా వీరే చేయించి ఉంటారు. కానీ

గవర్నమెంటుకు ఈ ఉద్దేశం లేదు. మొరోజూ లేదు. పైలులో లేదు మంత్రి గారు స్టేట్‌మెంటులో డిస్పై చేయలేదు. పద్మనాభంగారు చెప్పిందే చెప్పారు. కానీ పైలులో ఉందో లేదో చెప్పలేదు మరొక విషయం ; విద్యాసాగరరావుగారు చెప్పినట్లు ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ ద్వారా, ఈ విషయాన్ని ఆర్గాజు లేవనెత్తారని అన్నారు. అదీ కాకుండా, ఆ పైలు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు లేవదీసినది పైలులో ఉందా లేదా అనేది చెప్పలేదు కేవలం ఎక్సైజ్ డిపార్టుమెంటు, పద్మనాభంగారు చెప్పారని చెప్పారు. కానీ వారు చెప్పలేదు.

Shri P Ashok Gajapathi Raju — Sir, I think, by now it is common knowledge that one Smt. Rajarajeswari Rama Krishnan who as Managing Director, Jaipur Sugars, applied — i. e. gave a letter to the Government saying that the Chagallu Distilleries was incurring a loss and that they were willing to come forward and buy it. This is a fact. The Hon'ble Chief Minister's office ordered that the matter be examined and put up to him Then, subsequently, the matter was examined by the Government and the Government found the contention raised in the representation, as false What the Private party had said that Chagallu was going under a loss itself was false The Distilleries was making a profit So, the Government decided and ultimately ordered that the file be closed Sir, where is the question of my proposal here ? This was answered to a question previously here and again, now the Hon'ble Member of the Opposition is asking about it and I am mentioning about it.

Dr M V Mysoora Reddy — When it was decided ? Please tell us the dates ?

Shri P Ashok Gajapathi Raju .— The Government decided to close it because, first of all the contention raised in the petition was false. It was long before when I was Excise Minister and when Sri Padmanabam was the concerned Minister, it had come and that file was also closed . Sir, I am aware that the file was

closed, but I do not have the date now and I will just now verify and submit

I_50 శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, ఇంతకుముందు క్లియర్‌గా చెప్పడం జరిగింది. విద్యాసాగరరావుగారు అప్పట్లు అది ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు నుంచీ మూవ్ అయినమాట వాస్తవమయినది ఎక్సయిజు డిపార్టుమెంటుతో సంబంధం లేనటువంటిది. ఇంత వివరమయిన రిప్లయ్ ఇచ్చారు. గవర్నమెంటు ఏమాత్రం మచ్చలేనిదీ అని నిరూపించడం కోసం చాల సుదీర్ఘమయిన స్టేట్‌మెంట్‌లో చెప్పడం జరిగింది. చెప్పిన తరువాత కూడా ఇంకా సభ్యులలో కానీ. నాయకులలో కానీ, ప్రజలలో గానీ అనుమానం తొలగిపోలేదు. ఈ అనుమానం పూర్తిగా తొలగిపోయేందుకు — అనేకమయిన అనుమానాలున్నాయి. ఇవి తొలగిపోయేందుకు మంత్రిగారు తన స్టేట్‌మెంట్‌లో చెప్పుకొన్నారు. 'అవసరమయితే ఆ ఫైల్స్ అన్నీ సభముందు పెట్టడానికి తయారుగా ఉన్నాము అన్నారు. సభముందు పద్మనాభంగారు ఆరోపణలు చేసిన అన్ని ఫైల్స్ మా ముందుగానీ, సభముందుగానీ పెట్టి వాటిని పరిశీలించిన తరువాత అవసరం అయితే అప్పుడు సుప్రీంకోర్టు జడ్జిని నియామకం చేయడంలో అర్థం ఉంది. హౌస్‌ముందు అన్ని ఫైల్స్ పెట్టడంద్వారా మాత్రమే సమాధానం అవుతుందని మనవి చేస్తున్నాను. స్పీకర్‌గారి ప్రమేయంతో, స్పీకర్‌గారి ఆఫీసులో ఆ ఫైల్స్ అన్నీ తెప్పించి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఈ సమస్య పరిష్కారం అవుతుంది, సమాధానం అవుతుంది.

Mr Speaker :— Yes, correct. Have you got the date please ?

Shri P Ashok Gajapathi Raju :— Sir, the file was closed on 23-3-1986.

డాక్టర్. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, ఇంతకుముందు ఏదోకొంత అనుమానంగా ఉండేది. పద్మనాభంగారి ఆరోపణలు సత్యమా, అసత్యమా అని

ఉండేది. కానీ మంత్రిగారి నోటులో చదివింది విన్నతరువాత స్పష్టంగా వారిసవంత క్లారిఫికేషన్సులోనే తెలుస్తున్నది లాస్ట్ మంత్ 11 గానీ 12 వ తేదీగానీ న్యూస్ పేపర్లలో వచ్చింది 'చాగల్లు డిస్టిలరీస్ టేకోవర్ విషయం ఎప్పుడూ ప్రైవేటైజేషన్‌కు కన్సిడర్ చేయలేదు' అన్నారు ప్రైవేటైజేషన్‌కు గవర్నమెంటు ఎప్పుడూ పోలేదన్నారు.

Shri P Ashok Gajapathi Raju .— Sir, where is the question of Chagallu being taken over, when it was handed over to N S. F, as on 1-10-1967 ?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— చాగల్లు డిస్టిలరీస్ అప్పుడు నిజాం షుగర్స్, వాళ్ళ కంట్రోల్‌లో ఉంది. 'వారి కంట్రోల్ నుంచీ ప్రైవేటైజేషన్' అన్న విషయం లేదని — 'it was never considered to privatise that' ప్రైవేటు వాళ్ళకు ఇచ్చే కన్సిడరేషన్ లేదు అన్నారు. ఇప్పుడు వారు, దీనిగూర్చి ముఖ్యమంత్రిగారు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ద్వారా ఫైల్ రన్‌చేసి, ఈ ప్రైవేటైజేషన్ చేసే కార్యక్రమాలు, మంచి చెడ్డలు విచారించి ఫైల్ పుటప్ చేయమన్న విషయం మినిస్టరుగారు కన్ఫర్మ్ చేశారు. 24 గంటలలోపల పుటప్ చేయమన్నారన్న విషయం మాకు తెలుసు, దీనిని ప్రైవేట్ పార్టీలకు ఇవ్వకూడదని క్లోజ్‌చేసిన విషయం 23-3-1986 న డిసైడ్ చేసామన్నారు. మీకు గుర్తు ఉండే ఉంటుంది అధ్యక్షా, మేము అసెంబ్లీలో 20 వ తేదీన ప్రశ్న ఇవ్వడం జరిగింది. 1-4-1986 న ఆన్సర్ వచ్చింది. మాకు అసెంబ్లీలో ఆన్సర్ ఇచ్చేందుకు కేవలం వారం రోజులముందు క్లోజ్ చేసారు. నేషనలైజేషన్ విషయంలో అంతకు ముందు కొన్ని వాయిదాలు అనవసరంగా పద్మనాభంగారు చేసారు. పోస్టుపోన్ చేసామన్నారు.

( అంతరాయం )

Mr. Speaker .— We have been showing indulgence You are going on arguing instead of asking clarifications I will not allow any further argument and any cross-examination. You please ask clarifications, instead of cross-examining here.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము. కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు, చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టలరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన ఆరోపణలను గూర్చి

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి . - కేవలం 11 టన్నులు షార్టేజ్ ఉన్న దానిమీద యాక్షన్ తీసుకోవడం జరుగుతోంది. 800 టన్నులు షార్టేజ్ ఉన్న విషయాలు మర్చిపోవడం జరుగుతోంది ఇది ఒక్కటి చాలు — ఖచ్చితంగా మేము చేసిన ఎలిగేషన్సు నూటికి నూరుపాళ్ళూ నిజం, ఏమీ లేకపోతే సుప్రీంకోర్టు జడ్జిని వేయడానికి ఒప్పుకోండి

Shri P Ashok Gajapathi Raju .— Sir, I think, first of all, with regard ro this allegation about Chagallu being sold to Private party, the Hon'ble Member might recollect that any person can give a patition to the Government Government can examine that petition and if it is found no prima facie and found untruth, it is just closed — the matter is closed and shelved That is what exactly happened here but nothingelse,

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— అధ్యక్షా, ఎప్పుడు అప్లికేషన్స్ పెట్టారు? ఎప్పుడు క్లోజ్ చేసారు ?

( జవాబు లేదు )

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మంత్రిగారు ఇచ్చినటువంటి ప్రకటన చదవగా విన్నాము. చదివాము కూడా .

First of all, I must say, hats off to those who drafted the statement—because the very reading of the statement makes things clear, that the truth is suppressed before this august House. I would not go deep into it but if you just look into page 2, with regard to the Rama Distilleries (because much has been said about Chagallu Distelleries and I don't want to repeat on that) even according to the Statement that has been made by the Minister, even at the time of the Trial production itself, the raid was conducted by the A C. B people and they found certain irregularities as well as certain things. Then, he even passed an order vide his

preceedings dated 28-4-1987 Against that, an appeal has been preferred to the Government There, the order passed by the Government itself makes us feel — smelling some rat in it Sir, secondly in the second para, they say there is no information with the Government with regard to any sale or transfer to any individual or firm. Why ? Definitely when the licence has been granted the Government knows as to what was the position: and the financial conditions and as to what are the shares of the A P I D C and definitely it requires the permission of the Government also. Without that now the Government is coming forward saying that they have no information regarding sale or transfer Is it not enough ? Is the Government so incompetent to find out as to what actually the situation is ? Sir, it is like "The Sessions Judge trying a case of murder and saying "He is found to be guilty under 302 but acquitted of all charges".

Sri P. Ashok Gajapathi Raju .— Speaker Sir, Hon. Member has stated about the transfer from one private party to another private party Generally, most of the distilleries are public limited companies or private limited companies and their share holdings keep on changing People buy and sell shares in the share market. So far as the Excise Department is concerned, by the time they come up for D2 licence for renewal, they furnish the names of directors of the Company We are concerned with that alone. We also see that the unit does not go against the law of the land. మ॥2-

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— 304 పైన ప్రభుత్వం వైపునుంచి ఇచ్చిన సమాధానం విన్నాము. ఏది ఏమయినా ఈ ఆరోపణలకు సంబంధించిన ఫైల్స్ తమ టేబుల్ పైన పెడతామన్నారు. తమరే తేదీ నిర్ణయం చేసిన తరువాత ఫైల్స్ పెట్టిన తరువాత అందులో ఏమయినా ప్రైమా ఫేసీ వుందనుకొంటే ఎవరు విచారణ, ఏమిటి అనేదే మా వుద్దేశ్యము.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము . కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల బస్సురూట్ల జాతీయకరణకు. చాగల్లు, రామా మరియు ఎ. పి. మెట్ ఇంజనీరింగు లిమిటెడ్ డిస్టరీలకు సంబంధించి మాజీమంత్రి శ్రీ ముద్ర గడ పద్మనాభం చేసిన ఆరోపణలనుగూర్చి

Sri P Ashok Gajapathi Raju — As far as my Department files are concerned, I have already committed that I will place before you

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇప్పుడు ప్రైమాఫేసీ కేసు వున్నదని గౌరవ సభ్యులు అందరూ చెప్పిన తరువాత

( ఇంటరప్షన్ )

అధ్యక్షా, అన్నిటికంటే గొప్ప విషయం ఏమిటంటే గౌరవనీయులు మొన్నటి వరకు మంత్రి పదవిలో వున్న పద్మనాభంగారు — ఇది ఏవిధంగా విచారణ జరిపినా కూడా సుప్రీంకోర్టు జడ్జితో కానీ, హైకోర్టు జడ్జితోకానీ ఎక్కడ విచారణ జరిపినా అది ప్రూవ్ కాకపోతే నాకు ఉరిశిక్ష యివ్వమని అన్నప్పుడు ఈ ప్రభుత్వం ఎందుకు వెనుకకు పోతున్నది. ఒప్పుకోకపోతే ఇక్కడ కూర్చొని లాభం లేదు. కాబట్టి మా పార్టీ ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నది.

( కాంగ్రెసు (ఐ) పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు )

Mr. Speaker — Against whom are you protesting ? మీరు ప్రొటెస్టు చేసేది ఎవరికి వ్యతిరేకముగా ? ఇప్పుడు అయిపోయింది గదా.

( అంటరప్షన్ )

What is the purpose ? Umpteen times I have been trying to come to the rescue of the House in the sense that our business should be conducted in a calm and quiet atmosphere. Once they have left the House, where is the question of protest ? Against whom are you protesting ? Against your own House and your own Members ?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ఎవెన్యూ, ఏ సందర్భంగా ఏ మేరకు ఎవరు ప్రొటెస్టు చేయాలో తమరికి తెలుసు.

**Mr Speaker :—** Venue is different and time is differert

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు .— అది దృష్టిలో పెట్టుకొని మేము మాట్లాడుతున్నాము. ఈ సబ్జక్ట్ పైన ముద్రగడ పద్మనాభం బైటకు వచ్చిన తరువాత స్టేట్ మెంట్ యిచ్చారు అంతకు మొదట, ఆ తరువాత కూడా ఈ ఆరోపణలలో వున్న ప్రాథమిక సత్యాలను తెలుసుకొన్న తరువాతనే బాధ్యతగా సంతకంపెట్టి యివ్వడం జరిగింది. ఆ రుజువులు, విషయాలు బాగా తెలుసు, నేను కళ్ళారా చూశాను. కంటతడి పెట్టి ఏడ్చిన మహిళలను చూసినాను. ఈ ప్రభుత్వం తాము చేసిన పొరపాట్లను ఎవరికీ ఆపాదించే బాధ్యత తీసుకోలేదు. అందరికన్నా శక్తి సామర్థ్యాలు వుంటాయని ఊహించలేము. వారు సమర్పించిన నివేదిక ఎక్కువగా వైట్‌వాష్ మాత్రమే తప్ప ఏమాత్రము పొరపాట్లను బైటకుతీసే విధంగా లేదు. కాబట్టి దానికి నిరసనగా మా పార్టీ పక్షన వాకౌట్ చేస్తున్నాను.

( శ్రీ సిహెచ్ రాజేశ్వరరావుగారు వాకౌట్ చేశారు )

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు ·— పద్మనాభంగారు చేసిన అభియోగాల వలన ప్రభుత్వంయొక్క రెప్యుటేషన్ దెబ్బతింటుంది. కాంగ్రెసేతర ప్రతిపక్షంగా ఒక చక్కటి పరిపాలన చేసే ప్రభుత్వంగా ఈ అభియోగాలన్నిటికి జవాబులు యివ్వాలని కోరడం జరిగింది. ఈ దశలో సుప్రీంకోర్టు, జడ్జితో కానీ, హైకోర్టు జడ్జితో గానీ విచారణ జరిపించాలని భావించడం లేదు. మీ ఛేంబర్‌కు ఈ ఫైల్స్ తెప్పిస్తామన్నారు దానికి మా ధన్యవాదాలు. ఒక డేట్ ఫిక్సుచేసి అందరితో పరిశీలనకు పెడితే ఇంకా క్లియర్‌గా వుంటుందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : — అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఖాళీ బాటిల్స్‌ను కోట్ల రూపాయలకు కొనడం ఒప్పుకొన్నారు. ఎందుకు కొన్నారు ? బైట బాటిలింగ్ యూనిట్ పెట్టికూడా ఎందుకు కొన్నారు ? అవి ఖాళీగా పెట్టినది యదార్థమే గదా ? బొంబే నుంచి సాచెట్సు మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్‌ను తెచ్చినది ఒప్పుకొన్నారు గదా ? అది తప్పే గదా ? పురుషోత్తం దగ్గర క్విట్ బ్యాగ్స్ తీసు

కొన్నారు. సుప్రీం కోర్టు జడ్జినివేస్తే — నేను రుజువు చేయలేకపోతే నా ఎం.ఎల్.ఎ పదవిని వదలుకొంటాను. ఒకవేళ నేను రుజువు చేస్తే అశోక్‌గజపతిరావుగారు వారి జీవితం అంతా పాలిటిక్స్‌కు రాకుండా వదులు కొంటారా ?

**Sri P. Ashok Gajapathi Raju :—** These challences "if I cannot prove you cut my throat and give any type of punishment" — is for public consumption I am aware of it Unfortunately, I have not descended to that level yet Therefore, I will not make such promises

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, నేరారోపణ వచ్చిన తరువాత అది ప్రభుత్వంపైన నేరారోపణ

మిస్టర్ స్పీకర్ :— వారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఇంకా ఏమి మిగిలింది. ఎలిగేషన్స్ అన్నిటికి సరయిన సమాధానాలు వచ్చినాయి. దానితరువాత ఫర్‌దర్‌గా క్లారిఫికేషన్స్ వుంటే అడగండి. సుప్రీం కోర్టు జడ్జి, హైకోర్టు జడ్జి ఏమిటిది ?....

**Sri Ashok Gajapathi Raju —** It is my duty to clear any doubts.

శ్రీ సి. నర్సిరెడ్డి :— నేరారోపణ వచ్చిన తరువాత దానిని దూరం చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. దానిని మాత్రం ప్రభుత్వం ఒప్పుకొని తీరాలి. కాదంటే మాత్రం సరిపోదు. ఏ స్టేట్‌మెంట్ అయితే ఇప్పుడు చేసినారో వాటివలన ఏమేరకు తృప్తి కలిగిందనే సమస్య వుత్పన్నం అవుతుంది. రెండు పార్టిలు వాకౌట్ చేసాయి. మేము వాకౌట్ చేయదలచుకోలేదు. కానీ విషయాన్ని ఇంకా పరిశీలించ దలచు కొంటున్నాము. ఎందుకంటే ప్రజలకు జవాబు చెప్పవలసిన బాధ్యత మాపైన కూడా వుంది. అందువలన వాకౌట్ చేయలేదు. వారు డిపార్టుమెంట్‌కు సంబంధించిన ఫైల్స్ అన్నీ తమరిముందు పెడతామన్నారు. సంతోషమే. ఇది ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్‌ద్వారా ఏ ఫైల్ అయితే డీల్ అయినదో దానినికూడా పెట్టిస్తే తృప్తిగా వుంటుంది.

شری اسپیکر ۔ جب اللہ جوابدہ ہیں تو پھر کیا ہے ۔

شری محمد امان اللہ خان ۔ جناب اسپیکر صاحب وزیر آبکاری نے اپنے جواب میں مسٹر پدمانابھم کی تعریف کی ہے اور یہ بھی کہا کہ انہوں نے 1987ء میں دونوں جنتا پارٹی سے منتخب ہوئے تھے ۔ اس سے اندازہ لگایا جاسکتا ہے کہ ان دونوں میں بہت ہی پرانی دوستی ہے ۔ میں آپ سے یہ پوچھنا چاہتا ہوں کہ کم سے کم اتنے برسوں سے آپ مسٹر پدمانابھم کے ساتھ رہے ہیں تو وہ کس قسم کے آدمی ہیں آپ بخوبی واقف ہوںگے ۔ پھر ایسا آدمی جو الزامات گورنمنٹ پر لگائے ہیں کیا وہ غلط ہوسکتے ہیں ۔ آپ اس وقت گورنمنٹ اقتدار میں ہیں اور ایک منسٹر بھی ہیں اسلئے آپ حقائق کو چھپا رہے ہیں ۔

شری اسپیکر ۔ مسٹر امان اللہ خان صاحب اب آپ بخوبی واقف ہوگئے ہوںگے کہ گورنمنٹ نے کیا جواب دیا ہے ۔

شری محمد امان اللہ خان ۔ جناب اسپیکر صاحب کرسی کی مجبوری کیا ہوتی ہے انہیں معلوم ہے پارٹی کی کیا بائینڈنگ ہوتی ہے جیسے مسٹر ملیا ریڈی سرینواسلوریڈی صاحب کو دیکھئے جب وہ اقتدار پر تھے کیا کہتے تھے اور اب اقتدار پر نہیں ہے وہ کیا بول رہے ہیں ۔ اسی لحاظ سے مسٹر پدمانابھم صاحب کا بھی یہی حال ہے ۔ مسٹر اشوک گجپتی راجو صاحب سے مسٹر پدمانابھم کی بہت ہی پرانی دوستی ہے ۔ جب انہوں نے اتنے بڑے الزامات لگائے ہیں اور یہ بھی کہا ہے کہ اگر یہ الزامات غلط ثابت ہوجائیں تو مجھے سولی پر لٹکادیا جائے ۔ اور چیف منسٹر پر بھی تنقید کئے ہیں ۔ تو میں سمجھتا ہوں کہ اس کے پیچھے کچھ ضرور پردہ داری ہے ۔

شری اسپیکر ۔ اب پردہ فاش ہوگیا ہے ۔

شری محمد امان اللہ خان ۔ جب پردہ فاش ہوگیا ہے تو پھر کسی سٹنگ ہائی کورٹ یا سپریم کورٹ کے سٹنگ جج کے ذریعہ اس کی تحقیقات کروائی جائے ۔ اس تعلق سے منسٹر کا کوئی جواب اطمینان بخش نہیں ہے اسلئے ہماری پارٹی بھی واک آؤٹ کرتی ہے ۔

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, అధికారంలో ఉన్నప్పుడు మాట్లాడిన
2-10 మాటలు, బయట ఉండి మాట్లాడిన మాటలకు అర్థం ప్రజలు తెలుసుకో గలరు. ఏదయినా నిప్పు లేనిదే పొగరాదనే సామెత అనుసరించి ఆరోపణలలో సత్యం ఉందా లేదా అనేది ప్రభుత్వం తనంతనుంచే నిర్ధారణ చేయవలసి ఉంటుంది. ఈ ఆరోపణల విషయం మీద న్యాయం జరగాలి అంటే సుప్రీమ్ కోర్టు సిటింగ్ జడ్జితో అయినా, ఏ జడ్జితో అయినా విచారణ మాత్రం దీనిమీద జరిపించాలని కోరుతూ వాకౌట్ చేయకుండా దీనిమీద ప్రొటెస్టు మాత్రం చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker — Now the House is adjourned till 5'O clock today

( The House then adjourned at 2-12 p. m to meet again at 5 00 p m. )

సభ సాయంత్రం 5-00 గం॥లకు తిరిగి సమావేశమైనది

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్ర క ట న

ప్రభుత్వం దృష్టికి తీసుకురాగోరిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయములు వాయిదా గురించి.

Mr. Deputy Speaker — The Calling Attention Notices posted for today are postponed for tomorrow

## ప్రభుత్వ తీర్మానములు

1) జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో పనిచేయుటకు శాసనసభ ప్రతినిధులను సిఫార్సు చేయుట గురించి.

రోడ్లు, భవనముల శాఖమంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :— అధ్యక్షా, "దక్షిణ మధ్య రైల్వే యొక్క పునర్నిర్మాణం చేయబడిన జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో 1-4-1988 నుండి 31-3-1990 వరకు గల కాలమునకు

సభ్యులుగా పనిచేయుటకు శాసనమండలి ప్రతినిధి పేరును తెలుపవలసినదిగా దక్షిణ మధ్య రైల్వే పాలకవర్గము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినందున, 1-4-1988 నుండి 31-3-1990 వరకు గల కాలములో, పైన పేర్కొన్న కమిటీలో పనిచేయుటకై యీ శాసనసభచే ఎన్నుకోబడిన సభ్యుని పేరును దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరుకు తెలుపవలసినదిగా శాసనసభ ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి ప్రతిపాదిస్తున్నాను

2) డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో పనిచేయుటకు శాసనసభ ప్రతినిధులను సిఫార్సు చేయుట గురించి.

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, 1-1-1988 నుండి 31-12-1989 వరకు గల కాలమునకు పునర్నిర్మాణం చేయబడు 1) సికింద్రాబాదు (బి. జి), 2) హైదరాబాదు (ఎం. జి), 3) విజయవాడ, 4) గుంతకల్, 5) హుబ్లీల డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలు ఐదింటిలో పనిచేయుటకై రాష్ట్ర శాసన మండలి ప్రతినిధుల పేర్లను తెలుపవలసినదిగా సికింద్రాబాదులోని దక్షిణ మధ్యరైల్వే పాలకవర్గము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినందున, పైన పేర్కొన్న డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో 31-12-1989 తో ముగియు కాలమునకు పనిచేయుటకై యీ శాసనసభచే ఎన్నుకొనబడిన ఐదుగురు ఎం ఎల్. ఏ ల పేర్లను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరుకు తెలుపవలసినదిగా యీ శాసనసభ ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి ప్రతిపాదిస్తున్నాను"

Mr. Deputy Speaker :— Motion moved I am to announce to the House that for the conduct of election of six Members of A P Legislative Assembly to serve on the reconstituted Zonal Railway Users' Consultative Committee of South Central Railway and five Divisional Railway Users' Consultative Committees of South Central Railway, I fix the following programme —

Last date for filing nominations — 1-30 P. M. on 8-8 88 (Monday)

| | | |
|---|---|---|
| The date for scrutiny of nominations | — | 4 00 P M. on 9-8-88 (Tuesday) |
| Last date for withdrawal of candidature | — | 11 00 A M on 10-8-88 (Wednesday) |
| The date on which the poll shall necessarily be taken | — | 11-00 A.M - 2-00 P M on 16-8-88 (Tuesday) in the Committee Room No. 1 of the Assembly Buildings. |

## 1988-89 సంవత్సరమునకు వార్షిక, ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)

గ్రాంట్లకొరకు అభ్యర్థన : 1) అభ్యర్థన నెం. XIX సాంకేతిక విద్య.
అభ్యర్థన నెం XVII' సాధారణ విద్య, క్రీడలు, కళాసంస్కృతులు

॥ 5-10 శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :— అధ్యక్షా, ఈయొక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి బడ్జెటులో, ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఈ సంవత్సరం కేటాయించిన ఎమవుంట్స్ చూస్తే, గత సంవత్సరం రూ. 618 కోట్లుకాగా ఈ సంవత్సరం రూ. 793 కోట్లకు పెంచడం జరిగింది. అయినప్పటికి, ఇప్పుడు మన రాష్ట్రంలో వున్నపరిస్థితులను పరిశీలిస్తే ఎక్కడ వున్న గొంగళి అక్కడే వున్నది అన్నటువంటి పరిస్థితిలో విద్యాశాఖ, విద్యావిధానం ఈ రాష్ట్రంలో వున్నాయని మనవి చేస్తున్నాను ముఖ్యంగా, గ్రామాలలో, పల్లెపట్టులలో వున్న వారికి ఉచిత విద్యను ప్రసాదించ వలసిన బాధ్యత ప్రభుత్వంమీద వున్నది. అందుకుగాను ప్రభుత్వంవారు సరియైన పద్ధతిలో బడ్జెటు కేటాయింపు చేస్తే తప్ప, ప్రతి విద్యార్థికి ఉత్పత్తి రంగంలో నిర్బంధంగా ఆచరణాత్మకమైన విద్యను, అభ్యాసానికి పరియయిన వనరులు, సౌకర్యాలు కల్పిస్తే తప్ప రాష్ట్రం కాని, దేశం కాని ముందుకు పోయే పరిస్థితులు లేవు. ఇప్పుడున్నటువంటి ఈ డ్యూయల్ సంస్కృతిలో ధనిక వర్గానికు మాత్రమే ప్రోత్సాహం లభిస్తున్నది. ఈ పద్ధతి మారవలసిన అవసరం

ఎంతయినా వున్నదని మనవి చేస్తున్నాను. ఈనాడు చాలా అధ్వాన్న పరిస్థితిలో విద్య మన రాష్ట్రంలో వున్నది. కేంద్రంతో కంపేర్ చేసినట్లయితే బడ్జెట్ కేటాయింపుల విషయంలో మన రాష్ట్రంలో కేటాయింపు శాతం ఎక్కువగా వున్నది. అటువంటి మన రాష్ట్రంలో విద్య ఏరకంగా వున్నదంటే శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ జన్మ దినం సందర్భంగా, గవర్నర్‌గారు కూడా సభలో వున్నప్పుడు కనీసం 'వందేమాతరం' గీతం కూడా పాడే పరిస్థితిలో మన విద్యార్థులు లేరు. మనం విద్యా రంగంలో ఎక్కడికి పోతున్నామనేది సూచనప్రాయంగా తమకు మనవి చేస్తున్నాను. అదే విధంగా మరో విషయం కూడా పేపర్‌లో వచ్చింది. డి. ఇ. వో. లకు పరీక్ష పెడితే కనీసం వారికి పాస్ మార్కులు కూడా రాలేదట. ఇక డి. ఇ. వో. ల కాలిబర్ ఏమిటి ? ఇక వారు పిల్లలను, పాఠశాలలను ఏ విధంగా ఉద్ధరిస్తారో, మన గ్రామాలను ఏ విధంగా విద్యలో పైకి తెస్తారో, మన విద్యావిధానం అసలు ఎటుపోతున్నదో ఈ ఉదాహరణ ద్వారా సూచన ప్రాయంగా తమకు మనవి చేస్తున్నాను. ప్రజలలో విద్య లేకుంటే, అసెంబ్లీ ప్రొసీడింగ్స్ చదవలేరు. ప్రభుత్వాలు తెచ్చే అనేక అభివృద్ధి కార్యక్రమాల విషయాలు కానివ్వండి, మరేదైనా కానివ్వండి తెలుసుకోవడానికి విద్య అనేది కమ్యూనికేషన్ మాస్ మీడియాగా పనిచేస్తుంది. విద్యలేనిదే దేశంలోని రాష్ట్రంలోని గ్రామీణ ప్రజలకు మనం చేస్తున్న కార్యక్రమాలను గురించి తెలిసే అవకాశం వుండదు. విద్యను ముఖ్యమైన అంశంగా ప్రభుత్వాలు గుర్తించి అవసరమైన నిధుల కేటాయింపు చేస్తేతప్ప వేరే మార్గం లేదని తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఒకవంక కేంద్ర ప్రభుత్వంవారు 21 వ శతాబ్దంలోకి తీసుకు వెడతామని చెబుతున్నారు 21 వ శతాబ్దంలోకి తీసుకువెడితే సంతోషమే కాని, దేశంలో 21 వ శతాబ్దంలో కావలసిన సౌకర్యాలు కలిగించే ప్రయత్నాలు చేయాలనేది మా ఆలోచన, మా భావన అని మీద్వారా మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యానంతరం అనేక దేశాలు విద్యనుగూర్చి, నిరక్షరాశ్యత నిర్మూలనగూర్చి అనేక విధాలుగా డబ్బు వెచ్చించవలసిన అవసరం ఏర్పడింది. అదే విధంగా విద్యకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం కూడా ఏర్పడింది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కేవలం 12 శాతం మంది అక్షరాశ్యులు మాత్రమే మన దేశంలో వుండేవారు. ఏ దేశంలో అయినా సరే నిరక్షరాశ్యతా నిర్మూలన చేసి, అక్షరాశ్యతను పెంపొందించడానికి, ప్రాథమిక విద్య ముఖ్యమైనటువంటిది. ప్రాథమిక విద్యను పటిష్టం చేయకుండా,

ఈ దేశంకాని, ఈ రాష్ట్రంకాని ముందుకుపోయే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను, నిరక్షరాశ్యతా నిర్మూలన కొరకు ప్రాథమిక విద్యమీద ఎక్కువ శ్రద్ధ చూపవలసిన అవసరం వున్నది. 1961 లో ప్రాథమిక విద్యను నిర్బంధ విద్యగా ఆర్టికల్ 45 ప్రకారం (భారత రాజ్యాంగంలోని) పెట్టుకున్నాము. 6 వ పంచవర్ష ప్రణాళిక నాటికి లక్ష్యాన్ని పూర్తిచేద్దామనుకున్నాము. కాని 7 వ పంచవర్ష ప్రణాళిక వరకు ఆ లక్ష్యాన్ని పోస్టుపోన్ చేసుకున్నాము. 2,000 సంవత్సరం నాటికి పూర్తి చేస్తామని చెప్పుకుంటున్నామే తప్ప ఇంతవరకు పూర్తి చేయలేదు. ఆ లక్ష్యం యింతవరకు పూర్తికాకపోవడం విచారకరం. 1961 లో పెట్టుకున్న లక్ష్యం 1966 లో పూర్తి కావలసి వుండగా 2000 సంవత్సరం నాటికి చేస్తామంటే, విద్య విషయంలో ఎంత వెనుకబడి వున్నామో అర్థం అవుతుంది. మన యొక్క వెనుకబడిన తనానికి, ఈ విధంగా మనం అనుకున్న లక్ష్యాలను సాధించలేక పోవడానికి గల కారణాల కొరకు కేంద్ర ప్రభుత్వం 1978 లో కేంద్ర విద్యాశాఖ, జాతీయ విద్యాపరిశోధన శిక్షణ మండలి వారిచేత సర్వే చేయించడం జరిగింది. వెనుకబడిన తనానికి పాఠశాలలు తగినన్ని లేకపోవడం కారణం కాదనేది 1978 సర్వేలో తేలిన నగ్న సత్యం. ఉన్న పాఠశాలలను ఒక గుణాత్మకమైన రీతిలో, సృజనాత్మకమైన పద్ధతిలో, ఆచరణాత్మక విధానంలో పెంపొందించుకొనే వరకు వేరే మార్గంలేదు. ఉండవలసిన క్రొత్త పాఠశాలల కొరకు ఆలోచించవలసిన అవసరం లేదు. అందువల్ల విద్య వెనుకబడలేదనేది సర్వే రిపోర్టులో వచ్చిన సారాంశం. దాని ప్రకారం చూస్తే, 90 శాతం ప్రజలు ఏదో ఒక పాఠశాలకు కిలోమీటర్ దూరములో వున్నారని, 80 శాతం మంది మిడిల్ స్కూల్‌కు 3 కిలోమీటర్ల దూరంలో వున్నారని తెలుస్తున్నది. ఇటువంటి పరిస్థితులు దేశంలో వున్నాయి. అందువల్ల ఇప్పుడున్న వ్యవస్థలో సృజనాత్మకమైన, గుణాత్మకమైన మార్పులు తెస్తేతప్ప, వేరు మార్గం లేదని మనవి చేస్తున్నాను. ఈనాడు వున్న మొత్తం పాఠశాలలలో 31 శాతం పక్కా భవనాలు లేని పాఠశాలలు వున్నాయి. ప్రాథమిక స్థాయిలో 34 శాతం, మాధ్యమిక స్థాయిలో 23 శాతం పాఠశాలలకు మాత్రమే ఫర్నిచర్ వుంది. ప్రాథమిక స్థాయిలో 40 శాతం, మాధ్యమిక స్థాయిలో 25 శాతం పాఠశాలలకు గ్రంథాలయాలు వున్నాయి. ప్రాథమిక స్థాయిలో 45 శాతం, మాధ్యమిక స్థాయిలో 66 శాతం పాఠశాలలకు మాత్రమే మంచినీటి సౌకర్యం వుంది. కొన్ని పాఠశాలల్లో మంచినీటివంటి కనీస సౌకర్యాలు కూడా లేవని

ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాష్ట్రం మొత్తంమీద 65 శాతం పాఠశాలలకు మరుగుదొడ్ల వసతి లేదు. 39.7 శాతం పాఠశాలల్లో నల్లబల్లలు కూడా లేని పరిస్థితి రాష్ట్రంలో వుందంటే, మనం ఏవిధంగా వెనుకబడి వున్నామో, ఏ విధంగా వీటిని సవరించుకొని ముందుకు పోవలసిన అవసరం వుందో ఆలోచించ వలసిందిగా మనవి చేస్తున్నాను. 1985-86 లెక్కల ప్రకారం ఎన్‌రోల్‌మెంట్ 96.3 శాతం మంది విద్యార్థులు గ్రామాల్లో అవుతున్నారు. కానీ వారిలో 30 శాతం మంది మాత్రమే 5 వ తరగతి వరకు వుంటున్నారు 70 శాతం వరకు డ్రాప్ అవుట్స్ వుంటున్నారు మాధ్యమిక స్థాయిలో 28 శాతంమంది మాత్రమే వుంటున్నారు 72 శాతం డ్రాపౌట్స్ వుంటున్నారు. ఏవరేజ్‌న 75 శాతం డ్రాపౌట్స్ గ్రామీణ ప్రాంతాలలో వుంటున్నాయి ఈ దేశంలో వున్నటువంటి బాక్‌వార్డ్ క్లాసెస్, హరిజన, గిరిజన వర్గాల్లో డ్రాపౌట్స్ 99 శాతం వుంటున్నాయి ఈ వర్గాల వారిలో పది శాతం మందికూడా డ్రాప్ అవుట్ కాకుండా వున్నవారు లేరనేది ఈ లెక్కలద్వారా తెలుస్తున్నది. వరంగల్‌ను ఉదాహరణగా తీసుకుంటే ఆ జిల్లాలో 62 వేల మంది విద్యార్థులు హైస్కూల్ లెవెల్ వరకు వున్నా, వారిలో 32 వేల మంది బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌వారు, 12 వేల మంది యస్ సి లు, 3 వేల మంది యస్ టి లు వున్నారు మిగతావారు 13 వేల మంది మాత్రమే ఆ విద్యార్థులలో హైస్కూల్ స్థాయికి వచ్చేసరికి 13 వేలమంది ఫార్వర్డ్ క్లాసెస్‌వారు మాత్రమే మిగులుతున్నారు. మిగరావారిలో 10 శాతం, 5 శాతం మంది కూడా వుండలేక పోతున్నారు. డ్రాపౌట్స్ ఈవిధంగా వున్నప్పుడు, విద్యా విధానంలో ఏవిధంగా ముందుకు పోగలం ? ఈ వెనుకబడిన తనానికి బడ్జెట్ కేటాయింపులో లోపం కూడా కొంతవరకు కారణం. ఈనాడు 'కొఠారి కమిషన్' చెప్పిన దాని ప్రకారం, బడ్జెట్‌లో, ప్రణాళికలో ఈయొక్క విద్యార్థుల కొరకు కనీసం 6 శాతం అయినా నిధులను కేటాయించాలని చెప్పడం జరిగింది. ఆ రిపోర్టులువున్నాయి కేంద్ర ప్రభుత్వం మొదటి ప్రణాళికలో 7.8 శాతం కేటాయించగా, ఈనాడు 7వ ప్రణాళిక ప్రారంభం నాటికి 2 8 శాతం మాత్రమే విద్యగురించి కేటాయిస్తున్నదనేది గమనిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. కేంద్రంతో పోల్చినప్పుడు, మన రాష్ట్ర ప్రభుత్వం 6 శాతం, అంటే రూ. 793 కోట్లు కేటాయించినప్పటికి, అదికూడా సరిపోయే పరిస్థితి మన రాష్ట్రంలో లేదు. ఈ విధంగా మన రాష్ట్రంతో విద్యావ్యాప్తికి ఉన్నటువంటి ఆటంకాలకు పైన చెప్పిన రెండు కారణాలే కాకుండా, మరొక కారణం

కూడా వుంది. ఈనాడు భాషా కారణంగా కూడా మనయొక్క విద్య ముందుకు పోలేక పోతున్నది. పరాయి భాష మన దేశంలో వుండి, ఎప్పుడో మెకాలే మహాశయుడు ప్రవేశపెట్టిన మత్తులోనే యింకా వుంది. స్వాతంత్ర్యం వచ్చి నాలుగు దశాబ్దాలు అయినా, పరాయి భాషా పాలన వ్యవస్థ మన విద్యాలయాల్లో పటిష్టంగా వుంది. పరాయి భాష కారణంగా మన ఆత్మ గౌరవం కూడా దెబ్బ తింటున్నది. విద్యా వంతులకు, విద్యా విహీనులకు, పట్టణాలకు, గ్రామాలకుమధ్య, ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి, ఒక రాష్ట్రానికి, మరొక రాష్ట్రానికి మధ్య, ప్రజల మధ్య పరాయి భాష ఒక అగాధాన్ని సృష్టిస్తున్నది. శాస్త్ర విజ్ఞానం పరభాష కారణంగా గ్రామాలకు పోవడం లేదు. పరభాష కారణంగా మన రాష్ట్రం అనేక యిదవ్వందులకు గురియగుచున్నది ఈ విధంగా యువతరంలోని ప్రతిభకు ఇది గుదిబండగా తయారయినది

ఇవాళ దేశములో అనేక భాషలున్నప్పటికి వాటిలో వికాసము పొందలేక ఇటు మాతృభాషలోను చెప్పుకోలేని పరిస్థితులున్నాయి. త భాషలో చెప్పుకో గలిగేందుకు అవకాశాలు బాగా కల్పించాలి. నిన్నకాక మొన్న విద్యావేత్తలు సెమినారు జరిగినప్పుడు హైస్కూలు స్థాయి విద్యార్థులలో పర భాషలో మాట్లాడలేక పోతున్నామని ఇన్‌ఫీరియారిటీ ఫీలింగు గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులలో బాగా కనబడుతున్నదని అన్నారు. దానికి పరభాషమీద ఆధారపడకుండా మాతృభాషలోనే డెవలప్ చేసుకుని అన్ని రంగాలలో దీనికి ప్రాముఖ్యత యిచ్చి మాతృభాష నేర్చుకోవాలి. అట్లాగ చేస్తేనేగాని మన దేశంయొక్క వికాసానికి, మన దేశంయొక్క పురోభివృద్ధికి మార్గము లేదు. పరాయి భాష అడ్డుగా ఉంది. దేశములో జనాభా విషయముచూస్తే ఆంధ్రప్రదేశ్ 5వ స్థానములో ఉంది. ఎడ్యుకేషను 11వ స్థానములో ఉంది. ఆల్ ఇండియా లెవలులో చూస్తే 35 శాతము ఉంటే ఆంధ్రప్రదేశ్ 29 శాతము ఎడ్యుకేషనులో ఉంది. యిందులో 32.8 శాతము కోస్తా ఏరియాలోఉంటే, రాయలసీమలో 29.8 శాతము ఉంటే 21 శాతము మాత్రమే తెలంగాణాలో ఉంది. పర్సంటేజ్‌ను బట్టి డెవలప్‌మెంటల్ ఏక్టివిటీస్ తీసుకోవాలి కాని అన్నింటిని ఒక గాటికి కడితే ఎట్లాగు. విద్యకొరకు తెలంగాణా రీజియన్ ముందు తీసుకోవాలి, ఆ తరువాత రాయలసీమకు, ఆ తరువాత కోస్తా ప్రాంతానికి ఈవిధంగా ఎక్కువ నిధులు రీజియన్‌వైజ్ ఎలోకేషను చేస్తే తప్ప రీజియన్సును సమానంగా తయారు చేసే అవకాశం ఉండదు. కాబట్టి ఆ విధంగా కేటాయింపులు చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను

బడ్జెట్ కేటాయింపు 793 కోట్ల రూపాయలు. 90 పర్సెంటు యిందులో జీతాల క్రింద పోతే యిక 79 కోట్ల రూపాయలతో విద్యను మీరు ఏమి డెవలప్ చేయ గలుగుతారు? ఈవాళ ఉన్న పరిస్థితులలో కళాశాలలలో కనీసం 100 రోజులైనా విద్యాభ్యాసం జరుగుతున్నదా? వారికి విద్య చెప్పడం లేదు. యూనివర్సిటీ సిండికేట్‌లలో బయట వారిని వేసుకునే పద్ధతిని అవలంభిస్తున్నారు. ఆ పద్ధతి మంచిదా? అని అని అడుగుతున్నాను ఆ పద్ధతి మంచిదా అని ఆలోచించండి, కాకతీయ యూనివర్సిటీవారిని కాకుండా ఆంధ్ర యూనివర్సిటీవారిని తీసుకుని వచ్చి సిండికేట్‌లో వేసారు. కాకతీయ యూనివర్సిటీలో ఎవరు ప్రొఫెసర్సు, స్కాలర్సు లేదా అని అడుగుతున్నాను. సిండికేట్‌లో వారిని అవిధగా ఎపాయింట్ చేయడం అనే పద్ధతి మంచిది కాదు. య్మ్. యల్ ఏ లను, ప్రజా ప్రతినిధులను సిండికేట్‌లో వేయడం గత ప్రభుత్వాలు ఎపాయింట్ చేసేవి. అప్పుడు ఆ సాంప్రదాయం ఉండేది. ఈరోజున యూనివర్సిటీ సిండికేట్‌ల పరిస్థితి చాలా శోచనీయంగా ఉంది. పార్టీ కన్సిడరేషను కొరకు వారిని సిండికేట్ సభ్యులుగా వేస్తున్నారు. 28 సంవత్సరాలు 30 సంవత్సరాల వయస్సు వారిని సిండికేట్‌లో వేస్తున్నారు. వీరిని సెర్చి కమిటీలో కూడా వేస్తున్నారు వీరే వైస్‌చాన్సలరును సెలక్ట్ చేస్తారు. పార్టీపరంగాకాకుండా వేరే విద్యావేత్తలు లేరా? ఉస్మానియాలో రామిరెడ్డిగారు, జగన్‌మోహన్‌రెడ్డిగారు ఉన్నారు. వారికి విద్యావేత్తలు అని పేరుంది అన్ ఎడ్యుకేటెడ్ పీపుల్‌ను సెర్చి కమిటీలలో, సిండికేట్‌లలో వైస్ చాన్సలరు సెలక్షను కోసము వేస్తే పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఆలోచించండి.

ఎడ్యుకేషను విషయములో చూస్తే బి. సి. లకు, యస్ సి. లకు రిజర్వేషను సరిగా పాటించడం లేదు. 1973-74 గురించి నేను యిదివరకు చెప్పి ఉన్నాను. దొంగ సర్టిఫికెట్స్ తీసుకుని ఇంజనీరింగు, మెడికల్ కాలేజీలలో సీట్లు యివ్వడం జరిగింది. బి సీ.ల, యస్.టీ.ల, ఎస్.సీలవిషయంలో ఏక్ట్ సరిగా ఇంప్లిమెంటుచేయడం లేదు. దొంగ సర్టిఫికెట్సు యిచ్చే వారిమీద అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. దొంగ సర్టిఫికెట్‌లతో వరంగల్ మెడికల్, ఇంజనీరింగు కాలేజీలలో చాలామంది దొంగ సర్టిఫికెట్స్‌తో జాయన్ అయిన విషయం యిదివరలో తమ దృష్టికి తీసుకుని వచ్చాను. విద్యా రంగములో పరిపాలన సంస్కరణల వలన లాభంలేదు. విద్యా విధానంలో మార్పులు రావాలి. 1986 సంవత్సరములో మధ్యప్రదేశ్ ప్రభుత్వము

విద్యా విధానములో మార్పుచేసుకుంటూ యిరవై అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలోని పాఠ్య పుస్తకాలు మార్పు తీసుకుని వచ్చే ప్రయత్నం అక్కడ జరుగుతున్నది. పాఠ్య పుస్తకాలు మార్చాలి. విద్యా విధానంలో మార్పు రావాలి టీచింగు విధానంలో మార్పు రావాలి టీచింగు సరియైన పద్ధతిలో సాగడం లేదు. పాఠశాలల్లో పాఠాలు చెప్పే బాధుడు లేడు నేను అనేకసార్లు మీ దృష్టికి తీసుకుని వచ్చాను.

విద్యా విధానంలో మార్పులు తీసుకుని రావలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. విద్య ద్వారా దేశభక్తి భావము కలిగించేలా విద్యావిధానాన్ని తయారు చేయాలి డాడీ, మమ్మీ అనే సంస్కృతి దేశంలో ఉంది. గణేష్ అంటే గాడిద అని వ్రాయండి అని పార్లమెంటులో ఎవరో అన్నట్లు—దేశంలో ఈనాడు దౌర్భాగ్య పరిస్థితి ఉంది. విద్యా విధానంలో ఉన్నటువంటి లోపాలను ప్రభుత్వము గమనించవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఉన్నటువంటి అనేక పాఠశాలలలో తక్కువ మంది పాసు అవుతున్నారని శ్రీ చవాన్‌గారు చెప్పారు. ఒక విషయం విద్యాశాఖా మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో పొందూరులో 1983 నుంచి వరుసగా ఆరు సంవత్సరాల నుంచి ఒకడుకూడా 10వ తరగతి పాసు కాలేదు. హైస్కూలలో ఆరు సంవత్సరాల నుంచి ఒకరు కూడా 10వ తరగతి పాసు కాకపోవడం గురించి చింతించాలి. డి. ఇ. ఓ. ల సరియయిన అజమాయిషీ లేని పరిస్థితి ఉంది దీని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వాలు మారుతున్నవి. మంత్రులు మారుతున్నారు. కాని విద్యా విధానము మారడంలేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా విధానం విద్యా బోధన మారడం లేదు, ప్రభుత్వము గొకత బాధ్యత తీసుకుని డి. ఇ. ఓ. కంట్రోలులో పెట్టండి. సరియైన పద్ధతిలో పెట్టండి

పంచాయితీరాజ్ వల్ల విద్యా సంస్థలు పొలిటికల్ ఇన్‌స్టిట్యూషన్స్ అవుతున్నాయి. పిల్లలకు చదువుచెప్పే ఆలోచనే లేదు సాయంత్రమయితే, గ్రామాల్లో టీచర్లు పిల్లలతో కల్లు బాటిల్స్ తెప్పించే పరిస్థితి ఉంది. ఎవరయినా చర్య తీసుకుంటే హెడ్మాష్టరును ప్రెసిడెంట్లతో రెకమెండ్ చేయిస్తున్నారు, ఈ పొలిటికల్ ఇన్వాల్వ్‌మెంట్ పోవాలి. విద్యార్థులలో మార్పు రావాలి ఆ విధంగా మన విద్యావిధానము

నడుస్తున్నది. మంత్రులు మారినప్పుడు విద్యా విధానములో మార్పులు చేసే పద్ధతి మారాలి.

ప్రయివేటు స్కూళ్ళలో పరిస్థితి గందరగోళంగా వుంది. ఇష్టము వచ్చినట్లు డొనేషన్సు ఫీజులు వసూలు చేస్తున్నారు. అది రద్దు చేశామని ప్రభుత్వము చెప్పింది. మూడవ తరగతికి 3 వేలు మొదలు 20 వేల వరకు ఒక్కొక్క స్కూల్లో వసూలు చేస్తున్నారు. ఈ వ్యాపార వ్యవస్థ మారాలి. ప్రభుత్వము చిత్త శుద్ధితో చర్యలు తీసుకొని మార్పులు తేవాలి. ప్రయివేటు రంగములో పనిచేయు టీచర్ల గోడు వినే వారు లేరు రు 150 లు యిచ్చి, 500 రు లకు సంతకము పెట్టించు కొంటున్నారు. వరంగల్ సేంట్ పాల్ స్కూల్లో కోట్ల రూపాయలు సంపాదించి పంతుళ్ళకు రు.150 కంటే ఎక్కువ జీతం యివ్వడం లేదు. విద్యా వ్యవస్థలో మార్పు రావాలి.

వృత్తి విద్యా కోర్సులను ఎక్కువగా ఏర్పాటు చేయాలి. ఈ కోర్సులలో ప్రవేశం దుకాణం వున్న వాళ్ళకు, వ్యవసాయం, భూమి వున్నవాళ్ళకు యివ్వకుండా, సొసైటీలో పూర్తుగా వున్న పేద పిల్లలకు ప్రాధాన్యత యివ్వాలి. జీవన భృతి లేని పిల్లలకు ప్రయారిటీ యివ్వాలి. గ్రామీణ ప్రాంతాలలో మెరిట్‌లో వచ్చిన పిల్లలకు జీవన భృతి కల్పించాలి.

గురుకుల పాఠశాలల్లో విద్య బ్రహ్మాండంగా నడుస్తున్నది. అవదులో చదవ డానికి పేద పిల్లలకు అడ్మిషన్స్ లేవు. మెరిట్‌లో వున్నవారికి ప్రాధాన్యత వుంది. గాడిదను కొట్టి గుర్రానికి దండవేసినట్లుంది. గ్రామీణ ప్రాంతాలలోని ఎస్. సి. ఎస్. టి. బి సి. ల పిల్లలకు గురుకుల విద్యాలయాలలో ఫ్రీ ఎడ్యుకేషన్ యివ్వాలి. లేకపోతే గ్రామీణ ప్రాంతాలు ముందుకుపోయే అవకాశం లేదు.

పరీక్షల నిర్వహణ జిల్లా కేంద్రం నుండి మండలానికి వచ్చింది. ఇన్విజి లేటర్సుగా వేరే ప్రాంతాలవారిని వేయాలి. లోకల్ వాళ్ళను వేస్తే అవినీతికి గందర గోళానికి, అవకాశాలున్నాయి. ఈ ఐదు సంవత్సరాల కాలంలో టీచర్సు నియామకం చూస్తే, టీచర్ఎను ఎపాయింట్ చేసిన తరువాతనే పరికరాలు ఇస్తామని అన్నారు కాని ప్రభుత్వము ఆ విధంగా యివ్వడంలేదు. దీనిని గమనించాలని మనవి చేస్తున్నాను.

ప్రీ-ప్రయిమరీ ఎడ్యుకేషన్‌లో — ఈ స్పీడ్ యుగంలో భార్యా భర్త బ్రతుకులేని ఈ స్పీడు యుగంలో, వారి పిల్లలకు 5 సంవత్సరాలలోవున్న వారి పిల్లలకు ఫ్రీగా ప్రీ-ప్రయిమరీ ఎడ్యుకేషన్ పాఠశాలలను ప్రవేశపెట్టాలి.

స్టూడెంట్స్ టీచర్స్ రేషియో 1 : 40 రేషియో దాటే పరిస్థితి వుంది. 20 వే. కుపైన టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి. నింపడం లేదు.

8వ తరగతిలో వున్న ఇంగ్లీషు ఉపవాచకము అవసరంలేదు. 8వ తరగతి నుండి 10 తరగతి వరకు తెలుగు, ఇంగ్లీషు, హిందీకి ఉపవాచకాలు పెట్టారు ఏదయినా ఒక ఉపవాచకం చాలు ఒక్కొక్కటి 150-200 పేజీలకు మించే పేజీలుంటాయి. మన పెద్ద బాలశిక్షను చూస్తే 8వ తరగతి స్టాండర్డు వుంటుంది. పిల్లలు చిన్నపిల్లలు వారి శక్తికి మించిన బరువుగల పుస్తకాలను మోసుకొని వెళ్ళుతున్నారు. పిల్లలను ఆ విధంగా పరేశాన్ చేయకూడదు నాన్‌డిటెయిల్స్ వాళ్ళకు ఇదొక పరేశాన్‌గా వుంది.

జాతీయ భావాలు గలవాళ్ళమని చెప్పుకొనే ఈ ప్రభుత్వము కూడా వున్న హిందీని తీసివేసి 8వ తరగతి నుండి ప్రవేశపెట్టడం చాలా విచారించదగ్గ విషయం. 5వ తరగతి నుండి హిందీని ప్రవేశపెట్టవలసి వుంది. అన్ని రాష్ట్రాలకు హిందీ అందుబాటులో వుంది. హిందీని జాతీయ భాషగా చేయమని అనటం లేదు ఈ దేశంలో వున్న భాషలు జాతీయ భాషలే. హిందీని ప్రోత్సహించాలి. అదిలాబాదు జిల్లాలో 4 లక్షల మంది మరాఠీలున్నారు. మరాఠీ సంఘంవారు మరాఠీ టీచర్లను పెట్టాలంటే జిల్లా పరిషత్తు అధ్యక్షులు వున్న స్కూళ్ళనే తీసివేస్తామని అంటున్నారని ఒక కంప్లయింట్ లెటర్ నాకు వచ్చింది. అక్కడ కావలసిన స్టాఫ్ మిగతా వసతులు చేయవలసిన అవసరం వుంది.

కోపరేటివ్ సెక్టారులో జూనియర్ కాలేజీలను పెట్టారు. ఎవరూ ఎక్కువ మంది రావడం లేదు. కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో ప్రయివేటు మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యంవారు కోట్లాది రూపాయలు ఇతర రాష్ట్రాలవారి నుండి సంపాదిస్తున్నారు. మన రాష్ట్రములో విద్యార్థులు అక్కడకు వెళ్ళి డొనేషన్లు కట్టి

సీట్లు సంపాదిస్తున్నారు. మనం ఇక్కడ ఎందుకు సీట్లను పెంచడం లేదు ? లేదా కొత్త కాలేజీలనయినా తెరిపించాలి. సీట్లు పెంచుతామని మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు, కానీ కాలేజీలకు పర్మిషన్ ఇస్తామని చెప్పలేదు. విద్య వ్యాపారమే కావచ్చు. మన పిల్లలు ఇతర రాష్ట్రాలకు వెళ్ళి వేల రూపాయలు కుమ్మరిస్తున్నారు అక్కడ. ఇది మనకు నష్టము కాదా ? కొత్త కాలేజీలకు పర్మిషన్ యిచ్చినందు వల్ల మీకు వచ్చిన నష్టమేమి ? సీట్లు పెంచుతామని గత అసెంబ్లీలో మంత్రిగారు అస్యూరెన్స్ కూడా ఇచ్చారు. కానీ ఏమీ జరగలేదు. మొన్న అశోక్ హోటల్ రూం నెం. 112 లో దిగి బీజాపూర్‌కు చెందిన నాయక్ కాలేజి వాళ్ళు ఇక్కడకు వచ్చి సీట్లు అమ్ముతున్నారు కోట్ల రూపాయలు ఇతర రాష్ట్రాలవారు సంపాదిస్తున్నారు. ఇక్కడ మన కాలేజీలకు సీట్లు పెంచకుండా, కొత్త కాలేజీలకు పర్మిషన్ ఇవ్వకుండా కోట్ల రూపాయలు ఆదాయం పోవడమే కాకుండా, ఇక్కడ వచ్చే ఉద్యోగ అవకాశాలు పోతున్నాయి, గతములో అన్ని ప్రతిపక్ష పార్టీలవారు చెప్పారు. మీరు దీన్ని ఆలోచించకపోవడం శోచనీయం.

మనమున్న పరిస్థితులలో మన పిల్లలు వందేమాతరం—జనగణమన జాతీయ గీతాలను మరచిపోకూడదు పిల్లలు 'జై తెలుగనాడు' అంటే సరిపోదు. వందేమాతరం — జనగణమన ఇవి జాతీయ భావాలు కలవి. ఒకప్పుడు మన దేశంలో ఈ గీతాలయొక్క స్ఫూర్తితో మన స్వాతంత్ర్య సమరంలో వేలాదిమంది ప్రాణ త్యాగాలు చేశారు. కనుక పాఠశాలల్లో ఈ జాతీయ గీతాలను పాడటానికి కంపల్‌షన్ చేయాలి, జై తెలుగు తల్లియని మన పాఠ్య పుస్తకాలలో వ్రాశారు మన రాష్ట్రము గురించి వ్రాస్తే నాకు అభ్యంతరం లేదు. అయితే రీజనలైజేషన్ అనే మెంటాలిటీ ఆ విద్యలో డెవలప్ అవుతుంది తప్ప, జాతీయ భావాలు తద్వారా రావు. వందేమాతరం ప్రతి ఇన్‌స్టిట్యూట్‌లో రావాలి.

ఉరుదు మైనారిటీ భాష. ఉరుదు వద్దని అనటం లేదు. ఇక్కడ వంద స్కూళ్ళకు ఉరుదు శాంక్షన్ చేశారు. స్కూళ్ళు నడుస్తున్నాయి. కానీ ఈరోజు ఉరుదుమీద ఉద్యమం మొదలైనది, 40 సంవత్సరాల నుండి ఈ దేశంలో ఉరుదును వద్దని ఎవరన్నారు ? ఎవరికన్నా అన్యాయం జరిగిందా ? ఉద్యమాలు చేస్తున్నారు? ఉరుదు విషయంలో కేంద్ర ప్రభుత్వము వారియొక్క రూలును పేరే పెట్టారు. మరాటి

కన్నడ, తమిళం మాట్లాడే వాళ్ళుకూడా వున్నారు. అలాంటప్పుడు రెండవ భాషలుగా గుర్తిస్తారా ? 40 ఏండ్ల నుండి చేయని పనులు కేంద్రములో వున్న రూల్సు ద్వారా
11 5-40 అడ్డంపెట్టి ఉరుదు భాషమీద ఉద్యమం చేసేది దేశద్రోహమని మనవి చేస్తున్నాను. ఎందుకంటే గత నలభై ఏళ్ళనుంచి ఈ కాంగ్రెస్ పార్టీ, దె ఆర్ అల్వేజ్ ఫిషి గ్ ఇన్ ది ట్రబుల్డు వాటర్ అంటే ఉచ్చ గుంటలో చేపలు పడతారు అంటారు. సారీ అది అన్ పార్లమెంటరీ అయితే నేను విత్ డ్రా చేసుకుంటున్నాను. అటువంటి పరిస్థితిలో ఈ దేశంలో వాళ్ళకు అనుకూలంగా ఉన్నటువంటి పరిస్థితిలో పంజాబులో క్రియేట్ చేసిన దానిగా వాళ్ళ భాష పేర్లమీదనే తగాదా పెట్టే విధంగా దేశంయొక్క ఐక్యతకి సమైక్యతకి వీటన్నిటికి మూలకారణమైనటువంటి విషయాలలో కూడా ఒక విశాలమైనటువంటి భావం లేకుండా చిన్న చిన్న కారణాలకు రాష్ట్ర ప్రభుత్వంమీద మట్టి కొట్టాలి కాబట్టి చేయాలి అనే ఈ ఆలోచన తప్పు అని చెబుతున్నాను ఇన్ ది ఇంటరెస్టు అఫ్ ది నేషన్ చెబుతున్నాను

మీరు అడగండి ఇతర వాటికోసం ఫైట్ చేయండి. ఈ ప్రభుత్వం చేసే తప్పులను మీరు విమర్శించండి, కాదనడంలేదు. ఈవేళ లేని కలతలు పెడుతున్నారు మీరు. చెన్నారెడ్డిగారు ఉన్నప్పుడు ఉద్యమాలు వచ్చాయి. భాస్కరరావుగారు ఉన్నప్పుడు ఉద్యమాలు వచ్చాయి, ఉర్దూ, మిగతావాళ్ళ మధ్యన. ఈవేళ మీరు చక్కగా ప్రశాంతంగా ఉన్నటువంటి వాతావరణాన్ని పాడుచేసే పద్ధతి ఇది మంచి పద్ధతి కాదు. అందువల్ల ఒకప్రైపు రాష్ట్ర ప్రభుత్వము 53 శాతం రిజర్వేషనులు చేశాము అని మురళీధరరావు రిపోర్టు ప్రకారం అని ప్రకటించి వెనుకకు పోయిన విషయం మాకు తెలుసు. కనీసం మురళీధరరావు కమీషన్ రిపోర్టులో బ్యాక్ వర్డు క్లాసెస్‌కి సంబంధించిన రికమెండేషన్సుకి న్యాయాన్ని చేయండి, మీరు మిగతావారు ఉద్యమాలు తీస్తే మీరు తట్టుకోక వెనక్కు పోయారు. కోర్టు తీర్పు అని చెప్పారు. అది కుంటి సాకే. అప్పుడు కూడా మీకు చిత్తశుద్ధి ఉంటే సుప్రీమ్‌కోర్టుకి పోవలసిన అవసరం ఉండె, బ్యాక్‌వర్డు క్లాసెస్ విషయంలో. కాని మీకు చిత్తశుద్ధిలేదని స్పష్టంగా ఇప్పుడు కనబడుతోంది. కనీసం మురళీధరరావు చెప్పినటువంటి రికమెండేషన్సు అయినా ఈ ప్రభుత్వము పాటించాలని మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా ఈవేళ కొన్ని కామన్ ఇన్‌స్టిట్యూషన్సు ఉన్నాయి. అగ్రికల్చరల్

యూనివర్సిటీ లాంటివి, ఈవేళ హైదరాబాదులో. దీంట్లో 1971 లెక్క ప్రకారం 36.1 ఉస్మానియా యూనివర్సిటీకి, 42 శాతము ఆంధ్ర యూనివర్సిటీకి, 22 శాతము మెడికల్ యూనివర్సిటీకి ఎడ్మిషన్సు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికగా ఇచ్చారు. అప్పుడు. కాని ఈవేళ ఈ తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి ఉస్మానియా యూనివర్సిటీ క్రింద 38 శాతం అయింది. ఈజనాభా ప్రకారం 2 పర్సెంటు అక్కడ విద్యార్థులకు తక్కువ ఇస్తున్నారు. ఇది ఆలోచించవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. 2 పర్సెంటు సీట్సు అగ్రికల్చరల్ యూనివర్సిటీలో పెంచాల్సిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. గవర్నమెంటు జూనియర్ కాలేజీలు 1982 లో చిత్తూరులో 24 కాలేజీలు ఉంటే 1983 నుంచి 86 నాటికి కాలేజీలు ఎక్కువ చేశారు. ఈ సంవత్సరం కూడా చిత్తూరులో ఒక కాలేజీ పెడుతున్నారట. వద్దు అనడం లేదు. కాని మిగతా చోట్లకూడా పెట్టండి హైదరాబాదులో 1983 లో 13 కాలేజీలు మాత్రము ఉన్నాయి. ఒక కాలేజీ కూడా ఇంతవరకు హైదరాబాదులో పెట్టలేదు వాళ్ళు వీళ్ళు అందరము కూడా ఇక్కడ హైదరాబాదులో ఉంటున్నాము. మరి ఈ ప్రాంతం నిర్లక్ష్యం చేస్తున్నారు. ఎడ్యుకేషన్ డిప్లొమా. ఇప్పుడు ఎడ్యుకేషన్ స్టాండర్డు తక్కువ ఉన్నది 21 పర్సెంటు మాత్రమే ఉన్నది ఈ రీజియన్‌లో. కాబట్టి ఎక్కువ కాలేజీలు పెట్టాల్సిన అవసరం ఈ ప్రభుత్వం మీద ఉన్నది. రెసిడెన్షియల్ కాలేజీలు కూడా రద్దు చెయ్యడం మానుకోవాలి. ఈ రెసిడెన్షియల్ కాలేజీలు మళ్ళీ పునరుద్ధరించ వలసిన అవసరం ఉన్నది.

శ్రీ యు. సాంబయ్య (నేరెళ్ళ) :— అధ్యక్షా, ఈ డిమాండు నంబరు 18 పై ఈవేళ దాదాపు రు. 791 కోట్ల పైచిలుకు కేటాయింపు జరిగింది ఇది నామ మాత్రమేనని నేను నా పార్టీ తరపునుంచి చెబుతున్నాను. ఎందుకంటే ఎక్కడైతే విద్యార్థులు ముఖ్యంగా ఇక్కడ ఉన్న జాతీయ ఉత్పత్తిలో పాలుపంచుకునే పౌరులు అనేక రంగాలలో పట్టభద్రులు ఇక్కడనుంచే తయారు అవుతారు కనుక ఇదే జాతీయ ఉత్పత్తికి మూల ధనం అనేది విద్యాసంస్థలు గుర్తించవలసి ఉంటుంది. విద్యాసంస్థలే ఉత్పత్తి కర్మాగారాలుగా పనిచేస్తాయి. మనం సుమారు 480 కోట్ల రూపాయలు పేద ప్రజలమీద సబ్సిడీ రూపంలో ఖర్చు పెడుతున్నాము, కాని వాస్తవంగా ఇక్కడ పెట్టుబడి ఎక్కువ చేస్తే జాతీయ ఉత్పత్తికి మేధావంతులను తయారు చేయడానికి ఉపయోగ పడుతుంది. జాతీయ ఉత్పత్తిలో ఇక్కడ తయారయిన మేధావంతులు పాలు

పంచుకునే దానికి మనం తయారు చేసేది ఇక్కడనే కనుక దీనిమీద కేటాయింపులు ఎక్కువ ఉండడం అవసరం అని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఈ పెట్టుబడి మనం చూసినప్పుడు దేశం మొత్తంమీద మనది 14 వ రాంకు. అట్లానే ఆంధ్ర ప్రాంతంలో చూస్తే 38.78 రాయలసీమలో చూస్తే 29 47, తెలంగాణా చూస్తే 21 శాతము మాత్రమే విద్యావంతులు ఉన్నారు. 40 సంవత్సరాలు అయి మనకు స్వరాజ్యము వచ్చినప్పటికి కూడా ఈవేళ మనం 50 పర్సంటు కూడా దాటలేక పోయి నాము. కనీసం 30 పర్సెంటు కూడా దాటలేక పోయినాము. మరి ఎప్పుడు మనం అధిగమించేది ? మనం డాక్టర్లను వ్యవసాయ పటీభద్రులను ఎప్పుడు తయారుచేసేది ? కాబట్టి ఇక్కడనే మనం పెట్టుబడి పెంచి ఉత్పత్తి పెంచవలసిన బాధ్యత ఉన్నది. కాని మనం పెట్టుబడి తక్కువ పెట్టి విద్యావకాశాలు కల్పించలేని పరిస్థితిలో వీరిని వాడుకోలేని పరిస్థితిలో ఉన్నాము. మొన్ననే విద్యాశాఖ మంత్రిగారు చెప్పారు. పల్లెటూర్లలో ఇప్పటివరకు మొత్తం రాష్ట్రంలో లాస్టియర్ శాన్‌షన్ అయిన 5952 ఎస్. జి. బి. టి. పోస్టులు ఈవేళ ఫిలప్ చేయాలని గ్రామీణ ప్రాంతంలో ప్రతి మండలంలో ఒక మండలానికి 25 పోస్టులు అవసరం ఉన్నది. స్టాటిస్టిక్సు తెప్పించి మొత్తం టీచర్సుని వేయాలి అను కుంటే 40 మందికి ఒక టీచరుని వేయాలి అని అనుకుంటే దాదాపు 20 వేల 25 మందిని మన రాష్ట్రం ఎప్పాయింటు చేయవలసి వస్తుంది. కాని ఇక్కడ చూస్తే విద్యారంగంలో చూస్తే టీచర్సు లేరు, భవనాలు లేవు. 1984 లో 2200 మంది లెక్చరర్సుని ఇంటర్వ్యూ చేశాము సెలెక్టు కూడా చేశాము. వాని దాదాపు ఇంకా 300 మందికి పోస్టింగు ఇవ్వలేక పోయాము మరి విద్యా విధానం ఎట్లా మెరుగు అవుతుంది ? లెక్చరర్సు లేరు, బిల్డింగ్సు లేవు, టీచర్సు లేరు.

గవర్నమెంటు పాఠశాలలలో మన పిల్లలను చదివించడం లేదు. మనకు నమ్మకం లేదు. అధిక ఫీజులు చెల్లించుకుంటూ పిల్లలను ప్రయివేటు స్కూలులో చదివించుకునే పరిస్థితి ఏర్పడింది. పేదవాడికి ఈ ప్రభుత్వ పాఠశాలలను అప్ప జెప్పుతున్నాము. ఎక్కడైతే ఒకే టీచరు ఉంటాడో అక్కడ ఏదో తరగతికూడా ఉంటుంది. అక్కడ వాడికి ఏమీ చదువురాదు, వికాసము రాదు, చైతన్యము రాదు. సోమరిపోతుగా తయారవుతాడు మనం ఇట్లా విద్య గరిపినట్లయితే సమాజంలో వారిని ముందుకు తీసుకురాలేము. మనం జాతీయ ఉత్పత్తిలో పెంచలేని పరిస్థితి ఎర్పడుతుంది. ఈ విధంగా మనం చూస్తే ప్రయివేటు స్కూలుసుగాని ప్రయివేటు

కాలేజీలుగాని సోదరులు ఇప్పుడే చెప్పిన విధంగా కోకొల్లలుగా వెలిసి అనేక వేల రూపాయలు ఫీజులు కలెక్టు చేస్తున్నారు అదే విధంగా భవనాలు చాల తక్కువ ఉన్నాయి. భవనాలకు మనం చాల తక్కువ కేటాయిస్తున్నాము భవనాలలో గదులు జూనియర్ కాలేజీలలో యూరినల్సు లేవు కనీస వసతులు కూడా లేవు. నిజాము కాలంలో కట్టిన స్కూల్సుకీ, జూనియర్ కాలేజీలకు కూడా రిపేరుగాని పెయింటునెన్సు గాచే లేదు.

అదే విధంగా డిగ్రీ కాలేజీలు చూస్తే 1983 నుంచి ఇంతవరకు ఆంధ్రలో 33 కాలేజీలు ఉంటే తెలంగాణాలో కేవలం 9 కాలేజీలు మాత్రమే ఉన్నాయి. ఒక్క చిత్తూరులో 33 జూనియర్ కాలేజీలు, హైదరాబాదులో 13 ఉన్నాయి. హైదరా బాదుకి అన్యాయం జరుగుతోంది. ఇది రాష్ట్ర రాజధాని. అనేక ప్రాంతాలనుంచి ఇక్కడకు వస్తారు ఇక్కడ కూడా జూనియర్ కాలేజీలను ఇన్‌క్రీజుచేసే అవసరం ఎంతైనా ఉంది.

ఇంకొకటి ఎడ్మిషన్సు మేలో ఎం. సెట్ జరిగింది. ఎం సెట్ సెంటర్లు తెలంగాణాకి కేవలం మూడు సెంటర్లు. ఒకటి నిజామాబాదు, రెండు వరంగల్లు మూడవది హైదరాబాదు. కాని అదే చూస్తే ఆంధ్రకి దాదాపు 10 సెంటర్లు కేటా యించడం జరిగింది. ప్రాంతీయ తత్వం అనేది ఇండైరెక్టుగా అవలంబిస్తున్నారు అనే అనుమానం కనబడుతూ ఉంది. పాలిటెక్నిక్ కాలేజీలు చూస్తే తెలంగాణాలో కొంతమంది ఉదారంగా ముందుకు వచ్చి కొంత భూమి ఇచ్చారు. కొంతమంది డబ్బు కూడా ఇచ్చారు. కాలేజీల నిర్మాణం జరిగింది. అక్కడ 20 పర్సెంటు లోకల్ వాళ్ళకి ఇవ్వాలి అని ఒక నిర్ణయం తీసుకున్నారు. కాని అది ఇప్పుడు స్టేట్‌వైజు పాలసీగా తీసుకుని అట్లాకూడా తెలంగాణాకి అన్యాయం చేస్తున్నారు. కాబట్టి నేను చెప్పేది, ఇప్పుడు ఉన్న విద్యావిధానం మార్చి యువతరానికి ఇప్పుడు సోదరులు శ్రీరాములుగారు చెప్పినట్లు ఇంజనీరింగు, మెడికల్ కాలేజస్‌ను మన రాష్ట్రంలో డెవలప్ చేసి మన రాష్ట్రంనుంచి ఇంకో దిక్కు పోకుండా చేసి దొనేషన్సు పోకుండా చేసి విద్యా విధానంలో మార్పుచేసి మన విద్యతో మనిషి బ్రతికేటట్లు చేసేటట్లుగా ఏర్పాటు చేయాలి.

అదే విధంగా ఈవినింగు కాలేజీలను క్లోజు చేస్తున్నాము అన్నారు. క్లోజు చేయవద్దని ఆ ప్రయత్నం విరమించుకోవాలని కోరుకుంటూ నాకు ఈ సమయం ఇచ్చి నందుకు తమకు ధన్యవాదాలు చెప్పుకుంటూ ముగిస్తున్నాను.

**Dr, Mohd Vizarat Rasool Khan (Asifnagar)** :- Mr Speeker, Sir, number of Hon'ble Members have spoken on the Demand of Education I will not go into each and every item of the Demand in detail, but I will restrict myself to the minority educational institutions

For the first time, in 1986 a seprate chapter was devoted for the welfare measures to be taken for the minorities in the National Policy of Education. The Ministry of Human Resources Development declared that Muslims and neo Buddhists, who constitute about 12 per cent of the national population according to 1981 census, are educationally backward In the interest of national integration and to make them participate in the general developmental activities and to bring them on par with other communities, they have to be given certain privileges and they should be taken care of by the Government They have also given certain guidelines They said that the Planning and Montoring Board has to be constituted in each State They should be allowed to start educational institutions of their choice. If the minority educational institutions are having minimum infrastructure they should be given affiliation They have also said that steps should be taken to implement the programme effectively Mass publicity has to be given to the effect that with minimum infrastructure the Government of India or the Government of Andhra Pradesh is giving affiliation to these institutions- Besides this, the Central Government has said that where the Muslims are predominant, the Government should establish 10 community polytechnics Orientation programmes for principals and managers and training programme to the teachers of minority educational institutions centres have to be opened Training for the teachers in the minority educational institutions for teaching science, mathematics, social studios and English has to be encou-

raged The National Policy further said that since teachers are very less for the minority educational institutions, B Ed courses should be encouraged As they are educationally backward, special courses for the children in the minority educational institutions should be started to enable them to participate in the computer science programmes They have also said that craft training institutions should be opened The percentage of literacy, they said, among girls is very less and to improve the same, training centres for lady teachers and hostels for girls should be opened. The State Government has to give permission to establish these educational institutions. The State Government should initiate some measures for their upliftment like setting up of libraries and reading in the areas where minorities are living Further, the State Government should liberalise their policies and give an early disposal to the pending applications All these measures were indicated by the Central Government to the State Government.

Besides what has been stated, we have represented in the earlier session also, keeping in view the National Policy of Education, the State Government should amend the A. P. Education Act and the Universities Act. The G O. 189 is also going against the National Policy and is harmful to the minority institutions According to Art 30 of the Constitution of India the minorities have the right to establish and administer educational institution of their choice. But, as per Section 20 of the A P Education Act, no educational institution can be established without the prior permission of the State Government, including the minority educational institutions. I have brought it to the notice of this House that in Karnataka and Tamil Nadu it was very clearly laid down that no educational institution can be established without the prior permission of the State Government except the minority educational institution There, they have used 'except', but here it is 'including'. I have highlighted this problem to the Education Minister and told him that it has to be amended suitably

Further, they have incorporated 14 or 15 points in Section 20 In this, they have said that they will appoint a competent authority

who will make a survey and determine whether there is need or not, and that too need on the basis of locality. The National Policy says that the minorities are educationally backward and there is no need to establish need. In spite of that, the State Government has imposed the condition of establishing the need by a competent authority on the basis of locality. Earlier also I have highlighted this problem. Suppose, there are hundred houses in a locality out of which 90 houses are of non-minorities and 10 houses are of minorities. Can the minorities establish their need in that locality? It is not possible. Already, the Central Government has stated that Neo-Buddhists and Muslims are educationally bockward. The State Government has not taken this into account. Further, the policy of the State is to start educational institutions in slum areas. Only when you obtain Permission from the Municipal Corporation with regard to sanitary conditions, you will be allowed to establish a school or college Nearly 50 to 60 per cent of the areas of Hyderabad are in the form of slums. The drainages will be over-flowing. The electricity facilities will not be there This is going against the policy of the State Government.

Further, there is a condition for the provision of corpus fund, play ground, open land to the extent of 10 acres and garden. It has to be amended suitably. They have said that permission has to be obtained from the concerned authority In Hyderabad, there are zonal regulations. The residential and commercial areas were clearly demarcated How can we take 10 acres of land and establish an institution ? That means, in the residential area schools are permissible and in commercial area schools are not permissible. The concerned authorities in the Municipal Corporation do not give permission to establish schools in that area. That point has to be taken care of.

They have also said that we cannot take affiliation from outside the State The right to establish and the right to impart education is a basic right. How can they deprive it ? How can they say that I cannot take affiliation from outside the State ? That is against

the N t onal policy As per Art. 30 of the Constitution of India, the minorities have the right to establish and administer educational institutions of their choice. We have suggested to the Hon Minister for Education and the Chief Minister to go through this and get the Act and G. O. 187 suitably amended.

We met the Hon Chief Minister number of times and requested him to bring a separate Act for the minority educational institutions. A minority educational institution is an institution established either by an individual or a group of persons belonging to the minority community After that the Chief Ministar has convened a meeting of the representatives of the minority communities On 14th January, 1988 at Telugu Lalita Kala Thoranam he has announced in front of all the people that the minorities will have full freedom in the management of their institutions subject to the maintenance of prescribed academic norms The institution has to be registered and it should be recognised We have told to keep the registration and put a fees of Rs 200 The State Government says that it has to be registered and recognised. They have imposed number of conditions for recognition and a minority institution cannot fulfil those conditions We have represented the matter to the Hon. Chief Mieister and he said that if we make an application it will be registered and recognised. He has advised us to make a representation and discuss. The Chief Minister has said about 10 points This is on 14 th January. On 5 th February, I have given a detailed report to the Secretary, Education as to how the Bill has to be amended keeping in view the declaration of the Chief Minister. I have discussed the mater with the Director of School Education and also the Secretary, Education. The Hon. Minister has also convened a meeting. I regret to say that till now nothing has happened. It has not come up as the Chief Minister announced. It is in the air. I request the Hon. Minister to tell whether he is going to implement whatever the Chief Minister has stated. I am pursuing this for the last six months. When I came to know that they are framing the Rules, I met the Law Secretary and everybody, but nobody could give me a corract report. I request the

Hon. Minister to say whether he is going to incorporate what all the Chief Minister has said in the Act or not. I raquest the Hon. Minister to say something on this in his reply

Lastly, I come to the Technical Education When I had been to Tamil Nadu, I came to know that if somebody takes permission from the Indian Council of Technical Education, the Indian Council of Technical Education will give Rs 6 to 7 crores for the establishment of Engineering College. I believe, the Andhra pradesh has also taken a share I regret to say that not a single minority educational institution has taken grant from the Andhra pradesh Government though we have got the right to take the grant Art. 21 clearly says that there connot be any discrimination, but discrimination is show by the State Government. The State Government has not given any fund or grant to the minority educational institutions. When the National Policy says that the Muslims and Neo-Buddhists are educationally backward, if they have said not to give, it is the bounden duty of the State to write back that it is contrary to your own policy. This letter is valid only for the educational institutions which are taking grant. When they are not getting any grant, I don't think it will apply This aspect has to be taken care of

Our State is facing a crisis with regard to the establishment of engineering colleges. Number of students are going to the State of Karnataka and that State is getting huge amounts by way of capitation fees, If the State Government gives permission to start 10 colleges, this problem of capitation fee can be totally avoided.

The State Government is very particular about not giving grant to any institution. I will prove. They have prescribed certain conditions for getting grant-in-aid. It is going against the policy of the State Government. They are thinking about commercialisation and capitation. Self financing institutions should be established in the State so as to avoid capitation. Thank you.

శ్రీ ఏమ్ ఓంకార్ .— అధ్యక్షా, నేను కొన్ని ప్రధానమైన సూచనలు చేయదలచుకున్నాను. ఇప్పుడు ప్రాథమిక విద్య అందరికీ అందించడమనేటటువంటిది అన్నింటికన్నా అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశం. దీనికి మంత్రిగారు తమ డిమాండులో చాలా చక్కగా వివరణ అయితే ఇచ్చారు కాని పరిష్కారాలు మాత్రం సరిగా లేవు. నా నియోజక వర్గం గురించి నేను చెబుతాను. గ్రామాలు అన్నప్పుడు రెవిన్యూ గ్రామాలే కాకుండా వాటి శివారు పల్లెలు ఉన్నాయి లంబాడీ తండాలు ఉన్నాయి. కోయగూడేలు ఉన్నాయి. అన్నింటినీ అంటే శివారు పల్లెలు, లంబాడీ తండాలు, కోయగూడేలు కలుపుకుంటే నూటికి 25 వాటిలో స్కూల్సు లేవు. సింగిల్ టీచరు స్కూలుసు కూడా లేవు ఉన్నవాటిలో 20% స్కూలుసులో టీచర్సు లేరు. ఉన్నా ఏడాదికి ఒక్క రోజున కూడా అక్కడికి పోడు, జీతం మాత్రం ఎత్తుకుంటారు. నూటికి 45 గ్రామాలలో కాని తండాలలో కాని శివారు పల్లెలలో కాని దాదాపు విద్యకు అవకాశమే లేదు. పోగలిగిన వాడు ప్రక్క గ్రామాలకు పోవాలి ఇంత వెనుకబడిన విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని కాదు. వారి కాగితపు లెక్కలు, అవరణకు - రెండింటికీ ఉన్న తేడాను చూసుకోకపోవడంవల్ల వస్తున్న టువంటి ఇబ్బంది అది

బడులు ఉన్నచోట అవి ఎలాగున్నాయంటే పశువుల మందల మాదిరిగా దొడ్లో కుక్కినట్లుగా ఉంటున్నాయి. కాగితం లెక్కల ప్రకారం — మొత్తం రాష్ట్రంలో ఉన్నటువంటి పంతుళ్ళ సంఖ్య, విద్యార్థుల సంఖ్య, గ్రాంటు అయిన పోస్టుల సంఖ్య అన్నీ లెక్క వేసుకొని మాకు విద్యార్థి, టీచరు నిష్పత్తి సరిపోతున్నదని తృప్తి పడుతున్నారు. అది చాలా తప్పు. 200 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో 5 తరగతుల వరకు బోధించేచోట ఇద్దరు పంతుళ్ళు. ఒక పంతులు ఉంటున్న విషయం అందరికీ తెలిసినదే. ఇటువంటి పరిస్థితులే కాకుండా ఎక్కడైనా ప్రయిమరీ స్కూలు అప్పర్ ప్రయిమరీ స్కూలుగా, అప్పర్ ప్రయిమరీ స్కూలు హైస్కూలుగా అప్ గ్రేడ్ అయినచోట 5 సంవత్సరాలు, 10 సంవత్సరాల తరువాత మీరు పోస్టు శాంక్షను చేస్తారు. అంతవరకు పోస్టు శాంక్షను చేయరు. మీ లెక్కల ప్రకారం అక్కడ పంతుళ్ళు తృప్తిగా ఉన్నట్లు అక్కడ ప్రజలు ఏమి చేయాలి. అక్కడ ఇంతో అంతో ప్రజలు జీతాలు ఇచ్చి పెట్టుకోవాలి. పెట్టుకుంటే ఇద్దరినో, ముగ్గురినో

పెట్టుకుంటారు, ఏమి సరిపోతుంది ? 8 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదువుచెప్పే చోట ఇద్దరు పంతుళ్ళను కొత్తగా పెట్టుకుంటే ఏమి సరిపోతుంది ? అదే విధంగా 8, 7 తరగతులలో ప్రయిమరీ స్కూలును అప్పర్ ప్రయిమరీ స్కూలుగా అప్‌గ్రేడ్ చేసినచోట ఒక పంతులును ఎక్కువగా పెట్టుకుంటే రెండు తరగతుల అవసరాలు ఎలాగ పూర్తి అవుతాయి ? అందులో ఒక్కొక్క క్లాసులో 4, 5 సబ్జక్ట్సు ఉంటాయి. ఈ 4, 5 సబ్జక్ట్సు చెప్పేది ఎట్లాగ ? ఇవన్నీ మీరు చూస్తే - మన చదువు విషయం చూస్తే - హాళ్ళకి హాళ్ళ, సున్నకు సున్న అవుతున్నది. నిన్న కామ్రేడ్ ఎమ్. బి. చౌహాన్‌గారు రిజల్ట్సు యొక్క లెక్కలు చెప్పారు. రిజల్ట్సు ఆవిధంగా ఉంటున్నాయి. ఈ దుస్థితి పోవాలి. మీరు 40 మంది విద్యార్థులకు ఒక పంతులు అన్నారు. పోస్టులు గ్రాంటు అయినాయా లేదా అనే నిమిత్తం లేకుండా ఆచరణలో ఎక్కడ పిల్లలు ఉన్నారనే వాస్తవికతను దృష్టిలో ఉంచుకొని ఆ నిష్పత్తి ప్రాతిపదికమీద మీరు పోస్టులు గ్రాంటు చేయాలి ఆ విధంగా వారిని పోస్టు చేయవలసిన అవసరం ఎంతో ఉన్నది. పైగా లంబాడీ తండాలలో, కోయగూడేలలో మనకు కనిపించే ప్రత్యేక అంశం ఒకటి ఉంది. అక్కడ స్థానికులైతేనే వారు చాలా చక్కగా చెప్పగలుగుతారు. అది కాకుండా ఎక్కడినుంచో దూరం నుంచి తీసుకొనిపోయి పంతుళ్ళను పెడితే వారికి శిక్ష వేసినట్లుగా భావిస్తున్నారు తప్ప ఆ విద్యార్థులకు విద్యాబోధన చేసే అవకాశం నాకు కల్పించారనే చైతన్యం కాని త్యాగశీలత కాని వారిలో ఉండడం లేదు. అందువల్ల దూరపు వారిని పంపితే అయ్యేది కాదు. ఈమధ్య ఐ. టి. డి. ఎ అధికారులు ధైర్యంచేసి రూల్సు అన్నీ ప్రక్కకు పెట్టి ట్రయిబల్సు కుర్రాళ్ళను ముఖ్యముగా కోయలను ప్రమోట్ చేయడం వల్ల ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలలో ఈ సమస్య చాలావరకు పరిష్కారం అయింది. ఆ దృష్ట్యా మీ రూల్సును సవరించండి. స్థానికులకు ముఖ్యంగా కోయలు, గోండులు, లంబాడీలకు ఆ ప్రాంతాలలో ఉద్యోగాలు ఇచ్చే విషయం సవరించాలని మనవిచేస్తున్నాను. వయోజన విద్య, అనియత విద్య, రాత్రి పాఠశాలలకు చాలా ప్రాముఖ్యత ఏర్పడింది. ఈ దృష్ట్యా గ్రామానికి విధిగా అనియత పాఠశాల కాని రాత్రి పాఠశాల కాని లేక వయోజన పాఠశాల కాని ఉండాలి. పెద్ద గ్రామం అయితే వార్డులవారీగా ఉండాలి. దీని ద్వారా సత్ఫలితాలు కలుగుతున్నాయి.

స్త్రీల విద్యా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వారికి ఇంకా ఎక్కువగా అవకాశాలు కల్పించవలసి ఉంది. ప్రాథమిక విద్య పూర్తి అయిన తరువాత అప్పర్ ప్రయిమరీ స్కూలు కాని హైస్కూలు కాని ఆ తరువాత జూనియర్ కళాశాలలకు కాని పోయేటప్పటికి సంఖ్య తగ్గిపోతున్నాది. ఎవరు తగ్గిపోతున్నారని అంటే పేదవర్గాల నుంచి వచ్చే విద్యార్థులు తగ్గిపోతున్నారు. దానిలో ప్రధానమైన కారణాలు రెండు ఉన్నాయి. 1 ఆ పిల్లల తల్లిదండ్రులకు చదివించే స్తోమత లేదు. అందువల్ల ఈ పిల్లలకు మీరు స్కాలర్‌షిప్స్ ఎక్కువ ఇవ్వడం లేకపోతే హాస్టలు సమపాయం ఎక్కువ పెంచడం జరగాలి. హాస్టలులో ఉన్న వార్డెన్సు రేషను అమ్ముకొని తిని తందనాలు ఆడడానికి కాకుండా ఆ పిల్లలకు చదువు చెప్పేటటువంటి బాధ్యత తీసుకునే విధంగా లేకపోతే వారికి చదువు చెప్పించడానికి ప్రభుత్వం వేరే ఏర్పాట్లు అయినా చేయించాలి. అది చట్టంలో ఉంది. ఆ చట్టం ఎక్కడా అమలు జరగడం లేదు. హాస్టలు వార్డెన్సు ఆ పిల్లల చదువు విషయంలో శ్రద్ధ తీసుకొనడానికి మీరు తగిన చర్యలు తీసుకోవాలి అది చాలా ముఖ్యమైన విషయమని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో రెసిడెన్షియల్ స్కూలుస పాత్ర హర్షించవలసి ఉంది. రెసిడెన్షియల్ స్కూలుస ఏర్పాటు చేయడం చాలా మంచిది. అవి పెంచండి. 10 వ తరగతివరకు పరిమితం చేయండి 10 వ తరగతి పైన అనవసరం - ఇప్పుడు మనకు ఉన్నటువంటి పరిస్థితులలో. దానికన్నా క్రింది స్థాయిలో పెంచండి. అందులో ఎస్. టి , ఎస్. సి., బి. సి, లకు వారి జనాభా నిష్పత్తి ప్రకారంగా స్కూల్సు విరివిగా పెంచాలని మంత్రిగారిని కోరుతున్నాను.

పాఠ్య పుస్తకాలు సకాలంలో అందడం లేదు, అది పెద్ద కంప్లయింటు. ఇందులో ప్రయివేటు బిజినెస్ రాకెట్ మాదిరిగా జరిగిపోతున్నది. ఇంకా గైడ్ల ప్రాధాన్యత చాలా హెచ్చుగా కొనసాగుతున్నది దయచేసి ఈ అవకతవకలన్నీ లేకుండా చేయాలి మేము ఇంతవరకు పంతుళ్ళ ఉద్యోగ భద్రత, జీతాల విషయంలో పోరాడుతున్నాము, కొట్లాడుతున్నాము. అదే సమయంలో ఈ వేదికను ఉపయోగించుకొని ఆ పంతుళ్ళ సంఘాలకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాము. పంతుళ్ళకు కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్నాము. పిల్లలకు చదువు చెప్పడం లేదు పంతుళ్ళు అంతా తమ బాధ్యతలను విస్మరిస్తున్నారు అనేది సర్వసాధారణమైన సత్యం. ఇప్పటికైనా వారు

శ్రద్ధగా పిల్లలకు చదువు చెప్పడానికి అనుగుణ్యంగా తమయొక్క బాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ పంతుళ్ళ సంఘాలు - కాలేజీ లెవెల్‌లో కాని స్కూలు లెవెల్‌లో కాని - వారంతా తీసుకోవలసిన అవసరం ఉందని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

1984 లో మన పబ్లిక్ సర్వీసు కమీషనువారు జూనియర్ లెక్చరర్ పోస్టులకు కొంతమందిని సెలెక్టు చేసారు. 1984 లో సెలెక్టు అయితే ఈవేళ 1988 లో
6-20 ఉన్నాము. నాలుగు సంవత్సరాలు దాటుతున్నది ఈ రోజుకు కూడా చాలా ఉద్యోగాలు ఇవ్వడం జరుగలేదు. వారికి ఇస్తారా, ఇవ్వగా, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పాసు అయ్యారు, మీరు గెజిట్‌లో ప్రకటించారు. ఆ గెజిట్ నా దగ్గర ఉంది వారు సెలెక్ట్ అయ్యారని ప్రకటించారు. వారిలో ఉద్యోగాలు ఇవ్వకుండా చేస్తున్నారు. వారికి ఉద్యోగాలు ఇవ్వవలసిందిగా మనవి చేస్తున్నాను.

విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం వారు వృత్తి విద్యను ప్రవేశపెట్టారు. చాలా మంచి పని. కాని దీనిని ఇంకా తీవ్రతరం చేయాలి, వ్యాపింప చేయాలి. అదే సమయములో కనీసం మీరు పాత తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో ఒక జూనియర్ కళాశాల, ఒక ఐ. టి. ఐ., ఒక పాలిటెక్నిక్ - ఈ మూడు ఉండేటట్లుగా చూడండి. కనీసం ఈ మూడింటిలో రెండయినా ఆ పాత తాలూకా హెడ్‌క్వార్టర్సులో ఉండేటట్లు చూడండి మీరు కార్పస్ ఫండ్, భూమి, బిల్డింగ్స్ అని షరతులు పెట్టారు. తెలంగాణా లాంటి వెనుకపడ్డ ప్రాంతాలలో ఇలాంటివి సాధ్యంకాదని మేముపదేపదే మొత్తుకుంటున్నాము, మీరు రిలాక్సేషన్ ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. ఆ వాగ్దానాలు కాగితం మీదే ఉంటున్నాయి, మాకు స్కూల్సు రాకుండా పోతున్నాయి ఇది దృష్టిలో పెట్టుకొని దీనిని వాగ్దానం చేసిన మేరకు ఖచ్చితముగా అమలుజరపాలని మనవి చేస్తున్నాను.

తెలుగు భాష విషయం వచ్చేటప్పటికి దానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. వాస్తవానికి మన రాష్ట్రములో చీఫ్ సెక్రటరీ పోస్టువరకు తెలుగులో ఉత్తీర్ణులైన వారికే ఇవ్వాలన్నా నిబంధన మీరు పెట్టాలని దాని ప్రకారంగా అన్ని స్థాయిలలో తెలుగు భాషలో ఉత్తీర్ణులైన వారికే ఇవ్వాలన్న నిర్ణయం చేస్తే ఈ తెలుగు భాషకు

నిజమైన నిండుతనం, విలువ వస్తుంది. అది కాకపోతే ఇంగ్లీషులోనో, హిందీలోనో ఉత్తీర్ణులైన వారికి పెద్ద పెద్ద ఉద్యోగాలు వస్తాయి, తెలుగులో వ్రాసయిన వారు పద్యాలో, పాటలో వ్రాసుకొనే దానికి మాత్రమే పరిమితం అయ్యే పరిస్థితి, దుస్థితి వస్తుంది, తెలుగుకు అన్యాయం జరుగుతుంది. ఈ మధ్యనే పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారు కనీసం గత సంవత్సరం నిబంధనలను అయినా పాటించకుండా ఇంగ్లీషు, హిందీలను బలవంతముగా ఒక సబ్జక్ట్‌గా పెట్టి అందులో ఉత్తీర్ణులైె వారికే పరీక్షలు కండక్టు చేస్తున్నారు. దయచేసి మీరు తెలుగు భాషకు ప్రాముఖ్యం ఇవ్వాలి కొంత మందికి బాధ కలిగినా, ఈ సందర్భములో నా బాధను నేను వ్యక్తం చేసుకోక తప్పదు. తెలుగుకు, హిందీకి లింక్ పెడతారు. జాతీయ భాష అంటే హిందీ, ప్రాంతీయ భాష అంటే తెలుగు అంటున్నారు. ఎవరు సృష్టించారు ఇది ? ఏమిటి ఈ కృత్రిమ విభజన. రాజ్యాంగ చట్టములో కూడా పెట్టారు. హిందీ నేషనల్ లాంగ్వేజి, తెలుగు, మరాఠి, కన్నడం, తమిళం వగైరా మాతృభాషలు ఏవయితే ఉన్నాయో వాటిని రీజనల్ లాంగ్వేజెస్ అంటున్నారు. అంటే నేషనల్ వేరే, రీజనల్ వేరే. రెండు రకాల పౌరులు, రెండు రకాల భాషలు. ఇది క్షమించరాని విషయం. ఈ పద్ధతిలో మాత్రం జాతీయ సమైక్యత సాధ్యం కాదు. మీరు ఏదయితే జాతీయ సమైక్యత అంటున్నారో దానికి విరుద్ధమైన పరిణామం. హిందీని ఐచ్ఛిక భాషగా పెట్టండి, ఇంగ్లీషును ఐచ్ఛిక భాషగా పెట్టండి. అలాగే మన చుట్టుప్రక్కల మాట్లాడే మరాఠి, కన్నడం భాషలను ఐచ్ఛిక భాషలుగా పెట్టండి. తెలుగుకు మాత్రం ప్రాధాన్యత యివ్వండి. యూనివర్శిటీ లెవెల్లో అన్ని కోర్సులకు, ఇంజనీరింగ్, మెడిసన్, లా అన్నీ కూడా తెలుగులో తీసుకోవలసిన అవసరం ఉండాలి. అందుకని తెలుగుకు ప్రాముఖ్యం ఇవ్వవలసిందే. అన్ని భాషలు జాతీయ భాషలే. భారత దేశం ఒక ఉపఖండం, విభిన్న జాతులు కలిగిన దేశం, ఒక జాతి కాదని నేను పదే పదే మనవి చేస్తున్నాను. ఆ దృష్ట్యా తెలుగును కించపరచే విధంగా హిందీనో, ఇంకో దానినో రుద్దే అవసరం లేదు. నేర్చుకొనే వాడు దేనినయినా నేర్చుకుంటాడు. రష్యా, చైనా. ఫ్రెంచి భాషలు కూడా నేర్చుకుంటాడు. కాని తెలుగుకు ఉన్న స్థానాన్ని పెంచవలసిందే కాని తగ్గించవలసిన పని లేదు,

కాని అదే సమయంలో ట్రయిబల్స్ సంగతి ఏమిటి? ముఖ్యంగా చిన్న సంఖ్యలో ఉన్న కోయలు, గోండ్లు, లంబాడీలు ఉన్నారు. వీరికి వారి భాషలో విద్య గరిపే ఏర్పాట్లు చేయండని పదేపదే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. వారికి వారి భాషను తెలుగు లిపిలో అయినా నేర్పండి. మన విద్యాశాఖ మంత్రి ఇంద్రారెడ్డి గారు యువకుడు, ఉత్సాహవంతుడు. తన హయాములో అయినా కోయలకు, గోండ్లకు, లంబాడీలకు తెలుగు లిపిలో అయినా వారి భాషను బోధిస్తామని హామీ ఇస్తారా అని అడుగుతున్నాను. ఇప్పటికే ట్రయిబల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ వారు గోండ్లు, కోయ భాషలకు తెలుగు భాషలోనే 1, 2, 3 వాచకాలు వ్రాశారు. అది సరిపోదు. హిందీ లిపి అయినా పెట్టండి. మన తెలుగు లిపి అయినా పెట్టండి. ఇది వెంటనే జరిపించాలని మనవి చేస్తున్నాను.

యూనివర్సిటీలలో సిండికేట్స్ విషయంలోకి వచ్చేటప్పటికి వాటికి యథావిధిగా ఎలక్షన్స్ జరపండి, నామినేటెడ్ పద్ధతి పెట్టకండని, తెలుగుదేశంకు సంబంధించిన వారిని కుక్కకండని, కేవలం అందులో ఉద్యోగస్థులను నింపడానికి పైరవీలు చేసే బాపతుగాళ్ళ మాదిరిగా సిండికేట్‌ను దిగజార్చకండని పదేపదే చెప్పుతూ వచ్చాము. దానిని సరిగా కాపాడండని కోరుతున్నాను. ఇక రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఏదయితే ఉందో దానిని చాలా యూనివర్సిటీలు పాటించడం లేదు. అందులో వరంగల్లులో ఉన్న కాకతీయ యూనివర్సిటీ వారు పాటించడం లేదు. అనేక సంఘాల వారు విజ్ఞప్తులు పంపుతున్నారు. దురదృష్టం ఏమిటంటే విజ్ఞప్తులు బుట్టదాఖలో తప్ప వాటి మీద ప్రత్యేక శ్రద్ధ లేదు.

ఈ సందర్భములో ప్రైవేటు విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయి. అది అలా మారకూడదనే సందర్భములో ఒక విషయం మనవి చేయాలి. విద్యను జాతీయంగానే నడపాలి అన్నారు, చాలా చక్కటి ఆదర్శం, మేము కాదన లేదు. కాని ఇది సాధ్యమవుతుందా అనేది ఆలోచించండి. మేము ఎన్నో సార్లు ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజుల్లో ప్రైవేటు విద్యా సంస్థలకు హద్దులు పెడుతున్న సమయములో ముఖ్యంగా ప్రైవేటు ఇంజనీరింగ్ విద్యా సంస్థల యాజమాన్యాల వారు ప్రభుత్వం దగ్గరకు,

అన్ని రాజకీయ పార్టీల వారి దగ్గరకు వచ్చారు. మేము ప్రయివేటు కళాశాలల్లో ఎస్. టి., ఎస్. సి., బి. సి లకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రభుత్వం తన కళాశాల్లో ఏ రకంగా చేస్తోందో అలా మేము రిజర్వేషన్స్ వారికి ఉచితంగా సీట్స్ ఇస్తాము, మిగతా స్థానాలకు ఎంట్రెన్స్ పరీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా పాసయిన వారిని మేము తీసుకుంటాము, అటువంటి వారికి ఎంత ఫీజ్ మీరు నిర్ణయించినా తీసుకొని మా ప్రయివేటు కళాశాలలు నడపించుకుంటామని అన్నారు. మొత్తం విద్యను జాతీయం చేస్తే మంచిదే. కాని ఛేదనప్పుడు మంచిది కాదన్నాము. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇప్పుకుంటూ నూటికి 60 స్థానాలు ప్రభుత్వం తీసుకుంటూ 40 స్థానాలు మాకు ఇవ్వండని వారు ప్రతిపాదన పెట్టారు. వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని చేయండని అన్నాము ఆనాడు వారు అంగీకరించలేదు. ఈవేళ ఫలితం ఏమిటి ? ఇంతకు ముందు గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఇతర రాష్ట్రాలకు పోతున్నారు ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి విద్యార్థులను రిక్రూట్ చేసుకుంటున్నారు. కాబట్టి రూల్ ఆఫ్ రిజర్వేషన్ను పాటించి, ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలకు లోబడి, మిగతా ప్రమాణాలు ఉన్నప్పుడు ప్రయివేటు సంస్థలకు ఇంజనీరింగ్లోను, పాలిటెక్నిక్లోను, మెడిసన్లోను, డిగ్రీ కళాశాలలను నడుపుకోడానికి అవకాశం ఇవ్వండి ఇది ప్రయివేటయిజేషన్ మాత్రం కాదండి. అన్నీ సాధ్యం కానప్పుడు కొంతవరకు పరిమితం చేయడంటే లాభం లేదని మనవి చేస్తున్నాను

ప్రాచ్య లిఖిత గ్రంథాలయం మరియు పరిశోధనాలయం ఇక్కడ ఉంది. దానికి సంబంధించిన పర్యాటక శాఖ మంత్రిగారు ఇప్పటివరకు ఇక్కడే ఉన్నారు. ఇప్పుడే బయటకు పర్యటనకు వెళ్ళినట్లున్నారు, ఫరవాలేదు. దురదృష్టం ఏమిటంటే అందులో కొన్ని రకాలైన విలువైన పుస్తకాలు 4 వేలు ఉన్నాయి. అవి ఏదో ఒక కొత్త రకమైనటువంటి పద్ధతిలో బైండింగ్ చేయాలి. దానికి అడ్వర్టైజ్ చేశారు. కాని తీరా మామూలు అట్టలు వేయడం మొదలు పెట్టారు. ఆ డబ్బులు కాజేశారు. అదే విధంగా కొన్ని వస్తువులు కొన్నట్లుగా వ్రాసుకొని ఆ డబ్బులు కూడా కాజేశారు. ఇలా అవకతవకలు జరుగుతున్నాయని చెపితే దాని గురించి ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. అదే రకంగా అందులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా

అవకతవకలకు ఆరోపణలకు గురయినటువంటి వారిని పెట్టుకుంటున్నారు. కనీసం పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా గాని లేక గవర్నమెంట్ రిక్రూట్ చేసిన సమర్థులను
సా॥ 6-40 అందులో పెట్టండి. దీని మూలంగా అయినా కాస్త బాగుపడుతుందంటే దానిని పట్టించుకొనే నాథుడు లేడు. అన్నింటి కంటె ముఖ్యంగా అందులో పి. హెచ్. డి డిగ్రీలకు కూడా కావలసిన అవసరాలకు సమకూర్చినవారు అక్కడ ఉంటే వారందరిని ఇప్పటికి భాషా పండితుల స్థాయిలోనే ఉంచారు ఇంకా సంస్కృతం, తెలుగు, హిందీ భాషలలో ఉత్తీర్ణులైన వారిని. వారికన్నా తక్కువ స్థాయిలో వున్న వారు కాలేజీ లెక్చరర్స్‌గా ఉన్నారు. చివరకు తిరుపతిలో మీరు కొత్తగా ఓపెన్ చేసిన శాఖలో అటువంటి వారిని అందరికి లెక్చరర్స్ స్థాయిలోను ప్రొఫెసర్స్ స్థాయిలోను స్కేలు ఇచ్చారు. దురదృష్టం ఏమిటంటే, మన హైదరాబాదులో ఉన్నటువంటి ఈ ప్రాచ్య లిఖిత గ్రంథాలయం మరియు పరిశోధనాలయంలో ఉన్నటువంటి వారిని మామూలు భాషా పండితుల స్థాయిలోనే ఉంచి వారికి కొద్దిపాటి జీతం ఇస్తున్నది మాత్రం అన్యాయం.

మొత్తం పరిస్థితి బాగుపడడానికి భాషా పండిత పోస్టులను ఉన్నవారినందరినీ ప్రొఫెసర్లగానూ, రీడర్సుగానూ ప్రమోట్ చేయవలసిన అవసరం ఉంది. అన్ని అర్హతలు వారికున్నాయి. 15 సంవత్సరాలు ఒకే పోస్టులో ఉన్నటువంటి వారికి ప్రమోషన్ ఇవ్వాలి. పొదుపు అన్న పేరుతో జీతాల స్కేల్స్ వీరికి వర్తింప చేయలేదు. అదే విధంగా ఇందులో పని చేసే భాషావేత్తలను ఇతర యూనివర్శిటీ కాలేజెస్‌కు పోవడానికి, ప్రమోషన్స్ పొందడానికి అవకాశం ఇవ్వండి. లేనియెడల ప్రత్యామ్నాయంగా ఇందులో ఉన్న వారికి స్కేల్స్, గ్రాంట్స్, ఇంక్రిమెంట్స్ కూడా ఇవ్వండి.

రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ ప్రాంతాలలో ప్రాచ్య లిఖిత గ్రంథాలు ఎక్కడెక్కడ ఉన్నాయో, వాటిన్నిటిని సర్వే చేసి ఒకే దగ్గరకు తీసుకు రావడానికి బ్రాంచెస్ ఓపెన్ చేయండి. ఇప్పుడు మాదిరిగా అక్కడక్కడా ఉంచవలసిన పని లేదు. ఈ సంస్థను అభివృద్ధి పరచడానికి తీసుకొనేటటువంటి చర్యలలో ప్రధానంగా అందులో పని చేస్తున్న సీనియర్ పండితులకు తగిన స్థానం ఇవ్వవలసి ఉంటుంది.

నేను వ్రాత పూర్వకంగా ప్రభుత్వానికి ఇచ్చాను. ఓపెన్ యూనివర్శిటీస్ చాలా చక్కగా పని చేస్తున్నాయి. చాలా మంది ఉత్తీర్ణులవుతున్నారు. మంచి ఫలితాలు వస్తున్నాయి ప్రతి డిగ్రీ కళాశాల ఉన్న పాత తాలూకా హెడ్‌క్వార్టర్సులో దీని బ్రాంచీ ఒకటి ఓపెన్ చేయండి అదే విధంగా అమలు జరిగేట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

డాక్టర్ కె. వీరయ్య (వేమూరు) :— అధ్యక్షా, విద్యాశాఖమంత్రిగారు ప్రతిపాదించిన ఈ బడ్జెటు పద్దును నేను బలపరుస్తున్నాను. అంతేకాదు యువకులు ఉత్సాహవంతులు అయిన మన విద్యాశాఖమంత్రిగారు చురుకుగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు అభినందిస్తున్నాను. వారికీ నాకు ఉన్న సంబంధాల వల్ల అంత కన్నా ఎక్కువ చెప్పవలసిన అవసరం లేదని వదిలివేస్తున్నాను.

విద్య — వర్తమాన భవిష్యత్ కాలంలో అద్వితీయమైన ఒక పెట్టుబడి. కాబట్టి ఈ పెట్టుబడి ఇచ్చే ఫలితాలు ఈనాడే ఉండవు. రాబోయే రోజులలో అప్పుడప్పుడూ వస్తుంటాయి. దాని గురించి సుమారు రు. 800 కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చు పెట్టినా బాధపడవలసిన పని లేదు. అయితే ఈ రు. 800 కోట్లు సద్వినియోగం అవుతున్నాయో, లేదో చూడవలసిన అవసరం ఉంది. విద్యలో పాఠశాల విద్య ప్రైమరీ ఎడ్యుకేషన్, నియత, అనియత విద్య అని ఉంది. ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం క్రింద సుమారు 4500 పాఠశాల గదులు నిర్మించుకొన్నాము. 8 వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు కొంత ఖర్చు పెట్టుకున్నాము. ప్రాథమిక పాఠశాల ప్రాజెక్టు క్రింద ఖర్చు పెడుతున్నాము. యు. కె ప్రాజెక్టు క్రింద కొంత ఖర్చు పెడుతూ బిల్డింగ్సు తయారవుతున్నాయి. ఉపాధ్యాయులను కూడా ఆపరేషన్ బ్లాక్ క్రింద నియమించుకొన్నాము. అదీ కాక 1000 ప్రైవేట్ స్కూల్స్‌ను కూడా ఏర్పరచుకొనడం జరిగింది. ఇవన్నీ బాగానే ఉన్నాయి. కానీ పాఠశాలల్లో పాఠాలు ఏమి చెబుతున్నారో ఆలోచించవలసిన బాధ్యత ఉంది. ప్రాథమిక పాఠశాలలో చదువు సరిగా ఉంటే ఎందుకు ఈ కాన్వెంట్ స్కూల్స్‌కోసం పరుగెడతారు ?

తెలుగు కానీ, లెక్కలు కానీ, గుణింతాలు, వత్తులు కానీ ఏమాత్రం చెప్పడంలేదు గతంలో నేర్పించినట్లుగా ఈనాడు లేదు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా

యులపైన కట్టుదిట్టం చేసి ఇన్‌స్పెక్షన్ జరిపి సక్రమంగా పాఠశాలలు నిర్వహించే బాధ్యత తీసుకొంటే ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్చుమంది విద్యార్థులు చదువుతారు. ఈ మమ్మీ, డాడీ స్కూల్స్‌కు పడిగెత్తే గతి పట్టదు. కాన్వెంట్సులో చదివే పిల్లల కన్నా మామూలు ప్రభుత్వ పాఠశాలలో చదివి వచ్చిన అనేకమంది పైపైకి వెళ్ళిన అనుభవం చెబుతున్నాను. చిన్నప్పుడు ముచ్చటయిన మాటలు చెబుతారు తప్ప గణితం రాదు, తెలుగు రాదు మా మనవడు 3 వ తరగతి చదువుతున్నాడు. దురదృష్టవశాత్తు మా అబ్బాయి కొడుకును ఇంగ్లీషు కాన్వెంట్‌లో పెట్టాడు.

If dust accumulates under the nails, If produces bacteria. When won eat with these fingers germs eater the stomach and produce diseases

ఏమిటి చెప్పండి. 3 వ తరగతికి ఈ చదువు అవసరమా ? వాళ్ళు బుర్రలు తినేస్తున్నారు. ఇటువంటి పుస్తకాలు ఉంటే దయచేసి వాటిని వెంటనే ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారు చించి వేసినా ఫర్వాలేదు. నేను తీసుకు వచ్చి ఇక్కడే చించుదామనుకొన్నాను. కానీ సభ్యత కాదని ఊరుకొన్నాను.

దృశ్య, శ్రవణ విద్యా పద్ధతులు చక్కగా వస్తున్నాయి. ఇప్పటికే మూడు జిల్లాల్లో 600 స్కూల్స్‌పైన ఏర్పరచుకొన్నాము. చాలా సంతోషం. రాబోయే కాలంలో 10 వేల స్కూల్స్ దాకా పెట్టడానికి తయారవుతున్నారు. ప్రభుత్వం తన వంతు కర్తవ్యాన్ని సక్రమంగానే నిర్వహిస్తున్నది. అయితే మరి ఈ ప్రాథమిక పాఠశాలల్లో డ్రాపౌట్స్ ఎందుకు వస్తున్నాయి ? ఒక విద్యార్థికి రెండు జతల బట్టలు, పుస్తకాలు మొదట ఫస్టుక్లాస్ స్టూడెంట్సుకి ఉచితంగా ఇచ్చుకొంటూ వచ్చారు. మొదటి రెండు సంవత్సరాల్లో 18 లక్షల పిల్లలకు, 1986-87 లో 16.18 లక్షల పిల్లలకు 1987-88 లో ఇవ్వడం జరిగింది. మరలా దీనిని 1988-89 వచ్చేసరికి రెండవ తరగతికి కూడా ఈ స్కీం ఎక్స్‌టెండ్ చేసుకోవడం వల్ల ఈ సంవత్సరంలో దాదాపు 37.32 లక్షల పిల్లలకు రు. 10.2 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సహాయం చేయగలుగుతున్నాము. దీనివల్ల డ్రాపౌట్స్ తగ్గడానికి అవకాశం ఉంది.

1990 వ సంవత్సరం నాటికి సార్వత్రిక ప్రాథమిక విద్యకు తోడ్పడగలుగుతుంది. అయినా ఇంకా ప్రాథమిక విద్యకు తగినంత శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది అనియత విద్యలో సుమారు 24, 572 కేంద్రాలున్నాయి. ఇవి చక్కగా పనిచేస్తు న్నాయనుకొంటే మనం మోసం చేసుకొన్నట్లే అవుతుంది. అవి ఎక్కడా పని చేయ డం లేదు. దానిపైన సూపర్‌విజన్ లేదు. దయచేసి మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఈ గ్రామ ప్రాంతాలకు వెళ్ళి తనిఖీ చేయవలసిన అవసరం ఉంది. వాళ్ళు రాత్రుళ్లు వెళ్ళి తనిఖీ చేయడానికి తగిన ఫెసిలిటీస్ ఉన్నాయో లేదో తెలియదు కానీ సూపర్ విజన్ లేకుండానే రిపోర్టు‌లు వ్రాస్తున్నారు.

నానాటికీ నైతిక విలువలు పడిపోతున్నాయి. జనంలో క్రూర స్వభావం పెరిగిపోతోంది. నైతిక విద్యకు ఎక్కువ ప్రాధాన్యత నివ్వవలసిన అవసరం ఉంది. నిజాయితీ, సత్యం, ధైర్యం, న్యాయ ప్రీరిత, దయాదాక్షిణ్యాలు వంటి సారవత్రిక విశ్వమానవ విలువలను విద్యార్థులకు వివరించాలి. ఇది చాలా అవసరం. వీటిని సిలబస్‌లో పెట్టాలి జాతి సమైక్యతా భావాన్ని, ప్రజాస్వామ్య విశిష్టతను, కులమత రహిత సమాజ స్థాపన ఎలో ఉండాలన్నది విద్యార్థుల మనసులలో నాటుకునేట్లు చేయా లని మనవి చేస్తున్నాను.

సెకండరీ స్కూల్స్ విషయానికి వచ్చేసరికి 8, 9, 10 వ తరగతి విద్యార్థు లకు వృత్తి విద్యా విధానం ప్రవేశ పెట్టాము. సుమారు 11 రకాల వృత్తి విద్యలు పెట్టారు. దానికి నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. త్రిభాషా సూత్రాన్ని క్రొత్త ఆడిట్ కమీషన్ ఏదయితే చెప్పారో దానిని అంగీకరించాము. దానిని ఇంకా పటిష్టంగా అమలు పరచవలసిన అవసరం ఉంది. 10 వ తరగతిలో వచ్చిన రిజల్ట్సు చూసిన తరువాత, విద్యాశాఖమంత్రిగారిని, విద్యాశాఖలో నున్న అధికారులను అభి నందిస్తున్నాను. ఈనాడు రిజల్ట్సుకు ఎంత ప్రాముఖ్యత నిచ్చారో చూస్తే ఆశ్చర్య పడవలసిన అవసరం ఉండదు. 1982 లో కేవలం 4 లక్షల మంది పిల్లలు పరీక్షకు వెళితే 65 రోజుల వరకూ ఫలితాలు వచ్చేవి కావు. ఈ రోజు 1988 లో 6 లక్షల పైచిలుకు పిల్లలు పరీక్షకు వెళితే రికార్డు స్థాయిలో 32 రోజులలో రిజల్ట్సు తెచ్చారు. ఈ దేశంలోనే ఇది ఒక రికార్డు. నేను అభినందిస్తున్నాను. ఇంటర్మీడియట్ కేవ

లం 34 రోజులలో రిజల్ట్స్ తీసుకు వచ్చారు. పేపర్లు లీకౌట్ అనేది ఉంటే అది వేరే విషయం మన రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్ళి సీట్లు తెచ్చుకోవడానికి అవకాశం ఉంది.

కాలేజ్ ఎడ్యుకేషన్‌లో ఈనాడు అనేక పద్ధతులు మారి న్యూ ఎడ్యుకేషన్ సిస్టం వచ్చింది. అన్నిటికీ కలిపి ఉంది. దానిలో ఉన్న మంచి చెడుల జోలికి వెళ్ళడం లేదు. కానీ రామకృష్ణారావు కమీషన్ రికమండేషన్స్ ఉన్నాయి. ఎందుకు వాటిని ఆచరణలో పెట్టడం లేదు? దానిని కనుక ఆచరణలో పెట్టినట్లయితే చక్కగా చదువుకొని మంచి విద్య వచ్చి స్టాండర్డ్స్ పెరుగుతాయి. ప్రభుత్వం ఉచిత విద్య ఇవ్వవచ్చు. చదువుకోవాలనే అపేక్ష ఉంటుంది. డబ్బు ఉంటుంది. చదువు అబ్బే రాని వాళ్ళు ఉంటారు. వారు ప్రయివేటుగా చదువుకొంటారు. చదువుకోవాలనే ఆపేక్ష ఉంటుంది, డబ్బు లేదు, మార్కులు సరిగా రావు వారికి సార్వత్రిక విశ్వ విద్యాలయాలలో చదువుకునే అవకాశం ఉంటుంది. డబ్బులేని వారికి కావాలంటే వారికి ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం చేయవచ్చు. క్రొత్త కాలేజీలు పెట్టే బెడద తగ్గుతుంది. సీట్లు దొరకవనే బాధ ఉండదు.

ప్రభుత్వం మూడు క్రొత్త విశ్వ విద్యాలయాలు స్థాపించారు, అవి మహిళా విశ్వ విద్యాలయం, తెలుగు విశ్వ విద్యాలయం, వైద్య విశ్వ విద్యాలయం. ఈ యూనివర్శిటీలో జరుగుతున్న పద్ధతులకు ఎన్నికలు జరగాలంటున్నారు. నా ఉద్దేశం గతంలో యూనివర్శిటీస్‌లో ఎన్నికలు ఉండేవి. 100 సెనేట్ మెంబర్లుంటే కేవలం 15 మంది ఎలక్టు అయ్యేవారు. రిజిష్టర్డు గ్రాడ్యుయేట్స్‌నుంచి మిగతా వారిని నామినేట్ చేసేవారు. వీరంతా కలిసి ఎన్నుకొనేవాళ్ళెవరైనా ఉంటే ఇంకా ఒకరిద్దరిని కూడా సిండికేట్ మెంబర్లుగా ఎన్నుకొనేవారు. ఇవంతా నాటకపు ఎలక్షన్సు తప్ప వేరేకాదు. నేను వాటి ద్వారా మూడుసార్లు యూనివర్శిటీకు వచ్చిన వాడినే. ఒక విషయం. కాంగ్రెసు ప్రభుత్వం హయాములో ఎం. వి కృష్ణారావు గారు విద్యాశాఖమంత్రిగా ఉన్నప్పుడు మేమిద్దరం మూడవసారి సెలెక్టు అయి వస్తే, మీ ఎలక్షను రద్దు చేసామని అన్నారు. ఆనాడే ప్రజాస్వామ్యాన్ని కత్తి తీసి నరికిపారవేశారు.

ఈరోజు ప్రజాస్వామ్యం గురించి యూనివర్శిటీలో మాట్లాడే హక్కు ఎవరికీ లేదని మనవి చేస్తున్నాను. ప్యూర్ అకాడిమీషియన్సును తీసుకొంటున్నామంటే మంచిదే అని సంతోషించాము. సరే అనుకొని నేను కూడా ఆరోజు ఆ బిల్లును బలపరచాను. అయితే ప్యూర్ అకాడిమీషియన్సును ఈరోజు యూనివర్సిటీలలో నామినేట్ చేయడం లేదు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి, ప్రొఫెసర్లు కుల, మత, రాజకీయాలకు అతీతులు కాలేకపోతున్నారు వర్గ తత్వానికి అతీతులు కాలేకపోతున్నారేమోనని భయంగా ఉంది. ఈ సభలో విజ్ఞాన వేత్తలెవరయినా ఉంటే వారిని నామినేట్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం తెలియజేస్తున్నాను.

ఈనాడు ఉన్నత విద్యా పరిషత్తు ఉంది సామాన్య మానవుడికి కూడా ఈ విద్య అందేలా చూస్తున్నాము. మా ఎడ్యుకేషన్ పాలసీకి అనుబంధంగా పెట్టుకొన్నాము. దానికి నేను అభినందిస్తున్నాను విద్యా సలహా మండలి మొత్తం కేంద్రంలో ఉంది అదే విధంగా రాష్ట్రంలో కూడా విద్యా సలహా మండలి నొకదానిని నిర్మించుకొంటే మంచిదని నా అభిప్రాయం. కొన్ని రాష్ట్రాలలో ఉంది. ఈ రాష్ట్రంలో కూడా తెచ్చుకొంటే మంచిది. ఉన్నత విద్యలో స్పెషల్ ఆడిట్ బోర్డులు తీసుకు రావడం చాలా సంతోషం. కానీ స్పెషల్ ఆడిట్ బోర్డ్సులో ఈనాటి డి పి ఐ ఆఫీసులో ఉన్న ఆడిటర్సును అట్టి పెడితే దాని వల్ల కూడా ఫలితం ఉండదు. కరడు గట్టి కరప్షన్‌తో మునిగిపోయి ఉన్నారు క్రొత్త వారిని ఈ ఆడిట్ బోర్డ్సులో వేయాలి. ఈ ఆడిట్ బోర్డ్సులో వీలయినంతమటుకు బయటి వారిని తీసుకు వచ్చి ఆడిటర్సుగా వేసుకుంటే ఏమయినా ఉపయోగం ఉంటుంది.

ఈ మధ్య కాలంలో కళాశాలలో జరుగుతున్న డబ్బు దుర్వినియోగం గురించి విద్యాశాఖమంత్రిగారితో చెప్పడం జరిగింది. వారు సత్వరమే యాక్షన్ తీసుకొన్నారు. వారిని డైరెక్టర్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ వారిని అభినందిస్తున్నాను. అంతటితో చాలదు, చాలా ఉన్నాయి. నేను చెప్పిన చోట తెనాలిలో యాక్షన్ తీసుకొన్నారు. ఇంకొక కళాశాల గురించే గత సంవత్సరంలోనే చెప్పాను. డాక్టర్ అంబేద్కర్ కళాశాల ఉంది రు. 25 లక్షల రూపాయలు దుర్వినియోగ పరచింది. అనకాపల్లిలో

ఏ ఎం అండ్ ఏ. ఎల్ కాలేజ్ ఉంది. కరస్పాండెంట్‌ని తీసి వేసారు. అక్కడ రు. 30 లక్షలు దుర్వినియోగం చేసారు. ఆ డబ్బు ఇంకా రికవర్ చేయలేదు. అలాగే ఆదినారాయణ మహిళా కళాశాల ఉంది దీని మీద కోర్టు ఆర్డర్సున్నాయన్నారు. అవి మీకు అడ్డురావు కరస్పాండెంట్‌ను సస్పెండ్ చేయడానికి వీలుంది. ఇవి ఒకటి, రెండు కాదు. రాష్ట్రవ్యాప్తంగా మీరు స్కాలర్‌షిప్స్‌కు ఇచ్చిన ఫండ్స్ తిరిగి గవర్నమెంటు జమకట్టకుంటే కోట్లాది రూపాయలు గవర్నమెంటు ఖజానాకు చేరుతుంది. నేను చెప్పితే మంత్రిగారు ఒప్పుకోలేదు ఆయన ఏదో 2, 4 కోట్లు అనుకొంటున్నారు కానీ పాత లెక్కలన్నీ చూస్తే రు. 20 కోట్లువస్తుంది. ఒక్క జీ. ఓ. ఇష్యూ చేసి ఈనాడు ఆ డబ్బంతా రిఫండ్ చేసుకోవచ్చు సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో మొత్తం కూడా దుర్వినియోగం అవుతోంది. దీనిని సరయిన పద్ధతిలోకి తీసుకురావాలి. సంవత్సరానికి రు. 25 లక్షలు డ్రా చేస్తున్నటువంటి కాలేజీలు రు. 15 లక్షలు దుర్వినియోగం చేస్తున్నది రు 2,500 ఇవ్వవలసిన చోట రు. 800 ఇచ్చి మిగతా వాటికి సంతకం పెట్టించుకొని కాజేస్తున్నారు. సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు వీటి గురించి ఆలోచించాలి

అన్నిటికన్నా ముఖ్యమయినవి పరీక్షా సంస్కరణలు. మన ప్రభుత్వం ఇంతవరకూ దాని పైన దృష్టి కేంద్రీకరించలేదు. కాపీలు జరుగుతున్నాయని భయం స్టాండర్డులో యూనిఫార్మిటీ లేదని భయం. మన విద్య మీద మనకే నమ్మకం లేదు. ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ పెడుతున్నాము. కుక్క గొడుగుల్లా రెసిడెన్షియల్ కాలేజెస్ వచ్చి విద్యా రంగం అంతా వ్యాపారంగా పెద్ద ఇండస్ట్రీగా మారిపోయిందని నా దృఢమైన అభిప్రాయం. పరీక్షా సంస్కరణలలో సరయిన పేపర్ సెటింగ్, నెంబర్ ఆఫ్ క్వశ్చన్స్, మల్టిపుల్ ఛాయిస్‌లో ప్రశ్నలు ఇవ్వడం, కంప్యూటర్‌తో అవన్నీ కూడా వాల్యూ చేయించినట్లయితే యూనిఫార్మిటీ స్టాండర్డు ఉంటుంది. ఎంట్రన్స్ ఎగ్జామ్స్ అవాయిడ్ చేయడానికి వీలు ఉంటుంది, రెసిడెన్షియల్ స్కూల్స్ వెలిసిన తరువాత కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. వారిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. సామాన్య మానవుడు కూడా త్వరపడి అందులోకి వెళ్ళిపోతున్నారు. ఎన్నో లక్షలు రూపాయలు పోతున్నాయి. ఈ మధ్య యు. జి. సి.

స్కేల్స్ ఒప్పుకొన్నందుకు వారిని అభినందిస్తున్నాను. కానీ వారికి నా మనవి ఒక్కటే. స్కేల్స్ ఇచ్చారు బాగానే ఉంది వారికేత పని చేయించుకొంటున్నారా? కాలేజి ఉపాధ్యాయునకు సంవత్సరంలో 300 గంటలు పని చేస్తున్నారా? వారికి ఐ ఏ ఎస్ స్కేల్స్ ఇస్తున్నాము అందుచే ఉపాధ్యాయుడు పని చేయాలి అనే అధ్యయనం చేసింది పిల్లలలో ఇంపాక్ట్ చేయాలి. అప్పుడే తన వృత్తికి న్యాయం చేసినవాడు అవుతాడు లేనిచో తాను తీసుకొన్న డబ్బు ఈ సంఘానికి శాశ్వతంగా రుణపడిపోయి ఉంటాడు ఈ విషయంలో ఉపాధ్యాయునిపైన అసెస్‌మెంట్ ఉండాలి న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో ఈ అసెస్‌మెంట్‌ను దృష్టిలో పెట్టుకొంటే మంచిదని నా అభిప్రాయం.

శ్రీ కె సదాశివరావు (పెదకూరపాడు) :— అధ్యక్షా, ఈ ఎడ్యుకేషన్ గ్రాంటు క్రింద విద్యాశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన దానిని సమర్థిస్తున్నాను. ఇంతకు ముందు ప్రతిపక్షాల వారు, స్వపక్షం వారు మాట్లాడుతూ ఎన్నో సూచనలు ఇచ్చారు. వాటిని విమర్శలుగా తీసుకోకుండా, ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఇంప్రూవ్‌మెంటు కోసం ఉపయోగించుకోవాలి. చెప్పినవే చెప్పకుండా, నేను కొన్ని సూచనలు ఇస్తాను

ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ :— ఈ విషయంలో కొన్ని అంకెలు ఇచ్చారు. దానినిబట్టి అర్థం అయ్యేది ఏమంటే స్కూల్ గోయింగ్ చిల్డ్రన్ కనీసం సగానికిసగం శాతం కూడా లేరని. ఈ ఎనాలసిస్ కంప్లీట్ పిక్చర్‌ను ఇవ్వదు. ఈ స్టాటిస్టిక్స్ చాలా మోసము చేయగల సబ్జెక్టు. 100 కి 50 మంది వెళ్ళడం లేదు అంటే బస్తీలలో 90 శాతం వెళ్ళవచ్చు. గ్రామాలలో 90 శాతం వెళ్ళకపోవచ్చు. అటువంటి గ్రామాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా గత 5, 6 సంవత్సరాలలో చాలా స్కూల్స్‌కి భవనాలు కట్టారు. సంతోషం. ఇంకా కొన్ని కట్టవలసిన అవసరం ఉంది. అయితే ఎక్కువచోట్ల విద్యార్థుల సంఖ్యకు, కట్టిన వసతికి సంబంధం లేదు. ఎలిమెంటరీ స్కూల్స్‌లో క్లాసుకి 100 మంది పిల్లలు ఉంటారు. సింగిల్ టీచర్ స్కూల్‌లో అన్ని క్లాసులలో కలిపి 100 మంది ఉంటారు. విద్య నేర్పుతున్నాము అని అనుకుంటాము. ఈ విషయంలో టీచర్ల సంఖ్యను, వసతిని కూడా పెంచవలసిన అవస

రం ఉంది. ఓంకార్‌గారు మాట్లాడుతూ అన్నారు "బర్రెగొడ్ల చావిడి" గా ఉన్నాయన్నారు. ఇది యదార్థం. తలుపులు, కిటికీలు ఉండవు భవనం నిర్మించేటప్పుడు పెడతారు. కానీ అతి త్వరలోనే వాటిని ఎత్తుకుపోతారు. దీనిపై ఎవరికీ బాధ్యత లేదు. వాచ్‌మెన్ ప్రొవిజన్ లేదు. ఫర్నిచర్ ఉండదు. టీచర్ కూర్చోడానికి కుర్చీ కూడా ఉండదు జిల్లా పరిషత్‌లనుంచి గ్రాంట్లు కావాలి, మండలాల నుంచి, మునిసిపాలిటీల నుంచి గ్రాంట్లు కావాలి అంటారు ఏదీ సరిగ్గా ఉండదు, గ్రాంట్లు మాత్రం కావాలి అంటారు. 10 గ్రామాలలో ఆయా ఊళ్ళకు ఫర్నిచర్ కావాలి అంటే పంచాయతీరాజ్‌కి అనుమతి ఇస్తే కొంతవరకు ఫర్నిచర్ సప్లయి చేసుకోవచ్చు. ఇక చదువు విషయంలో నేర్చుతున్న మాట నిజమే పిల్లలను బడికి పంపాలి. ఆ కోరిక అతి బీదవారికి కూడా ఉంటుంది నిన్న ఒకరన్నారు రిక్షా కార్మికులు కూడా తమ పిల్లలను నెలకు రు. 20, రు. 30 ఇచ్చి కాన్వెంట్లకు పంపుతారని. మనం ప్రభుత్వం తరఫున ఇచ్చేది ఫ్రీ ఎడ్యుకేషన్. కానీ అందులో పెర్ఫార్‌మెన్సు సరిగ్గా ఉండదు. తమ పిల్లలకు చదువు ఎందుకు చెప్పరు అని ఏ తల్లిదండ్రులు అడగరు. అడిగినా సమాధానం చెప్పరు. పేరెంట్, ప్యూపిల్ ఇన్‌వాల్వ్‌మెంట్ తగ్గింది కనుక పెర్ఫార్‌మెన్సు కూడా తగ్గింది నాకు చాలా బాధ కలిగించే విషయం ఒకటి చెబుతాను ఎంత మందికి ఈ విషయం దృష్టికి వచ్చిందో తెలియదు. ఊరిలో ఒక స్కూలు, పల్లెలో ఒక స్కూలు ఉంటుంది. స్వరాజ్యం వచ్చి ఇన్ని సంవత్సరాలయినా ఏం సాధించామో అర్థం కాదు ఇన్ని కులాలు, మతాలు గల ఈ సమాజంలో సమానత్వాన్ని తెస్తామని అంటూనే, ప్రతి గ్రామంలో వేరు వేరుగా స్కూళ్ళుపెట్టి పిల్లలను చదివిస్తున్నారు ఆస్కూళ్ళలో వేసేటీచర్లను కూడా అట్లాగే కాస్ట్, రెలిజియన్‌ల ప్రకారం వేస్తున్నారు. అంటే చిన్న పిల్లలలో చెప్పకుండానే ఈ భేదం నూరిపోస్తున్నారన్నమాట ఇంతకుముందు ఎన్నోసార్లు ఈ ప్రశ్న వేశాను అప్పటి సమాజ పరిస్థితులను బట్టి చేసినట్లు ఏదో చెప్పడానికి ప్రయత్నం చేశారు కానీ అదికూడా వాస్తవం కాదు, ఈనాడు గ్రామాలలో హైస్కూల్సు సంగతి తెలిసినదే ఎలిమెంటరీ స్కూల్సులో చదువుకొనే పిల్లలకు ఊరి మొత్తానికి ఒకే స్కూలు పెట్టాలి. పాతవాటిని మార్చలేము అనుకుంటే కనీసం టీచర్లనయినా హరిజన కాలనీ వారిని ఇక్కడ స్కూలులో వేసి, ఇక్కడి వారిని హరిజన కాలనీలో వేస్తే అయినా కొంతవరకు కాస్ట్ ఫీలింగ్ డెవలప్ కాకుండా

ఉంటుంది. చాలా స్కూల్స్‌లో టీచర్లు చేతనయినదేదో చెబుతారు. లేకపోతే లేదు. కనుక ఒక డైలీ న్యూస్ పేపర్ ప్రతిస్కూలుకి సప్లయిచేయిస్తే బాగుంటుంది పల్లెలలో వారు ఏ విషయమైనా తెలుసుకోవాలి అంటే సాధారణంగా టీచర్‌ను అడుగుతూ ఉంటారు కనుక న్యూస్ పేపర్ అందుబాటులో ఉంటే బాగుంటుంది. 5వ క్లాసునుంచి హైస్కూలు విషయానికి వస్తే క్లాసుకి 100 మంది, 120 మంది పిల్లలు ఉంటారు. ఎలిమెంటరీ స్కూలులో చదివినట్లు సర్టిఫికేటుఉంటే, తప్పకుండా వారికి సీటు ఇవ్వాల్సిందే. 5వ క్లాసుకు కామన్ ఎగ్జాం పెట్టాలి. 7వ క్లాసులో ఉంది. తిరిగి 10వ తరగతిలో ఉంది. 5వ క్లాసులోకూడా పెడితే స్ట్రెయింగ్త్ తగ్గుతుంది. సరైన విద్యార్థులు ఉంటారు.

ఇక ఇంటర్‌మీడియేట్ స్థాయికి వచ్చినట్లయితే, ఈ సంవత్సరపు ఇబ్బంది ఎంత ఉందో చూశాము ఈరోజు, ఈనాడు, దినపత్రికలో ఒక విద్యార్థి సీటుదొరకక ఆత్మహత్య చేసుకున్నాడని వచ్చింది. 600 మార్కులకు 480 వచ్చిన వాడికి సీటు రాలేదంటే ఏమయిపోవాలి ? మంత్రిగారేమో అందరికీ సీట్లు వచ్చేట్లు చేస్తామన్నారు టోటల్ నెంబరు సరిపోతుందేమో నాకు తెలియదు. అదీ నాకు నమ్మకం లేదు. 10వ క్లాసు ఎందరు పాసయినారు, ఇంటర్‌లో ఎన్ని సీట్లు ఉన్నాయి అనే లెక్క ఉందా ? లెక్క ఉంటే నిజంగా సరిపోతుందా ? చాలాచోట్ల సరిపోని పరిస్థితి ఉంది వచ్చే సంవత్సరానికయినా కొంత రియలిస్టిక్‌గా యాక్టివిటీస్ తీసుకొని, సీట్లు పెంచే ప్రయత్నం చేయాలి. ఇటీవల కోఆపరేటివ్ కాలేజీలు అనే ఆలోచన పెట్టాడు మంచిదే. మండల స్థాయిలో పెట్టవద్దని. అది సాధ్యం కాదని అన్నాము. ఎక్స్‌పెరిమెంటల్‌గా డెల్టా ఏరియాలలో, రిచ్ ఏరియాస్‌లో పెట్టండి. తెలంగాణా, వెనుకబడిన ప్రాంతాలలో పెడితే తప్పకుండా ఫెయిల్ అవుతుందని అన్నాము. బాడ్ ఎక్స్‌పీరియన్స్ ఫేస్ చేయాల్సి వస్తుందని కూడా అన్నాము. కనుక ఆలోచించి, త్వరపడకుండా, ఎక్స్‌పెరిమెంటల్ బేసెస్‌మీద అక్కడక్కడా పెట్టాలి. సక్సెస్ అవుతునదని నాకు నమ్మకంలేదు.

ఇంటర్‌మీడియెట్ నుండి డిగ్రీ స్థాయికి వస్తే, ఇక్కడా అదే పరిస్థితి. ప్రతి కాలేజీలో సీట్లు చాలవు. ఇంటర్‌లో ఎందరు పాసయినారు, ఎంతమందికి ఎకామొడేషన్ ఇవ్వగలము అనే లెక్కలు లేవు. అక్కడే ఫెయిల్ అవుతున్నాము. ఈ

మధ్య ఒక న్యూస్ చూసాను. అన్ని యూనివర్శిటీలకు యూనిఫాం సిలబస్ అని కాన్ఫరెన్సులో వైస్‌ఛాన్సలర్స్ ఒప్పుకున్నారని. ఇంతకు ముందు 75 శాతం కామన్ సిలబస్, 25 శాతం వేరే సిలబస్ ఉండేది. చక్కగా ఉంటుంది. కానీ ఇదెందుకు పెట్టారంటే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ఎక్కడనుంచి ఎక్కడికి బదిలీ అయినా సిలబస్‌లో మార్పురాదని పెట్టారు అదే కరెక్టు అయిన ఇన్ని యూనివర్శిటీలు ఎందుకు? ఇంటర్‌మీడియట్‌లాగా మొత్తం రాష్ట్రం అంతా చేస్తే కాదా ? ఇన్ని యూనివర్శిటీలు ఉంటే, ఏ రకంగా డెవలప్ చేయాలి , అంటే వాటికి కావలసిన కోర్సులు వారు పెట్టుకున్నాము. యూనిఫాంగా పెట్టరాదని అన్నాము.

వైస్ ఛాన్సలర్లు గురించి : ఎప్పుడో సెలక్షన్ పోయింది. సెర్చి కమిటీలు ఉన్నాయి అన్నారు 13, 14 యూనివర్శిటీలలో మూడు సంవత్సరాలకు ఒకసారి క్రొత్త వైస్‌ఛాన్సలర్ కావాలి ఈరకంగా అంటే, ఇన్ని యూనివర్సిటీలకు సమర్ధులయిన వి. సి. లు ఎక్కడ నుంచి వస్తారు ? పాత చరిత్ర చూస్తే మెద్రాస్ యూనివర్సిటీలో 27 సంవత్సరాలు వైస్‌ఛాన్సలర్‌గా లక్ష్మణస్వామి మొదలియార్ అనే ఒకే వ్యక్తి ఉన్నారు. అట్లాగే ఆంధ్రా యూనివర్సిటీలో కొద్దికాలం రాధాకృష్ణన్ ఉన్నారు కానీ ఎక్కువగా సర్ సి. ఆర్. రెడ్డిగారు ఉన్నారు. మూడు సంవత్సరాలు కాగానే క్రొత్తవారిని పెట్టాలి అంటే ఆ కాల పరిమితిలో వారి పర్తు ఎట్లా రుజువు చేసుకోవడానికి సాధ్యం అవుతుంది ? కాదు. అందుచేత యీ వైస్ చాన్సలర్ల పదవీ కాలం కనీసం 5 సంవత్సరాలుగా ఉంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అవసరమైతే ఆ టెరమ్‌ను రెండవసారి ఆటోమేటిక్‌గా పొడిగిస్తే మనకు మంచి వైస్ చాన్సలర్స్ దొరుకుతారు. యు. జి. సి. వారు అయితే యీ వైస్‌చాన్సలర్స్ పదవీ కాలం 65 సంవత్సరాలుగా రెగ్యులేషన్స్‌లో చెప్పినారు కాని అవి గైడ్‌లైన్సు మాదిరిగానే ఉంచారు కాని వాటిని అమలు చేయడంలేదు. లక్ష్మణస్వామి ముదలయారుగారు 82 సంవత్సరాల వరకూ, సర్ సి. ఆర్ రెడ్డిగారు 70 సంవత్సరాలవరకూ వైస్ చాన్సలర్స్‌గా చేసారు. అందువల్ల వైస్ చాన్సలర్స్‌గా 65 సంవత్సరాలకంటే ఎక్కువవారు ఉన్నా ఫరవాలేదని చెబుతున్నాను. అందువల్ల మన ప్రోబ్లెమ్స్ కొన్ని సాల్వ్ అవుతాయి తరువాత నాగార్జున యూనివర్శిటీ పని చాలా అసంతృప్తిగా ఉంది. అక్కడ రెండు సంవత్సరాల కోర్సు 3 సంవత్సరా

లలో పూర్తి అవుతున్నది. మరల ఒక సంవత్సరంపాటు ఎడ్మిషన్స్ ఉండడం లేదు. దానికి కారణం సమర్ధవంతులైన ప్రైస్ చాన్సెలర్స్ లేకపోవడమే తరువాత రాష్ట్రంలో కాలేజీల పెరఫారమెన్స్ విషయానికివస్తే కాలేజీల సంఖ్య అయితే త్వరగా మల్టిప్లయి అయినాయి. కాని దానికి తగినంత సూపర్‌వైజింగ్ స్టాఫ్ లేరు. కనుక యీ కాలేజీల పెర్‌ఫార్మెన్సును సూపర్‌వైజ్ చేస్తే అవి ఇంప్రూవ్ అయ్యే అవకాశం వుంటుంది. నేను చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నాయి వాటిని తరువాత మంత్రిగారికి స్వయంగా చెప్పుకుంటానని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Smt. Y Sitha Devi — Sir, actually I am congratulating the Hon Minister for Education for trying to evolve some good out of the meagre funds he has been given Mainly I would like to bring to the notice of the Minister that the whole national educational policies have been incorporated in our educational system also These policies of educational system also require a lot of sKill and also resourcefulness

Mainly what I need and would like to tell you a little thing is that especially our Prime Minister, who is interested in the new educational policy, has given some thought to the new national educational policy. He also said that more thought should be given to the education and more demand or in fact more encouragement should be given to the individual policies and systems to be evolved. For that actually he should have provided more funds. In fact our National Budget provides only 3% of the funds which is not enough and also our requirement, itself, is more than 6% of the National Budget

But comming to how to adjust we are spending under Non-Plan ten times over and above the Plan and this also is a great burden on the State Exchequer itself, I feel. But this is important and infact I congratulate the Government in bringing out the new institutions , especially increasing all the residential schools. In 1982 they were just all and now they are 85.

We have been introducing Teacher Training Institutes Diplome in Teacher Training and such other programmes We are able to utilise the Centrally Sponsored Schemes also Regarding those Centrally Sponsored Schemes especially what made me very interesting is the fact that they have a programme for disabled children along with the normal children in the educational system. That should be encouraged and in fact all the districts should be given some aid for such schools. In all the head-quarters of the districts, I feel, similarly we have been able to provide more facilities for Scheduled Castes as well as Scheduled Tribes. This should be enhanced and also we should have a vigilance so that the funds can be utilised properly. Similarly, the main thing is that, although our systems are very good and our norms are very good there are still some administrative defects in the whole system itself- These administrative defects must be rectified Especially for School Education under the Plan for meeting the expenditure for construction of school buildings they have given Rs 1 85 crores. Similarly, sanction of Rs 500 per annum for schools to meet the contingency charges is very meagre In fact' previously we were giving Rs. 1 lakh to each Mandal and now it has been reduced to Rs 30,000. The sum of Rs 30,000 is not enough to provide anything to the schools. Even you cannot buy a chalk-piece, I feel In fact that should be enhanced again by Rs one lakh. Apart from this, you have to give instructions that Treasury authorities must pay all the contingency bills. Although the District Educational Officer is releasing the funds, they are not paying the bills They must be paid Also one thing I must bring to your notice All the Local Bodies are suffering because of these contingency grants because they have to utlise their general funds, which are just meagre These general funds are really meant for the purpose of their own developmental activities in addition to school also.

Similarly, in other cases, especially College education and School education I feel that a lot of streamlining has to be done. In fact, one G O clashes with another. One Lecturer is given a Government Order and another order is contradicting the earlier

Order So many things are happening in your Department which require to be streamlined I expect a lot and in fact, I have very great confidence in your higher authorities that they will be able to do some thing In this context I bring to your notice that Lecturers' transfers and other transfers like nativity and Zonal transfers are done without any knowledge to anydody In fact the Department also some times does not know about this Government is issuing many orders They are causing a lot of p oblems to the people working in the Colleges. This has to be streamlined Similarly each Lecturer must work for five years at any place. This has to be taken up because all the Lecturers do not want to go to rural are as and they want only to work in central places like Hyderabad, Vijayawada, Rajahmundry and like other places. When are you going to streamlire all this, I do not know , because last year itself, you promised to do that

Similarly, coming to the building funds and all that you have not been able to provide any thing for the buildings. Although we have been able to utilise the T V programmes and all those things we are having very tough time in getting the buildings rebuilt and also repaired At least try to collect Rs 100 or Rs. 200 towards the building fund when tne admissions are going on. That will help the college administration to repair the college buildings or do some little work on the ground. Similarly, invigilation forms a part of it.

This year so many children have failed for want of one or two marks. When we are going through the retotalling of the papers we found that lot of falsehood is there which has to be rectified. That means your invigilation is very poor. That also must be streamlined. I also request you to give atleast two grace marks for the students.

Similarly. for Local Bodies, especially what I request is, you have to give more funds towards elementary as well as school

education because they are having a lot of problems regarding the teachers as well as other things

The othe- thing which I want to tell you is everybody to go on strike. Everybody demands for more wages Everybody has a right to demand for more wages Yes. They have a right to demand for more wages They feel that they have a right to demand everything. But nobody wants to teach in the schools. Nobody wants to teach in the colleges This is the main thing What happens if the children also go on strike? This we have to think. So what I request the Hon. Minister is to streamline that also In fact, I think you should evolve a system in which nobody can interfere and can go ahead with your own work in developing the education in the State.

Further, what I want to say you is that our whole State depends upon the human resources which we have to develop through education and education is the most impoartant demand for which. I think, you are going to sanction and your help is required

The last point which I would like to mention is about the Technical education Technical Education Minister should encourage even the private colleges We have been spending a lot on these colleges and a number of students are going out of the State. We should think of evolving a policy and all the technical colleges should be brought under one University. We are having freedom, which I hope, will help in doing this and thereby help the children Lastly, I would say that we have to enhance the seats in colleges in the coming Five Year Plans in future.

Smt Marjorie M Godfrey (nominated) :— Sir, Education in our State has taken a big stride forward for which I must congratulate our Hon Minister.

I am happy to know that huge sums have been provided for the construction of school buildings I hope this will have all the amenities required for the total development of our children.

It is not only education that we have to give to the child but also a sense of well-being, a sense of living in good surroundings, a sense of appreciating the living conditions and the sense of appreciating also the beauty and other things around him or her Cleanliness and other amenities should be provided so that the child will go out of the school knowing that these are the necessities of life

I am happy also to know that vocational courses are being started in Classes VIII, IX and X so that the child can be absorbed in some job after completing Class X. Also, if he does not want to go for higher studies he can secure a little job so that he can earn his living

Government have constituted Andhra Pradesh Presidential Education Institutions Society which is running a number of schools Sir, here I would like to mention that there have quite a number of residential institutions which have been doing very good work - for instance, Boys' Town, Wresly School, Fathima School (Telugu Medium) and Rosary Convent (Telugu Medium). But the grants have been suspended for all these institutions They are having also residential schools and grants have been suspended which is making it very difficult Particularly Boys 'Town which caters to Scheduled Caste boys' students I think they are finding it very difficult without grant-in-aid I would request the Government to re-consider giving grants to these schools which were already getting the grants in the years gone by.

I would also like to here the number of students that are admitted in these residential schools because I am sorry to say that when I was on the Andhra Pradesh Social Welfare Board I had visited many schools and I had to close down three schools because I found that the grants they were taking were not being utilised for thechildren. When we went to visit the schools there were no children there. They have taken a grant for about a hundred children ; where as there were scarcely twenty inmates Then they were calling children from the road-side or

some where and tried to make up the number I would like to ask whether these residential Schools are really rum on proper lines or whether the money is going to the drain, because our children need good education, good food and good care for them I would really like very strict vigilance to be kept on these residential schools because I have had a very bad experience of these residential schools. I would like also to say that when I went to one of the schools and asked the lady teacher who was there because at that time they would be giving them this NASTA ఏమి యిస్తాము మన్ను యిస్తాము she said You think it is very nice for us to hear that they are giving sand to the children to eat and said that "You eat what the Government is giving them" I would really like that a complete over haul of these Schools to be made and see that children in there residential schools are really cared for. I would like our Hon Minister to visit one of our schools for which I am the vice-President in Adilabad district which is catering to Scheduled Caste boys and Scheduled Caste girls separately It is a residential school and I think our boys and girls there and the tribals there are very happy. One day I would like our Minister to come and visit the residential school in Adilabad

Then Sir, I would like to know what has been done about schools for the blind, deaf and the dumb. I would request the Hon Minister to take more interest in these handicapped children because they have no one to care for them and I would really like that interest should be taken for the handicapped children.

Now, one more thing I would say about the concept of the culture in our State The Statues that have been put all along the Tank Bund, no doubt, beautify the place, speak of our culture and also the history of the Telugus But outsiders coming to the State cannot appreciate what the Statue signifies. I would request the Hon. Minister to put atleast one line to say what the Statue signifies as to why it has been put up there so that our culture will spread not only throughout the whole country but throughout the whole world.

One more point I would like to say Sir. With regard to the standards in our schools particularly the Government schools the percentage of first-class passes and the Percentage of passes are poor because I feel the teaching staff are little lethargic towards teaching the children.

Of course I had spoken many times about the buildings and sanitary conditions in the present Government schools Just now, our Hon Minister has told me that he got huge grants for the construction of new buildings This, I am very happy, to hear and I am sure that our children will really enjoy now what they have not been enjoying all these years

Sir, I would like to make one mention about the minority schools We should give a little more freedom to function as the Constitution gives us the guarantee so that we can provide good education for not only our minorities but for all our people in our State and in our country because Education is a sphere where we cannot deprive anybody of it. So we are willine to render greatest assistance in this field to anybody who wants it I would request that a little more freedom should be given to our minority institutions Thank you.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి) .— అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తున్నాను. ఈనాడు విద్యా విధానము మూడు అంచెలుగా కొనసాగుతున్నది. ఒకటి ఎలిమెంటరీ ఎడ్యుకేషను, రెండవది సెకండరీ ఎడ్యుకేషను, మూడవది హయ్యరు ఎడ్యుకేషను. ఈ విద్యా విధానములో యిదివరకటి కంటే యిప్పుడు ఎంతవరకు మార్పు వచ్చిందనేది ఆలోచించినట్లయితే యీ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా మార్పు వచ్చింది ఈ సంవత్సరము బడ్జెటులో విద్యకొరకు దాదాపు 800 కోట్లు కేటాయించడం జరిగింది. విద్యలో కావలసిన మార్పు తీసుకురావాలనే దృష్టితో ఎక్కువ డబ్బు కేటాయించడం జరిగింది మనము చూస్తున్నాము క్రిందటి సంవత్సరము విద్యా విధానములో కొంత మార్పు తీసుకురావడం జరిగింది. శ్రవణ, దృశ్య విద్యలో కొంత మార్పు తీసుకురావడం జరిగింది. వృత్తి విద్య కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. అనియత విద్య, వయోజన విద్యా కేంద్రాలు

ఎక్కువగా ప్రవేశ పెట్టడం జరుగుతోంది. రెసిడెన్షియల్ స్కూల్సును, ఆశ్రమ పాఠశాలలను యీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కువగా తెరిపించడం జరిగింది. ఎక్కువ శ్రద్ధ విద్యమీద చూపించడం జరుగుతోంది. శ్రవణ, దృశ్యవిద్య ఎక్కువ వుపయోగకరంగా వుంది. నల్గొండ, చిత్తూరు, కర్నూలు జిల్లాలలో 600 పాఠశాలలు తెరిపించడం జరిగింది, ఆ పాఠశాలల్లో పిల్లలు ప్రోత్సహించ బడుతున్నారు. కేసెట్సు, టి. వి. వీడియోల ద్వారా విద్య నేర్పించడము వల్ల చిన్న పిల్లలకు ఎంతో ప్రయోజనకరంగా వుంది. ఈ రకంగా విద్యా విధానములో మార్పు తీసుకురావడములో తెలుగు దేశము ప్రభుత్వము అగ్రగణ్యం చేరుకుందని చెప్పక తప్పదు.

ఇంతకు ముందు డిగ్రీ చదివినా కాని డబుల్ డిగ్రీలు చదివినాకాని ఉద్యోగాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు ఈ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత వృత్తివిద్యా కోర్సులు ప్రవేశ పెట్టడం జరిగింది. 11 కాలేజీలలో ఈ కోర్సులు ప్రారంభించడం జరిగింది స్కూలు ఎడ్యుకేషనులో వృత్తి విద్యలు నేర్చుకోవడం వల్ల వారు బైటకు వెళ్ళిన తరువాత వారి కాళ్ళమీద వారు నిలబడడానికి అవకాశం కలిగింది. అలాగే రెసిడెన్షియల్ స్కూల్సును ప్రారంభించడం జరిగింది. రెసిడెన్షియల్ స్కూల్సును ఏర్పాటుచేసి అందులో 2 వేల మంది బి సీ లకు ప్రవేశం కల్పించడం జరిగింది. విశాఖపట్టణం, శ్రీశైలం, నాగార్జునసాగర్ లలో ఆ రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టడం జరిగింది. ఈ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి జిల్లాకు 3, 4 ఆశ్రమ పాఠశాలలు ఇవ్వడం జరిగింది ఈ ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్సు రావడంవల్ల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంది. ఈ ప్రభుత్వం ఈ రకంగా ప్రోత్సాహం ఇస్తున్నా ఈ సందర్భంలో కొన్ని లోట్లు కూడా లేకపోలేదు. హైస్కూల్సులో కాని ఎలిమెంటరీ స్కూల్సులో కాని అక్కడ వారికి కావలసిన సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నాయి. అక్కడ ఫర్నిచరు చాలా తక్కువగా ఉంది జిల్లా పరిషత్ హైస్కూల్సులో కుర్చీలు లేవు హైస్కూల్సులో మరుగుదొడ్లు సౌకర్యం లేక చాలా ఇబ్బందిగా ఉంది అక్కడ మరుగుదొడ్లు లేకపోవడం వల్ల స్త్రీ ఉపాధ్యాయులు, పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కనుక ఆ ఇబ్బందులు తొలగించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. స్టాఫ్ విషయం చూస్తే 100 మంది పిల్లలు ఉన్న హైస్కూలులో ఒకే టీచరు

ఉంటున్నారు. అది చాలా ఇబ్బందికరమైన విషయం. మనంచూస్తున్నాము జిల్లా పరిషత్ హైస్కూల్సులో 25 లేక 30 కన్నా ఎక్కువమంది పిల్లలు పాస్ కావడం లేదు. దానికి కారణం టీచర్సు లోటని మనవి చేస్తున్నాను. అందువల్ల అక్కడ అదనంగా సెక్షన్సు ఇవ్వాలని కోరుతున్నాను. జిల్లా పరిషత్ హైస్కూలులో మా అమ్మాయి పని చేస్తున్నది. సెక్షనుకు 100 మంది విద్యార్థులు ఉంటున్నారని చెప్పింది. గంటలో వారిని కంట్రోలు చేయడానికి అరగంట పడుతుందని, మిగిలిన అరగంటలో వారికి విద్య గరపడం చాలా కష్టంగా ఉంటున్నది, వారు పాస్ కావడం కష్టంగా ఉంటున్నది, అందువల్ల 25% కన్నా ఎక్కువ పాస్ కావడం లేదని చెప్పింది. కనుక ఎక్కువమంది విద్యార్థులు ఉన్నచోట ఎక్కువ సెక్షన్సు ఏర్పాటుచేసి కావల సిన టీచర్సును నియమించాలని మనవి చేస్తున్నాను ఎక్కువగా సైన్సు టీచర్సు, ఇంగ్లీషు టీచర్సు లేకపోవడం వల్ల విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారు. అందువల్ల ముఖ్యంగా సైన్సు, ఇంగ్లీషు టీచర్సును ప్రతి జిల్లా పరిషత్ హైస్కూల్సులోను నియమించాలని కోరుతున్నాను. విద్యా విధానంలో ఏ లాంగ్వేజి ఉండాలనే విష యంలో గౌరవ సభ్యులు మాట్లాడారు. తెలుగు ఫస్టు లాంగ్వేజిగా ఉండాలని చాలా మంది చెప్పారు. నేను దానిని బలపరుస్తున్నాను. సెకండు లాంగ్వేజి ఇంగ్లీషు కావాలని కొంతమంది చెప్పారు. సెకండు లాంగ్వేజి హిందీ ఉంటే బాగుంటుందని థర్డు లాంగ్వేజిగా ఇంగ్లీషు ఉంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. దక్షిణాది రాష్ట్రాలలో ప్రాంతీయ భాషలు మాట్లాడుతున్నారు కాని ఉత్తరాది రాష్ట్రాలలో హిందీ మాట్లాడటం జరుగుతున్నది. మనం అక్కడికి వెళ్ళి హిందీ భాష రాకపోవడంవల్ల చాలా ఇబ్బంది పడుతున్నాము. దేశం అంతా ఒకటేనని చెప్పుకొంటున్నాము కనుక మొట్టమొదట భాషగా తెలుగు నేర్చుకొని జాతీయ భాషగా హిందీ ఉంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. 5 వ తరగతి నుంచి హిందీ తీసివేశారు కనుక తిరిగి 5వ తరగతి నుంచి మళ్ళీ దానిని ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను. అధ్యక్షులవారు టైము లేదని బెల్ కొడుతున్నారు కనుక మాట్లాడవలసిన విషయాలు చాలా ఉన్నప్పటికీ నా ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. కాశిరెడ్డి (కనిగిరి) :— అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన ఈ డిమాండును సమర్థిస్తున్నాను. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి

వచ్చిన తరువాత నూతన విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొని రావడం జరిగింది. భారత దేశంలో ఏ రాష్ట్రాలు చేయని కార్యక్రమాలు ఈనాడు ఈ తెలుగు దేశం ప్రభుత్వం చేస్తున్నది. దృశ్య, శ్రవణ విద్యా పథకమును వృత్తి విద్యా పథకమును ప్రవేశ పెట్టినది. అదేవిధంగా 75 పాఠశాలల భవనాలు నిర్మించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందంజ వేసిందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పశువుల కొట్టాలలోనో, దేవాలయం అరుగుల మీదనో, గ్రామ చావడిలోనో పాఠాలుచెప్పే దృశ్యాలు మనం గ్రామీణ ప్రాంతాలకు పోయినప్పుడు అనేకచోట్ల కనిపించేవి. ఈనాడు విద్యా ప్రమాణాలు పెంచాలి. విద్యార్థులు చదువుకోవాలి, వారికున్నటువంటి పరిసరాలు విద్యాలయాలు అనే భావన కలగాలనే ఉద్దేశంతో స్కూలు బిల్డింగ్సు మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అనేక స్కూలు బిల్డింగ్సు కట్టించడం ఈనాడు చూస్తున్నాము, ఈనాడు యు. కె. నిధులు 72 కోట్ల 50 లక్షల రూపాయలు ఈ ప్రభుత్వం ఖర్చు చేయడానికి ప్లాన్ చేసింది. ప్రకాశం జిల్లాలాంటి వెనుకబడిన ప్రాంతాలలో బిల్డింగ్సు ఎక్కువగా మంజూరు చేయాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అప్ లాండ్ ప్రాంతంలో ఉన్నటువంటి పరిస్థితులను అవగాహన చేసుకొని అక్కడ పాఠశాల భవనాలు నిర్మించడంలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మనవి చేస్తున్నాను. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ లాంటి జిల్లాలలో మాత్రమే కేర్ సంస్థలు ఉన్నాయి. ప్రకాశం జిల్లాకు కూడా కేర్ సంస్థలు ఇవ్వడానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలను 30 రోజులలో పబ్లిష్ చేసారు. ఈ సందర్భంలో విద్యాశాఖామాత్యులను అభినందిస్తున్నాను. అదే విధంగా సెప్టెంబరులో పరీక్షలకు వెళ్ళే విద్యార్థులకు కూడా త్వరలో పరీక్ష ఫలితాలు వెల్లడించే ఏర్పాట్లు చేయాలని మనవి చేస్తున్నాను.

ఈనాడు హైస్కూల్సులోను, ఇతర విద్యా సంస్థలలోను టీచర్సులేక ఎన్నో ఇబ్బందులకు విద్యార్థులు గురి అవుతున్నారు. ఈ విషయంలో గౌరవ సభ్యులు అనేకమంది ఆందోళన వెలిబుచ్చారు. ముఖ్యంగా లెక్కల టీచర్లు, సైన్సు టీచర్లులేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. అదేవిధంగా జూనియర్ కాలేజీలలో లెక్చరర్సు లేని పరిస్థితి ఉంది. హైస్కూలుసులో వెంటనే అయా టీచరుసును

నియమించవలసిన అవసరం ఎంతయినా ఉంది. జూనియర్ కాలేజీలలో అయితే పబ్లిక్ సర్వీస్ కమీషనువారు లెక్చరర్సును సెలక్టు చేయవలసి ఉంది. ఆలెక్చరర్సును కూడా వెంటనే నియమించే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. కో ఆపరేటివ్ జూనియర్ కాలేజీల విషయంలో మంచి నిర్ణయం తీసుకున్నారు ఈ విధానంమంచిదే. అభివృద్ధి చెందిన ప్రాంతాలలో నిరుద్యోగులైన యువకులకు ఉపాధి కలుగుతుంది. సీట్ల రద్దీ తగ్గించడానికి ఉపయోగ పడుతుంది. వెనుకబడిన ప్రాంతాలలో ఇది కొంత రిలాక్సు చేయవలసిన అవసరం ఉంది. కనీసం చదువుకొనడానికి డబ్బులేని పరిస్థితులలో, ఆర్థికంగా కష్టాలపాలు అయిన ప్రాంతాలు ఉన్నాయి. నిత్యం కరువు కాటకాలకు ఆలవాలమైన డి. పి ఎ పి. ఏరియాలలో అయినా కనీసం రిలాక్సుచేసి ఇంటర్మీడియట్ కోర్సులకు సెక్షన్స్ ప్రొవైడ్ చేయండి. అవసరం అయితే కొత్తగాకాలేజీలు అయినా ప్రారంభించాలని, అవి మండల హెడ్ క్వార్టర్సులో ప్రారంభించాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాశ్యత చాలా అధికంగా ఉంది వారియొక్క అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొంటున్న పరిస్థితి ఉంది. క్రిందటి సెషనులో చెప్పాను డ్రాప్ అవుట్స్ 50 లక్షల మంది వరకు ఉంది అని చెప్పాను. అప్పర్ ప్రయిమరీ స్కూల్సు నుంచి హైస్కూల్సుకు పోయే సమయంలో డ్రాప్ అవుట్స్ ఉంటున్నాయి ప్రభుత్వము కొన్ని చర్యలు తీసుకున్నది. స్కాలర్‌షిప్స్ యివ్వడం గాని, మూడవ తరగతి వరకు ఉచితంగా బట్టలు పంపిణీ చేసే విధానం ఉంది కాని ఉపాధ్యాయులు లేని పరిస్థితులు ఉన్నాయి. అటువంటి పోస్టులను వెంటనే భర్తీ చేయండి. వీటిమీద సక్రమమైన చర్యలు తీసుకోండి. చాలామంది తల్లితండ్రులు పేదవారు ఉంటారు. వారు తమ బిడ్డలను పశువుల కాపరిగా పంపుతూ ఉంటారు. వారికి నెలకు ఏ 30 రూపాయలు యిచ్చే పద్ధతి అవలంభించినట్లయితే డ్రాప్ అవుట్స్ తగ్గిపోయే పరిస్థితి వస్తుంది పంచాయతీరాజ్ వ్యవస్థలోని స్కూల్సు విషయం గురించి 1983 నుంచి నేను శాసనసభ్యునిగా ఉన్నప్పటి నుంచి చెబుతూనే వస్తున్నాను.

మండలాలలో, జిల్లా పరిషత్తులలో, మునిసిపాలిటీలలో టీచర్సు రాజకీయాలు ఉంటున్నాయి. యం బి యఫ్ ప్రెసిడెంట్స్, మునిసిపాలిటీల చైర్మన్లు వీరిని తమ రాజకీయాలకు ఉపయోగించుకుంటూ ఉంటారు ఎలిమెంటరీ విద్యా విధానము

పూర్తిగా దెబ్బ తింటూంది. టీచర్సు రాజకీయాలకు అతీతంగా ఉండాలి. అందుకనే జిల్లా విద్యా బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అందులో ఆర్ జె డి అధ్యక్షులుగాను, యిద్దరు నాన్ అఫీషియల్ మెంబర్సులు వేసినట్లయితే కంట్రోలు చేయడానికి వీలు ఉంటుంది. విద్యాశాఖకు సంబంధించిన ఈ. ఓ స్కూల్సుకు పోయి తనిఖీ చేయడం లేదు. పుస్తకాలను హెడ్‌క్వార్టర్సుకే టీచర్సును తీసుకుని రమ్మనమని చెబుతారు. గ్రామాలకు పోయి స్కూల్సును తనిఖీచేసే పాపాన పోరు. గ్రామీణ ప్రాంతములో ఎలిమెంటరీ విధానం చాలా లోపభూయిష్టంగా ఉంది. దివిజను టు దివిజను ట్రాన్సుఫరు చేస్తున్నారు దాని వలన లాభము లేదు మానిటరింగు చేయండి. అప్పుడు ఉపాధ్యాయుల పొలిటికల్ ఇంటరు పియరెన్సు ఉండదు. ఉపాధ్యాయులు కూడా వ్యాపారం చేసేవారు ఉన్నారు. స్కూల్సుకు పోకుండా టీచర్సు స్థానిక రాజకీయాలలో పార్టిసిపేట్ చేసే విధానం ఉంటూంది. మంత్రిగారిని దీనిమీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

లోయరు ఎడ్యుకేషను విద్యా విధానం పెరగలేదు. అప్పర్ ప్రయిమరీ స్కూల్సును హైస్కూల్సుగా అప్‌గ్రేడ్ చేయడానికి బ్యాన్ ఉంది. 10 వ తరగతి వరకు విద్యా విధానం ఉండాలి. మా జిల్లాలో డెన్సిటీ ప్రాంతాలలోకూడా అయిదారు కిలో మీటర్లు వరకు హైస్కూల్సు లేవు. అప్పర్ ప్రయిమరీ స్కూల్సును అప్‌గ్రేడ్ చేయాలి. నాన్ ఫార్మల్ ఎడ్యుకేషను ఫంక్షను చేయడం లేదు. ఆ పాఠశాలలు అవసరం. వాటిని తీసివేయడం మంచిది టీచర్సు విషయం ఆలోచించండి. స్కూల్సు సక్రమంగా పని చేసేటట్లు చూడండి . ..

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ (కల్వకుర్తి) :— అధ్యక్షా, ఈరోజున మన రాష్ట్రములో అక్షరాస్యుల సంఖ్య పెరగడం లేదు. ఈ రోజుకు కూడా అక్షరాస్యత పర్సంటేజ్ పెరగలేదు. ముఖ్యంగా మన ప్రభుత్వ స్కూల్సు ప్రయివేటు స్కూల్సుకు కంపేర్ చేసి చూసినట్లయితే ప్రయివేటు స్కూల్సు క్రమశిక్షణతో నడుస్తున్నాయి. అదే గవర్నమెంటు స్కూల్సుకు పోయి చూసినట్లయితే వాళ్ళు ఏ కులానికి చెంధిన వారు అనేది వెంటనే తెలుస్తుంది. ప్రెస్ రిపోర్టర్సు లేరు, అధ్యక్షా, యిటు మంత్రిగారు నేను చెప్పేది వినడం లేదు.

శ్రీ పి ఇంద్రారెడ్డి :— నేను అంతా వింటున్నాను. మీరు చెప్పే పాయింట్సు నోట్ చేసుకుంటున్నాను. మీరు మాట్లాడండి.

శ్రీ జె చిత్తరంజన్‌దాస్ :— గ్రామ ప్రాంతాలకు పోయి అక్కడున్నటువంటి పరిస్థితులలో ప్రయివేటు స్కూల్సులో క్రమశిక్షణతో టీచర్సు మెలుగుతూ ఉంటే గవర్నమెంటు స్కూల్సుకు పోయి చూస్తే అక్కడున్న పరిస్థితులను బట్టి పేరెంట్సు తమ పిల్లలను పంపడానికి అంత ఉత్సాహము చూపించడం లేదు. ప్రభుత్వము దీనిగురించి ఒకసారి ఆలోచించ వలసిన అవసరం ఉంది. స్కూల్సులో సా 117 ఉపాధ్యాయుల పరిస్థితి చూస్తే 500 మంది యస్ జి బి టి టీచర్సు లేరు. మండలాలకు 20, 25 మంది టీచర్సు లేకుండా పోతున్నారు విద్యార్థులకు క్రమశిక్షణ లేకుండా పోతున్నది ప్రభుత్వము త్వరగా ఆలోచన చేసి వెంటనే టీచర్సుతో ఫిలప్ చేసే కార్యక్రమము చేపట్టాలి. ఎడల్ట్ ఎడ్యుకేషను గురించి ఒక విషయం చెప్పదలచుకున్నాను ఎడల్టు ఎడ్యుకేషను గురించి చూసినట్లయితే 100 రూపాయలు టీచరుకు యిస్తారు. సూపర్వైజరు, ప్రాజెక్టు ఆఫీసరు ఉంటారు. వారికి జీతాలు వేస్ట్, వారికిచ్చే డబ్బు దండుగ. ఈ విధంగా ఎడల్టు ఎడ్యుకేషను మీద ఖర్చు పెట్టే డబ్బు వేస్ట్ అవుతున్నదని మనవి చేస్తున్నాను.

మండలానికి లేదా పెద్దపెద్ద సెంటర్లలో లైబ్రరీలను ఏర్పాటు చేయాలి వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టారు. కోళ్ళపెంపకము, కుందేళ్ళ పెంపకం పెట్టారు. మంచిదే కానీ ఎలిమెంటరీ చదువు పూర్తి అయిన తరువాత గౌరవప్రదంగా వుండగలమా ? ఈ రోజుల్లో గ్రాడ్యుయేషన్ అన్ని విద్యాలయాల్లో ఎడ్యుకేషన్ యిస్తున్నాము. అవి ఎంతవరకు జాబ్ ఓరియెంటెడ్‌గా వుంటుంది ? పట్టి ఎడ్యుకేషన్ యిస్తున్నాము కాని ఉద్యోగాలు లేక నిరుద్యోగుల సంఖ్య 30 లక్షల వరకు పెరిగింది. మనము నేర్పే విద్యకు, ఉద్యోగాలకు సంబంధముండాలి. అందువల్ల జాబ్ ఓరియంటెడ్ విద్యను ఏర్పాటు చేయాలి. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీల సంఖ్యను పెంచాలి. బయటి రాష్ట్రాలకు మన విద్యార్థులు వెళ్ళి అక్కడ లక్షలు ఖర్చు చేస్తున్నారు అడ్మిషన్సు విషయంలో. ఈ విషయాన్ని పరిశీలించాలి. ఎంట్రెన్స్ సెంటర్సు తెలంగాణాలో మూడు మాత్రమే వున్నాయి. వాటిని పది

వరకు పెంచాలి. తెలంగాణాలో వుమెన్ యూనివర్సిటీ, కాలేజీలు లేవు. ప్రభుత్వము శ్రద్ధ వహించాలి

ఉద్యోగాల నియామకంలో హాండికాప్డ్ విద్యార్థులకు ప్రయారిటీ యివ్వడం లేదు. వాళ్ళకు ప్రయారిటీ యివ్వాలని కోరుతున్నాను. ఆంధ్ర ఏరియాలో ప్రభుత్వ స్కూళ్ళకు, మునిసిపల్ స్కూళ్ళకు ప్రభుత్వము గ్రాంటు ఇస్తున్నది. తెలంగాణాలో వున్న స్కూళ్ళకు యివ్వడం లేదు. దీన్ని ప్రత్యేకంగా ఆలోచించాలి ప్రయివేటు కాలేజీలు గాని, మైనారిటీ కాలేజీలు గాని కాపిటేషన్ ఫీజు రు. 10-20 వేల వరకు వసూలు చేస్తున్నారు ; మా ప్రాంతంలో బి. ఇడి. కాలేజీలలో కూడా వసూలు చేస్తున్నారు ఏ పద్ధతి ప్రకారం వసూలు చేస్తున్నారు . ఆలోచించాలి. అన్ని ఫీజులను పెంచి లక్షలు గడిస్తూ వుంటే వాస్తవంగా పేద వాడికి - వాడి గతి ఏమి కావాలి ? దీన్ని ఆలోచించాలి, టెక్నికల్ కాలేజీలను మండలానికొకటి ఏర్పాటు చేయాలి. ప్రభుత్వము పెట్టలేకపోతే వాలంటరీ ఆర్గనైజేషన్స్ ఎవరయినా సరే ముందుకు వస్తే అటువంటి వాళ్ళకు టెక్నికల్ కాలేజీకి ప్రాధాన్యత యిచ్చి, ఎంకరేజ్ చేసేదానికి ప్రయత్నం చేయాలి.

మా ప్రాంతములో నేనింతకు ముందు ప్రభుత్వానికి ఒక అప్లికేషన్ ఇచ్చాను. మా నియోజక వర్గంలో పనిచేస్తున్న ఒక వాలంటరీ ఆర్గనైజేషన్ ముందుకు వచ్చి, మీ ప్రాంతములో 10 ఎకరాలు ప్రొవైడ్ చేస్తే పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటు చేస్తామని అన్నారు ల్యాండు యివ్వడానికి, కమీషనర్ ల్యాండ్ రెవిన్యూ యివ్వడానికి ముందుకు రాలేదు కల్వకుర్తిలో 30-40 ఎకరాలు ప్రభుత్వ ల్యాండు ఎడ్యుకేషన్‌కు ఏర్పాటు చేశాము. కాని యివ్వలేదు. ఎవరయినా వాలంటరీ ఆర్గనైజేషన్స్ ముందుకు వచ్చి, ఇంజనీరింగ్, టెక్నికల్ కాలేజి గాని లేదా ఐ. టి. ఐ. గాని స్థాపిస్తామని ముందు వస్తే వెంటనే వారికి అనుమతి యివ్వాలని కోరుతున్నాను.

కో ఆపరేటివ్ జూనియర్ కాలేజీలకు ప్రభుత్వ అసిస్టెన్సు లేదు. ఏవిధంగా అవి నడుస్తాయి ? వాటికి సాధ్యమైనంత ఎక్కువగా ఎయిడ్ యివ్వాలి. డిగ్రీ కాలేజీలను పెంచాలి. జాబ్ ఓరియెంటెడ్ విద్యను ఎక్కువ చేయాలని కోరుతున్నాను. మురళీధర్ కమిషన్

( ఇంటరప్షన్ )

బి. సి. వారికి పూర్తి అన్యాయం జరుగుచున్నది. మురళీధర్ కమీషన్ వారిచ్చిన ప్రత్యేక సదుపాయాలను వాళ్ళకు కల్పించాలి. వారికి ప్రత్యేకంగా ఫండ్సు ప్రొవయిడ్ చేయాలి. ఏ కాలేజీలో అయినా, స్కూల్లో అయిన బి. సి, ఎస్. సి. ఎస్.టి. సర్టిఫికెట్లను దొంగవి తెస్తున్నారు. వాళ్ళకు ప్రత్యేకమైన సదుపాయాలు లేవు. దొంగ సర్టిఫికెట్స్‌ను యిచ్చిన వారిపైన జైలుకు పంపే ఏర్పాటు చేయాలి. అప్పుడే ఇవి అరికట్టబడుతుంది.

చాలామంది గౌరవసభ్యులు ఒకటి కోరుతున్నారు. వీరభద్రరావు గారు, చౌహాన్‌గారు నిన్న చెప్పినట్లుగా, వారు ఈరోజు కూడా లెక్చరర్లుగా కంటిన్యూ అవుతూవుంటే, 5 సంవత్సరాల తరువాత మరల లీవు అప్లయి చేస్తే మొత్తం డబ్బు వారికి ఇస్తారా ? ఆ ఫయిల్ మీదగ్గర — వీరభద్రరావు గారి దగ్గరుంది. దానిపైన ఏదో ఒక చర్య తీసుకోవలెనని కోరుతున్నాను

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా, హౌస్ సీరియస్‌గా లేదు. చర్చ ముఖ్యమైన చర్చ జరుగుతున్నది. ప్రభుత్వము వేలాది కోట్ల రూపాయలు విద్య మీద ఖర్చు చేస్తున్నది. మనమిక్కడ ఏమి చేస్తున్నామనేది ప్రజలకు తెలియాలి. మన కన్వెన్షన్స్‌ను ఎందుకు పూర్తిగా.

( ఇంటరప్షన్ )

శ్రీ కె. బాపిరాజు :— ఇంత ప్రాధాన్యత గల ఈ సబ్జెక్టును ఉదయం ఫ్రెష్‌గా మాట్లాడితే బాగుంటుంది. ప్రెస్‌కూడా వుంటుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— జానీగారు దయచేసి ప్రభుత్వముతో సహకరించండి. గంట కూర్చుంటే పూర్తి చేస్తాము ఉదయం ఇర్రిగేషన్ డిపార్టుమెంటు వుంది. ఇప్పుడే మాట్లాడండి.

శ్రీ మహమ్మద్ జాని :— అధ్యక్షా, ఈ సాంప్రదాయానికి నా ప్రొటెస్టు తెలియజేస్తూ నేను మాట్లాడుతున్నాను. సభ విధానానికి వ్యతిరేకంగా సభను జరుపుతున్నందుకు ప్రొటెస్టు.

భారత రాజ్యాంగంలో అందరికి విద్యనివ్వాలి అనే ధ్యేయం పెట్టుకుని ఈ దేశంలో కనీసం 1986 వ సంవత్సరానికల్లా ప్రాథమిక విద్య అందరికి ఏర్పాటు చేయాలి అనే ధ్యేయంతో మనం పయనిస్తున్నాము. 1986 అంటే 8 సంవత్సరాలు
7-30 ఉన్నది. దేశ పరిస్థితి గాని రాష్ట్రాల పరిస్థితులు గాని చూస్తే గమ్యము చాల దూరము కనబడుతున్నది. ఏ రాష్ట్రం, ఏ దేశం విద్యా పరంగా అభివృద్ధి చెందుతుందో ఆ రాష్ట్రం, ఆ దేశం ప్రగతి సాధిస్తుంది అని చరిత్ర చెబుతున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విద్యావిధానంలో లక్ష్య సాధనకు కార్యక్రమాలు తీసుకోవడంలో విఫలం అవుతున్నాయి. ఆ పరిధిలో ఈవేళ దేశంలో 38 శాతం అక్షరాశ్యత కలిగించగలిగాము. అలాగే ఆంధ్ర రాష్ట్రంలో 30 శాతానికి మనం ఇంకా మించలేదు. మరి ఆంధ్ర రాష్ట్ర మహిళాలోకములో కనుక చూస్తే విద్యాపరంగా వాళ్ళు కనుక అంచనా వేసుకుంటే 20 రేఖను కూడా మనం దాటలేక పోయాము. ఇంకా తెలంగాణాలో ఉన్న కొన్ని జిల్లాలు చూస్తే 16, 17 శాతము కూడా మనం సాధించలేని పరిస్థితులలో ఉన్నాయని మనవి చేస్తున్నాను ఇంత ప్రధానమైన సమస్యను చాల సీరియస్‌గా తీసుకుని ప్రభుత్వాలు కార్యక్రమాలు తీసుకోవలసి వున్నది. కాని విద్యా మంత్రి గారి 1988—89 డిమాండ్సు కనుక చూస్తే ఎక్కడా అలాంటి సూచన మనకు కనబడడంలేదు.

ఈ సంవత్సరం బడ్జెట్ చూస్తే ప్లాను, నాన్ ప్లాను రెండూ కలుపుకొని నాన్ ప్లాన్ క్రింద జనరల్ ఎడ్యుకేషన్‌కి రు. 687 కోట్లు ప్లాను క్రింద ఒక రు. 75 కోట్లు రెండూ కలిపితే రు. 762 కోట్లు. ఈ 762 కోట్లు కూడా మీ లెక్కలలో పెర్ఫార్మెన్సు బడ్జెట్‌లో ఇచ్చినదానిని కనుక ఒకసారి పరిశీలించినట్లయితే రొటీనుగా ఇప్పుడు జరుగుతున్న వ్యవస్థకి పోషించడానికి కావలసిన నిధులు తప్ప అదనంగా విద్యా పరంగా అభివృద్ధికోసం మిగిలినది ఎంత అంటే ఒక పది కోట్లు మిగిలినది. అలాగే ఇంకొక డిమాండు కూడా దీనితోబాటు ఈ సభకు సమర్పించడం అనేది జరి

గింది. అది టెక్నికల్ ఎడ్యుకేషన్. దీనిని చూసినట్లయితే మరీ ఘోరముగా ఉంది. ఈ సభలో ఈ డిమాండ్సు మీద మాట్లాడిన సభ్యులందరు కూడా ఏకగ్రీవంగా చెప్పింది సాంకేతిక విద్య వృత్తి విద్యను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఉందని ఏకగ్రీవంగా టెక్నికల్ ఎడ్యుకేషన్ కావాలి చదువుకునే వాడు బయటకు వచ్చి ఉద్యోగం కోసం చూడకుండా తాను స్వయంగా నేర్చుకున్న విద్యద్వారా బ్రతకడానికి కావలసిన పరిస్థితులు కావాలి అని ప్రజా ప్రతినిధులు అందరు కోరుతున్న కోరిక, కావాలి అనుకున్న విషయం. అప్పుడే ఆ వ్యవస్థ బాగుంటుంది అనేది డిమాండుగా ఉన్నది. అది ప్రజా డిమాండు.

1987—88 వ సంవత్సరం కనుక చూస్తే ఈ బడ్జెట్ పుస్తకాల ప్రకారం 23.99 కోట్లు కేటాయించారు. పోయిన సంవత్సరం సంగతి. ఈ సంవత్సరం 1988—89 మీరు చూసినట్లయితే మరి ఎందుకో కొంత పెరుగుదల జనరల్ ఎడ్యుకేషన్‌లో అయితే కనబడింది తప్ప ఇక్కడ అయితే తరుగుదల కనబడుతున్నది కేటాయింపులలోనే. బడ్జెట్ కేటాయింపులలోనే మనం 25.9 కోట్ల రూపాయలు కేటాయించినట్లు పుస్తకాలలో చెప్పబడుతున్నది. అంటే పోయిన సంవత్సరానికి ఈ సంవత్సరానికి దాదాపుగా ఒక 78 లక్షలు తక్కువ మన లక్ష్య సాధన కోసం ఈ కేటాయింపులతో మనం సాధించగలమా ? ప్రభుత్వం దీనిని ఎందుకు ఆలోచించదు. గౌరవ శాసన సభ్యులు వీరయ్య చౌదరిగారు ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధికి విద్యమీద పెడుతున్న పెట్టుబడి అమూల్యమయినది అనే అర్థము వచ్చేటట్లు మాట్లాడారు. నిజంగానే మానవ వనరుల అభివృద్ధిలో విద్య కోసం ఎన్ని కోట్లు పెడుతున్నాము అన్నది లెక్క కాదు. మనం పెడుతున్న డబ్బుకి ఎంత మంది విద్యావంతులు అవుతున్నారు అనేది మనకు కావలసిన అంకె. అయితే ఆ ముఖ్యమైన ప్రభుత్వ విధానాలకు ఎక్కడా లింకు అనేది లేదు మనం ఎటువైపు పోతున్నామో లక్ష్యమునకు వ్యతిరేకంగా పోయే పరిస్థితులు ఈ రాష్ట్ర ఆర్థిక విధానంలో ఉన్నాయి అని చెప్పడానికి చింతిస్తున్నాను. అధ్యక్షా, ప్రాథమిక విద్య ఒకసారి కనుక మనం చూసినట్లయితే రాష్ట్రంలో ఎక్కడైనా సరే సరి అయిన పరిస్థితులలో ప్రాథమిక విద్యాలయాలు ఉన్నాయి అని గుండెమీద చేతులు వేసుకొని చెప్పే ఒక శాసన సభ్యుడైనా సభలో ఉంటే చెప్పమనండి. వాళ్ళ ఊరిలో ఉన్న వీధి బడిని

ఒకసారి చూసిన తరువాత చెప్పమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కనీస సౌకర్యాలు లేని పరిస్థితులలో ఈ ప్రాథమిక విద్యాలయాలు ఉన్నాయని మనవి చేస్తున్నాను. మన లక్ష్య సాధన, మనం పెడుతున్న ప్రతి పైసా ఒక విద్యావంతుని కనీసం అక్షరాలు వచ్చిన బాలుడిని తయారు చేసే విధంగా ఉండాలి అంటే మనం తలపెట్టిన కార్యక్రమం ఇప్పుడు ప్రాథమిక దశనుంచి మొదలు పెట్టాల్సిన అవసరం ఉన్నది. నేను తెలుసుకున్న మేరకు అన్ డ్యూ ఇంపార్టెన్సు అనేది ఉన్నత విద్యకు ఇస్తున్నారు ఈ రాష్ట్రంలో. నేను ఉన్నత విద్యకు ఇంపార్టెన్సు ఇవ్వవద్దని ఈ ప్రభుత్వానికి సలహా ఇచ్చే వాడిని కాదు. అయితే మనకు కావలసిన ఫౌండేషను ప్రాథమిక విద్య. దీని మీద ప్రభుత్వం కేంద్రీకరించాలి ప్రభుత్వ దృష్టిని అని మనవి చేస్తున్నాను. దానికి యిప్పుడు ఈ డిమాండ్సు మొత్తం చదివినా సరే ఎక్కడా అలాంటి లక్ష్యం అనేది ఉన్నట్లు మనకు ఏక్కడా కనబడడంలేదు.

ఇపుడు యీ డిమాండ్సు పుస్తకంలో చెప్పుతున్న ప్రకారం 1990 సంవత్స
118-00 రానికల్లా 11 సంవత్సరాల పిల్లలందరూ 5 సంవత్సరాలు బడికి వచ్చే విధంగా చూస్తామని మంత్రిగారు చెబుతున్నారు. అయితే ఆ లక్ష్య సాధనకు తీసుకుంటున్న కార్యక్రమాలు చూస్తే మంత్రిగారు చెప్పినదానితో ఎక్కడ పొంతన లేదు. మనము చెప్పేది బ్రహ్మాండంగా చెబుతున్నాము. కాని గత సంవత్సరం విద్యారంగానికి మనం 1500 కోట్ల రూపాయలు కేటాయించి అందులో 1100 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టాము ఈ రకమైన దగాకోరు ఆర్థిక విధానం అవలంబించడం వల్ల మనం దెబ్బతినవలసి ఉంటుంది. ముందు తరాలవారు యీ విద్యా రంగంలో ఫలానా పార్టీ ప్రభుత్వంలో యీ ప్రగతిని సాధించేరని బంగారు అక్షరాలతో వ్రాసే విధంగా ఉండాలి. ఆ సృజనాత్మకమైన ఆలోచనతో విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేయాలి. అంతేగాని ఆర్థిక వనరులు లేవు కాబట్టి యీ విద్యారంగాన్ని నెగ్లెక్ట్ చేసే విధంగా ఉండకూడదు. ఇక ప్రాథమిక విద్యా విధానంలో మార్పు తీసుకురావాలి. పల్లెలలోని ప్రాథమిక పాఠశాలలో తరగతులలో బల్లలు ఉండేట్లు, కుర్చీలు ఉండేట్లు చూడాలి. ఇపుడు గౌరవసభ్యులు కొందరు చెప్పినట్లు పాఠశాల భవనాలకు కిటికీలు ఉంటే, ద్వారబంధాలు ఉండడంలేదు. అట్లా బడులు ఉండకుండా చూడాలి. ఈ సంవత్సరం యీ భవన నిర్మాణాలకు గాను రు. 5.18 కోట్లు కేటాయించారన్నారు.

ఆ డబ్బు యీ భవన నిర్మాణాలకు సరిపోతుందా అనేది కూడా చూడాలి ఇక విద్యా సంవత్సరం అంకెలు కూడా చూడాలి. ఇందులో కూడా 70 శాతంకు వచ్చాము తప్ప 30 శాతం మనం చెప్పింది చేయలేదు. అదే విధంగా యీ సంవత్సరం కూడా ఉంటే మన లక్ష్యము లేరు. మన పయనం వేరుగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

ఇపుడు రాష్ట్రానికి ఎస్. ఆర్. ఇ. పి., ఆర్. ఎల్. ఇ. పి. 8 వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా కేంద్రప్రభుత్వం యిస్తున్న డబ్బు యితర అంతర్జాతీయ సంస్థలు విద్యాభివృద్ధికి యిస్తున్న డబ్బు ఏమి అవుతున్నాయి ? ఈ ప్రభుత్వం రొటీన్‌గా యీ విద్యా రంగ సంస్థల మెయిన్‌టెనెన్స్‌కు యితర ఖర్చులకు పోను యీ భవనాలు కట్టడానికి, ఉన్న పాఠశాలలో తరగతులు పెంచడానికి గాను గదులు కట్టడానికి గాను మిగిలిన డబ్బు సరిపోతుందా ? అది సాధ్యము కాదని మనవిచేస్తున్నాను విద్యా మంత్రిగారు ఆలోచనాపరుడే ఆయనకు విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఆలోచన ఉంది. కాని ప్రభుత్వ ఆర్థిక విధానం ఆయనకు వ్యతిరేకంగా ఉంది. ప్రభుత్వానికి డబ్బు కొరత ఉన్నది. దానిని సరిచేసుకోవాలి. ఇక పాఠశాలలో ఉన్నత పాఠశాలలో సైన్సు ఎక్విప్‌మెంటు లేదు కనీసం 4 000 పాఠశాలలో సైన్సు ఎక్విప్‌మెంటు ఏర్పాటు చేస్తామని మంత్రిగారు అన్నారు. ఈ సంవత్సరం వచ్చే సరికి 6,382 పాఠశాలలో సైన్సు బోధనల మేరకు ప్రయోగశాలలు ఎక్విప్‌మెంటు ఏర్పాటు చేస్తామన్నారు. ఆ విధంగా ఎన్ని పాఠశాలలకు యీ సంవత్సరం ఏర్పాటు చేసారు. దాని విషయంలో మంత్రిగారి సమాధానంలో చెబితే మనం యీ విద్యా రంగంలో ఎక్కడికి పోతున్నామో ప్రజలకు అర్థం అవుతుంది.

టెలిస్కూలు ప్రోగ్రామ్సు క్రింద 1987—88 సంవత్సరానికి 249 ప్రోగ్రాములు స్టేటు ఇనిస్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ ద్వారా ప్రవేశపెట్టి దానికి కావలసిన నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి యిచ్చింది. 249 ప్రోగ్రాములలో మార్చి 31 వరకూ 150 ప్రోగ్రామ్స్ కంటే తీసుకోలేదు. మిగతావి ప్రభుత్వం తన స్వంత డబ్బు కొట్టుకోడానికి ఉపయోగించుకొంది, ఆ 150 ప్రోగ్రాములలో కూడా కొన్ని ఆంధ్ర రాష్ట్రమునకు పట్టిన కరంటు కోతవల్ల పోయినవి. ఈ సంవత్సరం తీసుకున్న ప్రోగ్రామ్సుకైనా విద్యార్థులవద్దకు పోయేటట్లు మంత్రిగారు చూసుకోవాలి. ఇక ఆడియో, వీడియోలు రాష్ట్రంలో 10 వేల స్కూలుసులో ఏర్పాటు చేయడానికి లక్ష్యంగా

పెట్టుకున్నామన్నారు. కేంద్రప్రభుత్వం దానికి కావలసిన డబ్బు యిస్తున్నది. దానికి కావలసిన ఎక్విప్‌మెంటు ఢిల్లీనుంచి మన అధికారులు కొనుక్కొని వచ్చారు. కృష్ణాజిల్లా గన్నవరంలోని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ యూనిట్‌ద్వారా దీనిని ప్రొడక్షన్ చేయడానికి అప్పగించారు. కాని యింతవరకూ ఆ యూనిట్‌లో ప్రొడక్షన్ జరగలేదు. దానికి కారణాలు ఏమిటి ? ముఖ్యమంత్రిగారు ఒక సభలో మాట్లాడుతూ చెప్పింది ఏమిటంటే యీ కార్యక్రమం యిట్లాగే కొనసాగిస్తే మొత్తం కార్యక్రమాలకే పుల్‌స్టాప్ పెడతామని చెప్పారు. ఈ విధంగా వి. సి. ఆర్ కు కావలసిన ఎక్విప్‌మెంటు కాసెట్లు దాదాపు వేల సంఖ్యలో ప్రయివేటు కంపెనీలనుంచి కొని లక్షలకు లక్షల రూపాయలు ఖర్చు చేసారు అయినా ముఖ్యమంత్రిగారి భాషలో చెప్పాలంటే ఫలితం శూన్యం. రిజల్టు నిల్ అన్నమాట.

8-10

మీకు తెలుసు, కొత్తగా నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్ సెంటర్స్ అని చెప్పారు. ఇక్కడ ఇంత మంది శాసనసభ్యులు ఉన్నారు, ఎవరి నియోజకవర్గంలో అయినా ఇవి ఉన్నాయా ? భూతద్దం పెట్టి వెతికినా కనపడవు. వీరయ్యచౌదరిగారు స్వయంగా మా గుంటూరు జిల్లా బోర్డు మీటింగ్‌లో గుంటూరు జిల్లాలో వంద సెంటర్స్ ఉన్నాయట, ఎక్కడ ఉన్నాయని అడిగారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— 700 నుంచి వందకు తగ్గిస్తున్నారు మీరు.

శ్రీ మహమ్మద్ జానీ :— ఎక్కడ వున్నాయని అడుగుతున్నాను. దీని పరిస్థితి ఈవిధంగా ఉంది. ఈ స్కీమ్స్ అమలుచేయడానికి మనం ఎంత సీరియస్‌గా వున్నామో తెలుస్తుంది. ఈ విద్యా పద్దు కింది అధికంగా డబ్బు ఖర్చుపెడుతున్నాం. ఈ సంవత్సరం 800 కోట్లు పెడుతున్నాం, కాని ఫలితం ఏమిటి ? అందువల్లే మనం వెళ్లేది పురోగమనంపైపా లేక తిరోగమనంపైపా అని అడుగుతున్నాను. మనం వేసే ప్రతి అడుగూ రాష్ట్రాభివృద్ధికి కాకపోవడంవల్ల నేను బాధపడుతున్నాను. కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని ఉపయోగించుకొంటూ ప్రజోపయోగకరం కాకుండా పోయే పరిస్థితిని అరికట్టండి అని చెప్పడం నా ఉద్దేశం.

అధ్యక్షా, ఒకవైపు ప్రభుత్వపరమైన విద్యాలయాలలో అందరికీ ప్రవేశం కల్పించలేకపోతున్నారు. మరొకవైపు ప్రజలు తమ పిల్లల్ని ప్రయివేటు పాఠశాలల్లో చదివించే ప్రయత్నంచేస్తే ప్రభుత్వం ప్రైవేటు విద్యాలయాలపై దండిగా ఆంక్షలు విధిస్తున్నది. ఇలా అయితే మనం గమ్యం ఎలా సాధిస్తాం? ఎలా అందరికీ విద్యావకాశాలు కల్పిస్తామని ప్రశ్నిస్తున్నాను. దీనికి ప్రభుత్వం జవాబు చెప్పాలి. ప్రయివేటు విద్యా సంస్థలపై ఆంక్షలమీద ఆంక్షలు పెట్టడం వల్ల మనం నష్టపోతున్నామే తప్ప లాభం పొందడంలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అందువల్ల ప్రయివేటు విద్యాలయాలమీద పెడుతున్న ఆంక్షలను సడలించాలి. ఈవేళ ఆంధ్ర రాష్ట్రంలోని విద్యావేత్తలందరూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని సాయంకళాశాలలన్నింటినీ ఒక్క కలంపోటుతో ఈ ప్రభుత్వం మూసివేస్తోంది. మీరు ఒకవైపు ప్రతి ఒక్కరికీ చదువుకొనే అవకాశాలు కల్పిస్తామని చెబుతున్నారు. ఇంటర్మీడియెటో, ఎస్ ఎస్ సి నో పాసై ఎక్కడో ఉద్యోగం చేసుకొంటున్న ఒక సామాన్యుడు ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఆకాంక్ష వుంటే అతను ఎక్కడికి పోవాలి? సాయం కళాశాలలు మూసివేయడం వల్ల గత సంవత్సరం డిగ్రీ మొదటి సంవత్సరం చదివిన సామాన్యుడు రెండవ సంవత్సరం ఎక్కడ చదవాలి? మీ విధానం ఏమిటి? దీనివల్ల మీరు ఏమి సాధించబోతున్నారు? ఎన్నికోట్లు ఆదా చేయబోతున్నారు? దీనివల్ల రాష్ట్రంలోని విద్యార్థులు నష్టపోతున్నారు అందువల్ల ఇప్పటికైనా ఈ ఆలోచనను మానుకోవాలని ముఖ్యమంత్రిగారికీ, మంత్రిగారికీ మనవి చేస్తున్నాను.

ఇక పరీక్షా విధానం విషయం తీసుకొంటే మీకు తెలియంది కాదు. ప్రతి పరీక్షా పత్రం పరీక్ష హాలులో ఇవ్వకముందే వార్తా పత్రికలలో వస్తుంది. బాజార్లలో అమ్మాక పరీక్షా హాలులో పరీక్షా పత్రాలు ఇస్తున్నారు. దీనిని అరికట్టి పరీక్షా విధానాన్ని పటిష్టం చేయాలని విద్యావేత్తలంతా కోరుతున్నారు. అది చేయనివాడు విద్యా విశాయికంగా మనం సాధించవలసింది సాధించలేము. అందువల్ల పరీక్షా విధానాన్ని పటిష్టం చేయాలని మనవి చేస్తున్నాను. ఇక బోగస్ సర్టిఫికేట్ల గురించి అనేక సందర్భాలలో ఈ సభలోనే చర్చించాము. స్కూల్లో చదవవలసిన పనిలేదు, కాలేజీలో చదవవలసిన పనిలేదు, యూనివర్సిటీలో చదవవలసిన అవసరం లేదు, కాని కావల

సిన సర్టిఫికేట్ పుచ్చుకోవచ్చు. ఇటువంటి ఉదాహరణలు కోకొల్లలుగా వున్నాయి. ఒక ఉదాహరణ చెపుతాను. కరీంనగర్ జిల్లా కాడిమల్ మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ స్కూల్ ముద్రవేసిన బ్లాంక్ స్టడీ సర్టిఫికేట్ నా దగ్గర వుంది, చూడండి (ఈ సందర్భంలో బ్లాంక్ స్టడీ సర్టిఫికేట్‌ను సభవారికి చూపించడం జరిగింది.) దీనిలో ఎర్రసిరాతో హెడ్ మాస్టర్ సంతకం వుంది. పైన స్కూల్ ముద్ర, క్రింద హెడ్ మాస్టర్ సంతకం వున్నాయి, మధ్యన బ్లాంక్‌గా వుంది. దీనిని ఎవరైనా తీసుకువెళ్ళి ఫిలప్ చేసుకొని ఆ స్కూల్‌లో చదివినట్టు చెలామణి కావచ్చు.

గౌరవ సభ్యుడు :— అది మీ దగ్గరకు ఎలా వచ్చింది ? మీరే వ్రాశారు.

శ్రీ మహమ్మద్ జానీ :— మీ పాలనా విధానం ఏ విధంగా వుందో విద్యాశాఖ డైరెక్టరేట్ ఏ విధంగా పనిచేస్తోందో, మీరు లక్షలాది రూపాయల జీతాలు ఇచ్చి నియమించిన సూపర్‌వైజరీ స్టాఫ్ ఏ విధంగా పనిచేస్తోందో చెప్పడానికి ఇది ఒక మచ్చుతునక. దీనిని తమకు పంపుతున్నాను.

( ఉప సభాపతిగారికి అందజేశారు )

గౌరవ సభ్యుడు : — అది మీరు తయారుచేసిందే, లేకపోతే ఎక్కడి నుంచి వచ్చింది ? చీటింగ్‌లో నెంబర్ 1.

శ్రీ మహమ్మద్ జానీ .— మీ ప్రభుత్వమే చీటింగ్‌లో నెంబర్ 1 గా వుంది. ఈ పరీక్షా విధానంలోగానీ, బోగస్ సర్టిఫికేట్లను అరికట్టడంలోగానీ తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

ఇకపోతే ఈ ఎకడమిక్ ఇయర్‌లో అనేక యూనివర్సిటీలలో ముఖ్యంగా శ్రీ వేంకటేశ్వర, నాగార్జున, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలలో డిగ్రీ పరీక్షలు ఆలస్యంగా జరిగాయి. ఉస్మానియా యూనివర్సిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులలో 15 పర్సెంట్ సీట్లు నాన్-లోకల్ విద్యార్థులకు ఇవ్వాలి. అయితే ఇతర యూనివర్సిటీలలో గ్రాడ్యుయేషన్ పరీక్షలు ఆలస్యంగా జరిగి, రిజల్ట్సు ఆలస్యంగా డిక్లేర్ కావ

డం వల్ల ఆ యూనివర్సిటీలలోని విద్యార్థులు చేరడానికి ఉస్మానియా యూనివర్సిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులలో చేరడానికి సకాలంలో అప్లయి చేసుకోలేకపోయారు. రిజల్ట్సు ఆలస్యంగా, జూలై 23 తరువాత డిక్లేర్ అయినాసరే మీ అభ్యర్థిత్వాన్ని మేము అంగీకరించమని ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు అంటున్నారు. దీనివల్ల విద్యార్థులు ఒక విద్యా సంవత్సరం నష్టపోయే అవకాశం వుంది. రిజల్ట్సు సకాలంలో డిక్లేర్ చేయడం ప్రభుత్వం బాధ్యత, ప్రభుత్వం చేసిన పొరపాటుకు విద్యార్థులు బలికాకూడదు. అందువల్ల ఇతర యూనివర్సిటీనుంచి పాస్ అయి వచ్చిన విద్యార్థులను ఉస్మానియా యూనివర్సిటీలోని పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులలో నాన్ లోకల్‌గా చేర్చుకోవడానికి యూనివర్సిటీ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయం చెప్పదలచుకొన్నాను. ఈనాడు ఉర్దూ గురించి రాష్ట్రంలో ఆందోళన జరుగుతున్నది. ప్రభుత్వం ఉర్దూను నిర్లక్ష్యం చేస్తోం దనే అనుమానం ఉంది. ఈ విషయం మొన్న జరిగిన చర్చలలోకూడా చెప్పాను.

గౌరవ సభ్యులు :— వంద ఉర్దూ మీడియం స్కూల్స్ ఉన్నాయి.

శ్రీ మహమ్మద్ జానీ :— ముఖ్యమంత్రిగారు చెప్పారు, విద్యాశాఖామంత్రి గారు కూడా చెప్పారు. అయితే 1982-83 లో మొత్తం ఉర్దూ స్కూల్సు 3,100 ఉన్నాయి. 9,600 మంది ఉపాధ్యాయులు వున్నారు 1987—88 వచ్చేసరికి స్కూళ్ళ సంఖ్య 2,742 కు దిగింది. ఇది నా స్వంత కవిత్వం కాదు - డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషను ఇచ్చిన లెక్కల ప్రకారముచెబుతున్నాను. అబద్ధంఅయితే అబద్ధం అని చెప్పమనండి, నిజమైన లెక్కలతో రండి. 348 ఉర్దూ స్కూళ్ళను గత 5 సంవత్సరాలలో క్లోజ్ చేశారు. 9,600 మంది ఉపాధ్యాయులకు ఈవాళ 6,246 మంది వున్నారు, అంటే 3,354 మంది ఉర్దూ పంతుళ్ళను ఇంటికి పంపిచారు. 1982 లో ప్రాథమిక పాఠశాలలు 1950 అయితే యీ రోజు 1872 వున్నాయి అంటే 78 పాఠశాలలను క్లోజ్ చేశారు. ఈ ఖర్మ యిలా కాలితే అందరూ ఉర్దూకు బదులు తెలుగు నేర్చుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. మీ పాలసీ అదే అయితే చెప్పండి. అభ్యంతరం లేదు. ప్రాథమికోన్నత పాఠశాలలు 82 లో 550 వుంటే యీనాడు 514 వున్నాయి, అంటే 36 కట్ చేశారు. ఉన్నత పాఠశాలలు 600 ఆనాడు వుంటే

యీనాడు 360 అయినవి, అంటే 240 పోయినవి యీ 5 సంవత్సరాలలో. ఈ మధ్యన ముఖ్యమంత్రిగారు ఉర్దూ టీచర్సును 1000 మందిని నియమిస్తామని చెప్పారు. రెండవ రోజు విద్యా మంత్రిగారు 340 ఉర్దూ టీచర్సు పోస్టుసు ఖాళీగా వున్నాయని వెంటనే భర్తీ చేస్తామని ప్రకటన యిచ్చారు. డైరెక్టరు అఫ్ స్కూల్ ఎడ్యుకేషను లెక్కల ప్రకారము 399 ఖాళీ వున్నాయి. దీనిలో ఏ లెక్క నిజము ? నేను పైన చెప్పింది, 354 మందిని కట్ చేశారనేది కరక్టు లెక్క. ఇదంతా మోసం చేయడానికి యీ రాష్ట్రములో భాషా ప్రవీణ మైనార్టీలను ప్రక్కదారి పట్టించడానికి, మాయ చేయడానికి వారి సానుభూతిని సంపాదించడానికి చేస్తున్న ప్రయత్నం తప్ప వాస్తవం కాదు. ఏది ఏమైనప్పటికీ భాష పేరుతో ఉద్యమాలు చేయాలని, ఆ వుద్యమాలకు సపోర్టు చేసే సంకుచిత స్వభావము గల వ్యక్తిని నేను కాదు.

శ్రీ ఎ నరేంద్ర :— ఆయన పార్టీ సంగతి ఏమిటో చెప్పమనండి.

శ్రీ మహమ్మద్ జానీ : — ఉర్దూ భాషకు కావలసిన అన్ని హక్కులు సాధించడానికి మా పార్టీ నాయకులందరు సపోర్టు చేస్తున్నారు, భాష ఉద్యమాలు నిర్మించి రాష్ట్ర సమైక్యతకు విఘాతం కలిగించే పద్ధతి మా పాలసీకాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మహిపాల్‌రెడ్డి : — ఒక క్లారిఫికేషను. వారి ఉపన్యాసములో డైరెక్టరు అఫ్ స్కూల్ ఎడ్యుకేషను యిచ్చిన లెక్కల ప్రకారము సుమారు 500 ఉర్దూ పాఠశాలలను యీ 5 సంవత్సరాలలో తీసివేశామని చెప్పారు. ఆ పేపరు మా ముందు పెడతారా ? ఏ ఉర్దు పాఠశాలను ఎక్కడ తీసివేశారో చెప్పమనండి.

శ్రీ మహమ్మద్ జానీ .— నేను రేపు తెచ్చి చూపిస్తాను. మంత్రిగారిని రిప్లయి చెప్పమనండి. వారిని లెక్కలు చెప్పమనండి. ముఖ్యమంత్రిగారు తప్పు చెప్పారా ? మంత్రిగారు తప్పు చేప్పారా, డైరెక్టర్ అఫ్ ఎడ్యుకేషన్ గారు తప్పు చెప్పారా ఎవరిది కరక్టో చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వము మీద వుంది. అది వచ్చి నిజం, ఒక కమిటీని వేయమనండి ఎన్ని పాఠశాలలు కట్ చేశారో తెలుస్తుంది, నేను చెప్పింది, నా స్పీచ్ యిక్కడ రికార్డు అయివుంది.

Sri M Baga Reddy :— It is not at all the procedure. The Opposition has a right to say and it is the duty of the Government to deny or accept it

( Interruption )

శ్రీ మహమ్మద్ జానీ :— నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. పేపరులో ప్రకటించిన విషయము — ముఖ్యమంత్రిగారు 1000 ఉర్దు టీచర్సును నియమిస్తామని చెప్పిన మాట వాస్తవము. ఆ పేపరు కావాలంటే రేపు తెస్తాను. ఇంద్రారెడ్డిగారు 340 పోస్టులు ఖాళీగా వున్నాయని చెప్పారు, అది కూడా పేపర్లో వచ్చింది.

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి :— నేను ఎందుకు అడుగుతున్నానంటే — ప్రత్యేకించి ఆ భాషకు సంబంధించిన విషయము — 500 పాఠశాలలను యీ ప్రభుత్వం మూసివేసిందనే అభిప్రాయం ప్రజలలో కలుగజేస్తే తీవ్రమైనటువంటి సంచలనాన్ని సృష్టిస్తుంది

శ్రీ మహమ్మద్ జానీ :— 345 అని నేను స్పెసిఫిక్‌గా చెప్పాను.

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి :— ఒక స్కూల్ పేరు చెప్పమనండి వారి వద్ద యిన్ఫర్మేషను వుంటే —

శ్రీ మహమ్మద్ జానీ :— నా జిల్లాలోనే పాతిక స్కూళ్ళను మూసివేశారు. తురకపాలెంలో ఒకటి, ఫిరంగిపురములో ఒకటి, సత్తెనపల్లిలో ఒకటి, యింకా ఎక్కడెక్కడ కావాలో చెప్పండి. నా యింటి ప్రక్కనే స్కూలు పోయింది బిల్డింగ్ పడిపోయిందని స్కూలు పోయింది. ఈ పద్ధతి కూడ గమ్మత్తుగా జరుగుతున్నది. ఉదాహరణకు చెబుతాను. ఇక్కడ పాత బస్తీలో కాలికమాన్ అనే ప్రాంతం వుంది. 42 మంది విద్యార్థులు వున్న స్కూల్, ఆ పాఠశాల భవనము సరైన పరిస్థితులలో లేని కారణంగా సికింద్రాబాదులోని తాడువాయికి మార్చాలనే ప్రపోజలు పెట్టారు. అయితే ఆ కాలికమాన్ ప్రాంతములో వున్న ఒక స్థానికుడు ఉర్దు పాఠశాల పోతుందేమోనని తన స్వంత భవనాన్ని యిచ్చాడు. పాడు పడిన భవనము నుండి మంచి భవనానికి మారిస్తే 42 మంది విద్యార్థులున్న చోట 700 మంది

విద్యార్థులు అయినారు. అంటే స్కూల్ పరిస్థితులు ఏ విధంగా వున్నాయనే దానికి యింతకుముందు చెప్పిన దానికి - ఉదాహరణగా చెబుతున్నాను. అందుకని ఉర్దు పాఠశాలలకు జనరల్‌గా తీసుకునే కార్యక్రమంలో భాగంగా చేర్చండి. కేంద్ర ప్రభుత్వ పధకాలలో గాని ఎనిమిదవ ఫైనాన్స్ కమీషన్ ద్వారా ప్రాథమిక స్కూల్స్ భవనాల కొరకు తీసుకునే ప్రాజక్టు క్రింద చేర్చండి, బ్రిటిష్ ప్రభుత్వమువారి ఓడియా క్రింద తీసుకునే కార్యక్రమాల క్రింద యీ పాఠశాలల భవనాలను చేర్చండి. దృశ్య, శ్రవణ విద్యాపద్ధతులను కర్నూలు జిల్లాలో, చిత్తూరు జిల్లాలో పెట్టారు. దానిలో ఒక ఉరుదు పాఠశాలను కూడా చేర్చలేదు. ఇప్పటికైనా చేర్చడానికి ప్రయత్నం చేయండి.

అసలు మీమీద ప్రజలలో ఈ ప్రభుత్వం ఉరుదూకు వ్యతిరేకమని చెప్పి
8-30 బ్రహ్మాండముగా వారిలో నాటుకు పోయింది. దానిని తొలగించవలసిన బాధ్యత మీది. అదయినా చేయండి. తరువాత ఒక ముఖ్యమైన విషయం ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను, ఈ జీ వో. ఎమ్ ఎస్. నెం 472 లో ఉరుదు పోలసీ గురించి చెప్పారు. 28-6-88 న జి. వో 371 తెచ్చారు. ఉరుదుకు ఒక ప్రత్యేకమైన జి. వో. తెస్తామని చెప్పేసి దానిలో చెప్పబడింది. ఇంతవరకు దానిని తీసుకురాలేదు. మొన్న చర్చ జరిగిన తరువాత అన్ని జి. వో లను కలిపి సమగ్రంగా ఒక జి. వో. తీసుకువస్తాము అన్నారు ఆ తెచ్చే జి. వో లో ప్రభుత్వం పోలసీ ఏమిటో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చెప్పవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. కొత్త ఈ విషయంలో నేషనల్ ఎడ్యుకేషన్ పోలసీ మీద కూడా కన్ను వేయండి. అందులో గయిడ్‌లైన్స్ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చింది, కొన్ని సిఫారుసులు కూడా ఉన్నాయి. దీర్ఘకాలిక ప్రణాళికలు, ఏక్షన్ ప్లాన్స్ మైనారిటీల విద్యాభివృద్ధి కోసం తయారు చేయమని, ఆంధ్ర రాష్ట్రములో రెండు జిల్లాలను ఆ విధంగా నోటిఫై చేసి ఆ జిల్లాలలో స్కాలర్‌షిప్స్ విషయంలో కాని, ఇతర విధానాల ద్వారా గాని మైనారిటీలను విద్యాపరంగా అభివృద్ధి చేయడానికి కార్యక్రమాలు తీసుకొనమని చెప్పడం జరిగింది, ఆ కార్యక్రమాలు తీసుకోవలసిందిగా ఈ సందర్భములో మనవి చేస్తున్నాను.

రాష్ట్ర విద్యా బోర్డులో, సలహా మండలిలో మైనారిటీలను చేర్చే విధంగా కార్యక్రమాలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మైనారిటీస్‌కి విద్యాలయాలు ఎస్టాబ్లిష్ చేసే విషయములో పెట్టిన నిబంధనలను తొలగించవలసిందిగా, ఈ రాష్ట్రములో మైనారిటీల విద్యాభివృద్ధి కోసం తగు కార్యక్రమాలు తీసుకొనే విధానాలు ప్రభుత్వానికి ఉండాలని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ఉరుదు స్కూల్స్ లేవని చెప్పాను. రెండు సంవత్సరాల అనుకుంటాను, మంత్రిగారికి బాగా తెలుసు. రాష్ట్ర ప్రభుత్వం ఉరుదు స్కూల్స్ విషయములో సర్వే చేయమని ఒక కమిటీని వేసింది. దానికి నిజాముద్దీన్‌గారు చైర్మన్ అనుకుంటాను, ఆ కమిటీ సర్వే చేసిందా ? ప్రభుత్వానికి ఏమైనా రిపోర్టు ఇచ్చిందా ? దానిలో ఉన్న సారాంశం ఏమిటి ? ఏమి సిఫార్సులు చేసింది ? ఆ రిపోర్టు ఈ సభలో పెడతారా ? దీనికి మంత్రిగారు జవాబు చెప్పాలని నేను మనవి చేస్తున్నాను.

ఈ వేళ ఆంధ్ర రాష్ట్రములో ఉన్నటువంటి ప్రధానమైన సమస్య కాలేజీలలో అడ్మిషన్స్. ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో సీట్స్ కోసం ముఖ్యంగా గుంటూరు, వరంగల్లు, విజయవాడ, నెల్లూరు, విశాఖపట్టణం లాంటి ప్రాంతాలలో చాలా డిమాండ్ ఉంది. సీట్స్ పెంచాలని వారు ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. డిగ్రీ కళాశాలల్లో స్ట్రెంగ్త్‌ను పెంచమని ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేయడం జరిగింది. అక్కడ వెంటనే సీట్స్ పెంచే దానికి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చి, విద్యార్థులను దర ఖాస్తులు పెట్టుకోవలసిందిగా చెప్పి వారికి సీట్స్ కల్పించే దానికి దోహదం చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మినిమమ్ ఎకనామికల్ స్ట్రెంగ్త్ అనే పేరుతో కొన్ని సెక్షన్స్‌ను ప్రభుత్వం తీసేస్తున్నది. దానిని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవలసిందిగా తమ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను అలాగే ముఖ్యంగా నా నియోజకవర్గానికి సంబంధించి హిందూ కళాశాల, ఎ. సి. కళాశాల, మహిళా కళాశాలల్లో స్ట్రెంగ్త్ పెంచమని చెప్పి ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. ఆ కార్యక్రమం కూడా తీసుకుంటారా లేదా అన్నది ఈ సందర్భముగా మంత్రిగారు చెప్పాలని అక్కడ స్ట్రెంగ్త్ పెంచి తద్వారా విద్యార్థులకు ఈ ఎకడమిక్ ఇయర్ పోకుండా చేసే వీలు కల్పించాలని మనవి చేస్తున్నాను. 54 ఓరియంటల్ కాలేజీలు ఉన్నాయి మన రాష్ట్రములో. ఎప్పుడో, అనాదిగా సంస్కృతం, అరబీ లాంటి భాషలలో పండితులను

తయారు చేసుకోడానికి ఉద్దేశించబడినవి ఇవి. ఏవేళ మీరు వీటిని తీసేస్తామని చెప్పేని కార్యక్రమాలు తీసుకుంటున్నారు. వాటిల్లో 5005 మంది విద్యార్థులు చదువు తున్నారని నేను మనవి చేస్తున్నాను ఏదో ఒక విద్య ప్రతి ఒక్కరికి ఇవ్వాలన్నదే మన ధ్యేయం అయితే ఒక్క కలం పోటుతో మీరు తీసుకుంటున్న కార్యక్రమం, మీ విధానాలతో వాటిని కాలరాచిన వారు అవుతారని ఈ సందర్భముగా మనవి చేస్తు న్నాను. ఆ ప్రయత్నాన్ని మానుకోవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి సీతారామమ్మ గారు మాట్లాడుతూ ప్రక్క రాష్ట్రాలకు పోతే వారి భాషలు మనకు రాక కన్ఫ్యూజ్ అవుతున్నాము. ఆమె హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పేర్లు చెప్పారు. అందుకోసం ఇదివరకటిలా ఆరవతరగతి ముందు నుంచి కూడా హిందీని బోధించే కార్యక్రమం పునరుద్ధరించవలసిందిగా ఈ సందర్భముగా నేను ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను కొన్ని కాలేజీలలో అవసరం కన్నా ఎక్కువ మందిఅధ్యాపకులు ఉన్నారు. కొన్ని కాలేజీలలో, చాలా అవసరం ఉన్న చోట అధ్యాపకులు లేరు. ఈ విషయాన్ని ప్రభుత్వం చాలా సీరి యస్‌గా ఆలోచించి, సరయిన విద్య రావాలంటే విద్యార్థులు ఉన్న చోట ఉపాధ్యా యులను నియమించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. వెంటనే ఈ చర్య తీసుకుంటారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గారు దీని మీద ధ్యాస పెట్టవలసిందిగా మనవి చేస్తున్నాను. 1988 మార్చి ఎస్. ఎస్. సి పబ్లిక్ పరీక్షలో ఒక్క మార్కు తేడాతో 18 వేల మంది తప్పారు. దీనివల్ల వారికి ఒక సంవత్సరం పోతుంది. దయచేసి ఒక్క మార్కు, అర మార్కు కలిపినా వారందరు పాస్ అవడానికి అవకా శం ఉంది. ఆ కార్యక్రమం తీసుకొని వారి భవిష్యత్తును కాపాడవలసిందిగా కోరు తున్నాను. ఒక రిప్రజెంటేషన్ నాకు ఇచ్చారు దాని సారాంశం నేను సభకు చెప్పాను. దీనిని ఆలోచించవలసిందిగా ప్రభుత్వానికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ వారు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఇది టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించినది అనుకుంటాను. డిప్లమా ఇన్ కామర్స్ – డి. సి. ఎమ్ – పేరుతో ఒక కోర్సు నడిపారు. దానికి ప్రభుత్వం

గుర్తింపు లేకుండా చేసిందని చెప్పేసి వారి ఎలిగేషన్స్ ఉన్నాయి. దీనికి గుర్తింపు వచ్చేలా చూడవలసిందిగా మనవి చేస్తున్నాను.

కన్‌సాలిడేటెడ్ పేతో టీచర్స్ ఉన్నారు రాష్ట్రములో అరువేల మంది పైచిలుకు ఉన్నారు.

శ్రీ డి సత్యనారాయణ .— ఆ రిప్రజెంటేషన్స్ పంపించండి.

శ్రీ మహమ్మద్ జానీ .— పంపిస్తాను.

( రిప్రజెంటేషన్స్‌ను ఉప సభాపతి గారికి పంపించారు )

అనంతపురములో 700 మంది టీచర్సు కన్సాలిడేటెడ్ పేతో ఉన్నారు. వారిలో అన్‌ట్రైయిన్డ్ వారు కూడ వున్నారు. వారిని కనీసం ట్రైయినింగుకు పంపించడము కొరకు కార్యక్రమము తీసుకోవాలని ప్రభుత్వానికి, విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఎపాయింటు చేసుకునేప్పుడు ట్రైయినింగు పీరియడ్‌లో కూడా కన్సాలిడేటెడ్ పే యిస్తామని చెప్పి రిక్రూట్ చేసుకున్నారు కాని వాస్తవంగా ఆ జీతాలు యివ్వడం లేదు. ఇచ్చే విధంగా కార్యక్రమం తీసుకోవాలని మనవి చేస్తున్నాను రాష్ట్రములో అనేక చోట్ల సైంటిఫిక్ ఆలోచన లేకుండా కాలేజీలను పెడుతున్నారు, ఉదాహరణకు తెలంగాణ ప్రాంతములో 40, 50 కిలోమీటర్ల దూరములో కూడ ఒక కాలేజి లేని పరిస్థితి వుంది జహీరాబాదులో జూనియరు కాలేజి, పోస్టు గ్రాడ్యుయేటు కాలేజీ వున్నాయి గాని మధ్యలో వుండవలసిన డిగ్రీ కాలేజి లేదు. అక్కడ డిగ్రీ కాలేజీ అవశ్యకతను గుర్తించాలని మనవి చేస్తున్నాను. ఎవరైనా ప్రయివేటు వ్యక్తులు డిగ్రీ కాలేజీ పెడుతామని దరఖాస్తు పెట్టుకుంటే శాంక్షను చేయడం ధర్మమని మనవి చేస్తున్నాను. రా॥8

ఇక సాంకేతిక విద్య పరిస్థితి ఎట్లా వుందో చూడండి. పోయిన సంవత్సరానికి యీ సంవత్సరానికి పోల్చుకుంటే తెలుస్తుంది. మనకు 27 యింజనీరింగు కాలేజీలు వున్నవి. ఇంజనీరింగ్ విద్యార్థులు గత సంవత్సరము 5,515 మంది వుంటే యీ సంవత్సరము అంతే వున్నారు. ఒక్క విద్యార్థిని కూడ పెంచలేదు.

82 పాలిటెక్నిక్స్‌లో గత సంవత్సరము 11,518 మంది విద్యార్థులు వుంటే చాలా కష్టపడి 11,599 మందికి పెంచారు. 80 మందిని అదనంగా తీసుకుంటామని చెప్పారు. టెక్నికల్ ఎడ్యుకేషనుకు ప్రాముఖ్యత యివ్వాలంటే ఎక్కడ వేసిన అడుగు అక్కడనే వుంది తప్ప ముందుకు పోవడం లేదు. కళాశాలల్లో అడ్మిషను దొరకక చాలా మంది సాంకేతిక విద్యను నేర్చుకోవాలనే వుత్సాహం వున్నవారు మహారాష్ట్ర, కర్నాటకకు తరలిపోతున్నారు. డొనేషన్స్ రూపములో కోట్ల రూపాయలు యీ రాష్ట్రమునుండి ప్రక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి.

ఇప్పటికైనా దాని అవశ్యకతను గుర్తించాలి. ఎక్కువ పాలిటెక్నిక్స్, యింజనీరింగు కళాశాలలు యీ రాష్ట్రములో నెలకొల్పవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. 27 ఇంజనీరింగు కళాశాలలు వున్నాయని మంత్రిగారు చెబుతారు, ప్రక్క రాష్ట్రాల జనాభాతో పోల్చుకోవలసిన అవసరం వుంది. పోతే ఐ. టి. ఐ లు లేబరు డిపార్టుమెంటు క్రింద వున్నవి. టెక్నికల్ ఎడ్యుకేషను శాఖను తరలిస్తే బాగుంటుంది. తరలించమంటున్నారు, సంతోషము.

ఇంకొక ప్రధానమైనటువంటి విషయం. వ్యాయామ విద్య. ఎక్కువ క్రీడాకారులను తయారు చేయాలనుకుంటున్నాము మన రాష్ట్రమునుండి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు వుండాలనుకుంటున్నాము అలాంటప్పుడు మనము చేపట్టిన విధానాలు ఏమిటి ? ప్రైమరీ, హైస్కూల్ దశలో క్రీడాకారులను తయారు చేస్తే జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా తయారు కావడానికి వీలుంటుంది 4600 హైస్కూల్స్, 5200 అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 650 జూనియరు కాలేజీలు వుంటే పి. ఇ. టీ. ల సంఖ్య ఎంత వుంది ? మనకున్న విద్యార్థులనుండి మంచి క్రీడాకారులను తయారు చేయాలంటే పి ఇ టీ. లు కావాలి, కావలసిన యినస్ట్రక్టర్సు కావాలి, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అందుకని ప్రత్యేకంగా క్రీడల అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టాలి. అన్ని హైస్కూల్స్‌లో ప్లేగ్రౌండ్సు ఏర్పాటు చేయాలి. అంతర్జాతీయంగా నోటిఫైడ్ కాబడిన 27 మంది క్రీడాకారులకు - హాకీ, బాస్కెట్‌బాల్‌కు సంబంధించి-ప్రాముఖ్యతను యిచ్చి క్రీడల అభివృద్ధి చేయుటకు ప్రొటెస్ట్ చేస్తూ మాట్లాడుతున్నానని

వని. మీరు విద్య అభివృద్ధి కొరకు ఏ కార్యక్రమాలనైతే చేపడుతామని చెప్పారో, ఆ లక్ష్య సాధనకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందని ఆశిస్తూ, యింత ఆలస్యం అయినప్పటికీ ఓపిగ్గా విన్న మీకు, మరియు నా తోటి శాసనసభ్యులకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి ఇంద్రారెడ్డి :— అధ్యక్షా, 1988-89 వ సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా శాఖ పద్దులపై చర్చలో పాల్గొంటూ సుమారు 14 మంది గౌరవ సభ్యులు విద్యా విధానముపట్ల, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపట్ల అనేక సూచనలు చేయడం సలహాలు యివ్వడం జరిగింది మనందరకు యీనాడు తెలిసినటువంటి విషయమే - రెండు పర్యాయాలు దేశవ్యాపితంగా విద్యా రంగములో మౌళికమైన మార్పులు తీసుకురావాలని చేసిన విషయము - భాష, మతము, రాష్ట్రము అని గాకుండా భిన్నత్వంలో ఏకత్వం సాధించాలి. విద్య అనేది మానవ వనరులకు పెడుతున్న పెట్టుబడి. తొందరగా ఆశించిన ఫలితాలు విద్యా రంగంలో రావు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 40 సంవత్సరాలు అయింది. జాతీయ స్థాయిలో అక్షరాస్యత కేవలము 37 పర్సెంటు వుంది, రాష్ట్ర స్థాయిలో 29 శాతము వుంది అంటే యీ 40 సంవత్సరాలలో ప్రజాస్వామ్య వ్యవస్థలో సంవత్సరానికి ఒక శాతము గూడ అక్షరాస్యతను సాధించుకోలేని పరిస్థితిలో వున్నాము.

రాజ్యాంగ పరంగా రచించుకోవడం జరిగింది. నిర్బంధ విద్యను సాగించాలని ఈ దేశంలోనున్న ప్రజలందరికీ కూడా ఉచిత విద్యను కల్పించాలని, జాతీయ జీవన స్రవంతిలో సామాన్య మానవుడిని భాగస్వామిగా చేయాలని మనం తెలియజేసుకోవడం జరిగింది. ఈనాడు చూసినట్లయితే మనం రాజ్యాంగపరంగా ఆదేశికసూత్రాల పరంగా ఆలోచించి సమీక్షించుకొన్నట్లయితే ఈనాటివరకూ కూడా మనం ఆశించిన విద్యా వ్యాప్తి కోసం సమగ్రాభివృద్ధి జరగలేదు. ఈ దేశంలోని ప్రజలందరినీ సామాజిక, ఆర్థిక, సాంఘిక వ్యవస్థలో విజ్ఞాన వంతులుగా, భాగస్వాములుగా చేయాలన్న ఆశయం ఇంతవరకూ ఏ మాత్రం కూడా నెరవేరలేదు. రా॥8.

ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచీ కూడా సుమారు 5 సంవత్సరాలనుంచీ అక్షరాస్యత, పరిస్థితిని గానీ, విద్య

విషయకంగా గానీ సమగ్రంగా ఆలోచించి, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలకు అక్షరాస్యత సాధించి, నిరక్షరాస్యత నిర్మూలించి అందరినీ విద్యావంతులుగా చేయాలనే తపనతో ఈ నాడు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ రోజు సభ్యులందరూ కూడా తెలియజేసారు. రెండు పర్యాయాలు జాతీయ స్థాయిలో 1966 లో, 1986 లో ఈ నూతన విద్యావిధానం అంశాలను పార్లమెంటు ముసాయిదాలో ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రధాన అంశంగా ఈ దేశం యొక్క ప్రజలకు జాతీయత, జాతీయ సమైక్యత శాంతి, సంఘీ భావాలు, ప్రజాస్వామ్యం, సమానత్వం అనే మూల అంశాల పట్ల ఒక నిర్దుష్టమైన విశ్వాస కల్పించే విధంగా విద్యావిధానం ఉండాలని రెండు పర్యాయాలు పార్లమెంటు ముసాయిదాలో పెట్టుకున్నాము. కానీ ఈనాటివరకూ కూడా ఆ విలువైన విద్యను పిల్లలకు అందించడం లేదు ఏ మార్గంలో పయనిస్తున్నామో ఒక్కసారి ఆలోచించాలి. ఒక విశ్వాసంతో శక్తిసామర్థ్యాలతో, ఈవ్యవస్థ నిలబడగలిగిన స్థితిని వాళ్ళకుఅందించలేని పరిస్థితిలో ఉన్నాము. దానికి కారణం ధైర్య సాహసాలతో, ఈ దేశంయొక్క సామాజిక పరిస్థితిని అర్థం చేసుకోలేని స్థితిలో పరిస్థితి ఉంది. 80 కోట్ల ప్రజలకు నాయకత్వం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం వారు, కేవలం 6 కోట్ల ప్రజానీకానికి నాయకత్వం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్య విషయంలో కేటాయించిన వనరులు చూసినట్లయితే చాలా అసంతృప్తికరంగా ఉన్న విషయం మనం తెలుసుకోవలసి ఉంటుంది కేవలం రు, 780 కోట్లు సుదీర్ఘమైన భారతదేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రభుత్వం వారు విద్యాభివృద్ధి కోసం ఖర్చు చేస్తే, ప్రణాళికా రంగంలో కేవలం 2.8 శాతం వనరులు కేటాయిస్తే ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రు. 125 కోట్లు ప్రాథమిక విద్య కోసం ఖర్చు చేసింది 1982 నుంచీ. 1988-89 నాటికి రు 345 కోట్లు ప్రాథమిక విద్యకు కేటాయించింది. అదీగాక కేవలం ప్రణాళికా వ్యవస్థలో ప్రధానమంత్రిగారు చెప్పినట్లు 6 శాతం కూడా విద్యకు సంబంధించిన విషయంలో ఖర్చు చేయలేదు అక్షరాస్యత సాధించాలి, వృత్తి విద్యా విధానానికి రూపకల్పన చేయాలి, ఈ దేశంలో ఉన్న యువతీ యువకులందరికీ ప్రభుత్వ రంగంలో అవకాశాలే కాకుండా, వారికి స్వతంత్రులుగా నిలబడగలిగే విద్యాబోధనకు రూపకల్పన చేయాలని ప్రధానమంత్రిగారు చెప్పడం జరిగింది. కానీ ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం వృత్తి విద్యావిధానాన్ని

ప్రవేశ పెట్టాలని, ప్రాథమిక విద్యకు ప్రసిద్ధమయిన పునాదులు వేయాలని అన్నారు కానీ ఏవీ అమలు జరగడం లేదు.

అక్షరాస్యత పెంపొందించాలంటే ఈ రోజున ఉన్న డ్రాపౌట్స్ సంఖ్యను కూడా తగ్గించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పరంగా అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు అందరూ కూడా తెలియజేశారు. అధ్యాపకుల కొరత, భవనాల నిర్మాణం జరగలేదని విద్యా ప్రమాణాలు పెంపొందించాలని, విద్యార్థుల డ్రాపౌట్స్ హరిజన, గిరిజన వెనుకబడిన కులాలలో వారు డ్రాపౌట్స్‌లోకి వెళ్ళిపోతున్నారని గౌరవ సభ్యులు తమ ఆవేదనను వెలిబుచ్చడం జరిగింది. మనం అందరమూ కూడా ఈ రోజున ఉన్న పరిస్థితిని అర్థం చేసుకొంటే - డ్రాపౌట్స్‌లోకి వెళ్ళిపోతున్న వారి పరిస్థితిని తెలుసుకోవడం కోసం ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు 1984 లో ఒక సర్వేను చేపట్టడం జరిగింది. గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులను తరగతి గదులలో కొనసాగించలేదని సర్వేలో తేలింది. గ్రామీణ ప్రాంతాలలో పరిస్థితుల వల్ల, కులవృత్తి వ్యవస్థ వల్ల, పేదరికం వల్ల, సామాజిక పరిస్థితుల వల్ల సుమారు 40 లక్షల మంది విద్యార్థులు తరగతి గదులలో కొనసాగించలేని స్థితిలో ఉన్నారని ఆరోజు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ పరంగా తెలియజేయడం జరిగింది. దానిని ఇక్కడ దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక విద్యకు వనరులు కేటాయించాలని, ప్రతి గ్రామంలో పాఠశాలలు స్థాపించాలని, ప్రతి గ్రామంలో పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలనీ నిర్ణయం కోసం కేవలం రు. 165 కోట్లు ప్రణాళికేతర వనరులను, సుమారు రు 508 కోట్లు వరకూ ప్రాథమిక విద్యకే ఖర్చు చేయడం జరిగింది. ఆశించిన ఫలితాలు, సరయిన విధానంలో అధ్యాపకుల నియామకం కార్యక్రమం అక్షరాస్యత కార్యక్రమం, ఈ 4, 5 సంవత్సరాలలో విద్యార్థులకు కల్పించిన రాయితీలు వల్ల 10 నుంచీ 15 లక్షల వరకూ ఈ విద్యార్థులలో డ్రాపౌట్స్ తగ్గించి, తరగతి గదులలో నిలబడే స్థితిని ఈ ప్రభుత్వం కల్పించింది. అదీ కాకుండా విద్యార్థులలో పేదరికం, సామాజిక పరిస్థితులు, వ్యవసాయాభివృద్ధి ప్రధాన వృత్తిగా ఉండడం, పల్లెసీమలలో వారికందరికీ హితోధికంగా సహాయం అందించాలని, వారిని కూడా విజ్ఞానవంతులుగా తయారు చేసి ముందుకు వచ్చే అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యం కోసం ఉచితంగా ఈ రోజున 1, 2 తరగతి పిల్లలకు, ఈ

విద్యా సంవత్సరంలో మూడవ తరగతి పిల్లలకు సుమారుగా 32 లక్షల మంది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, దుస్తుల పంపిణీ, నోటు పుస్తకాల పంపిణీ ఉచితంగా ఇచ్చే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టింది గ్రామీణ ప్రాంతంలో ఉన్న హరిజన గిరిజన, వెనుకబడిన విద్యార్థులు తరగతి గదులలో కొనసాగించడం కోసం ప్రభుత్వం రాయితీలు ప్రకటించి వాటిని అమలుపరుస్తున్నదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదీ గాక ఇంకొక విషయం కూడా చెప్పాలి అనేక సంవత్సరాలుగా వృత్తి విద్యావిధానానికి రూపకల్పన చేయాలని జాతీయ స్థాయిలో ప్రభుత్వాలు నొక్కి చెప్పడం జరుగుతోంది. దాని కోసం ఈ దేశంలోనే మొట్టమొదటి సారిగా మన రాష్ట్రంలో ఈ వృత్తి విద్యా విధానాన్ని ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని సుమారు 378 పాఠశాలల్లో ఈ వృత్తి విద్యా కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగింది. వృత్తి విద్యా విధానాన్ని 8, 9, 10 తరగతులలో పూర్తి చేసుకొన్న విద్యార్థులకు సాంకేతిక శిక్షణా సంస్థలలో శిక్షణ అందించడానికి, సమన్వయం సాధించే వారికి పూర్తి స్థాయిలో ఏ రంగంలో శిక్షణ కోసం కోరతాడో, ఏ రంగంలో ప్రవేశం కోరతారో ఆ రంగంలో పూర్తి స్థాయిలో శిక్షణ అందించే దానికి, ముందుకు తీసుకువచ్చే దానికి మాండలీక స్థాయిలో వృత్తి శిక్షణా కేంద్రాలను స్థాపించాలని, భవన నిర్మాణం చేయడానికి ఈ బడ్జెటులో సుమారు ఒక కోటి రూపాయలు మంజూరు చేసుకొన్నాము. 38 మండల కేంద్రాలలో మొదటి ఫేజ్ క్రింద ఈ భవన నిర్మాణం కోసం, పరికరాల కొనుగోలు కోసం, సాంకేతిక నిపుణులను, అధ్యాపకులను నియమించడం కోసరం ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పరిస్థితిని, పాఠశాల విద్యను ఒక్కసారి ఆలోచించినట్లయితే అనేక యాజమాన్య ప్రాతిపదిక క్రింద కొనసాగుతోంది. మునిసిపాలిటీ యాజమాన్యం, డి. ఇ. ఓ. కంట్రోల్, మండలి వ్యవస్థ, జిల్లా పరిషత్తులు ఒక యాజమాన్యంగా ఉంది విద్యాశాఖ మాత్రం కేవలం గ్రాంట్లు విడుదల చేయడానికే పరిమితం అయింది విద్యావిధానం సమన్వయం చేసి, సమీక్షించి, ఒక ప్రతిష్టావంతమయిన పునాదులు నిర్మించాలంటే పూర్తి స్థాయిలో ఒకే యాజమాన్యం క్రింద విద్య కొనసాగాలని, కొనసాగకుంటే ఆశించిన ఫలితాలు

రావని ముఖ్యమంత్రిగారు పట్టుదలతో ఉన్నారు. ఈ విద్యా సంస్థలోని పంచాయతీ వ్యవస్థ గురించి దీనిలో మండలి వ్యవస్థ గురించి, మునిసిపల్ వ్యవస్థ గురించి ఉన్న అద్యాపకుల బదిలీలు, రాజకీయాలకు సంబంధించి ఉన్నాయని శ్రీరాములు గారు చెప్పారు. చిత్తశుద్ధిగా అధ్యాపకులు తమ గురుతర బాధ్యతను విస్మరించారు. విద్యాబోధన చేయవలసిన సమయాన్ని వృధా చేస్తూ, విద్యాబోధన చేయడం లేదు. మారు మూల గ్రామాలలో కేవలం 100 కి 80 మంది స్థానిక మురా తగాదాలలో సత్ సంబంధాలు పెట్టుకొని ఉన్నారు. కనీస బాధ్యతను విస్మరించి చేస్తున్నారని అనేక మంది గౌరవ సభ్యులు తెలియజేశారు. ఈ దేశంలో ఉన్నటువంటి విద్యావేత్త అయిన మిసెస్ చిత్రానాయక్ గారిని ఒక కమిటీలో నిర్మించడం జరిగింది. ఈ నెల అగస్టు, 17, 18 వ తేదీలలో వారు హైదరాబాదుకు వస్తున్నారు. ఒకే యాజమాన్యం క్రింద ప్రాథమిక విద్యను తీసుకువచ్చి ఒక నమ్మకం కలిగించాలని ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు ప్రైవేటు యాజమాన్యం నిర్వహించే విద్యాసంస్థలపైన రోజు రోజుకీ మోజు పెరుగుతోంది. ఈ రోజు రు 600 కోట్లు ఖర్చుపెట్టి రెండు లక్షల పదివేల మంది అధ్యాపకులను నియమించుకొని, పేద ప్రజానీకానికి తద్వారా ఆత్మవిశ్వాసం కల్పించాలనీ నేడు ప్రభుత్వానికి గౌరవ సభ్యులు సూచన చేసారు. ఇది వాస్తవమయిన విషయం. అందుకే ఈ రోజున ఉన్న పరిస్థితిని, ప్రభుత్వ యాజమాన్య విద్యా విధానాన్ని తీర్చి దిద్ది పేద, బడుగు వర్గంలో నమ్మకం కలిగించడం కోసం ఎన్నో కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పుకోవడం జరిగింది. ఆశించిన ప్రతిఫలాల కోసం ఇంకా కఠినమయిన చర్యలు తీసుకోనయినా సరే ఈ రోజు ప్రాథమిక విద్య ప్రతిష్టావంతమయిన పునాదులు నిర్మించాలని ముఖ్యమంత్రిగారు పట్టుదలతో ఉన్నారు.

రా॥ 9_I

జాతీయస్థాయిలో చిత్రానాయక్ నాయకత్వంలో అకడమిక్ సెన్స్‌గల అయిదుగురు విద్యావేత్తలతో ఒక కమిటీని వేయడం జరిగింది. వారు ఈ నెల 17, 18, తేదీలలో హైద్రాబాద్ వచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తారు. దీని మీద గ్రామీణ వ్యవస్థలో మండలాధీశుల జిల్లా ప్రతినిధులను ఎంపిక చేస్తున్నారు. ఒక సమావేశానికి నేను హాజరు అయినప్పుడు అయ్యా, పంచాయతీ వ్యవస్థలో వున్న అధికారాలను ఎందుకు తీసివేసుకొంటారని చెప్పడం కూడా జరిగింది. అధ్యాపకుల బదిలీ చేసే అధికారాన్ని కూడా తీసివేసుకొంటే ఇంక గ్రామీణ ప్రాంతాలలో మండల్

స్థాయి పరిషత్‌లు ఏమీ చేయలేని పరిస్థితిలో వున్నవి. అందుకోసం ధైర్య సాహసాలతో నిర్ణయం తీసుకోవాలి. పంచాయతీ రాజ్ వ్యవస్థ వచ్చినప్పటి నుంచీ కూడా విద్యా సంస్థలు కేవలం విద్యను అభివృద్ధి చేయడం కోసం గాకుండా మౌలికమైన విధి నిర్వహణలో చేయవలసిన కార్యక్రమాలను విస్మరించి తిరోగమన దిశలో ప్రయాణం చేస్తున్నాయి.

రాష్ట్రంలోని వివిధ యాజమాన్యాల క్రింద వున్న ప్రాథమిక విద్యా సంస్థలు అన్నింటిని ఒకే యాజమాన్యం క్రిందకు తీసుకురావాలని కొందరు గౌరవ సభ్యులు సూచన చేశారు. జిల్లా స్థాయిలో విద్యాబోర్డు స్థాపించాలని, దానిలో ఆసక్తి ఉను కొంటే ప్రజా ప్రతినిధులకు అవకాశం కల్పించాలి. నెలవారీగా విద్యా ప్రమాణాలను సమీక్షించాలి. నూతన విద్యాంశాలను ఖచ్చితంగా పాటించే కార్యక్రమాన్ని రూపకల్పన చేయాలని గౌరవ సభ్యులకు మనవి చేశాను. దీని కోసం ప్రభుత్వం జిల్లాలో వున్న గౌరవ సభ్యులతో, ప్రజా ప్రతినిధులతో చర్చిస్తున్నది. పలనాడు జరుగబోతున్న సమావేశంలో అధ్యాపకుల సంఘాల వారిని, విద్యా సంస్థలకు సంబంధించిన సంఘాల వారిని ప్రజా ప్రతినిధులనందరిని మూడు రోజుల చర్చలకు పిలిచాము. ప్రాథమిక విద్యా సంస్థలన్నిటిని ఒకే యాజమాన్యం క్రిందకు తీసుక వచ్చి ఈ రోజు వున్న 54 వేల పాఠశాలలలోను 2 లక్షల 10 వేల మంది అధ్యాపకులను క్రమబద్ధీకరణం చేసి ఆశించిన ఫలితాలను అందించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మరి పెద్దలు జానీగారు దృశ్య శ్రవణ విద్యా విధానాన్ని ఎందుకు ప్రవేశ పెట్టారని, కొన్నిటిలో ఆశించిన ఫలితాలు రావడం లేదని చెప్పారు. మొన్న NCERT వారి సర్వే రిపోర్టులో కూడా చెప్పారు. కొన్ని రాయితీలు విద్యార్థులకు కల్పించి ఆధునిక పద్ధతిలో విద్యాబోధన చేసి ఒక రకమైన ప్రభావితమైన వారిగా చేసిన వారు సరిగ్గా నిలబడే స్థితి కల్పించిన వారు మరుపురాని జాతీయ స్థాయిలో శాస్త్రవేత్తలు తెలియజేయడం జరిగింది. అందుకోసం దేశంలో మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రిగారు ఎంతో పట్టుదలతో చిత్తూరు, నల్గొండ, కృష్ణా, జిల్లాలలో [illegible] వంద కేంద్రాలలో ఈ దృశ్య శ్రవణ విద్యా విధానాన్ని ఒకటి, రెండు తరగతులలో ప్రవేశ పెట్టడం జరిగింది. వచ్చిన రిపోర్టులను ఒకసారి సమీక్షించి ఈ క్రొత్త విధానంలో లోటుపాట్లు వున్నా అక్కడ వున్న యంత్ర పరికరాలు, అక్కడ ఇచ్చే కార్యక్రమాలలో కొంత చొరవ చూపించకున్నా మరి వచ్చిన వార్తలు చూసినట్లయితే

దృశ్య శ్రవణ యంత్రాల బోధన వలన 100 కి 99 శాతం డ్రాపౌట్‌ను గణనీయంగా తగ్గించగల స్థితిలో వున్నామని ఈ రోజు అనేక పేపర్లలో మొన్న హిందూ పత్రికలో కూడా వ్రాయడం జరిగింది.

కృష్ణా జిల్లాలో కొన్ని పాఠశాలలను తనిఖీ చేసాము. డ్రాపౌట్‌ను తగ్గించడం కోసం ఈ దృశ్య శ్రవణ విద్యా విధానం ఎంతో మేలుగా వుంది. దీనిని ఇంకా వుధృతం చేయాలి. కాకపోతే పరికరాలను, యంత్రాలను నిర్వహించడంలో కొంత సాంకేతిక నిపుణత వున్న వ్యక్తులను నియమించాలని పత్రికా పరంగా తెలియజేయడం జరిగింది పెద్దలు కూడా దానికి సంబంధించిన విషయంలో హర్షాన్ని వెలిబుచ్చడం జరిగింది దీనిని కేవలం 600 పాఠశాలల వరకే పరిమితం చేయకూడదని ముఖ్యమంత్రిగారు పట్టుదలతో కనీసం 1988-89 వ సంవత్సరం చివరి వరకు 1, 2 3, తరగతులలో 10 వేల ప్రాథమిక పాఠశాలల్లో ఈ దృశ్య శ్రవణ విద్యా విధానాన్ని జయప్రదంగా తీసుకవెళ్లాలని ప్రభుత్వం రంగ సంస్థలలో వున్న క్యాపిటల్ సంబంధిత విద్యాశాఖ పరంగా డైరెక్టర్ గారికి ఆదేశాలు జారీ చేశాము. రెండు నెలలు లోపల పూర్తి స్థాయి ప్రాజెక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వ సమక్షంలో పెట్టవలసిందిగా కావలసిన పరికరాల కొనుగోలు విషయంలో క్రమబద్ధీకరణతో ఈ కార్యక్రమాన్ని తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం చురుకుగా చేస్తుంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు పట్టుదలతో 10 రోజులకొకసారి వారి సమక్షంలో సమీక్ష చేస్తున్నారు. కావలసిన ఆర్థిక వనరులు అవసరం అనుకొంటే కేంద్రం ఇస్తేనే రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందనే వుద్దేశ్యం లేకుండా ఈ విద్యా విధానాన్ని 100 శాతం పూర్తిగా 600 కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. మొన్న ఢిల్లీకి వెళ్ళినప్పుడు శివశంకర్‌గారిని, మంత్రి వర్యులను కలిసి ఈ విధంగా 10 వేల పాఠశాలల్లో దృశ్య శ్రవణ విద్యా విధానాన్ని ప్రవేశ పెడుతున్నాము, దీనిలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని కేంద్రం ముందుకు వచ్చి ఆర్థిక వనరులు కేటాయించవలసిందిగా కోరాము. అవసరం అనుకొంటే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకవెళ్లాలి. మన ప్రధాన వుద్దేశ్యం ఈ పేద విద్యార్థులందరిని విద్యావంతులను చేసి, డ్రాపౌట్స్‌ను తగ్గించాలి. అందరిని విజ్ఞానవంతులను చేసే కార్యక్రమం కోసం ఒక

మహత్తర ఆశయం కోసం ఈ దృశ్య శ్రవణ వ్యవస్థను విద్యా రంగంలో ప్రవేశ పెట్టామని గౌరవ సభ్యులకు మనవిచేసు కొంటున్నాను.

ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో వున్న పేద విద్యార్థులందరికి కూడా చదువు కోవాలనే తెలివితేటలు వున్న వారందరికి ఈనాడు గురుకుల పాఠశాలలను స్థాపించడం జరిగింది. 1972 వ సంవత్సరంలో నామమాత్రంగా 10 గురుకుల పాఠశాలలు స్థాపిస్తే ఈ రోజు 86 పాఠశాలలకు పెంచి సుమారు రెండు డిగ్రీ కళాశాలలు, 5 జూనియర్ కళాశాలలు స్థాపించి 11 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతోంది. ఇది అందరు హర్షించారు, మరి పెద్దలందరూ చెప్పారు. ఇంగ్లీషు భాషలో విద్యా బోధన చేయడం అనేది మనం పూర్తిగా మన భాషలో విద్యాబోధన చేయక పోవడం అనేది కూడా మన జాతికి, దేశానికి ద్రోహం చేసిన వారము అవుతా మని చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఎస్. ఎస్. సి. లో 1 నుంచి 10 ర్యాంకులలో గురుకుల పాఠశాలల్లో తెలుగు మీడియంలో బోధన చేసిన హరిజన, గిరిజన విద్యార్థులే నిలబడగలుగు తున్నారంటే ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యేక శ్రద్ధ, కృషి అని చెప్పగలను. ఈ రోజు 12 కోట్ల 90 లక్షలు రూపాయల వున్న వనరులను ఇంకా 11 కోట్లకు పెంచి 11 పాఠశాలలుగా వున్న వాటిని 86 పాఠశాల లకు పెంచి చిత్తశుద్ధితో ఈ గురుకుల పాఠశాలలను ముందుకు తీసుకవెళుతున్నామని మనవి చేస్తున్నాను. వీటిని జూనియర్, డిగ్రీ కళాశాలల స్థాయిలో పెంచకూడదని వున్న వనరులను ఎక్కువ స్థాయిలో గ్రామీణ విద్యార్థులకు వుపయోగపడేటట్లు చేయాలని కొంతమంది గౌరవ సభ్యులు చెప్పారు. దీనితో ప్రభుత్వం పూర్తిగా ఏకీభ విస్తుంది. హరిజనులకు, ట్రైబల్స్‌కు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలు చేయాలని సభ్యులు చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలో వున్న ఇంటిగ్రేటెడ్ డెవలంప్‌మెంట్‌కు సంబంధించిన సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా సుమారు ఈ మధ్య కాలంలోనే రెండ, మూడు సంసత్సరాల లోపల 2 వేల 3 వందల 19 పాఠశాలలు కొన్ని జిల్లా లలో స్థాపించడం 3 వేల అధ్యాపకులను నియమించడం జరిగింది. ప్రత్యేక శ్రద్ధా సక్తులతో ప్రభుత్వం కార్యక్రమం చేస్తుందని మనవి చేస్తున్నాను. మొన్న అదిలా బాద్ జిల్లాలో ట్రైబల్స్‌లో అర్హులైన అధ్యాపకులు లేనప్పుడు కనీసం 10 వ తరగతి చదువుకున్న ట్రైబల్ విద్యార్థులు వుంటే వాళ్ళను బేసిక్ స్కేల్స్ క్రి ద 1000

మందికి ఆరు నెలల క్రితం ముఖ్యమంత్రిగారి చేతుల మీద అధ్యాపకుల వుద్యోగాలు సమీకృత కార్యక్రమంలో యివ్వడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలద్వారా హరిజన గిరిజనులకు కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహించి వాళ్ళను విద్యావంతులను చేయడం కోసం ప్రభుత్వ చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను. మిగిలిపోయిన అధ్యాపకుల నియామకంలో విధించిన ఆంక్షలు తొలగించామని పంచాయతీరాజ్‌కు సంబంధించిన మంత్రివర్యులు చెప్పారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మా పరంగా వున్న ప్రపోజల్స్‌ను పంపించవలసిందిగా కోరాము. ఎడ్యుకేషన్ డిపార్టు మెంట్‌లో టీచర్ల భర్తీల విషయంలో బ్యాన్ ఎత్తివేయవలసిందిగా ముఖ్యమంత్రిగారు కోరడం జరిగింది. జిల్లా విద్యాధికారి, మునిసిపాలిటీల పరిధిలో వున్న విద్యా సంస్థలలో అధ్యాపకుల ఇబ్బందులు వున్నట్లు గౌరవ సభ్యులు చెప్పారు. వెంటనే కార్యక్రమ రూపకల్పన చేస్తున్నామని మనవి చేస్తున్నాను. కాకపోతే ఈ రోజు 8 వ ఫైనాన్స్ కమీషన్‌లో ఆపరేషన్ బ్లాక్‌బోర్డు స్కీములో సుమారుగా 4 వేల 433 పాఠశాల భవనాలు నియమించి. 3 వేల 700 పాఠశాలల్లో అధ్యాపకులను నియమించి, 5, 10, కిలో మీటర్లు ముక్కుపచ్చలారని పసిపాపలు పాఠశాలలకు నడిచి వెళ్ళాలంటే చాలా ప్రమాదమైన పరిస్థితి కాబట్టి ఒక కిలోమీటర్ దూరములో విద్యాసంస్థలు వుండాలని ఓంకార్‌గారు చెప్పారు. ఈ రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా కాన్వెంట్ 250 స్కూల్స్‌కు వెళ్ళాలంటే ఒక కిలోమీటర్ కన్నా ఎక్కువ దూరం నడవకుండా మంది జనాభావున్న ప్రతి గ్రామంలో కూడా ఒక ఏకోపాధ్యాయ పాఠశాల నెలకొల్పడానికి సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది అప్లైబుల్ రిసోర్సెస్‌లో ఈ రోజు పాఠశాలలు స్థాపించి అధ్యాపకులను నియమించే కార్యక్రమానికి ఎక్కువ ప్రయారిటీ యివ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

రా॥9

పరీక్షల నిర్వహణ విషయంలో గౌరవసభ్యులు కొన్ని సలహాలను ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా 32 రోజుల్లో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ఫలితాలను ప్రకటించడం జరిగింది. కొన్ని కేంద్రాలలో కొన్ని పరిస్థితులవల్ల కొంత ఆలస్యంగా ఫలితాలను ప్రకటించడం జరిగింది. అయినా వారికి కూడా కళాశాలల్లో ప్రవేశానికి ప్రభుత్వం చర్యలు తీసుకొన్నది. అధ్యాపకుల శిక్షణ కూడా ప్రధానమైనదే. డిస్ట్రిక్టు ఇన్‌స్టిట్యూషన్స్ ట్రయినింగ్ సెంటర్స్ క్రింద కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిపి జిల్లాకు లక్షరూపాయల చొప్పున 12 జిల్లాలలో ఒక్కొక్క సెంట

రకు ఒక్కొక్క కోటి చొప్పున ఏర్పాటు చేయడం జరిగింది. మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా విద్యా బోధన జరగాలనే ఉద్దేశ్యంతో ఉపాధ్యాయులకు అందుకు అనుగుణమైన శిక్షణ ఇవ్వాలని ఈ సెంటర్ ద్వారా ఫస్ట్ ఫేజ్‌లో జిల్లాకు 1 కోటి చొప్పున 12 జిల్లాలలో రు 12 కోట్లు మంజూరు చేయడం జరిగింది. భవనాల నిర్మాణానికి, పరికరాల కొనుగోలుకు ఇతర ఖర్చులకు అది ఉపయోగించబడుతుంది ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి పిల్లలు చిన్న వయస్సులో వుంటారు కనుక వారి పట్ల ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించవలసివుంది. అందుకు ప్రైమరీ ఏడ్యుకేషన్ అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఒకే యాజమాన్యం క్రిందకు తీసుకురావాలని, భవన నిర్మాణ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం నిశ్చయించుకున్నది. అపరేషన్ బ్లాక్ బోర్డు, ఎన్. ఆర్. ఇ. పి, ఆర్. ఎల్. ఇ జి. పి. కి కేంద్రం ఇస్తున్నది కదా అని జానీగారు తెలిపారు. అందుకు రాష్ట్ర ప్రభుతవం కూడా చొరవ తీసుకుంటున్నది.

ప్రతి జిల్లాకు సంబంధించి నివేదికలు పంపవలసిందిగా డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను కోరడం జరిగింది. నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు మాట్లాడాను. యునైటెడ్ కింగ్‌డమ్ వారిని కోరడం జరిగింది. ఫస్ట్‌ఫేజ్‌లో 3 కోట్ల రూపాయలు వస్తే 66 పాఠశాలలు నిర్మాణం చేశాము. రెండవ ఫేజ్‌లో కార్యక్రమాల గురించి చెప్పగా వారు హస్తం ప్రకటించారు. రెండు నెలల లోగా 32 కోట్ల రూపాయలతో పాఠశాలల నిర్మాణ కార్యక్రమం చేపట్టబడుతుందని తెలియచేస్తున్నాను. ఒకటవ తరగతి నుండి అయిదవ తరగతి వరకూ ప్రతి పాఠశాలకు రెండు గదులు నిర్మాణం చేసి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం యు. కె. ఇచ్చే 52 కోట్ల రూపాయలలో 32 కోట్లు భవన నిర్మాణానికి, 20 కోట్లు పరికరాలు కొనటానికి శిక్షణా కార్యక్రమానికి ఖర్చు పెట్టబడుతుంది. యు. కె. ఆపరేషన్ బ్లాక్‌బోర్డు, రాష్ట్ర ఆర్థిక వనరులు వీటినన్నింటిని సమీకరించి 1990 వ సంవత్సరం వరకూ గ్రామీణ వ్యవస్థలో పాఠశాలను పటిష్టవంతం చేయాలనే కృత నిశ్చయంతో ప్రభుతవం వుందని మనవిచేస్తున్నాను. ఇక, ఇంటర్మీడియేట్ స్థాయిలో ఎడ్మిషన్స్ తేదీ పొడిగించాలని సభ్యులు కోరారు. ఈ నెల 7 వతేది వరకూ పొడిగించి ఎస్. ఎస్ ఎల్. సి. పాస్ అయిన వారికి ఇంటర్మీడియట్‌లో ప్రవేశం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని నేను ఇదివరకే

తెల్పాను. ఇంటర్‌మీడియేట్ స్థాయిలో కూడా సాగుతున్న విద్యావిధానాన్ని ఇంకా సాగించడం సమంజసం కాదు. 8, 9 తరగతులలో వృత్తి విద్య ప్రవేశపెడుతున్నప్పుడు దానిని కాలేజ్ లెవెల్‌లో కూడా కొనసాగించవలసివుంది. అందుకోసం 178 సెక్షన్స్‌తోపాటు ఈ సంవత్సరం షుమారు 400 ఒకేషనల్ ఎడ్యుకేషన్ సెంటర్స్‌ను తెరవడానికి కేంద్రం 5 కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి అనుమతి ఇచ్చింది. దానికి రు. 2 కోట్ల 30లక్షలు రాష్ట్రప్రభుత్వం కలిపి ఆ 400 సెంటర్స్‌ను ఫస్ట్‌పేజ్‌లో 154 సెక్షన్స్ మంజూరు చేయడం జరిగింది. సెకండ్‌ఫేజ్ ప్రపోజల్స్ త్వరలోనే పంపడం జరుగుతుంది. ఈ విద్యాసంవత్సరంలో 400 జూనియర్ కాలేజీలలో ఒకేషనల్ సెక్షన్స్‌ను 21 కోర్సులను ఫార్ములేట్ చేయడం జరిగింది. ఇక, జూనియర్ కాలేజీలను సహకార రంగంలో స్థాపించాలని నిర్ణయం తీసుకున్నాము. ఫస్టుపేజ్‌లో 32 కళాశాలలు మంజూరు చేశాము. ఈ విద్యాసంవత్సరంలో 50 కళాశాలలు మంజూరు చేయటానికి నిర్ణయించాము వచ్చే సంవత్సరం నుండి ముఖ్యమంత్రిగారు ఆదేశించిన ప్రకారం అన్ని మండల కేంద్రాలలోనూ స్థాపించాలనే పట్టుదలలో వున్నాము. పి. జి. వారిని సభ్యులుగా చేస్తే వారు బాగా నిర్వహించటానికి ఉపయోగంగా వుంటుందని చెప్పారు. అది ప్రభుత్వ పరిశీలనలో వుందని మనవి చేస్తున్నాను. ఇక డిగ్రీ కాలేజీలకు సంబంధించి మనకు 368 డిగ్రీ కాలేజీలు వుంటే వాటిలో 3 లక్షల మంది విద్యార్థులను చేర్చుకునే అవకాశం వుంది. విద్యాసంవత్సరం సరిగా పాటించకపోవడం వల్ల నాగార్జున యూనివర్శిటి పరిధిలో వున్న 150 మంది విద్యార్థులకు ఉస్మానియా యూనివర్శిటి పి. జి. కోర్సులలో ప్రవేశం లభించలేదని జానిగారు చెప్పారు. ఈ విషయాన్ని వైస్ ఛాన్సలర్స్ మీటింగ్‌లో స్పష్టంగా చెప్పడం జరిగింది. యూనివర్సిటీల వారు సమన్వయ కమిటీలో ఒక అవగాహన, ఒక కార్యక్రమం రూపకల్పన చేసుకోవాలని చెప్పడం జరిగింది. 18 సంవత్సరాల తర్వాత ఉస్మానియా యూనివర్శిటీలో ఈ సంవత్సరం విద్యాసంవత్సరం పాటించబడింది. మిగిలిన విశ్వవిద్యాలయాల వారు ఇక్కడ ఎంట్రెన్స్‌కు ఎటెండ్ కావడం జరిగింది డైరెక్టరు ఉన్నతవిద్యా కమీషనర్ చొరవ తీసుకొంటారు. డిగ్రీ కాలేజీలలో ఎడ్మిషన్స్‌కు రద్దీ ఎక్కువగా వుందనే ఉద్దేశ్యంతో ఉస్మానియా యూనివర్శిటీ వారు వారం రోజులు పొడిగిస్తూ పేపర్ ఎనౌన్స్‌మెంట్ ఇచ్చారు. డిగ్రీ

స్థాయిలో ప్రైవేటు యాజమాన్యం క్రింద నిర్వహించబడే కాలేజీలకు 33 కోట్లు గ్రాంటుగా ఇస్తున్నాము. కాని కొన్నిచోట్ల ప్రభుత్వ అనుమతి లేకుండా కొందరు కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ డబ్బును దుర్వినియోగ పరచడం జరుగుతోంది. ఈ మధ్యనే మహబూబ్‌నగర్‌లో ఒక ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఇది ఒక సాంప్రదాయంగా మారిపోయింది.

విద్యా సంస్థలలో ఆర్థికపరమైనటువంటి కార్యక్రమాలు సక్రమంగా చేయడానికి
రా॥ 9-20 చర్యలు తీసుకుంటున్నాము. అందుకని ఆడిటు బోర్డును స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎఫెక్టివ్ ఆడిటు సిస్టమ్‌ను పెట్టి ప్రతి నయా పైస ప్రైవేటు మేనేజ్‌మెంటులో గాని ప్రభుత్వ విద్యా సంస్థలలో గాని – సక్రమంగా యిచ్చిన గ్రాంటు వినియోగము అయ్యేదానికి - క్రమబద్ధం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. జరుగుతున్నటువంటి అక్రమాలను అంతం చేయడానికి జిల్లాలవారిగా అ పద్ధతిని విస్తరించి తనిఖీ చేసే కార్యక్రమం తీసుకున్నాము. రు. 33 కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వనరులను యిస్తున్నది. జూనియరు కళాశాలలు, డిగ్రీ కళాశాలలు సక్రమంగా ఖర్చు చేయడానికి చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఉన్నత విద్యకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వము అతి ముఖ్యమైనటువంటి విశ్వ విద్యాలయాన్ని స్థాపించడం జరిగింది. మనము సార్వత్రిక విశ్వ విద్యాలయాన్ని, మహిళా విశ్వ విద్యాలయాన్ని, తెలుగు విశ్వ విద్యాలయాన్ని స్థాపించుకోవడం జరిగింది. నూటికి 80 మంది గ్రామీణ ప్రాంతాలలో వున్నారు. వారి సామాజిక స్థితికనుగుణంగా విద్యా విధానాన్ని రూపకల్పన చేయాలనుకున్నాము. గ్రామీణ విశ్వ విద్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటున్నది. దానికి సంబంధించి అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అప్పారావు గారితో కమిటీని వేయడం జరిగింది. వారు 50 పేజీల రిపోర్టును సమర్పించారు. త్వరలోనే, రెండు నెలల్లో గ్రామీణ విశ్వ విద్యాలయాన్ని స్థాపించడం జరుగుతుంది, దానికి సంబంధించిన కార్యక్రమము చురుకుగా చేయడం జరుగుతోంది. శ్రీకాకుళం జిల్లాలో స్థలాన్ని సేకరించడం జరిగింది. గ్రామీణ వాతావరణములో చేయాలని వుద్దేశము. ఇలాంటి నాలుగు విశ్వ విద్యాలయాలను ప్రభుత్వం యీ మధ్య కాలములో స్థాపించడం జరిగింది. పోతే

ఓరియంటల్ కళాశాలలకు సంబంధించి డిగ్రీ సాయం కళాశాలలకుసంబంధించి గౌరవ సభ్యులు చెప్పారు. ఆ విషయమునకు సంబంధించి కొన్ని వాస్తవాలు చెప్పుకోవాలి.

ఈరోజు ప్రైవేటు యాజమాన్యం క్రింద 49 ఓరియంటల్ కాలేజీలు, ప్రభుత్వం క్రింద రెండు కాలేజీలు వున్న పరిస్థితి వుంది. ఉదాహరణకు మనవి చేస్తున్నాను. నాగార్జున విశ్వ విద్యాలయ పరిధిక్రింద 13 కళాశాలలు, ఆంధ్ర విశ్వ విద్యాలయం క్రింద 11, ఉస్మానియా క్రింద 14 ఎస్. వి. యూనివర్శిటీ క్రింద 7, యిట్లా సుమారు 50 ఓరియంట్ కాలేజీలు వున్నవి. ఈ ఓరియంటల్ కళాశాలల్లో 258 మంది అధ్యాపకులు పని చేస్తున్నారు. వారికి కోటి 69 లక్షల రూపాయలు జీతభత్యాల క్రింద చెల్లించడం జరుగుతోంది. ఈ మధ్యన ముగ్గురు సభ్యులు గల కమిటీని నియమిస్తే ఆ కమిటీ ప్రాథమిక స్థాయిలో విచారణ జరిపి, 24 కళాశాలల్లో 1400 మంది విద్యార్థులు వున్నారని, అందులో 1986-87 వ సంవత్సరంలో కేవలం 93 మంది పాసు అయినారని తెలిపారు సంస్కృతములో 12 మంది మాత్రమే పాసు అయినారని చెప్పారు. ఆంధ్రవిశ్వవిద్యాలయము పరిధిలో 11అనుబంధ కళాశాలల్లో అయిదు సంవత్సరాలలో ఒకేఒక డిగ్రీహోల్డరును సంపాదించుకున్నాము. ఈఅయిదు సంవత్సరాలలో ఒక్క విద్యార్థి పైన 76 వేల రూపాయలు ఖర్చు పెడుతున్న పరిస్థితి వుంది; అంటే మెడికల్, యింజనీరింగు విద్యార్థిపైన కూడ అంత ఖర్చు చేయడం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. బాల్ రెడ్డి :— అధ్యక్షా, అది వాస్తవమైన విషయం కాదు. నా నియోజకవర్గములో 85 మంది పాసు అయినారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ఆంధ్ర విశ్వ విద్యాలయము పరిధిలో వున్న కళాశాలల గురించి చెబుతున్నాను. వారు చెప్పేది ఉస్మానియా గురించి. గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలని చెబుతున్నాను. సభను పక్కదారి పట్టించ వచ్చు, వారికి ఏవైనా అనుమానాలు వుంటే క్లియరు చేస్తాను. మిగతా 10, 12 కళాశాలల గురించి రిపోర్టు రావలసి వుంది. అనేక సంవత్సరాల్లుగా తెలుగు భాష అభివృద్ధి కొరకు స్థాపించబడిన సంస్థలు. అలాంటప్పుడు ఎందుకు మూసివేస్తారనవచ్చు. వాటి గురించి రిపోర్టు వచ్చిన తరువాత కనీసం జిల్లాకు ఒక ఓరియంటల్ కాలేజీని

వుంచాలని కేబినెట్ సమావేశములో చెప్పడం జరిగింది. ఎక్కడైతే వయబులిటీ వుంటుందో, విద్యార్థులు వున్నారో దానినిబట్టి తప్పనిసరిగా జిల్లాకు ఒక ఓరియంటల్ కాలేజీ కొనసాగుతుంది, మినిమం స్ట్రెంగ్త్ కూడ లేని పరిస్థితిలో వాటిని కొనసాగించడం మంచిది కాదు - టీచర్సుకు యు జి సి. స్కేల్స్ యిస్తూ - టీచర్సు అందరిని అబ్జార్బ్ చేసుకుంటాము, వేరే కాలేజీలలో నియమించడం జరుగుతోంది. ఇక సాయంకాల కళాశాలలకు సంబంధించి - ఇవి సుమారు 27 కళాశాలలు వున్నవి. ఇంటర్మీడియట్ స్థాయిలో వున్నటువంటి సాయంకాల కళాశాలలను కొనసాగించాలని ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకున్నాము ' ఇక్కడ వున్న పరిస్థితిని ఒకసారి ఆలోచించాలి. సార్వత్రిక విశ్వవిద్యాలయం స్థాపించు కున్న తరువాత కొత్త పద్ధతిలో నూతన విద్యావిధానము చేస్తున్నాము సాయంకాల కళాశాలల్లో బి. ఎ., బి. కాం. లాంటి డిగ్రీకోర్సుల్లో డూప్లికెసి జరగకుండా సార్వత్రికవిశ్వవిద్యాలయముయొక్క అధ్యయన కేంద్రాలను - ఒక్క భీమవరం, గుంతకల్లులో తప్ప - అన్ని సాయంకాల కళాశాలలు వున్న కేంద్రాలలో స్థాపించడం జరిగింది. అవి స్థాపించిన తరువాత విద్యార్థుల సంఖ్య కూడ గణనీయంగా పెరిగింది. అన్వరూలమ్ యినిస్టిట్యూట్‌ను ఒకసారి స్టడీ చేస్తే 820 మంది విద్యార్థుల సంఖ్య 150 కి పడిపోయింది. పూర్తిగా పరిశీలించి, సమీక్షించిన తరువాత ప్రభుత్వం యీ నిర్ణయానికి రావడం జరిగింది. ఈ రోజు సార్వత్రిక విశ్వవిద్యాలయం యొక్క అధ్యయన కేంద్రాలు స్థాపించిన తరువాత చిన్న చిన్న ప్రభుత్వోద్యోగులు, మిగతా పేదవారు, హరిజనులు, గిరిజనులు చదువుకోడానికి, అదిపరికు డిగ్రీ కళాశాల్లో యిచ్చిన రాయితీలను, స్కాలర్‌షిప్‌ను యీ సార్వత్రిక విశ్వవిద్యాలయం క్రింద యిస్తూ ప్రోత్సహించడం జరుగుతోంది. అందుకని సార్వత్రిక విశ్వవిద్యాలయములో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు వస్తున్నందున, డూప్లికసి జరగకూడదని యీ నిర్ణయం తీసుకున్నాము. సుమారు 200 మంది అధ్యాపకులు వుంటారు. ఎక్కడైతే ఖాళీలు వున్నవో చూచి - దే కాలేజీల్లో రద్దీ పెరుగుతున్నది, విద్యార్థుల సంఖ్య ఎక్కువ అవుతున్నది, అందుకని ఎడిషనల్ సెక్షన్లను స్థాపించి విద్యార్థులకు ప్రవేశం కల్పించి - అధ్యాపకుల వుద్యోగాలు పోకుండా చూస్తాము, కేబినెట్ పరంగా నిర్ణయం తీసుకుంటాము. 27 కళాశాలలు వున్న కేంద్రాలకు గాను 25 కేంద్రాలలో అధ్యయన కేంద్రాలు వున్నవి. భీమవరం, గుంతకల్లు - యీ రెండు కేంద్రాలలో మాత్రం లేవు. వాటి విషయం సార్వత్రిక

విశ్వవిద్యాలయము వారితో చర్చిస్తాము. ఈ రెండు సెంటర్సులో కూడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. చివరకు ఉర్దూ భాష విషయం. ఉర్దూ పాఠశాలలను మూసి వేశారని చెప్పారు, అది వాస్తవం కాదని జానీ గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :— అక్కడ 41 మంది విద్యార్థులు వున్నారు, భవనము పాడైన పరిస్థితులలో దానిని తాడువాయికి మార్చారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— పాత భవనం పిల్లలకు ప్రమాదమని మార్చడం మంచిదే కదా. పోతే రాష్ట్రములో 2700 పాఠశాలలు వున్నవి. 624 మంది అధ్యాపకులు వున్నారు. 100 పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది, ఎస్. జి. బి. టి. వున్న వారిని నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. కర్నూలు, నిజామాబాదు, గుంటూరులలో రెసిడెన్షియల్ స్కూల్సను స్థాపించాము. కాని ఉర్దూ మీడియమ్‌కు సంబంధించినంతవరకు బోధన విషయం చూస్తే, యింత వరకు కనీస విద్యార్థులు కూడ రాలేదు. పెద్దలు ఉర్దూ సేవ్ వుద్యమము నడుపు తున్నారు. ఉరుదు పాఠశాలలు తెరిచినా కూడ కనీస విద్యార్థులు రావడం లేదు. మినిమం స్ట్రెంగ్త్ రాలేని పరిస్థితిలో సోదరుడు ఫరూక్ గారి విజ్ఞప్తి మేరకు నెల రోజుల పైము పొడిగించినప్పటికీ కనీస స్ట్రెంగ్త్ రావడం లేదని మనవి చేస్తున్నాను. అయినప్పటికీ ఉరుదు భాష విషయములో చిత్తశుద్ధితో ఆ భాషను గౌరవిస్తున్నాము, ప్రోత్సహిస్తున్నాము. పాఠశాల స్థాయిని ఉన్నత స్థాయికి పెంపొందించడానికి కార్యక్రమాలు చేయబడుతున్నవని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు అనేక సూచనలు చేశారు. కట్ మోషన్సు యిచ్చారు, ఎవరికైనా అనుమానాలు వుంటే రా॥ 9-[illegible]
క్లియరు చేస్తాను శ్రీ విజారత్ రసూల్‌ఖాన్‌గారు మాట్లాడుతూ మైనారిటీస్ ఇనిస్టి ట్యూషన్సు విషయంలో ముఖ్యమంత్రిగారు జనవరి 14 వ తేదీన చేసిన ప్రకటనకు ముఖ్యమంత్రిగారు నిలబడి ఉండాలి, రాష్ట్ర ప్రభుత్వం యొక్క విధాన నిర్ణయాలు ప్రకటించాలని అన్నారు. ముఖ్యమంత్రిగారు దీని విషయంలో ప్రకటించిన తరువాత దానినుంచి వెనుకంజ వేసే పరిస్థితి లేదు. మైనారిటీస్ ఇనిస్టిట్యూషన్సుకు సంబంధిం చిన విద్యా సంస్థలను రాజ్యాంగ పరమైన ఆర్టికల్ 31 క్రింద ఉన్న హక్కుల పరిధిలో వాటిని గౌరవిస్తుంది. మైనారిటీస్ యొక్క విద్యా సంస్థలకు రూల్సు,

రెగ్యులేషన్సు ఫ్రేం చేయాలి. లా సెక్రటరీకి పంపిచాము 10 రోజుల లోపల పూర్తిగా డిస్కస్‌చేసి రూల్సు అమెండుచేసి ముఖ్యమంత్రిగారు ప్రకటించిన రాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటుంది, గౌరవిస్తుంది. ముఖ్యమంత్రిగారు ప్రకటించిన దానికి విద్యాశాఖ వెనుకకు పోదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి .— అధ్యక్షా, నా నియోజక వర్గంలోని జూనికాలేజీ ఫంక్షనుకు మంత్రిగారు వచ్చినప్పుడు అక్కడ బిల్డింగు కట్టిస్తాము, రంగారెడ్డి జిల్లాలో ఒక్కడిగ్రీ కాలేజి ఇప్పిస్తామని, అది హయాతెనగర్‌లో పెట్టిస్తామని వారు వాగ్దానం చేసారు. వారు ఎప్పుడు వాగ్దానం చేసినా నిలబెట్టుకుంటారని అనుకున్నాము. కాని అది ఇంతవరకు మెటీరియలైజు కాలేదు. ఈ సంవత్సరం డిగ్రీ కాలేజి ఇస్తామని ఒక్క మాట ఈ అసెంబ్లీలో చెబుతారా ?

టెక్స్టు బుక్ ప్రెస్‌లో అవకతవకలు జరుగుతున్నాయని చెప్పడం జరిగింది. వాటి గురించి ఏమీ పట్టించుకోలేదు యూనివర్శిటీలో కాని మిగిలినచోట్ల కాని కొన్ని డిపార్టుమెంట్సులో విద్యార్థులు లేనందువల్ల వారు పోయి పిల్లలకు ఉల్టాగా డబ్బు ఇచ్చి వారి సంతాకాలు తీసుకొనివచ్చి అప్లికేషన్సు పెట్టుకొని వారి ఉద్యోగాలు ఊడిపోకుండా చూసుకొంటున్నారు. అటువంటివారిని మీరు ఏమి చేయదలచుకున్నారు ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి .— టెక్స్టు బుక్ ప్రెస్‌లోని అవకతవకల విషయంలో మొన్ననే ఎడ్యుకేషను సెక్రటరీ అందరం కలిసి సమీక్షించాము. ఏ స్థాయిలో అక్రమాలు జరిగినా, ఏ స్థాయిలో అధికారులు ఉన్నా సహించేది లేదు. పాఠ్య పుస్తకాలలో జరుగుతున్న అవకతవకలమీద ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది హయత్‌నగర్‌లో డిగ్రీ కాలేజి అన్నారు. దాని విషయంలో పరిశీలించడం జరుగుతుందని చెప్పాము కాని రాష్ట్ర ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవాలి. ఈ సందర్భంలో హామీ ఇవ్వను కాని భవిష్యత్తులో విద్యాసంస్థలను ఇస్తే హయత్‌నగర్‌లో తప్పకుండా ప్రయత్నం చేస్తాము. అక్కడ జూనియర్ కాలేజీ బిల్డింగు గురించి అన్నారు. ఆ రోజున కండిషను పెట్టాము. మీరు స్థల సేకరణ చేస్తే వసరులు ప్రభుత్వ పరంగా

ఇస్తామని చెప్పాము. స్థలసేకరణ జరుగలేదు. స్థలసేకరణ రిక్విజిషను ఇస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు :— ఎలిమెంటరీ స్కూల్సులో కాని పంచాయతీ రాజ్ హైస్కూలుసులో కాని డిగ్రీ కాలేజీలో కాని - ఎక్కడైనాసరే లోటులేకుండా స్టాఫ్‌ను ఇస్తారా ? విద్యార్థులు చదువుకోకపోతే వారి ఖర్మ. టీచరు లేనందువల్ల ఏ విద్యార్థి ఎఫెక్టు అయినా ఒక క్రయిమ్ క్రింద భావిస్తే తప్ప మీరు సరైన నిర్ణయానికి ఇప్పుడు రాలేరు, తరువాత పోషించుకోలేరు. స్టాఫ్‌ను ఇస్తామనే హామీని ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— కళాశాల స్థాయిలో కొన్ని కళాశాలలలో అధ్యాపకులు నియామకం చేయవలసిన విషయం వాస్తవం. ఈమధ్య డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషనుకు సంబంధించి ఈ సర్వే కార్యక్రమం చేసారు. అసలు పని గంటలు, అధ్యాపకుల పని తీరు పరిశీలించారు. ప్రభుత్వ కళాశాలలలో 360 మంది లెక్చరర్సు పోస్టులు పని లేకుండా ఉన్న పరిస్థితి తేలింది. ప్రయివేటు డిగ్రీకాలేజీలలో సుమారు 300 పోస్టులు, జూనియర్ కాలేజీలలో 42 పోస్టులు తేలింది. ముందుగా ఉన్నటువంటి అధ్యాపకులకు ఏ మాత్రం పని ఉందని సమీక్షించడం జరిగింది. ఈ విధంగా చేయడంవల్ల 340 మంది అధ్యాపకులకు, 640 మంది అధ్యాపకులకు ఈ రోజున సర్‌ప్లస్ పోస్టులు ఉన్నాయని తేలింది. ఈ పోస్టులన్నింటిని ఖాళీగా ఉన్న చోటకు బదిలీ చేయాలని నిర్ణయించాము. కాలేజి సర్వీసు కమీషనువారు పరీక్ష నిర్వహించారు. దురదృష్టవశాత్తు ఒక మెంబరు చనిపోవడంవల్ల ఇంకొక మెంబరును వేయవలసి ఉంది. ఆ మెంబరును వేసిన వెంటనే మిగిలిన కాలేజీలన్నింటికి చర్యలు తీసుకుంటాము. అలాగే జూనియర్ కాలేజీలలో కూడా అధ్యాపకులు లేని కొరతను అతి త్వరలో తీరుస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు: — అతిత్వరలో అంటే ఎన్ని రోజులలో ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి .— సుమారు 3 మాసాలలో అన్ని కాలేజీలలో అధ్యాపకులను ఏర్పాటు చేస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— ప్రతి జిల్లాకు పి. జి. కేంద్రం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినదానిలో భాగంగా గత సంవత్సరం ఖమ్మంలో పి. జి కేంద్రాన్ని ప్రారంభిస్తామని మంత్రిగారు ప్రకటించారు. విద్యాశాఖా మంత్రిగారు ఖమ్మం వచ్చినప్పుడు వారితోబాటు నేను కూడా వెళ్లాను. విద్యార్థుల ఆందోళన గ్రహించి పి.జి.సెంటరును ఈసంవత్సరం స్థాపిస్తామని, ఈసంవత్సరం నుంచే ప్రారంభి స్తామని, చెప్పారు. కాకతీయ యూనివర్శిటీ వైస్ ఛాన్సలరు వచ్చి విద్యార్థులముందు ప్రకటించారు. ఈనాటికీ దాని అతీగతీ ఏమైందో తెలియదు. ధర్నాలు జరుగుతు న్నాయి, బంద్ జరుగబోతున్నది. రాస్తారోకో అయిపోయింది. ఇప్పుడు విద్యా సంవత్సరం ప్రారంభమై చాలా రోజులైంది. ఖమ్మం జిల్లాలో కొన్ని వేలమంది విద్యార్థులు ఉన్నారు వారి ఆందోళనను గమనంలోకి తీసుకొని దానిని ఖమ్మంలో ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పండి. 20 వేల మంది టీచరుపోస్టులు ఖాళీగా ఉన్నాయి ఈ పోస్టులను వెంటనే భర్తీ చేస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి : — గడచిన సంవత్సరమే విద్యా సంవత్సరము నిర్వ హించాలని ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆర్థిక శాఖకు సిఫా
11-9-40 రసు చేసి పంపడం జరిగింది. క్రితము సంవత్సరం ఫండ్సు లేక శాంక్షను చేయలేదు. ఈ సంవత్సరము ఎకడమిక్ ఇయరు స్టార్టు చేస్తాము. వారము పది రోజులలో పైనాన్స్ డిపార్టుమెంటు నుంచి క్లియరెన్సు వస్తుంది. 10, 15 రోజులలో క్లియ రెన్సు యిస్తామని ఫయినాన్స్ డిపార్టుమెంటు వారు చెప్పినారు. మేము క్లియరెన్సు తొందరగా తెప్పిస్తున్నాము. ఈ ఎకడమిక్ ఇయరు నుంచి తప్పకుండా వచ్చేటట్లు చూస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇప్పుడు నాకు ఒక క్లారిఫికేషను కావాలి. ప్రయివేటు స్కూల్సుకు ప్రయివేటు కాలేజీలకు గవర్నమెంటు ఫుల్ ఎయిడ్ యిస్తున్నారు. ఆ ఎయిడ్ దురివినియోగము అవుతున్నది. ఏవైతే గవర్నమెంటు స్కూల్సు ఉన్నాయో వాటికి మెయిన్‌టెనెన్స్ కోసము ఒక పైసా కూడా యివ్వడం లేదు. మెయిన్‌టెనెన్సు కోసము వారికి డబ్బు యివ్వకపోవడం వలన సున్నము కూడా వేయించలేని గతి ఆ బిల్డింగ్సుకు ఏర్పడుతున్నది. ప్రయివేటు కాలేజీలకు, ప్రయివేటు స్కూల్సుకు ఫుల్

గ్రాంటు టీచింగుకు నాన్‌టీచింగుకు యిస్తున్నారు. కాబట్టి వాటిని గవర్నమెంటే తీసుకుని ఎందుకు నడపకూడదు ? అటువంటి ప్రతిపాదన ఏదైనా గవర్నమెంటు దగ్గర ఉందా ? మంత్రిగారు యిందాక సమాధానం చెబుతూ ఉరుదు భాషను ఎంకరేజ్ చేసినప్పుడు మూడు రెసిడెన్షియల్ పాఠశాలలు, 100 స్కూల్సు పెట్టినా సరిఅయిన సంఖ్య రావడం లేదు ; ఎప్లికేషన్సు రిసీవ్ కాలేదు అని వారి సమాధానంలో చెప్పారు. నా ఇన్ఫర్మేషను ప్రకారం 20 పర్సంటు కూడా రావడం లేదు. ఉరుదు భాష గురించి గవర్నమెంటు జీ. ఓ. లు యివ్వండి. అందుకు అభ్యంతరం లేదు. ఉరుదును ఆరవ తరగతి నుంచి ప్రవేశ పెట్టారు. పూర్వము ఉన్నటువంటి హిందీ ఆరవ తరగతి నుంచి ఉండేది దానిని 8 వ తరగతి నుంచి పెట్టారు హిందీ నేషనల్ లాంగ్వేజ్ దృష్ట్యా తిరిగి దానిని 6 వ తరగతి నుంచి ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వము దగ్గర ఆలోచన ఏమైనా ఉందా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ప్రభుత్వం నిర్వహించే పాఠశాలల భవనాలకు కంటింజెన్సీ ఫండు నుంచి డబ్బు యివ్వడం లేదు అన్నారు. కొంత యివ్వని మాట నిజమే. దానిని కొంచెము ఎఫెక్టివ్‌గా చేయాలి. మేము ఈ మధ్యన బిల్డింగు గురించి అయిదు రూపాయలు వసూలు చేయమని చెప్పడం జరిగింది. యజమానులు ప్రభుత్వంతో సహకరించే వారు ఉన్నట్లయితే అటువంటి స్కూల్సును తీసుకుంటున్నాము. కొంతమంది యజమానులు యివ్వడానికి యిష్టము లేక కోర్టులకు పోయి ప్రతిఘటిస్తున్నారు. సిటీలో మూడు స్కూల్సు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి టేక్ ఓవరు చేయడం జరిగింది. హిందీ గురించి పరిశీలిస్తాము.

శ్రీ ఆర్. చంగారెడ్డి (నగరి) :— విద్యాశాఖామాత్యులు అనర్గళంగా వాళ్ళ అన్న కన్నా బాగా ఉపన్యాసము యిచ్చారు. గడచిన మాసము మా జిల్లాకు మా జిల్లా మంత్రిగారు ముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గానికి వచ్చి డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు మేము అంతా కలసి వెళ్ళి ఫర్నిచరు. లేబరేటరీ కనుక ఏర్పాటు చేస్తే మేము 60 వేల రూపాయలు యిస్తామన్నాము. దానికి సమాధానం రాలేదు. అక్కడ ఫెసిలిటీస్ లేక పిల్లలు వెళ్ళడం లేదు. ఊరికి అరకిలోమీటరు దూరములో ఉంది. ఆ కాలేజికి లేబరేటరీ, ఫర్నిచరు ఏర్పాటు

చేస్తారా ? కార్వేటి నగరంలో ముద్దుకృష్ణమనాయుడు గారు హైస్కూలు ఉంచే దానిని జూనియరు కళాశాల చేసారు. ఎలక్షను ప్రచారం చేస్తూ కలకడ, పాపా రాయుడుపేట, పదిరికుప్పంలలో జూనియరు కళాశాలలు తెరుస్తామని చెప్పడం జరి గింది. మీరు యిచ్చిన మాటను నిలబెట్టుకోండి. పదిరికుప్పంలో హైస్కూలు ఉంది. హరిజనులకు మాత్రమే ఆ హైస్కూలు ఉంది. యస్. సి. కార్పోరేషను వారు డబ్బు యిచ్చి ఆ హైస్కూలును ఏర్పాటు చేశారు. అక్కడ టీచర్సును తీసి వేసారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ వారికి యిచ్చి టీచర్సును వేసి ఆ స్కూలు సక్ర మంగా నడిచేటట్లు చూడండి. పోటీగా యింకో స్కూలు అప్పట్లో ఏర్పాటు చేశారు. డి. యం. పురంలో ఎలిమెంటరీ స్కూలు ఉంది. దానిలో పిల్లలే లేరు. దానిని హైస్కూలు చేశారు. అక్కడ దానికి బిల్డింగు ఏర్పాటు చేసే ఏర్పాటు చేస్తారా ?

9.50 శ్రీ పి. ఇంద్రారెడ్డి :— చెంగారెడ్డి గారి నియోజకవర్గములో ముఖ్యమంత్రి గారు నూతనంగా డిగ్రీ కాలేజికి ప్రారంభోత్సవం చేశారు. ఆ రోజు వారు స్థానిక శాసన సభ్యులుగా వున్నారు. ఈ మధ్య అది నా దృష్టికి తీసుకొని రావడం జరి గింది. వెంటనే అక్కడున్న ప్రిన్సిపాల్‌ను పిలిచి లాబొరేటరికి సంబంధించిన ఫర్ని చర్ మొత్తం ప్రపోజన్స్‌ను ప్రభుత్వానికి పంపమని చెప్పాము. అది ప్రభుత్వానికి రాగానే, రాష్ట్ర ప్రభుత్వము ఫర్నిచర్ మంజూరు చేయడం జరుగుతుంది. కార్వేటి నగర్ డిగ్రీ కాలేజీకి సంబంధించిన విషయాలు ముఖ్యమంత్రి గారికి తెలపడం జరి గింది. అది పరిశీలనలో వుంది. పదిరి కుప్పం — అది హరిజనులకు సంబంధిం చిన విషయం. అక్కడ ఎస్. సి. కార్పొరేషన్ వారితో, డి. ఇ. ఒ తో నేను అంతకు ముందే మాట్లాడడం జరిగింది. డి. ఇ. ఒ. చర్యలు తీసుకోవడం జరుగు తుంది. ఇది హరిజనులకు సంబంధించిన వ్యవస్థ కాబట్టి, ప్రభుత్వం ప్రత్యేకంగా బాధ్యత తీసుకొని అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది. హైస్కూలుగా అప్‌గ్రేడ్ చేసే విషయంలో ఈమధ్య కాలములో కాబినెట్ పరంగా చర్యలు తీసుకోవ డం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్.చెంగారెడ్డి :— అక్కడ ఎలిమెంటరీ స్కూలును 5 మంది విద్యార్థులతో ఒక టీచరుతో హైస్కూలును చేశారు. అక్కడ టీచర్సును పెంచి,

పిల్లలు ఎక్కువగా వచ్చేలా చేయాలని కోరుతున్నాను. అన్ని సదుపాయాలు కలుగ జేయాలి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— స్పెసిఫిక్ కేసు వుంటే, ఆ డిటెయిల్స్ నాకు ఇస్తే చర్యలు తీసుకొంటాను.

శ్రీ ఎం. రామకృష్ణరావు (ఖమ్మం) :— ఇప్పుడే మంత్రిగారు ఎయిడెడ్ స్కూలును గురించి మానేజిమెంట్ గనుక ఒప్పుకొని, వారి కండిషన్స్‌ను ఫుల్‌ఫిల్ చేస్తే ప్రభుత్వం స్వాధీనం చేసుకోడానికి అభ్యంతరం వుండదని అన్నారు ఖమ్మంలో ఆంధ్ర బాలికా జూనియర్ కాలేజీ వుంది అక్కడ మానేజిమెంట్ వారు అన్ని కండిషన్స్‌ను ఫుల్‌ఫిల్ చేశారు. అయినా గానీ ప్రభుత్వము స్వాధీనం చేసుకోడానికి ఆలస్యం చేస్తున్నది. దాన్ని త్వరలో స్వాధీనం చేసుకొంటారా ? ఖమ్మంలో నయాబజార్ డిగ్రీ కాలేజి వుంది, ఆ కాలేజీలో టెంపోరరీ లెక్చరర్లను ఎపాయింట్ చేసుకోవచ్చని అన్నారు అక్కడ పోస్టులుంటే దానిలో ఎపాయింట్ చేసుకోవచ్చు. అక్కడ పోస్టులు లేవు. ప్రిన్సిపాల్ లేడు. లెక్చరర్స్ లేరు. 7 సెక్షన్స్‌కు 6 లెక్చరర్స్ వున్నారు. హిందీ, ఇంగ్లీషు, మ్యాథ్స్, లెక్చరర్స్ లేరు. అటువంటి కాలేజీకి పార్టుటైం లెక్చరర్స్‌ను ఎపాయింట్ చేసుకోడానికి ఆర్డర్సు ఇస్యూ చేస్తారా ?

తెలుగు పండిట్స్ 1984 నుండి రు. 395 ల జీతంతో పని చేస్తున్నారు. తెలుగు కోసము మనం ఎంతగానో జాతీయం చేయాలని అంటున్నాము కానీ ఇంకా తెలుగు పండిట్స్‌ను పర్మనెంట్ చేయలేదు. వాళ్ళకు జీతం ఎక్కువ చేసి, విముక్తి కలుగజేస్తారా ?

శ్రీ పి ఇంద్రారెడ్డి :— ఖమ్మం గురించి నరేంద్ర గారు అడిగిన దానికి నేను చెప్పాను. ఎక్కడయితే రాష్ట్ర ప్రభుత్వము 90 శాతం వరకు గ్రాంటును యిచ్చిందో ఆ విద్యా సంస్థల యాజమాన్యము ముందుకు వస్తే ప్రభుత్వము తీసుకోడానికి అభ్యంతరం వుండదని అన్నాము. నాకు తెలిసినంతవరకు ఈ ఆంధ్ర బాలికా జూనియర్ కాలేజి, ఇది అన్‌ఎయిడెడ్ విద్యా సంస్థ. కాబట్టి ప్రభుత్వ పరంగా తీసుకోడానికి యిబ్బంది వుంటుంది నయాబజార్ కాలేజిలో ప్రిన్సిపాల్ సిబ్బంది

లేరని అన్నారు. వెంటనే చర్యలు తీసుకొంటాము. తెలుగు పండిట్స్ గురించి వారు 1984 నుండి రు. 395 వరకు 2681 భాషా పండితులను — తమిళం, మరాఠీ, తెలుగు పండితులను నియమించడం జరిగింది. వారందరికి కొత్తగా వస్తున్న 10 శాతం భాషా పండిట్ పోస్టులమ పర్మనెంట్ చేయడం జరుగుతుంది. 1990 నాటికి అందరికి పర్మనెంట్ చేస్తాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్‌గిర్) :— గత సంవత్సరం నల్గొండ జిల్లాలో రెండు జూనియర్ కాలేజీలను ప్రభుత్వము మంజూరు చేస్తూ, జి. ఒ. ఇస్యూ చేశారు. కానీ ఇప్పటివరకు ఎలాటి పోస్టులను కాని లెక్చరర్స్‌ను గాని పంపలేదు. రెండవది, నడిగూడెం - పేరెడిదిన్నె లెక్చరర్లను ఎప్పటిలోగా ఇస్తారు ? మంత్రిగారు గత సంవత్సరం నల్గొండ జిల్లాకు వచ్చిన సందర్భంలో వారంతట వారే భువనగిరి జూనియర్ కాలేజి మంజూరు చేస్తున్నామని పేపరు ప్రకటన చేశారు. అయితే, ఈరోజు వరకు ఇవ్వలేదు. నా నియోజక వర్గము వారంతా ఏమంటున్నారంటే, మంత్రిగారు ఇస్తున్నారు కానీ, ఎం. ఎల్. ఎ తీసుకొని రావడం లేదనే పరిస్థితులు వచ్చాయి. ఆ బాలికల జూనియర్ కాలేజీని ఈ సంవత్సరం మంజూరు చేస్తారా ? మూడవది, పంచాయతీ రాజ్ డిపార్టుమెంటులో ప్రయిమరీ అప్పర్ ప్రయిమరీ పాఠశాలల్లో పని చేసే స్పెషల్ టీచర్స్ విషయంలో పంచాయతీరాజ్ మినిష్టరు గారు ఏమన్నారంటే అది ఎడ్యుకేషన్ మంత్రి గారికి సంబంధించిన సమస్య అని అన్నారు. గత సంవత్సరం నుండి ఒక్కొక్క జిల్లాలో 500—600 స్పెషల్ టీచర్ పోస్టులు ఖాళీగా వుంటే సరిఅయిన విద్యా బోధన చేయలేని సందర్భంలో, ఖచ్చితంగా 20 వేల పోస్టులున్నాయా ? ఎన్ని వున్నాయి ? ఎప్పటిలోగా ? నెలలోనా, రెండు నెలల్లోనా ? వాటిని భర్తీ చేస్తామని వాగ్దానము చేస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— జూనియర్ కాలేజీకి సంబంధించిన విషయంలో వారు ప్రశ్న వేసినప్పుడు, ముఖ్యమంత్రి గారు సభా ముఖంగా ఏదో హామీ యిచ్చారు. కానీ ఈ మధ్యలో దేవరకొండ, భువనగిరి - దేవరకొండ పూర్తిగా వెనుకబడిన ప్రాంతమని కొత్తగా జూనియర్ కాలేజీని ఆ ప్రాంతానికి యివ్వడం జరిగింది. భువనగిరి బాలికల జూనియర్ కాలేజి విషయంతో ముఖ్యమంత్రి గారు హామీ యిచ్చిన

విషయంలో వచ్చే సంవత్సరం నుండి యివ్వడం జరుగుతుంది. స్పెషల్ టీచర్స్ గురించి అనేక సందర్భాలలో నేను చెప్పాను.

( ఇంటరప్షన్)

టీచర్స్ నియామకం విషయంలో చర్యలు తీసుకొంటున్నాము. బ్యాన్ లిఫ్టు చేసేది వుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— జీ. ఓ కాపీ యిచ్చారు. ఇప్పటివరకు రెండు కాలేజీలలో గత సంవత్సరం నుండి టీచర్సు లేరు. సంవత్సరంలోనా, రెండు సంవత్సరములలోనా ? ఎప్పుడు భర్తీ చేస్తారు ?

( ఇంటరప్షన్ )

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ఈనాడు గౌరవ సభ్యులు అందరూ అనేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. అన్నిటిని నేను నోట్ చేసుకొన్నాను.

( ఇంటరప్షన్ )

స్పెషల్ టీచర్స్ నియమకానికి సంబంధించి మాధవరెడ్డి గారు స్పష్టంగా ప్రకటించాలని అన్నారు. ఆరు నెలల క్రితం విద్యాశాఖ పరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్రములో సుమారుగా 21,350 మంది ఉపాధ్యాయులను ప్రత్యేకంగా నియమించడం జరిగింది. 4-5 సంవత్సరాల నుండి తెలుగు పండిట్స్ రు. 395 లతో కాలం గడుపుతున్నారని అంటున్నారు. వారికి ఇప్పటికి 9 వేలకు పైన పర్మనెంట్ క్రింద ఉద్యోగాలు యివ్వడం జరిగింది. మిగిలిన వారిని కూడా 10 వేల మందిని పర్మనెంట్ చేయాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశము. అందువల్ల బ్యాన్ పెట్టడం జరిగింది. ఎందుకంటే చాలా ఆర్థిక యిబ్బందులను వాళ్ళు ఎదుర్కొంటున్నారు. కొత్తగా వచ్చిన ప్రతి పర్మనెంట్ పోస్టును స్పెషల్ టీచర్స్‌కు యివ్వాలని ప్రభుత్వము యొక్క ఉద్దేశము. కాకపోతే, ఎక్కడయితే 9 వేలు స్పెషల్ టీచర్ పోస్టులు పర్మనెంట్ చేయగా ఇంకా ఖాళీగా స్పెషల్ టీచర్స్ వున్నారో, అక్కడ భర్తీ చేయాలని ప్రభుత్వము యొక్క అభిప్రాయం.

బ్యాన్ త్వరలో లిస్టు చేయడం జరుగుతుంది. జిల్లాలవారీగా 1986_87, 1987_88లో ఎక్కడయితే స్పెషల్ టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూలు జరిగాయో, అక్కడ నుంచి సమాచారాన్ని తెప్పించి భర్తీ చేయడం జరుగుతుంది

( ఇంటర్ షన్ )

10_00 శ్రీ టి. సీతారాం (ఆమదాలవలస) :— అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో రూరల్ యూనివర్సిటీని శాంక్షన్ చేశారు. అయితే దానిని తిరిగి మార్చే ప్రతిపాదన వుందని మాకు తెలిసింది. అలాంటి ప్రతిపాదన ఉందా ? మేము సైట్‌ను కూడా సర్వేచేసి, కావలసిన అన్ని ఎమినిటీస్ ప్రొవైడ్ చేయడం జరిగింది, ఇక శ్రీకాకుళం జిల్లాలో లింగ్విస్టిక్ మైనారిటీగా వున్న ఒరియా టీచర్స్ పోస్టులను ఫిలప్ చేయాలి ప్రభుత్వంలో ఆ ప్రతిపాదన ఉందా ? ఇక పార్టుటైం లెక్చరర్ పోస్టులను ఇప్పట్లో ఫిలప్ చేయకూడదని ప్రభుత్వ కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు డైరక్షన్స్ వెళ్లాయా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— మొదటి ప్రశ్నకు సమాధానం అలాంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు - అంటే గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని మార్చే ఆలోచన లేదు. ఇక ఒరియా టీచర్స్‌కు సంబంధించిన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అధ్యాపకులను అంచెలవారీగా నియమించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. బి చౌహాన్ (దేవరకొండ) :— అధ్యక్షా, నేను నిన్న డిమాండ్ పై మాట్లాడినప్పుడు వివిధ మేనేజమెంట్ల క్రింద వున్న స్కూల్స్ అన్నింటిని ఒకే మేనేజ్‌మెంట్ క్రిందికి తేవాలంటే మంత్రిగారు ఆలోచిస్తామన్నారు. అందుకు సంతోషిస్తున్నాను. ఇంకో ముఖ్యమైన విషయం. విద్యార్థులు ఇంటర్మీడియట్‌లోగానీ, డిగ్రీలోగానీ చేరాలంటే పది కాలేజిలలో అప్లయి చేయవలసివస్తోంది. అలాకాకుండా ఇంజనీరింగ్, మెడికల్ కోర్సులలో విద్యార్థులను చేర్చుకొనడానికి కేంద్రీకృత అడ్మిషన్ విధానంఅనుసరిస్తున్న మాదిరిగానే ఇక్కడకూడా కేంద్రీకృత అడ్మిషన్ విధానం ప్రవేశపెట్టాలని అడిగితే దానిగురించి సమాధానం చెప్పలేదు. ఇక దేవరకొండలోని కళాశాలలో 5 సంవత్సరాలనుంచి ఎడిషనల్ సెక్షన్స్ నడుపుకొంటున్నాము. మూడు

సంవత్సరాలైతే ప్రభుత్వం శాంక్షన్ చేయాలి. మంత్రిగారు పోయిన నెల 15 వ తేదీన బహిరంగ సభలో ఆ విషయమై చెప్పారు. దానిగురించి చెప్పాలి. ఇక కావలిలోని జవహర్ భారతి అనే డిగ్రీ కళాశాలలో రెండేళ్ళనుంచి బి ఎ కోర్సులో ఎడిషనల్ సెక్షన్స్ నడుపుకొంటున్నారు మూడవ సంవత్సరం శాంక్షన్ ఇవ్వాలి. ఇకపోతే ప్రభుత్వం టేకోవర్ చేసిన ఒక కళాశాలలో హిందీ లెక్చరర్‌గా పనిచేస్తూ శాసన సభకు ఎన్నికయి, మంత్రి అయినారు. వారు 5 సంవత్సరాల లీవ్ కోసం డి హెచ్. ఇ కి పెడితే అది లా డిపార్టుమెంట్‌లో రిజెక్టు అయింది. ఈనాడు ఆ ఫయిలు సంబంధిత మంత్రిగారి దగ్గర ఉందో, అభ్యర్థి దగ్గర వుందో తెలియదు. దానిమీద క్లారిఫికేషన్ ఇవ్వాలి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— చౌహాన్‌గారి నియోజక వర్గంలో బాలికల జూనియర్ కళాశాల ఇచ్చారు, అందుకు వారు ప్రభుత్వానికి కృతజ్ఞత చెప్పాలి.

శ్రీ యం. బి. చౌహాన్ :— అక్కడ బహిరంగ సభలో వేదిక మీద చెప్పాను, ఇక్కడ కూడా చెప్పాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— అక్కడ బాయిస్ జూనియర్ కళాశాలలో మాత్రం 5 సంవత్సరాలనుంచి సి ఇ. సి. సెక్షన్ నడుపుకొంటున్నారు. దానిగురించి డి. హెచ్. ఇ. వద్దకు ప్రపోజల్ వచ్చి వుంది. తప్పకుండా ఇస్తాము. అది ట్రయిబల్ ఏరియా, లంబాడీలు ఉన్నారు. ఇక మూడవ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొంటుంది ఇక మంత్రిగారి విషయం చెప్పారు అది మంత్రివర్యుల విషయం కాబట్టి ముఖ్యమంత్రి గారు ప్రకటన చేస్తే బాగుంటుంది లేక గౌరవ సభ్యులకు అభ్యంతరం లేకపోతే ఆ మంత్రిగారే ప్రకటన చేస్తే బాగుంటుంది.

సమాచార శాఖ ఉప మంత్రి (శ్రీ డి. వీరభద్రరావు) :— అధ్యక్షా, నాపై గౌరవ సభ్యులు ఆరోపణ చేశారు కాబట్టి దానిపై వివరణ ఇవ్వవలసిన బాధ్యత నాపై ఉంది, అందుకు తమ అనుమతి కోరుతున్నాను. నేను 14 సంవత్సరాలు ఎ. ఎం. ఎల్. కళాశాలలో లెక్చరర్‌గా పని చేసి ఎన్. టి. రామారావుగారి ఆశయాలకు ఆకర్షితుణ్ణయి రాజకీయాల్లోకి ప్రవేశించడం జరిగింది. 1985 లో జరిగిన ఎన్ని

కలలో నాకు సీటు రాగానే ప్రభుత్వరూల్స్ ప్రకారం అక్కడ నాకు లీన్‌కు ఎలిజి.బిటీ వుంది కాబట్టి లీన్ పెట్టడం జరిగింది. జి. ఏ. డి. (ఎలక్షన్స్) సర్క్యులర్ నెం. 11, మెమో నెం. 1110 / ఎలక్షన్స్ - డి / 84-2, డేటెడ్ 1984 లోని సెక్షన్ 2 (సి) ప్రకారం

"The employees of aided institutions and statutory bodies who are not government servants on deputation or on foreign service are ll holders of office of profit and their nominations cannot be rejected on the ground of holding their off ce although their conduct rules and departmental orders may prohibit them from contesting these elections."

చాలా స్పష్టంగా ఎలక్షన్ రూల్స్‌లో తెలియపరచబడి ది. 1984 లో లేటెస్టుగా ఇచ్చిన ఈ ఆర్డరు ప్రకారం నాకు ఎలిజిబిలిటీ వుంది. అంతేకాకుండా గతంలో ఇలాంటి ప్రిసిడెంట్స్ ఉన్నాయి. గతంలో శాసన మండలిలో మూడు టర్మ్స్‌పాటు సభ్యుడిగా వున్న డి ఎస్. సుబ్రహ్మణ్యంగారు టర్మ్ అయిపోయాక తమ తాలూకు కళాశాలలో పనిచేయడం జరిగింది. అట్లాగే మాణిక్యరావుగారు 2 టర్మ్స్ వున్న తరువాత కావలి కాలేజీకి వెళ్ళి ఉద్యోగంలో చేరడం జరిగింది. మాధవరావుగారు కూడా శాసన మండలిలో ఒక టర్మ్ పాటు సభ్యుడిగా వుండి కావలి కళాశాలకు వెళ్ళిపోయారు ఇక మచిలీపట్నంలో ఎయిడెడ్ కళాశాలలో పనిచేసే కొల్లూరి కోటేశ్వరరావుగారు 3 టర్మ్స్ శాసన మండలి సభ్యుడిగా వుండి తరువాత కళాశాలలో పని చేయడం జరుగుతోంది.

శ్రీ యం. చౌహాన్ :— వారు ఉపాధ్యాయ నియోజక వర్గాలవారు.

శ్రీ డి. వీరభద్రరావు :— ఇక గిరిధరరావు ఒక టర్మ్ చేశాక గుంటూరులో
1110-10 పనిలో చేరారు, అక్కడ పని చేస్తున్నారు. అట్లాగే కూర్మాచార్యులగారు రెండు టర్మ్స్ చేశాక తిరిగి డ్యూటీలో చేరారు. కాబట్టి ఇది రూల్స్‌కు వ్యతిరేకంగా చేస్తున్నది కాదు. అందుచేత నేను లీన్ తీసుకోవడం అనేది రూల్సుకు వ్యతిరేకంగా చేస్తున్నది కాదు. పైగా యిది ప్రయివేటు ఇనిస్టిట్యూషన్ కాబట్టి మేనేజిమెంటుకు దానిమీద పూర్తిగా హక్కు ఉన్నందువల్ల మేనేజిమెంటు వారు నాకు లీను మంజూరు

చేయడం జరిగింది. అంతేకాకుండా లీస్ అండ్ లీవ్ ఆన్ లాస్ ఆఫ్ పే లో ఉంచ డం జరుగుతున్నది. గతములో కూడా యీ విషయంలో ఒక కంప్లెయింట్ పస్తే హైకోర్టువరకూ పెడితే దానిమీద హైకోర్టువారు తీర్పుచెప్పడం జరిగింది. వారు ఏమన్నారంటే మేనేజిమెంట్లకు యిష్టము అయిన పక్షములో ఎవరూ కూడా అందులో ఇంటర్‌ఫియర్ కావలసిన అవసరం లేదని చెప్పడం జరిగింది. దీనిమీద గవర్న మెంటు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మెమో నెం. 4148/2/78-8 తేది 20-1 82 ప్రకారంగా యిచ్చింది ఏమిటంటే

"The High Court of Andhra Pradesh in its judgement held that impugned G O cannot prevent the petitioner from contesting the elections to the Legislative Council and that the effect of the G O with reference to interest relationship between the management and teacher is left open "

ఇది ప్రయివేటు ఇనిస్టిట్యూషన్ కాబట్టి దీనిలో ప్రభుత్వం వారికి ఏమీ ప్రమేయంలేదు.

శ్రీ డి. నారాయణరావు (పాతపట్నం) :-- రాయలసీమలో 3 కోస్తా ఆంధ్రలో కృష్ణా జిల్లాకు 2 జూనియర్ కళాశాలలు యిచ్చినట్లు మంత్రిగారు చెప్పారు. ఉత్తర ఆంధ్రకు ఒక జూనియర్ కాలేజీ కూడా యివ్వలేదు. గత సంవత్సరం శ్రీకాకుళం జిల్లా పరిషత్తు మీటింగులో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు గిరిజన మండలాలలో రిజర్వేషన్స్ ఉన్న ఏరియాలలో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తా మన్నారు. గాని మెలియాపుట్టి మండలం గిరిజన ఏరియా అయినా అక్కడ కళాశాల ఏర్పాటు చేయలేదు. దానిగురించి మంత్రిగారు చెప్పాలి. తరువాత 100 శాతం విద్యార్థులు లెక్కలు టీచరు లేనందువల్ల, హెడ్మాస్టరు ప్రవర్తన సరిగా లేనందువల్ల 1988 మార్చిలో ఫెయిల్ అయితే గొప్పిలి హైస్కూలులో లెక్కల టీచరును వేయ డం గాని, హెడ్ మాస్టరును ట్రాన్స్‌ఫర్ చేయడం గాని జిల్లాపరిషత్‌వారు చేయలేదు. బాన్ మూలంగా లెక్కల టీచరును రిక్రూట్ చేయలేదని జిల్లా పరిషత్‌వారు అంటు న్నారు. ఇప్పుడు రాష్ట్రంలో 9 వేలమంది స్పెషల్ టీచరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎపుడు భర్తీ చేస్తారు ? ప్రభుత్వం బాన్‌ను ఎపుడు లిఫ్ట్ చేస్తారు ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి .— శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలలో చాపరలో కళాశాల ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారంటున్నారు కాబట్టి దానిని పరిశీలించడం జరుగుతుంది ఇక గొప్పిలి హైస్కూలులో టీచరు లేకపోవడం, హెచ్. ఎం. ట్రాన్స్‌ఫర్స్ విషయంలో తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ వి. శ్రీరాములు :— హాస్టల్సులో విద్యార్థులకు మెస్ చార్జీల పెంపుదల విషయంలో జీ. ఓ యిచ్చారు. దానిని ఇంప్లిమెంటు చేస్తున్నారా ? రాష్ట్రంలో ఓరియంటల్ స్కూల్సు ఎత్తివేయకుండా చూస్తారా ? డైరెక్టరు ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ యీ మధ్యన 10, 20 మంది స్టూడెంట్సు ఉండే సెక్షన్సును ఎత్తివేసి ఆ లెక్చరర్సును ట్రాన్స్‌ఫర్ చేస్తారని జీ ఓ. చేసారు దానిని రద్దు చేస్తారా ? అట్లాగే నల్గొండ జిల్లాలో ప్రభుత్వం యిచ్చిన జీ. ఓ. కు వ్యతిరేకంగా దాదాపు 300 మంది టీచర్సును ట్రాన్స్‌ఫర్ చేసి లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఎక్స్ చెకర్‌కు లాస్ చేసిన దానిమీద విచారణ జరిపిస్తారా ? తరువాత దేశ వ్యతిరేక చర్యలు జరుగుతున్న యీ తరుణంలో ప్రయిమరీ ఎడ్యుకేషన్ నుంచి జనగణమణ అధినాయక జయహే అనే అంతిమ గీతముతో పాటు వందేమాతరం గీతాన్ని కూడా పాఠశాల పాఠాలు ప్రారంభం అయ్యేముందు చదివేలా ఆర్డర్సు యిస్యూ చేస్తారా ? తరువాత అవినీతి కరమైన అక్రమాలు చేసినందుకు అర్. జె. డి. వరంగల్ అధికారిమీద ఎంక్వయిరీకి అప్లికేషన్ యిచ్చాము ఆ విషయంలో ఏమి చేసినది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— హాస్టల్సు విషయంలో మెస్ చార్జీలు ఎస్. సి. బి. సి. లతో సమానంగా రాష్ట్రంలో అందరికీ మెస్ చార్జస్ పెంపుకు జి. ఓ. యివవ్వడం జరిగింది. అవి ఇంప్లిమెంటు అయ్యేలా చూస్తాము. ఇక ఓరియంటల్ కాలేజీల కొనసాగింపు విషయంలో రాజ్యాంగంలో లింగ్విస్టిక్ మైనారిటీస్‌కు రక్షణ ఉంది కాబట్టి వాటిని కొనసాగిస్తాము, ఇక పాఠశాలలలో వందేమాతరం గీతం ప్రాథమిక పాఠశాలలనుంచి అన్నింటిలో పాడడం విషయలలో ఏర్పాట్ల గురించి డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌తో చర్చించి చర్యలు తీసుకుంటాము. ఇక నల్లగొండ జిల్లాలో 300 మంది టీచర్సు ట్రాన్స్‌ఫర్ విషయం సభ్యులు చెప్పారు. ఆ విషయా

యం యిక్కడే ఉన్న పంచాయతీరాజ్ మంత్రిగారు నోట్ చేసుకొని తగు చర్యలు చర్యలు తీసుకుంటారు. ఇక లెక్చరర్స్ ట్రాన్స్‌ఫర్ ఆన్ వయబిలిటీ ఆఫ్ క్లాసెస్‌ను బట్టి చేస్తున్నాము. 5 సంవత్సరాలుగా, 10 సంవత్సరాలుగా పిల్లలు లేని సెక్షన్సు ఉంటున్నాయి. కాబట్టి గౌరవసభ్యులు యీ విషయంలో అర్థంచేసుకొని యీ విషయంలో పట్టుపట్టవద్దని కోరుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :— పంచాయతీరాజ్ డిపార్టుమెంటువారు పాఠశాలలకు కంటెన్‌జెన్సీ ఫండ్ క్రింద మొదట ఒక లక్ష రూపాయలు యిచ్చి తరువాత దానిని 30,000 చేసారు. ఆ విషయం మండల్ ప్రెసిడెంట్లు చెపుతున్నారు. ఈ విధంగా గ్రాంటులు అన్నీ తగ్గిస్తే పాఠశాలలు మూతపడతాయి. బడులలో సుద్ద ముక్కలు మొదలైనవి కూడా కొనలేని పరిస్థితి వస్తుంది. కాబట్టి ఆ కంటెన్‌జెన్సీ ఫండ్ పెంచే ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ పి ఇంద్రారెడ్డి :— ఆ విషయం పరిశీలన చేస్తాము.

డా॥ ఎస్ చంద్రమౌళి (చీరాల) :— కొన్ని హైస్కూల్సులో యీ స్కాలర్‌షిప్ ఫండ్స్‌కు యిచ్చిన డబ్బులో అవకతవకలు జరుగుతున్నాయి. మనం యీ స్కాలర్‌షిప్స్‌కు ఎన్నో కోట్ల రూపాయలు యిస్తున్నాము. అందులో దాదాపు 37 లక్షల రూపాయలు దుర్వినియోగం అయినట్లు తెలుస్తున్నది. 150 కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్స్‌కు యితర సదుపాయాలకు హైస్కూల్సుకు యిస్తున్నపుడు వాటి మీద అజమాయిషీకి ఒక కోటిరూపాయలు ఖర్చుపెట్టి అయినా ఒక తనిఖీ విభాగాన్ని ఏర్పాటు చేస్తే యీ దుర్వినియోగం కంట్రోలు అవుతుంది. ఈ విధంగా మంత్రి గారు ఏర్పాట్లు చేస్తారా ? ఆ విధంగా రేషనల్ సిస్టంలో ఇన్‌స్పెక్టరేట్‌ను క్షేమైనా ఏర్పాటు చేస్తారా ? ఇక రెండవది 1975 లో డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ ఇనిస్ట్రక్షన్స్‌ను రెండుగా డివైడ్ చేసి డైరెక్టరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ మరియు డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటుచేశారు. ఒక డైరెక్టరేట్‌ను రెండుగా విభజించి రెండు డైరెక్టరేట్లను ఏర్పాటు చేసినప్పటికీ ఆ రెండింటికీ కలిపి ఒక్కరే చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసర్ వున్నారు, అట్లాగే చీఫ్ స్టాటిస్టికల్ ఆఫీసరు కూడా ఒక్కరే రా॥10

వున్నారు. అందువల్ల ప్రభుత్వ సౌలభ్యం కొరకు వారి సంఖ్యను పెంచవలసివుంది. ఇన్ని కాలేజీలను, 9 యూనివర్సిటీలను మెయిన్‌టెయిన్ చేయాలంటే సెపరేట్ ఆఫీసర్స్ కూడా ఉండాలి. ఇకపోతే ఓరియంటల్ కాలేజీలలో అడ్మిషన్ల విషయంలో అనేక విమర్శలు వస్తున్నాయి. ఈనాడు ఇంజనీరింగ్, మెడికల్ స్టూడెంట్స్‌కు ఖర్చుపెట్టినట్లు ఓరియంటల్ కాలేజీలలో చదివే ఒక్కొక్క విద్యార్థిపై 70 వేలు, 80 వేలు, లక్షరూపాయలదాకా కూడా ప్రభుత్వం ఖర్చుపెట్టవలసివస్తున్నది అంతే ప్రభుత్వ ఎక్స్‌చెకర్‌నుంచి ఎంత ఖర్చు అవుతోందో ఆలోచించండి. అందువల్ల ఇంజనీరింగ్, మెడికల్ కోర్సులలో చేర్చుకొనడానికి విద్యార్థులకు ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహిస్తున్నట్టుగానే ఈ ఓరియంటల్ కళాశాలలో చేరేగోరే విద్యార్థులకు కూడా ఎంట్రెన్స్ టెస్టు పెట్టి మెరిటోరియస్ కేండిడేట్స్‌నే తీసుకోవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను

శ్రీ పి. ఇంద్రారెడ్డి .— చంద్రమౌళిగారు ఉపన్యాసంలో తెలిపిన అంశాలన్నీ పరిశీలిస్తాము

శ్రీ బి. బాల్‌రెడ్డి .— ఓరియంటల్ కాలేజీల విషయంలో మంత్రిగారు తీసుకొన్న నిర్ణయాన్ని వాపస్ తీసుకోవాలి. నా నియోజకవర్గంలో అభ్యుదయ ఓరియంటల్ కాలేజ్ (ఈవినింగ్) ఉంది అందులో మొత్తం విద్యార్థుల సంఖ్య 289 అయితే పాసైన వారి సంఖ్య 200. అయితే ఈనాడు ఆంధ్ర ప్రాంతంలో వున్న ఓరియంటల్ కాలేజీలలో ఏదో రెండు, మూడు కాలేజీలను చెకప్‌చేసి ఓరియంటల్ కాలేజీలలో స్ట్రెంగ్త్ లేదు, ఆవి బూటకం అని అనడం మంచిది కాదు. తగినంత స్ట్రెంగ్త్ వున్న ఓరియంటల్ కాలేజీలు వున్నాయి, మేము ఇంతకుముందు రిప్రజెంటేషన్ ఇచ్చాం. దానిని అనుమతిస్తారా ? ఇక రెండవ విషయం హైదరాబాదు సిటీలో సీట్స్ పెంచడం జరిగింది, అందుకు మంత్రిగారికి ధన్యవాదాలు. కాని పెంచిన సీట్స్‌వల్ల సెక్షన్స్ సరిపోవడం లేదు. నేను బాలికల జూనియర్ కాలేజీల విషయం మాట్లాడుతున్నాను. హైదరాబాదులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు రెండే రెండు వున్నాయి, అవి నాంపల్లిలోని కాలేజి, మరొకటి మహబూబియా కాలేజ్. అక్కడ సెక్షన్స్ పెంచాలని ప్రిన్సిపాల్స్ కూడా అర్జీలు పెట్టడం జరిగింది. నా నియోజక

వర్గంలోని కుల్సుంపుర హైస్కూల్‌ను 1981 లో జూనియర్ కాలేజీగా చేయడానికి జి. ఓ జారీచేయడం కూడా జరిగింది. నేను గత మూడున్నర సంవత్సరాలుగా అడుగుతున్నా, ఇప్పటికీ జూనియర్ కాలేజీ ఓపెన్ చేయలేదు. మరొక విషయం ఏమిటంటే రాష్ట్రంలో కేవలం 9 వేల మంది స్పెషల్ టీచర్స్‌ను రెగ్యులరైజ్ చేశానన్నారు. మిగతా 10 వేల మందిని ఎప్పటిలోగా రెగ్యులరైజ్‌చేస్తారు ?

శ్రీ పి ఇంద్రారెడ్డి .— అధ్యక్షా, ఓరియంటల్ కాలేజీల విషయంలో తుది నిర్ణయం తీసుకోవలసి ఉంది. విద్యార్థుల సంఖ్య తగినంత వుండి సక్రమంగా పని చేస్తున్న కాలేజీల విషయం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది ఇక నాంపల్లి, మహబూబియా జూనియర్ కాలేజీలలో ఈ విద్యా సంవత్సరం నుంచి అదనపు సెక్షన్లు మంజూరుచేయడం జరుగుతుంది. ఎందుకంటే ఓల్డ్ సిటీలోని బాలికలకు చాలా ఇబ్బందిగా ఉంది. బాల్‌రెడ్డిగారి సూచనను తప్పనిసరిగా పరిశీలించి వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇక స్పెషల్ టీచర్స్ గురించి ఇదివరకే చెప్పాను.

క్రీడలు, యువన సేవలు మరియు సాంస్కృతిక వ్యవహారాలశాఖా మంత్రి (శ్రీ జె. ఆర్. పుష్పరాజ్) — అధ్యక్షా, యిప్పటికే కాలాతీతమైపోయింది. కాబట్టి గౌరవ సభ్యుల సౌకర్యార్థం స్పోర్ట్సు, యూత్ సర్వీసెస్ మరియు కల్చరల్ ఎఫైయిర్‌కు సంబంధించి ఏమైనా క్లారిఫికేషన్స్ అడిగితే సమాధానం చెపుతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, లాల్‌బహదూర్ స్టేడియంలోని ఫతేమైదాన్ క్లబ్‌వారు స్పోర్ట్సు అథారిటీకి ఎన్ని సంవత్సరములుగా ఎన్ని లక్షల రూపాయలు బాకీ వున్నారు ? ఆ క్లబ్‌వారినుంచి వెంటనే బకాయీలు వసూలుచేసి వారిని వెంటనే ఖాళీ చేయించి అక్కడి క్రీడాకారులకు సరైనా అవకాశం, వాతావరణం కల్పిస్తారా ?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :— అధ్యక్షా, లాల్‌బహదూర్ స్టేడియం ఆవరణలో ఫతేమైదాన్ క్లబ్, ఇంకా కొన్ని సంస్థలు ఉన్నాయి. అయితే గతంలో జరిగిన దుర్విధానం వల్ల ఆ సంస్థలు అనాటినుంచి రెంట్ కట్టకుండా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పరంగా చర్య తీసుకోవాలనుకొన్నారు. వాళ్ళను వెకేట్ చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం వాళ్ళు ఇంకా కొనసాగుతున్నారని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి .— అధ్యక్షా, నా నియోజక వర్గంలో వున్న సంజయ్ పాలిటెక్నిక్‌ను ఇంకా ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం గత సంవత్సరం బిల్డింగ్ నిర్మాణం కోసం 65 లక్షల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది, కాని నిర్మాణం మాత్రం అక్కడ చేయడంలేదు కారణం ఏమిటంటే అక్కడ పనిచేసే పంతుళ్ళకు ఆ ప్రక్కనే వున్న మునిసిపల్ చెత్త వాసన వస్తుందట. కాబట్టి కాలేజీని అక్కడినుంచి షిఫ్ట్ చేయాలంటున్నారు బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ఎప్పుడు ప్రారంభిస్తారో మంత్రిగారు చెప్పాలి. అక్కడనుంచి మునిసిపల్ చెత్తను ఎత్తివేయండి కాని అ కాలేజీని మాత్రం అక్కడినుంచి తరలించము అని మంత్రిగారు హామీ ఇవ్వాలి.

సాంకేతిక విద్యాశాఖా మంత్రి (శ్రీ డి. సత్యనారాయణ) .— అధ్యక్షా, మునిసిపల్ చెత్తను తీసివేయమని విద్యార్థులు కోరుతున్నారు మునిసిపాలిటీవాళ్ళేమో చెత్తను తీసివేయడం జరగదని అంటున్నారు, ఇంద్రసేనారెడ్డిగారు అక్కడి యం. ఎల్. ఏ. కాబట్టి ఆయన శ్రద్ధ తీసుకొని మునిసిపాలిటీవాళ్ళతో చెప్పి చెత్తను తీయిస్తే తొందరగానే బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ప్రారంభిస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి .— అక్కడ వుండే ఉపాధ్యాయులు మాత్రం ఈ రకమైన చర్యకు పూనుకొంటున్నారు. అక్కడి చెత్తను తీయించడానికి మేము శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. రేపో మాపో అసెంబ్లీలో ప్రశ్న కూడా రాబోతుంది. ఈ మంత్రిగారు మాత్రం అక్కడినుంచి కాలేజీని తరలించము అని చెప్పాలి.

శ్రీ డి. సత్యనారాయణ :— చెత్త తీయించిన తెల్లవారే పని ప్రారంభమవుతుంది.

10-30

శ్రీ యం. బి. చౌహాన్ .— ఇంజనీరింగు కాలేజీలలో ట్రయిబల్స్‌కు 4 పర్సెంటు రిజర్వేషను మాత్రమే పాటిస్తున్నారు. కాని మన ప్రభుత్వం 86 ఫిబ్రవరి నుండి యీ రాష్ట్రములో హరిజనులకు 14 నుండి 15 పర్సెంటు, ట్రయిబల్స్‌కు 4 నుండి 6 పర్సెంటు రిజర్వేషను చేస్తూ జి. ఓ ను యిచ్చింది. కాని యింతవరకు ఏ

యింజనీరింగు కాలేజీలో ఆ రూలు ఆఫ్ రిజర్వేషను అమలు చేయడం లేదు. ఈ ఎకాడమిక్ యియర్ నుండి అయినా దానిని అమలు జరిపిస్తారా ?

శ్రీ డి. సత్యనారాయణ :— 6 పర్సెంటు చేసిన దానిని అమలు పరుస్తాము, దానిలో అనుమానం వుండకూడదు. విద్యార్థులు చేరడం లేదు. విద్యార్థులు లేక సీట్లు ఖాళీగా వుంచడం జరుగుతోంది.

శ్రీ కె. బుజ్జి (భద్రాచలం) :— ఖమ్మం జిల్లాలోని భద్రాచలం పట్టణములో 1986—87 వ సంవత్సరములో సాంకేతిక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారు. దానిలో 46 మంది సిబ్బందిని నియమించారు. అందులో 27 మందిని రెగ్యులరైజ్ చేసి వున్నారు. మిగతా 17 మందిని ఎప్పుడు రెగ్యులరైజ్ చేస్తారు ?

శ్రీ డి. సత్యనారాయణ :— 46 మందిలో 29 మంది క్వాలిఫైడ్ అని చెప్పి ఎంపిక చేసుకొని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. మిగిలిన 17 మంది క్వాలిఫైడ్ కాలేదని చెబుతున్నారు దాని విషయములో ప్రిన్సిపాల్ గారిని ఎంక్వయిరీకి వేశాము. ఆ ఎంక్వయిరీ రిపోర్టు రావడముతో నే తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ కె. బుజ్జి :— జూనియర్సును రెగ్యులరైజ్ చేశారు, వీరు సీనియర్స్, వీరు ఖమ్మం జిల్లాకు చెందినవారు. ఇతర జిల్లాలనుండి వచ్చిన వారిని చేశారు. అందుకని యీ 17 మందిని ఎప్పుడు రెగ్యులరైజ్ చేస్తారో చెప్పండి.

శ్రీ డి. సత్యనారాయణ :— ప్రిన్సిపాల్‌గారి రిపోర్టు వచ్చిన వెంటనే తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ కె. బుజ్జి :— ప్రిన్సిపాల్‌గారు పక్షపాతం వహించి, వారి చుట్టాలను, బంధువులను రెగ్యులరైజ్ చేసి మిగతా ఖమ్మం జిల్లాకు చెందిన వారికి అన్యాయం చేసి వున్నారు.

శ్రీ డి. సత్యనారాయణ :— ఆ ప్రిన్సిపాల్ మీద చర్య తీసుకుంటాము. కొత్త ప్రిన్సిపాల్‌ను వేశాము.

శ్రీ కె. బుజ్జి :— ఇంకో ఆయన కూడ ఆ దారిలోనే పోతున్నాడు.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— అదే వరుసలో అంటే - మీరు ఎంక్వయిరీ చేయించండి మినిస్టరు గారూ.

శ్రీ డి. సత్యనారాయణ :— ప్రిన్సిపాల్ రిపోర్టు రావడములోనే చర్య తీసుకుంటాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— మీరు పెట్టిన కొత్త ప్రిన్సిపాల్ అలాగే వున్నాడు. తప్పుడు రిపోర్టు పంపిస్తాడు, బాధ్యత గల శాసనసభ్యుడు చెబుతున్నాడు, స్థానికులకు అన్యాయం చేస్తున్నాడని, రెగ్యులరైజ్ చేయడానికి నిరాకరిస్తున్నాడని చెబుతున్నాడు. మరొకరిని నియమించి విచారణ చేయించండి.

శ్రీ జి సత్యనారాయణ : - వారు చెప్పిన ప్రకారము. డైరెక్టరేట్ నుండి ఒక ఆఫీసరును పంపించి విచారణ చేయిస్తాను.

డాక్టరు ఎ. బాలకృష్ణయ్య (వనపర్తి) :— కేపిటేషను, డొనేషను రద్దు చేసిన తరువాత యిక్కడినుండి లక్షల రూపాయలు వేరే రాష్ట్రాలకు తరలిపోతున్నాయనే అభియోగం వుంది. అది నిజము. ఇంకొకటి. కేపిటేషను ఫీజు తీసివేసిన తరువాత యిర్రెస్పెక్టివ్ ఆఫ్ ఫైనాన్సియల్ కండిషన్స్ పిల్లలందరికి మెరిట్ ప్రకారముగా అడ్మిషన్సు దొరుకుతున్నాయి. అయితే నేను అడిగేది యీ ఎమౌంట్ డ్రైన్ గాకుండా కోఆపరేటివ్ కాలేజీలు ఏవైతే యింటర్మీడియేట్ లెవలులో చేస్తున్నారో, అదే ప్రాతిపదిక మీద జిల్లా లెవెలులో టెక్నికల్ కాలేజీలను, మెడికల్ కాలేజీలను తీసుకునే అవకాశం పరిశీలిస్తారా ?

శ్రీ డి. సత్యనారాయణ :— టెక్నికల్ ఎడ్యుకేషను కోఆపరేటివ్ లెవెలులో నడపడం లేదు. అందులో కొన్ని యిబ్బందులు వస్తాయి. విద్యార్థుల పేరంట్స్ మెంబరుగా వుండాలి. ఇప్పుడు స్టేటులో ఎక్కడ వున్నా పాలిటెక్నిక్స్‌లో మెరిట్ ప్రకారము సీట్లు ఇస్తాము, వేరే జిల్లాలో వున్నవారు కూడ పోయి మరో చోట చేరవచ్చు. కాబట్టి వారి పేరంట్స్ మెంబరుగా వుండాలంటే అసాధ్యమైన

విషయం. అందుకని యిప్పుడున్న పాలిటెక్నిక్స్ సంఖ్యను పెంచుతున్నాము. ఈ సంవత్సరము సుమారు 530 సీట్సు పెంచుతున్నాము. కాబట్టి యిబ్బంది లేదని మనవి చేస్తున్నాను

Mr. Deputy Speaker .— Now the cut motions are before the House

The question is

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

Resenting the Government's action for imposing restrictions on recruitment of Teachers.

To reduce the allotment of Rs 793 33 14 000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

రాష్ట్రంలోని అన్ని మండలాలలో జూనియర్ కళాశాలలను నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం ఇంతవరకు నిర్వహించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 793 33 14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

ముషీరాబాద్ నియోజక వర్గంలోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ దగ్గర ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మాణం గురించి జరుగుతున్న జాప్యం గురించి.

The reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art Culture by Rs 100/-

**Failure to curb collection of abnormal Tution feeses**

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

Failure to prevent corruption in the appointments in private institutions.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

**Abnormyl delay in reimbursing Tution fee for SC., ST., BC., and EBC, students of the Private Institutions.**

To reduce the allotment of Rs 793,33,14,000/- of General Education, Sports, Art and Culture by Rs 100/-

**Government's failure to fill up vacancies of Teaching posts.**

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

మెదక్ జిల్లాలో సుమారు 400 మంది టీచర్లను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 793,33,14 000/- for General Education, Sports, Art and Culture by 100/-

**For not opening the Degree College in Parkal at Warangal,**

To reduce the allotment of Rs. 793,33,14,000/ -for General Education, Sports, Art and Culture by 100/-

"రాష్ట్రంలోని టెక్స్టు బుక్ ప్రింటింగ్ ప్రెస్‌లో జరుగుతున్న అక్రమాలను అరికట్టలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Cuture by Rs. 100/-

రాష్ట్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education Sports, Art and Culture by Rs 100/-

"హైద్రాబాదు నగరంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత స్థాయిని ఏమాత్రము పెంచలేనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

"హైద్రాబాదులోని అవసరములేనటువంటి ఉపాధ్యాయుల పోస్టులను ఇతర అవసరమున్న జిల్లాలకు షిఫ్ట్ చేయనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

"విద్యాలయాలలో తీసుకున్నటువంటి డొనేషన్స్ అరికట్టలేనందుకు నిరసనగా"

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

"సాయం కళాశాలలను రద్దుచేసినందుకు నిరసనగా"

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

"రాష్ట్రంలో టెక్స్టు బుక్స్ సరియైన సమయంలో విద్యార్థులకు అందించనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

"రాష్ట్రంలో ఉచ్ఛారణ సంస్కృతము (Vocal Sanskrit) ను అభివృద్ధి చేయటానికి సరియైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా."

To reduce the allotment or Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by 100/-

"హయాత్‌నగర్‌లో జూనియర్ కాలేజికి భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

"సరూర్‌నగర్ జూనియర్ కాలేజికి సరియైన భవనము, కుర్చీలు, బెంచీలు కల్పించనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

"U. G C Scales ని Universities Employees కి impliment చేయనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs 793,33,14,000/ for General Education, Sports, Art and Culture by Rs. 100/-

Failure to provide seats in Degree Classes and Professional Courses.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

Failure to release grants to Private Educational Institutions entitled for grants.

To reduce the allotment of Rs. 793,33,14 000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

Failure to prevent collection Donations from the students for admissions.

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art Culture by Rs 100/-

కార్వాన్ నియోజక వర్గములోని రహీంపురాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలమును భూ ఆక్రమణదారులు దొంగ డాంకుమెంట్స్‌చేసి కోర్టులో స్టే తెచ్చుకుంటే కోర్టులో కేసును యింతవరకు స్టేను తొలగించకుండా ఆఫీసువారు ఫయిలు నొక్కిపెట్టినందులకు వారు కుమ్మక్కై నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 179,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/

కార్వాన్ నియోజక వర్గములోని లంగర్ హౌజ్‌లోని ప్రభుత్వము ప్రాథమిక పాఠశాల భవనము యింతవరకు నిర్మించనందులకు నిరసనము తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

కార్వాన్ నియోజక వర్గములోని ప్రభుత్వ కుల్సుంపురా ఉన్నత పాఠశాలను జూనియర్ కాలేజ్‌గా యింతవరకు అనుమతించనందులకు మేము నిరసన తెలియజేయు చున్నాము.

To reduce the allotment of Rs 793,33,14,000/- of General Education, Sports, Art and Culture by Rs 100/-

చంద్రాయణగుట్ట నియోజక వర్గములోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌ను డిగ్రీ కాలేజ్‌గా యింతవరకు అనుమతించనందులకు మేము నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

To reduce the allotment of Rs 793,83,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

చంద్రాయణగుట్ట నియోజకవర్గములోని బాలికల జూనియర్ కాలేజ్‌ను డిగ్రీ కాలేజ్‌ను యింతవరకు అనుమతించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reducc the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

హైద్రాబాదులోని ప్రభుత్వ పాఠశాలలకు అన్ని పాఠశాలలు ప్రభుత్వ భవనములను యింతవరకు స్వంతంగా చేసుకొనకపోవడం మరియు కొత్త భవనాలను నిర్మించడం పనిని సాధకముగా చేపట్టనందులకు మేము నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

కార్వాన్ నియోజక వర్గములోని టోలిచౌకిలోయున్న ప్రభుత్వ పాఠశాల భవనములోని ఖాళీ స్థలమును భూఆక్రమణదారుడు ఆక్రమించుకున్న వానిని యింతవరకు తొలగించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రాష్ట్రంలోని ఈవినింగ్ కాలేజ్‌లో రద్దు చేసానన్న విషయంపై నిర్ణయం ప్రభుత్వము తీసుకొన్నందులకు మేము నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంపై ఎంత శ్రద్ధ తీసుకోవాలని అంత శ్రద్ధ తీసుకొననందువలన నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వము తెలుగు భాషను అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ కార్యాలయంలో తెలుగులో పరిపాలన యింతవరకు అమలుచేయనందుకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by 100/-

రాష్ట్రములోని ఓరియంటల్ కాలేజీలను మూతవేయాలని ప్రభుత్వ జి. ఓ. తీసుకోనందుకు మేము నిరసన తెలుపుచున్నాము

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by 100/-

అలంపూర్ జూనియర్ కాలేజిలో కంప్యూటర్ కోర్సెస్ ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by 100/-

అలంపూర్ నియోజక వర్గములో మానోపాడు మండలములో డిగ్రీ కాలేజి శాంక్షన్ కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

అలంపూర్ నియోజక వర్గములోని శాంతినగర్ మరియు మానోపాడు మండలములో గవర్నమెంట్ జూనియర్ కాలేజి శాంక్షన్ కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

యువజన సేవలు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ సమైక్యతా భావము పెంపొందించే కార్యక్రమాలు, ఒరవడి తగ్గిపోతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

అప్పర్ లోయర్ పాఠశాలల స్వీపర్ల వేతనాలు 8, 9 నెలలుగా చెల్లించలేక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 793 33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం యించపుకు నిర్వహింప నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 793 33,14,000/ -for General Education, Sports, Art and Culture by 100/-

ఖమ్మం జిల్లా, చర్లమండలం, చర్ల గ్రామంలో జూనియర్ కాలేజీ 1977 వ సంవత్సరము నుండి పై కప్పులేక, ఫర్నీచర్ సరిగాలేక కాలేజీ సరైన రీతిలో నిర్వహించనందున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేసుకొన్నప్పటికీ కాలేజి బిల్డింగ్ నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 22,27,72,000/- for Technica Education, by Rs 100/-

Depriving many students of their educational facilities in the State by introducing prohibition against the collection of capitation fee.

To reduce the allotment of Rs 22,27,72,000/- for Technical Education, by Rs. 100/-

Government allowing exhorbitant increase of Tution fees in Technical Courses.

To reduce the allotment of Rs. 22,27,72,000/- of Technical Education, by Rs. 100/-

ఖమ్మం జిల్లా, భద్రాచలం పట్టణంలో 1986-87 లో సాంకేతిక గురుకళాశాల ఏర్పరచి దానిలో 46 సిబ్బంది నియామకం జరిపినారు. కాని 1987 లో 29 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేసినారు. మిగిలిన 17 మంది ఈ జిల్లా వారు అయినప్పటికీ రెగ్యులరైజ్ చేయలేదు. వారి సర్వీసు రెగ్యులరైజ్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 22,27,72,000/- for Technical Education, by Rs 100/-

ఆలంపూర్ నియోజక వర్గములోని మానోపాడు మండలములోని ఉండవెల్లి గ్రామములో ఐ. టి. ఐ. కాలేజ్, ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 22,27,72 000/- for Technical Education, by Rs 100/

హైదరాబాద్ నగరములో ప్రతి నియోజక వర్గములో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌ను ఏర్పాటు చేయనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 22,27,72,000/- for Technical Education, by Rs 100/-

హైదరాబాద్ నగరంలో ప్రతి నియోజక వర్గములో ప్రభుత్వ ఐ. టి. ఐ. లను ఏర్పాటు చేయనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs 22,27,72 000/- for Technical Education, by Rs. 100/-

ప్రతి మండలానికో లేదా 2 మండలాలో ఐ. టి. ఐ. పాలిటెక్నిక్ కళాశాల మంజూరీ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 22,27,72,000/- for Technical Education, by Rs 100/-

KDR Polytechnic College లో Computer Science మరియు ఇతర కోర్సులు ప్రారంభించనందుకు నిరసనగా.

( Pause )

The Cut motion were lost

Mr. Deputy Speaker — Now the question is

"That the Government be granted a sum not exceding Rs 22,27,72,000 under Demand No. XIX-Technical Education."

"That the Government be granted a sum not exceeding Rs 793,33,14,000 under Demand No. XVIII — General Education, Sports, Art and Culture."

( Pause )

The motion was adopted and the Demands were granted.

Mr Deputy Speaker .— Now the House stands adjourned to meet again at 8-30 A. M. tomorrow.

(The House then adjourned at 10-35 P. M. to meet again at 8-30 A M. on Friday the 5th August, 1988.)